
# తెలుగుజ్యోతి

ఏప్రిల్ 2008

తెలుగు కళా సమితి వారి సారస్వత పత్రిక




ప్రేమతో సర్వధారి ఉగాది ప్రత్యేక సంచిక

# MONMOUTH FAMILY MEDICINE GROUP

**Monmouth Family Medicine Group's**



Team Of Compassionate And Professional Board Certified Physicians Are Available To Meet Your Family's Health Care Needs In Our Beautiful Freehold And Howell locations.

Personalized Care Is Available For All Ages, From Pediatrics To Geriatrics, and Including Routine Women's Care.

In Addition To An On-Site Drawing Lab, The Practice Provides State-Of-The-Art Digital X-Ray Service.

With Six Physicians Ready To Meet Your Needs, The Office Is Open Monday Through Saturday And Four Evenings Per Week.
**Our Physicians Are Proficient In Five Languages - English, Spanish, Telugu, Hindi, And Gujarati.**

Easy Access From Route 9, Ample Parking, And Same Day Appointments And Walk-In Services Are Available. Most Insurance Plans Are Accepted.

Please call us for an appointment – we look forward to being your health care providers.

**Top Left to Right:**
Dr. Surekha Dwivedi,
Dr. John Gumina,
Dr. Kalpesh Patel,
Dr. Claudia Huegel

**Bottom Left to Right:**
Dr. Anne DiPaolo,
Dr. Vaidehi Sasidhar

**Monmouth Family Medicine Group**

**Freehold Office**
3499 Rte. 9 North
Juniper Plaza, Freehold
732 625 3166

**Howell Jackson Office**
Kent Plaza
4764 Rte. 9 South, Howell
732 370 3563

(732) 525-0200

# Santosh K. Cheela

**Diplomate American Board of Intemal Medicine &Gastroenterology**

200 perrine Rd. Suite 2008
Old Bridge Prof. Plaza
At Rt 9&34
Old Bridge. NJ 08857

98 James st.
Mediple, Suite 105
(Oppositc JKF Hospital)
Deison, NJ 08820

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)

8 Norton Road, East Brunswick, NJ 08816

# తెలుగు జ్యోతి

సంపుటి : 25 సంచిక : 2

ఏప్రిల్ 2008



## Board of Trustees 2006 & 2007

**President**
***Ramakrishna Eleswarapu***
8 Norton Road
East Brunswick, NJ 08816
(732) 390-5776
president@tfas.net

**Vice-President**
***Dr. Sunita Kanumury***
10 Bluebird Court
Randolph, NJ 07869
(973) 366-0509
vicepresident@tfas.net

**Secretary**
***V. Kumar Utukuri***
25 West Longview Road
Rockaway, NJ 07866
(973) 625-2190
secretary@tfas.net

**Treasurer**
***Rohinikumar Vemula***
1 Gina Court
East Hanover, NJ 07936
(973) 884-1633
treasurer@tfas.net

**Annual Events**
***Sudhakar Rayapudi***
(973) 208-8957
srayapudi@gmail.com

**Youth Services**
***Premanand Nandiwada***
(732) 683-0827
neelun@yahoo.com

**Membership Services**
***Satya Nemana***
(732) 264-5756
membership@tfas.net

**IT Services**
***Anantha Sudhaker Uppala***
(908) 251-5330
info@tfas.net

**Community Affairs & Special Projects**
***Pathanjali Kadiyala***
(609) 919-0680
projects@tfas.net



**Editor:** Murty Bhavaraju, bhavaraju@optonline.net
231 Marcia Way, Bridgewater, NJ 08807
Phone: (908) 252-9434

**Associate Editors:**

| | |
|---|---|
| Production Support | Anantha Sudhaker Uppala |
| Essays | Radha Kasinadhuni |
| Stories | Syamala Dasika |
| Poems | Dr. Vaidehi Sasidhar |

**Founding Editor:** Late Kidambi Raghunath


**Dear members and guests:**

*Wish you all happy Ugadi! The time was very short when we took up the publication of this special issue for release at the TFAS Ugadi function. The typing was done in India. We found a few typos which could not be corrected due to time and other constraints. Our apologies to the writers for any mistakes found in their articles!*

***Our thanks to artist Bapu garu for permission to use his Satyabhama-Krishna picture on our cover page.***

*We hope you would enjoy reading the articles published here. Looking forward to your continued support of Telugu Jyothi,*

**-- Murty Bhavaraju**


## Trustees elected for the Term 2008 - 2009


| | |
|---|---|
| **President** | Damodar Gedala |
| **Vice President** | Ramakrishna Seethala |
| **Secretary** | Anand Paluri |
| **Treasurer–** | Indira Yelamanchi |
| **Annual Events** | Manju Bhargava |
| **Youth Services** | Girija Kolluri |
| **Membership Services** | Lakshmi Mallela |
| **IT Services** | Satya Nemana |
| **Community Affairs** | Rohinikumar Vemula |

## Past Presidents

| | |
|---|---|
| 1984-85 | Jonnada Ramakrishna |
| 1986-87 | Jonnada Ramakrishna |
| 1988-89 | Chalikonda Ramakrishna |
| 1990-91 | Bhavaraju Murty |
| 1992-93 | Bhavaraju Murty |
| 1994-95 | Srikonda Satyam |
| 1996-97 | Jonnada Ramakrishna |
| 1998-99 | Janani Krishna |
| 2000-01 | Janani Krishna |
| 2002-03 | Satyaveni Rao |
| 2004-05 | Seethala Ramakrishna |

**Adviser:** Dama Venkaiah, (718) 762-7173, vdama@aol.com

తెలుగు జ్యోతి ముఖ చిత్రాలకు,
తెలుగు కళా సమితి–తానా ప్రదర్శనలకు
అనేక బొమ్మలు పంపిన
శ్రీ తురగా చలంకు ధన్యవాదాలు.



# నా మాట

తెలుగు కళా సమితి సభ్యులకు, అతిథులకు, రచయితలకు ఉగాది శుభాకాంక్షలు. 1984లో దూరదృష్టితో కొంతమంది పెద్దలు అమెరికాలో మన తెలుగు సంస్కృతి మన పిల్లల ద్వారా చిరకాలం వర్థిల్లాలి అనే ధ్యేయంతో తెలుగు కళాసమితిని ప్రారంభించారు. వీరిలో ముఖ్యులు జొన్నాడ రామకృష్ణ (మొదటి అధ్యక్షుడు), కిడాంబి రఘునాథ్, కె.వి.రావు, దామా వెంకయ్య, చలికొండ రామకృష్ణ. సారస్వత, సాంస్కృతిక, సాంఘిక కార్యక్రమాలు తెలుగు కళాసమితిని వర్ణిస్తాయి. జనవరి 1984లో తెలుగు జ్యోతి కిడాంబి రఘునాథ్ సంపాదకీయంతో ప్రారంభమయింది. చేతి వ్రాతతో రాసిన రచనలతో 16 పేజీల తెలుగు జ్యోతి వెలువడింది 25 ఏళ్ళ క్రితం. ఇప్పటిదాకా ఈజ్యోతి నిరాటంకంగా వెలగడానికి కారణం ఎంతోమంది తమ రచనలను మాకు అందజేయడమేకదా! ఈ 25 సంవత్సరాలలో జరిగిన కార్యక్రమాలు, సన్మానాలు, పురోగతి 'తెలుగు కళా సమితి -తెలుగు జ్యోతి' రచనలో చూస్తారు.

ఇప్పుడు తెలుగు కళా సమితి 25వ సంవత్సరంలో అడుగు పెడుతోంది. ఈ సందర్భంలో ఓరుగంటి వేణు సలహాతో, తెలుగు కళాసమితి ట్రస్టీల అనుమతితో ఈ ప్రత్యేక సంచిక ప్రచురిస్తున్నాం. 'ప్రేమ' అనే థీముతో కథలు, కవితలు, వ్యాసాలను పోటీలకు ఆహ్వానించాం. 70 రచనలు వచ్చాయి అనేక ప్రదేశాలనుంచి. తమ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి మేము అడిగిన వెంటనే పోటీలకు వచ్చిన రచనలని సమీక్షించి, బహుమతి పొందదగిన రచనలను నిర్ణయం చేయడానికి అంగీకరించి సహాయ పడిన నిడదవోలు మాలతి, పెమ్మరాజు వేణుగోపాలరావు, విన్నకోట రవిశంకర్, మృత్యుంజయుడుగార్లకు మాధన్యవాదాలు, మా అభ్యర్థనని మన్నించి తమ ప్రత్యేక రచనలను పంపిన రచయితలకు మా కృతజ్ఞతలు, పోటీలో ఎంపికకాని రచనలను రాబోయే సంచికలలో ప్రచురించడానికి అనుమతిచ్చిన రచయితలకు మా ధన్యవాదాలు.

ఈ ప్రత్యేక సంచికను తయారు చేయడానికి వైదేహి శశిధర్, రాధ, ఉప్పల అనంత సుధాకర్, శ్యామలదేవి దశిక ఎంతో విలువైన సహాయం చేశారు. ఈ ప్రత్యేక సంచిక కూర్పులో మాకు అన్ని విధాలుగా అండగా వుండి వారి సహాయ సహకారాలని అందించిన శ్రీ అప్పాజోస్యుల సత్యనారాయణగారికి, ఆయన ఆధ్వర్యాన ఇండియాలో రచనలను టైపుచేసి, బొమ్మలు వేసి చాల కృషితో ఈ సంచికను తయారు చేసిన ఆయన మిత్రవర్గానికి, "ప్రేమ" అనే శీర్షికని సూచించి, ఈ సంచికని రూపొందించటంలో మాకు ఎంతగానో సహాయపడిన ఓరుగంటి వేణుగోపాలకృష్ణగారికి మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు.

ఈ ప్రచురణకి కావలసిన ధన సహాయం చేసిన శ్యామల రామకృష్ణ ఏలేశ్వరపు, జ్యోతి కె.వి.రావు, సత్యవతి యుగంధరరావు వల్లభనేని, భారతి భావరాజు, నందివాడ ప్రేమానంద్, కానుమూరి సునీత, ఓరుగంటి వేణుగోపాలకృష్ణ, వైదేహి శశిధర్, మంజుల-వెంకట్ మల్లాది, కామేశ్వరి-సుబ్రహ్మణ్యం గంటి, ఇందిర-శ్రీహరి మాలెంపాటి, లక్ష్మి-శ్రీనివాస్ కల్లూరి, సీత-ప్రసాద్ అవటపల్లి, సీతాదేవి-కృష్ణబాబు, రాజా కనుకొల్లు, బాలచందర్ జయరామన్, లక్ష్మిరాజారావు బండారు, వేముల రోహిణి కుమార్, అషా వైకుంఠం, మురళి బుక్కపట్నం, రంజన్ వడ్లపాట్ల గార్లకు, బహుమతి పొందిన రచనలకు పురస్కార ప్రదాతలకు, ఎడ్వటైజరుగా సహాయం చేసినవారికి తెలుగు కళా సమితి కార్యవర్గం తెలుగు జ్యోతి సంపాదకవర్గం తరుపున ధన్యవాదాలు.

**-భావరాజు మూర్తి**

# విషయ సూచిక


పేజి నెం.
1. నామాట - భావరాజు మూర్తి 1
2. మామాట - కాశీనాథుని రాధ 3
3. తెలుగు కళాసమితి - తెలుగు జ్యోతి 4
డా. వైదేహి శశిధర్
4. టీఫాస్ అవార్డులు మరియు గుర్తింపులు 8
5. తెలుగుజ్యోతి-తొలిసంపాదకుడు 10
శ్యామలా దేవి దశిక
6. ప్రీతి సల్లాపం - కోవెల సంతోష్‌కుమార్ 11

**పద్యాలు**

1. సిరిమల్లి - బేతవోలు రామబ్రహ్మం 13
2. నవ్వుల పారిజాతము - కోవెల సుప్రసన్నాచార్య 19
3. చీర సొగసు - నారాయణస్వామి 97

**కవితలు**

1. అలిగితివా - నిషిగంధ(ప్రథమ బహుమతి కవిత) 17
2. సడిసేయకే గాలి - చొక్కాకుల వేంకట ప్రసాద్ 29
(ద్వితీయ బహుమతి కవిత)
3. డాలర్ దేహోన్నాదిలి - ముప్వా రామిరెడ్డి 37
(ప్రత్యేక బహుమతి కవిత)
4. గొడుగు - విన్నకోట రవిశంకర్ (కవిత) 51
5. సహచర్యం - వైదేహి శశిధర్ (కవిత) 61
6. స్వర్గారోహణమే ప్రేమంటే - రాధేయ (కవిత) 72
7. అనంతం - ఉప్పల అనంతసుధాకర్(కవిత) 89
8. సగం సగం - శాంతికుమార్ (కవిత) 97

**వ్యాసాలు**

1. ప్రేమ-దాని తత్వము 21
చాకలకొండ రమాకాంత రావు (ప్రథమ బహుమతి వ్యాసము)
2, ప్రేమంటే- పాలంకి సత్య 38
(ద్వితీయ బహుమతి వ్యాసము)
3. ప్రేమ - వేమూరి రామనాథం (వ్యాసము) 62

పేజి నెం.
4. తెలుగులో ప్రేమకవిత్వం భిన్న పార్శ్వాలు 77
పెన్నా శివరామకృష్ణ (వ్యాసం)
5. తెలుగు కథ సాహిత్యంలో ప్రేమకథలు 105
విహారి (వ్యాసం)

**స్వానుభవాల శీర్షికలు**

1. అమ్మ-నాన్న - డొక్కా రాఘవ 18
(ప్రథమ బహుమతి స్వానుభవం)
2. కథ కోసం కారా మాస్టారు - వారణాసి నాగలక్ష్మి 34
(ద్వితీయ బహుమతి స్వానుభవం)
3. మరపు-నిద్ర-మరణం - యాస్ రెడ్డి 58
(ప్రత్యేక బహుమతి స్వానుభవం)
4. జ్ఞాపకాల పుటల్లో బుక్ మార్క్స్ 74
కాశీనాథుని రాధ (స్వానుభవం)

**కథలు**

1. అమ్మకోరిక - డొక్కా ఫణి కుమార్ 14
(ప్రథమ బహుమతి కథ)
2. కథల అత్తయ్యగారు - నిడదవోలు మాలతి (కథ) 25
3. చిన్నమ్మ - మంథా భానుమతి 30
(ద్వితీయ బహుమతి కథ)
4. ధీరసమీరే - నారాయణ స్వామి (కథ) 41
5. బంధం -వడ్లమాని పద్మావతి 52
(ప్రత్యేక బహుమతి కథ)
6. ప్రేమానురాగం -శ్యామలా దేవి దశిక (కథ) 68
7. ప్రవల్లిక - సతీష్ కుమార్ (ప్రత్యేక బహుమతి కథ) 120
8. ప్రియమైన నాన్నగారికి... 90
ఓరుగంటి వేణు గోపాల కృష్ణ (కథ)
9. డూ యూ లవ్ మీ - భావరాజు మూర్తి (కథ) 95
10. 4711 టాస్కా- బుచ్చిబాబు( కథ) 98
11. నా యిష్టం- సాయి లక్ష్మీ (కథ) 116
12. భిన్న ధృవాలు- గవరసాన సత్యనారాయణ (కథ) 112

# మా మాట

రండి! మనమంతా కలిసి పలుకుదాం సర్వధారి సంవత్సరానికి సుస్వాగతం.

పాఠకులైన మీకందరికి తెలుగు కళాసమితి కార్యవర్గం తరపున, తెలుగు జ్యోతి సంపాదకవర్గం తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు. ప్రతి రెండు నెలలకి మీ ఇంటిముంగిళ్ళలోకే కాక మీ హృదయ ప్రాంగణాల్లోకి కూడా మమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్న మీకందరికి మా ధన్యవాదాలు.

1984లో మొట్టమొదటి సారి కీర్తిశేషులు శ్రీకిడాంబి రఘునాథ్ గారి ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న పసిడిబుగ్గలబాల మన **తెలుగుజ్యోతి,** ఈయేటికి పాతికేళ్ళ పడుచై పుట్టినరోజు పండుగ చేసుకుంటోంది. మనగుండెల్లో జ్యోతులు వెలిగించిన ఈ జ్యోతికి పుట్టినరోజు పండుగ చెయ్యాలన్న మా చిన్ని ప్రయత్నమే ఈ తెలుగుజ్యోతి ప్రత్యేక సంచిక వెయ్యడం, పోటీలు పెట్టటం, బహుమతులు ఇవ్వటం ఇవన్నీనూ.

కంప్యూటరులు, కీబోర్డులు, మౌసు క్లిక్కులూ, వెబ్ పేజీలూ ఎన్ని వచ్చినా పుస్తకం విలువ పుస్తకానిదే. కాలం మారినా "తల్లీ! నిన్ను దలంచి పుస్తకము చేతన్ బూనితిన్" అనే ఇంకా చదువుల తల్లిని ప్రార్థిస్తూనే వున్నాంకదా. వందలాది సంవత్సరాలుగా వస్తున్న "పత్రిక అచ్చువేసుకోవడం" అనే ఈ సంప్రదాయాన్ని మనకు చేతనైనంత కాలం కొనసాగిద్దాం.

ఇన్నేళ్ళూ ఈ జ్యోతిని మీకు అందించటానికి సంపాదకులు చేసిన కృషి, తమ రచనల ద్వారా ఈగడ్డనుంచి, మనం పుట్టిన గడ్డనుంచి బోలెడంతమంది రచయితలు, చేసిన పోషణ మరువలేనివి. గతాన్ని గుర్తు చేసుకోవటం, వాలుకుర్చీలో వాలి నెమరు వేసుకునే కమ్మటి భావం అయితే, భవిష్యత్తులోకి చూడటం కలానికి, మెదడుకి పదునుపెట్టి, మొదలు పెట్టిన కళాఖండానికి మెఱుగులు దిద్దే బరువు, బాధ్యతా అవుతుంది. ఇది ప్రజలే రాజులైన యుగం మరి. అంటే అర్థం ఏమిటో తెలుసా? ఆల్‌రెడీ మీరు తిక్కనలు, తిమ్మనలు, పోతనలు, వేమనలు, అయ్యారు. అంతటితో ఆగిపోకండి మరి. మీరే రాజరాజనరేంద్రులు, ప్రౌఢదేవరాయళ్ళు, శ్రీకృష్ణదేవరాయళ్ళు అవ్వాలన్న సంగతి మాత్రం మర్చిపోకండేం. తాళపత్రాలమీద రాస్తారో, కీ స్ట్రైకులే మీకు నచ్చుతాయో అది మీయిష్టం. మన జ్యోతికి గండపెండేరాలే తొడుగుతారో, కనకవర్షాలే కురిపిస్తారో, అగ్రహారాలే ఇస్తారో అది మీ ఛాయిస్సు. మీరందరూ కూడా ఇందులో భాగస్వాములు కావటమే మా కోరిక, మావిన్నపం.

ఈ ప్రత్యేక సంచికలోని రచనలన్నిటినీ గుచ్చుతున్న దారం ప్రేమ భావన. మేము పెట్టిన ఈ పోటీలలో ఎంతో ఉత్సాహంతో పాల్గొన్న రచయితలకి, మా అభ్యర్థనని మన్నించి మాకు తమ రచనలను పంపించిన ఇతర రచయితలకి, ఇతోధిక ధనసహాయాన్ని అందించిన మిత్రులకి సంపాదకవర్గం వారి కృతజ్ఞతాభివందనలు.

ప్రేమని విభిన్న కోణాల్లో చూపిస్తున్న ఈసంకలనాన్ని మీరందరు చదివి ఆనందిస్తారని, ఈ రచనలు మనందరిలో "బ్రతుకు సుఖముకు రాజమార్గ" మైన ప్రేమ భావాన్ని పెంచుతాయని ఆశిస్తూ...

"ప్రేమ నిచ్చిన ప్రేమ వచ్చును,
ప్రేమ నిలిపిన ప్రేమ నిలుచును"

అన్న గురజాడవారి మాటే మనందరి మాటా కావాలని అంటూ సెలవు తీసుకుంటాను మరి. తెలుగుజ్యోతి సంపాదకవర్గం తరపున.

- మీ కాశీనాథుని రాధ

# తెలుగుకళా సమితి - తెలుగు జ్యోతి

- డా॥ వైదేహి శశిధర్

"ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం" అని మహాకవి శ్రీశ్రీ పెదవి విరిచినా, మన మనుగడ, వ్యక్తిత్వ వికాసం, సంస్కృతి అన్నిటినీ మించి ఐడెంటిటీ మన చరిత్ర తోనే ముడిబడి ఉంది. తిలక్ అన్నట్లు "నిరంతర పరిణామ పరిణాహ జగత్కటాహంలో" మనది అని చెప్పుకో గలిగేది బహుశా మన చరిత్రే నేమో! తెలుగు కళాసమితి, మన తెలుగు జ్యోతి పాతికేళ్ళ ప్రాయంలోకి అడుగిడిన ఈ సందర్భంలో కొద్దిగా తెలుగు కళాసమితి కథా కమామీషా ముచ్చటించుకుందాం.

**ఆవిర్భావం**

1984లో న్యూజెర్సీ నాన్ ప్రాఫిట్ ఏక్ట్ కింద తెలుగు కళా సమితి సంస్థగా ఏర్పడింది.

**ప్రధాన ఆశయాలు**

1. ఆంధ్రప్రదేశ్‌లో ఎనభై మిలియన్ల ప్రజలు మాట్లాడే మన తెలుగు భాషని, మన తెలుగు భాషలోని సాహిత్యాన్ని పెంచి, ప్రోత్సహించి, పోషించటం.
2. తెలుగువారి కళలని, సాంస్కృతిక కార్యక్రమాలని ప్రోత్సహించటం.
3. అమెరికా, ఇతర దేశాల మధ్య సాంస్కృతిక రాయబారుల ద్వారా వారధులు కట్టి రాబోయే తరాలలో కూడా తెలుగు సంస్కృతిని పరిరక్షించి పరివ్యాప్తం చేయటం.

**కార్యవర్గం**

ఈ ఆశయాల్ని సాధించటానికి మన తెలుగు కళాసమితి సభ్యులు ప్రతి రెండు సంవత్సరాలకు తొమ్మిద్ది ట్రస్టీలను ఎన్నుకుంటారు. ఈ ట్రస్టీలు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారితో పాటు 5 గురు కమిటీ నిర్వాహకులని కూడా ఎన్నుకుంటారు. ఈ కార్యవర్గ సంఘం సమితి వ్యవహారాలకి సంబంధించిన కీలకమైన నిర్ణయాలు చేస్తారు. గత పాతిక సంవత్సరాలుగా మా తెలుగు కళాసమితికి తమ సేవలందించిన అధ్యక్షులకు, ఇతర కార్యవర్గ సభ్యులకు మా కృతజ్ఞతాభినందనలు.

ఆశయాలు, ఆశలు ఎప్పుడూ పగడాల పూతలతో అందంగా ఉన్నతంగానే ఉంటాయి. ఈ ఆశయాల్ని సాధించటంలో తెలుగు కళాసమితి విజయం పొందిందా అన్నదే ప్రశ్న. అయితే, ఈ ఆశయ సాధన వైపు మన ప్రయాణం నిరంతరమైనది. కొంతవరకూ దీనిలో విజయం సాధించామనే చెప్పవచ్చు. మన తెలుగు కళాసమితి సభ్యులు ఎంతో మంది విరామమెరుగక పరిశ్రమించే (కార్మికవీరులు కాదండోయ్) ప్రొఫెషనల్స్. వారి వారి వృత్తులలో బాధ్యతాయుతమైన స్థానాలలో ఉంటూ, ఇటు సంఘానికీ, అటు కుటుంబానికీ నిబద్ధత కలవారు. అయినప్పటికీ తెలుగు కళాసమితిలో కార్య వర్గ సభ్యులుగా, స్వచ్ఛంద సేవకులుగా, ఔత్సాహిక సభ్యులుగా ఎంతో ఆసక్తితో పనిచేస్తున్నవారు. కార్యక్రమాల ప్రణాళిక, నిర్వహణ, ప్రచారం మొదలైన పనులలో పాల్గొనటమే కాకుండా, తెలుగు జ్యోతికి తమ సృజనాత్మక, నిర్మాణాత్మక సహాయాన్ని అందించటం వంటి ఎన్నో విధులను సంతోషంగా చేస్తున్నవారు.

అయితే, తెలుగు కళాసమితి నిజమైన విజయం సభ్యుల నిబద్ధతలోనే కాక మన పిల్లలు, ముందు తరాలు ఈ కార్యక్రమాల ద్వారా ఏమి నేర్చుకుంటున్నారు అన్న విషయంలో దాగిఉంది. మన

పిల్లలు మన సాంస్కృతిక రాయబారులై విశ్వవిద్యాలయాల్లో, పాఠశాలల్లో మన సాంస్కృతిక కార్యక్రమాలని చురుకుగా నిర్వహించటం, మన సంస్కృతి తదితర విషయాలగురించి తెలుగు జ్యోతి తదితర పత్రికలలో వ్యాసాలు రాయటం చేస్తున్నారు. మన పద్ధతులని అర్థం చేసుకుని, గౌరవించి మన సంప్రదాయ రీతులలో వివాహాలు చేసుకుంటున్నారు. ఇండియా వెళ్ళినప్పుడు అందరితో కలిసి ఆనందంగా మన దేశాన్ని, సంస్కృతిని ఆదరించగలుగుతున్నారు. నిరూపించలేని విషయమైనప్పటికీ, మన రెండవ తరం పిల్లలలో ఈ అవగాహన మన తెలుగు సంఘం తోటీ, తెలుగు కళాసమితితో మన ఇన్వాల్వ్మెంట్ తోటీ ముడిపడి ఉందనటానికి సందేహం లేదు.

### తెలుగు కళాసమితి కార్యక్రమాలు

### సాంఘిక కార్యక్రమాలు

1. ప్రతి సంవత్సరం ఆగస్టులో తెలుగు కళాసమితి ఫామిలీ పిక్నిక్ నిర్వహిస్తుంది. సాధారణంగా పచ్చని పార్కులలో అందరూ కలసి ఇష్టాగోష్టి జరపటం, ఆటపాటలతో పాటు తోటి తెలుగువార్ని కలుసుకునే చక్కని అవకాశం.

2. సంవత్సరానికి ఒకటి రెండు సార్లు కొత్త తెలుగు వారితో పరిచయం పేరున ఒక గెట్ టుగెదర్ ఏర్పాటు చేయటం జరిగింది. ఇటువంటి చోట సాహిత్యం, సాంస్కృతిక రంగాలలో అభినివేశం ఉన్న కొత్త సభ్యులను కలిసే అవకాశం తెలుగు కళాసమితికి మన తెలుగు కమ్యూనిటికీ కూడా చాలా మంచిది.

3. తెలుగు జ్యోతిలో పెళ్ళిపందిరి అనే కాలమ్ ద్వారా తమ వివరాలను ఆసక్తి ఉన్నవారు ప్రకటించుకునే అవకాశం ఉంది.

4. ఇండియా నుంచి వచ్చే ప్రముఖ వ్యక్తుల్ని, కళ, సాహిత్యం, సైన్స్, సమాజసేవ, విద్య మొదలైన వివిధ రంగాలో నిష్ణాతుల్ని, గౌరవించటం తెలుగు కళాసమితి ప్రధాన సంప్రదాయాలలో ఒకటి. ఇప్పటి వరకూ వివిధ రంగాలో నిష్ణాతులైన వారికి తెలుగు కళాసమితి ఇచ్చిన పురస్కారాలు అవార్డుల పట్టిక మరొక పేజీలో చూడవచ్చు.

5. కమ్యూనిటీకి గొప్ప సేవ చేసిన వ్యక్తుల్ని కూడా తెలుగు కళాసమితి గుర్తించి గౌరవిస్తుంది.

6. సునామీ విపత్తు సంభవించినపుడు చురుకుగా విరాళాలు ప్రోగు చేసి సునామీ సహాయ నిధికి అందజేయటం, హెల్ప్ ఫౌండేషన్ ద్వారా అనాధ బాలలకు సహాయం, అమెరికా వచ్చి ప్రాణాపాయాలకు లోనైన విద్యార్థులకు, వారి కుటుంబాలకు సహాయం చేయటం వంటి సాంఘిక కార్యక్రమాలలో తెలుగు కళాసమితి పాల్గొనటం జరిగింది.

### సాహిత్య కార్యక్రమాలు

**1. తెలుగు జ్యోతి**

తెలుగు జ్యోతి తెలుగు కళాసమితి ముద్దుబిడ్డ. ప్రతి రెండు నెలలకీ ప్రచురించబడి అమెరికా, కెనడా, ఇండియాలో సభ్యులకి అందచేయబడే సారస్వత పత్రిక. ఈ పత్రిక సభ్యులకి, తెలుగు కళాసమితి కార్యవర్గ సంఘానికీ మధ్య సమాచార వారధి కూడా. తెలుగుజ్యోతి సంస్థాపక సంపాదకులు స్వర్గీయ శ్రీ కిడాంబి రఘునాథ్. ఆయనకు జ్యోతి పట్ల ఉన్న అంకిత భావం, నిర్వహణా సామర్ధ్యం శ్లాఘనీయం. ఎన్నో సంవత్సరాలు జ్యోతిని నిరాటంకంగా నడిపి ప్రవాసాంధ్రుల, నివాసాంధ్రుల రచనల్ని, మన్ననలని మెప్పుని విశేషంగా పొందారు. ఆయన ఆధ్వర్యంలో ఈ పత్రిక 1991లో కంప్యూటరైజ్డ్ తెలుగు స్క్రిప్ట్‌తో మరింత అందంగా రూపుదిద్దుకుంది. తెలుగుజ్యోతిలో యూత్ సెక్షన్ కూడా 1993-94 మధ్యలో పెట్టటం జరిగింది. వీరి అధ్వర్యంలోనే 100వ సంచిక 1992లో వెలువడింది. అందర్నీ విషాదంలో ముంచిన కిడాంబి గారి ఆకస్మిక మరణం తర్వాత 2003 నవంబర్

నుంచి భావరాజు మూర్తి గారు ప్రధాన సంపాదక బాధ్యతలు స్వీకరించి, కథల విభాగానికి శ్యామల దేవి దశిక, వ్యాసాలకు కాశీనాధుని రాధ, కవితల విభాగానికి డా॥వైదేహి శశిధర్, సాంకేతిక విభాగానికి అనంత సుధాకర్ గార్లతో కొత్త సంపాదక వర్గాన్ని 2004లో ఏర్పాటు చేసారు.

ఈ సంపాదక వర్గం 2004 నుంచీ ఇప్పటివరకూ తెలుగు జ్యోతిని మీ సహాయ సహకారాలతో వెలిగిస్తూ ఉన్నారు. తెలుగు జ్యోతి రచయితలను ప్రోత్సహించటానికి వివిధ పోటీలు గతంలోనూ, ప్రస్తుత సంచికలోనూ పెట్టటం జరిగింది. ఈ పోటీలకు అవసరమైన నిధులు సహృదయులైన సభ్యుల విరాళాలే. ప్రవాసాంధ్రుల జీవితాల్ని ప్రతిబింబించే కవితలకు, కథలకు, వ్యాసాలకే కాదు, కలలకు, ఆశయాలకు, ఆలోచనలకు కూడా వేదికగా ఉండాలని తెలుగుజ్యోతి ఆకాంక్ష. మరల యూత్ సెక్షన్ ప్రారంభించి మనభావితరాల వాళ్ళ ఆలోచనలకు వేదికగా కూడా తెలుగుజ్యోతిని పునర్నిర్మించాలని మా కోరిక. దాని సాఫల్యం మీ చేతుల్లో, మనందరి చేతుల్లో ఉంది. తెలుగు జ్యోతి పై నిర్మాణాత్మక విమర్శలు, మీ సూచనలు, మా కార్యక్రమాల నిర్వహణపై మీ అభిప్రాయాలు అందజేయండి.

## 2. సాహితీ సదస్సు

చాలా సంవత్సరాలుగా (1996) తెలుగు కళాసమితి రచయిత, కవి శ్రీ వేమూరి రామనాథంగారి నిర్వహణలో సుమారు రెండు నెలలకొకసారి చక్కని సాహితీ సదస్సులు నిర్వహించటం జరిగింది. ఇటువంటి సదస్సులకి వచ్చిన సాహితీ మిత్రులందరికీ సహృదయంతో ఆతిథ్యం ఇచ్చిన ఔత్సాహిక సభ్యులు ఎందరో! కొన్నాళ్ళుగా అంత తరచుగా ఈ సదస్సులు జరగక పోవటం సభ్యులందరూ ఆలోచించవలసిన విషయం. మరలా న్యూజెర్సీలో సాహితీ వెన్నెలలు కురిపించాల్సిన బాధ్యత మనందరిదీ.

సాంస్కృతిక కార్యక్రమాలు

## 1. ఉగాది ఉత్సవాలు

ప్రతి సంవత్సరం తెలుగు కళా సమితి, వసంతాన్ని తనవెంటబెట్టుకు వచ్చే ఉగాది ఉత్సవాలను ఏప్రిల్ నెలలో జరుపుకుంటుంది. స్థానిక కళాకారులు సమర్పించే వీనులవిందైన పాటకచ్చేరీలు, నాటకాలు, ప్రత్యేక అతిథుల సన్మానం ఉగాది కార్యక్రమాల్లో భాగాలు. అంతేకాదు, ప్రతి రెండు సంవత్సరాలకొకమారు సభ్యులు ఎన్నుకునే నూతన కార్యవర్గం ఉగాది ఉత్సవాలలోనే మొదటిసారిగా వారి బాధ్యతలు స్వీకరిస్తారు.

## 2. దీపావళి ఉత్సవాలు

ప్రతి సంవత్సరం తెలుగు కళాసమితి, దేదీప్యమానమైన దీపావళి సంబరాలని నవంబర్ నెలలో కన్నుల పండువగా జరుపుకుంటుంది. ఇండియా నుంచి వచ్చిన స్థానికంగా ఉన్న నృత్య, నాట్య కళాకారుల రూపకాలు, ప్రత్యేక అతిథులని ఆహ్వానించి సన్మానం చేయటం, లలిత సంగీత విభావరి, నాటకాలు దీపావళి కార్యక్రమంలో భాగాలు.

## 3. సంక్రాంతి సంబరాలు

ప్రతి సంవత్సరం తెలుగు కళా సమితి, న్యూజెర్సీని గడగడ వణికించే శీతాకాలంలో సంక్రాంతి సంబరాలను జనవరి నెలలో జరుపుకుంటుంది. ముచ్చటైన బొమ్మల కొలువులనీ, ఎందరో బాలగంధర్వులనీ, కూచిపూడి వారి సత్యభామలనీ, అలరులు కురియగ నాడె కుందనపు బొమ్మలనీ కమ్మని తెలుగుతో గేయాలు పద్యాలు గడగడ చదివే అల్లరి పిడుగుల్నీ, రకరకాల కళారూపాలలో రంగవల్లులు దిద్దే మన చిన్నారులని చూసి మీరందరూ ఆనందించటానికి సంక్రానితి పండుగని పూర్తిగా

పిల్లలూ, యూత్ పాల్గొనే కార్యక్రమాలుగా చెయ్యటం తెలుగు కళాసమితి ఆనవాయితీ, ప్రత్యేకత.

**4. త్రిమూర్తి డే**

వాగ్గేయకారులైన త్యాగరాజు, శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితార్‌లను స్మరించుకుంటూ పిల్లలు, పెద్దలు, సంగీతకారులూ కలిసి తమ సంగీత పుష్పాంజలులతో ప్రతి సంవత్సరమూ మార్చిలో త్రిమూర్తి డే జరుపుకుంటారు. అంతమంది సంగీతకారులు ఒకచోట చేరి తాదాత్మ్యంతో వారి గానామృతాన్ని శ్రోతలకు అందించటం గొప్ప అనుభవం.

ఇదీ స్థూలంగా తెలుగు కళా సమితి కథ, చరిత్ర.. ఆ చరిత్ర పుటలని అందమైన జ్ఞాపకాల పుష్ప గుచ్ఛంగా ఈ ఉగాది సందర్భంలో మీకందివ్వాలని మా కోరిక.

తెలుగు కళాసమితిని గురించిన మరిన్ని వివరాలు అంతర్జాలంపై tfas.net వద్ద చూడవచ్చు.

మరొక ముఖ్యమైన విషయం, మన సంస్కృతి మీద, భాష మీద అభిమానాన్ని, గౌరవాన్ని పెంచటమే మా ఉద్దేశ్యం కానీ వేరే బాషల మీద, సంస్కృతి మీద చిన్న చూపుని, విముఖత్వాన్ని పెంచటం కాదు. తెలుగు భాషని, వేషభాషలని, కట్టుబాట్లని మన ముందుతరాలకు పరిచయం చేసి వారిలో మన సంస్కృతి పైన సహజమైన మమకారాన్ని కలిగించటం మన లక్ష్యం అవ్వాలి కానీ నిర్బంధ శిక్షణ మన అభిమతం కాకూడదు. సంస్కృతి నిరంతరం మారుతూ ఉండే జీవవాహిని. మన సంస్కృతిలోని మంచి విలువల్ని కాపాడుకోవటం, ఇతర సంస్కృతులలోని సుగుణాలని అలవరచుకోవటం మన ముందుతరాలకి మనందరం నేర్పవలసిన తియ్యని బాధ్యత. ఆ బాధ్యతని మనం నిర్వర్తించి గొప్ప విలువలని మన ముందుతరాలకి అందించినరోజు మన సంస్కృతి అవిచ్ఛిన్నంగా సాగుతూనే ఉంటుంది. అదే తెలుగు కళాసమితికి, తెలుగు జ్యోతికి నిజమైన పుట్టిన రోజు పండుగ.

(తెలుగు కళాసమితి గురించి, తెలుగు జ్యోతి గురించి మౌలికమైన సమాచారాన్ని, ముఖ్య వివరాలను అందించటం ద్వారా ఈ వ్యాస రచనకు ఎంతగానో తోడ్పడిన శ్రీభావరాజు మూర్తి గారికి గౌరవపూర్వక ధన్యవాదాలు).

# TFAS AWARDS & RECOGNITIONS

## KV Rao-Jyothi Rao Awards

**Literature**

1979: Mahakavi Sri Sri
1986: Dr. G.K.Reddy
1987: Kalaprapoorna Ravuri Bharadwaja
1988: C.Narayana Reddy
1990: Ramavarapu Krishnamurthy Sastry
1991: Boyi Bheemanna
2003: Biruduraju Ramaraju

**Music**

1980: Mangalampalli Balamuralikrishna
1985: Mandolin Srinivas
1990: Lata Mangeshkar
1992: Dwaram Trust
2002: Nedunuri Krishna Murthy
2006: SP Balasubrahmanyam

**Culture and Arts**

1981: Vempati China Satyam, Nerella Venumadhav
1982: Bapu
1984: Tanguturi Suryakumari
1991: Nataraja Ramakrishna
1998: P.Bhanumathi
1999: SV Rama Rao

**Science**

1983: Velavarthi Nayudamma
1987: B.Ramamoorthy
2001: Govindappa Venkataswamy
2007: Ch. Gnaneswar Memorial Fund

**Other**

1989: Bezawada Gopala Reddy - for humanities
1993: P.Sainath - for Journalism
1994: G.Ram Reddy - for Education
1995: Ambati Bala Murali - for being the yougest physician
1996: Abid Hussain – for Administration
1997: Smt. Chennagantamma – for social service
1999: AS Raman – for Journalism
2000: K Sivananda Murty – for Social Service
2004: Smt. Sudha Murthy – for Philanthropy
2005: Malladi Chandrasekhara Sastry – Vedic Scholar

## Other TFAS Recognitions

TFAS recognized many people and honored them for their talents in various fields.

**Literature**

Arudra - Writer, Historian
Jalandhara Chandramohan - Writer
Nandivada Putlibai - Writer
Acharya Tirumala - Poet
Purnam Subrahmanya Sarma - Editor, Andhra Jyothi
Nagaphani Sarma - Avadhani
M.V.S. Sastry, Editor, Andhra Bhoomi
Kovela Sampatkumaracharya - Scholar

**Culture and Arts**

Alekhya Punjala - Dancer
S.P.Bala Subrahmanyam - Singer
Bapu - Artist, Movie Director
N.C.Bhanumathi - Singer
P.Bhanumathi - Movie Star, Singer
Chandra Mohan - Movie Actor
B.Gopalam - Singer
Vani Jayaram - Singer
Jandhyala - Movie Director
A.Kanyakumari - Violinist
Kala Krishna - Andhra Natyam
Sarala Kumari - Dancer
Gollapudi Maruthi Rao - writer, actor
Athmika Narayana Rao - Tabla
Padmanabham - Movie Actor
Padmini - Dancer, Movie Actor
B.V.Pattabhi Ram - Magician
G.V.Prabhakar - Light Music
Vedavathi Prabhakara Rao - singer
B.Rajanikantha Rao - Music Director (AIR)
S.Raja Rao - Mridangam
K.Rama Lakshmi - Writer
Uma Rama Rao - Dance Teacher
Vamsee Ramaraju & Troupe - drama
P.V.Ramanaiah Raja - Chairman, Raja Lakshmi Foundations

Prabha Ramesh - Dancer
S.P.Sailaja - Singer
Master Sanjay - Dancer
Ammula Saraswati - Violinist
K.Siva Prasad - Whistle Music
J.V.Somayajulu - Movie Actor
G.V.Subba Rao - Movie Actor
Tulasi - Movie Actress, Dancer
Nallamothu Satyanarayana - TANA President
Sharat Babu - Movie Actor
Kaikala Satyanarayana - Movie Actor

**Science & Education**

Nandiwada Krishna Murthy - Professor
Dr.Ramalinga Swamy - Former Director of All India Medical Intitute
V.V.Ramanatham - Professor, UN Official
B.Sarveswara Rao - Ex-V.C., Professor
Dyvagna Sarma - Numerologist

**Social Work**

Lavanam
Malladi Ramachandra Sastry
B.V.Parameshwara Rao
B.A.V.Sandilya
Malladi Subbamma

**Government Officials**

Acharya N.G. Ranga - M.P.
D.K.Samara Simha Reddy - Minisiter, AP
V.V.S.Subba Rao - Indian Consul, NY
P.Upendra - Union Minister
J.Vengala Rao - Ex. Chief Minister, AP
Mandali Venkata Krishna Rao - Ex. Minister, Gandhi Foundations
Chandrababu Naidu - Chief Minister

**Other**

Farookh Khodaiji - Table Tennis Champion

**TFAS recognized many of its own members in the 25 years for their service to community, art, music, dance and literature.**


**TFAS supported the following literary and community oriented foundations:**

Raja Lakshmi foundation, Madras, India;
Vegesna foundation for handicapped, Hyderabad, India;
HHH foundation (Heart and Hand for the Handicapped);
North-South foundation;
AVK Foundation (supporting Telugu drama and Literature in India);
Vanguri foundation of America (for Telugu literature in USA).

(Apologies for omissions of any names)

# తెలుగు జ్యోతి - తొలి సంపాదకుడు

**- శ్యామలాదేవి దశిక**



శ్రీ కిడాంబి రఘునాథ్ గారి ఆధ్వర్యంలో ప్రారంభమైన తెలుగు జ్యోతికి అప్పుడే 25 సం॥ నిండుతున్నాయి. ప్రవాసాంధ్రుల్లో వున్న రచయితలను, కవులను, సాహిత్యప్రియులను, తెలుగు భాషాప్రియులను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో స్థాపించబడిన పత్రిక ఈ తెలుగు జ్యోతి.

తెలుగు జ్యోతి రఘునాథ్ గారి ముద్దుబిడ్డ. కిడాంబి గారి సంరక్షణలో అల్లారుముద్దుగా పెరిగిన పాప తెలుగు జ్యోతి. రఘునాథ్ గారి శిక్షణలో సంప్రదాయబద్ధంగా పెరిగిన అచ్చమైన తెలుగు యువతి ఈ తెలుగు జ్యోతి. పాతికేళ్ళ పడుచుగా తెలుగు జ్యోతి ప్రారంభసంచికలు ఎంతో ఉత్సాహంతో మొదటినుంచి చివరి దాకా చదవడం నాకు బాగా గుర్తు. ఇప్పుడు తెలుగు జ్యోతికి పాతిక సంవత్సరాలు నిండుతున్న సందర్భంగా ఈ శీర్షిక రాస్తున్న నాకు నడివయస్సుతో పాటు నడుంనెప్పి, నీరసం, నిరుద్యోగం వగైరా వగైరా లాంటి లక్షణాలు ఎన్నో వచ్చాయి. ఇలా నేనే కాదు, ఎంతోమంది ప్రవాసాంధ్రులు తెలుగు జ్యోతితో పెరిగినవారే!

రఘునాథ్ గారు ఒక ఉన్నత ఆశయంతో ఈ పత్రికను స్థాపించడమే కాకుండా ఆయన వున్నంతవరకు ఎడిటర్ అనే పేరుతో మన సమాజానికి ఒక దిక్సూచిగా వుండేవారు. ఆయన ఎడిటోరియల్ కాలమ్ ఎప్పుడూ ప్రవాసాంధ్రులుగా మన కర్తవ్యాన్ని గుర్తుచేస్తుండేది. సమాజం చక్కగా ఎదగడానికి, మనం వేసే ప్రతి అడుగును పరిశీలించుకోవ డానికి రఘునాథ్ గారు తెలుగు జ్యోతిని ఒక చక్కని సాధనంగా మలిచారు. సంఘంలో జరుగుతున్న మంచి-చెడులను విశ్లేషిస్తూ మనకు స్ఫూర్తిని కలిగించే విధంగా చివరలో "మీరేమంటారు?" అంటూ ఒక ఆలోచనా బాణాన్ని విసిరేవారు పాఠకులమీద. ఆయనకు తెలుగు భాష అన్నా, సంస్కృతీ సంప్రదా యాలన్నా ఎంతో మక్కువ. పత్రికా సంపాద కుడిగా ప్రతినెలా బరబరా వుట్టినే కాగితం మీద రాసి అందరూ పాటించండీ అని కాకుండా, ఆయన స్వయంగా ఆచరించి చూపించి తెలుగు సమాజానికి ఆదర్శంగా నిలబడిన వ్యక్తి కిడాంబి రఘునాథ్ గారు.

ప్రవాసాంధ్రులుగా వచ్చిన మనం అందరం అన్ని సుఖాలతో పాటు జీవితంలో ఎన్నో ఎగుడు దిగుళ్ళు చూసాం, చూస్తున్నాం. తెలుగుజ్యోతి కూడా (మనలాగే ప్రవాసాంధ్ర పత్రిక కదా! ) సుఖాలతో పాటు కష్టనష్టాలను ఎదుర్కొంటున్నా, ఆశతో ధైర్యంగా ముందుకు నడుస్తున్నది. కిడాంబి రఘునాథ్ గారి సారధ్యంలో నిరాటంకంగా, సజావుగా నడచిన 'తెలుగు జ్యోతి' హఠాత్తుగా వీచిన పెనుగాలికి రెపరెపలాడుతున్న సమయంలో చేతులు అడ్డుపెట్టి ఆదుకున్నారు, శ్రీ భావరాజుమూర్తి గారు. అన్ని విధాలుగా ఎంతో అను భవము-సమర్థత కలిగిన 'నిండుకుండ' వంటి మూర్తి గారు పిల్లకాకుల్ని కమిటీలో వేసుకొని తెలుగు జ్యోతిని సరికొత్త వెలుగుతో గత ఐదు సంవత్సరాలుగా పాఠకులముందు వుంచుతున్నారు.

మన మధ్య పుట్టి, మనతో పెరుగుతూ, మనతో నడుస్తున్న తెలుగు జ్యోతి కలకాలం వెలుగుతూ వుండాలని కోరుకుంటున్నాం.

ప్రవాసాంధ్రులనే ప్రమిదలో సమాజమనే నూనెపోసి ఆలోచననే వత్తితో తెలుగు జ్యోతిని వెలిగించిన తొలి సంపాదకులు శ్రీకిడాంబి రఘునాథ్ గారు.

# ప్రీతి సల్లాపం

ఒక జాతి ఔన్నత్యం వేల సంవత్సరాలు చిరస్థాయిగా నిలబడి, తరతరాలు దాన్ని స్మరించుకుంటుందంటే, తన ఔన్నత్యాన్ని ఉన్నతీకరించటానికి ఆ జాతి నిరంతరం చేసిన కృషే అందుకు కారణం. సమూహాలు, వ్యక్తులు దేశాంతరాలు వెళ్లవచ్చు... వారి మధ్య కాలాంతరాలు గడిచిపోవచ్చు. కానీ, వారి అస్తిత్వ మూలాలు మాత్రం నీడలా వెన్నంటి ఉంటాయి. అమ్మకు దూరంగా అల్లంత దూరాన ఉన్నా, తల్లీ కొడుకుల మధ్య ప్రేమ ఎంత దృఢంగా పెనవేసుకుని ఉంటుందో... తాము ఎంత దూరంగా ఉంటున్నా, మాతృభూమిపై అనురాగాన్ని ఎంతగా పెనవేసుకుని ఉంటారో అనడానికి ప్రవాసాంధ్రులు నిరంతరంగా సాగిస్తున్న భాషా, సాహిత్య, సాంస్కృతిక సేవలు ప్రబల నిదర్శనాలు. ప్రపంచానికి మన జాతి అందించిన అనేకానేక విషయాలను విశ్వవ్యాప్తం చేయడంలో వారి తాపత్రయం ఎన్నదగింది. అందుకు నిదర్శనం ఇదిగో మీ ముందున్న ఈ సంకలనం.

ఈ సంకలనంలోని ప్రధాన అంశం 'ప్రేమ'. ఇది మనం సినిమాల్లో ప్రేయసీ ప్రియుల మధ్య చూసే ప్రేమ అనబడే ఆకర్షణ కాదు... సినిమాల్లోని విచిత్ర, విచ్ఛిన్న ప్రేమ అంతకంటే కాదు.. ఈ ప్రేమ విశ్వమయమైనది. ప్రేమకు ఆదిమూలాలమైన ప్రకృతి పురుషుల సాక్షిగా సృష్టిలో సమస్త జీవజాలం మధ్య కనిపించే వాత్సల్యం ఈ ప్రేమ. ప్రేమకు నిర్వచనం ఇది అని చెప్పడం సామాన్యుడికి సాధ్యమయ్యే పని కాదు. అది అక్షరాలకు అందని అనుభవం. భూమికి, ఆకాశానికిమధ్య విశ్వమంతటా వ్యాపించి ఉన్న ఆద్యంతాలు లేని భావనకు పేరు ప్రేమ. భక్తి, వాత్సల్యం, అనురాగం, అప్యాయత, దయ, అభిమానం ఇత్యాదులన్నీ కూడా ప్రేమకు రూపాంతరాలే. ఇందులో ఆర్ద్రత నిండి ఉంటుంది. ఇది ఒక్కొక్కరికి ఒక్కోరకంగా అనుభవంలోకి వస్తుంది. ఒక్కొక్కరి మధ్య విశిష్టమైన రీతిలో చిగురిస్తుంది. ప్రేమ ఎంత మధురం అన్నాడు ఓ కవి. నిజంగా ప్రేమ మధురమైంది! అవ్యాజమైంది. తన పుట్టుకకు కారణమైన తల్లితో, తనను ఉద్ధరించిన తండ్రితో సంతానానికి ఉండే ప్రేమ అనురాగ బద్ధమైంది. అయితే సృష్టిని కొనసాగించే పరిణామ క్రమంలో భార్యాభర్తల మధ్య చిగురించే ప్రేమ అన్నింటికన్నా ఉత్కృష్టమైనది. ప్రకృతి పురుషుల పవిత్ర ప్రణయానికి ఇహలోకంలో భార్యాభర్తలు ప్రతీకలు. భగవంతుడికి, భక్తులకు మధ్య ఉండే అవినాభావ సంబంధమూ ప్రేమే. దానికి కొలమానం లేదు. హద్దులు అంతకంటే లేవు... అది అనంతమైనది. అపూర్వమైనది. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రేమ నిత్య చైతన్య శీల.

ఈ చైతన్యానికి మూర్తిమంతమైన రూపం బృందావనమాలి అయిన శ్రీకృష్ణుడు. దేవకీ యశోదలకు పుత్ర వాత్సల్యాన్ని, బలభద్ర, సుభద్రలకు సోదర వాత్సల్యాన్ని, రుక్మిణీ సహిత అష్ట భార్యలకు భర్తృప్రేమను, గోపికారమణులకు ఈశ్వర చైతన్యాన్ని, రేపల్లెకు, ద్వారకకు సామరస్యాన్ని అందించిన ప్రేమ స్వరూపుడు శ్రీకృష్ణపరమాత్ముడు.

బృందావనంలో గోపికలు శ్రీకృష్ణుడి పట్ల ప్రేమ వివశులై ఉన్నారట. ఆ ప్రేమ ఏ స్థాయికి చేరుకుందంటే వారి శ్వాస ప్రాణాలు శ్రీకృష్ణుడే అయిపోయాడు. ఆయన కోసం వారి శారీరక క్రియలన్నింటినీ వదులుకున్నా కూడా. సామాన్యమైన లోక ధర్మాలను సైతం త్యజించారట. లోకనిందనుంచి తప్పించుకోవటానికి తిరిగి తమ సంసారాలను

చక్కదిద్దుకోవటానికి గోపికలు శ్రీకృష్ణుని మరచిపోవాలని ప్రయత్నిస్తున్నారట. ఈ విషయం తెలుసుకుని నారద మహర్షి ఒకనాడు వారి దగ్గరకు వెళ్లాడట. అక్కడ ఒక గోపిక ప్రాణాయామం చేస్తున్నది. మరొక గోపిక ఆసనాలు వేస్తోంది. ఇంకో గోపిక శీర్షాసనం వేసింది. వేరొక గోపిక ధ్యానం చేస్తున్నది. వీరందరినీ చూసి విస్తుపోయిన నారదుడు వారిని సమీపించి "మీరు ఏమిటి చేస్తున్నారు? శ్రీకృష్ణ భగవానుని మీ హృదయంలో స్థిరంగా వదిల పరచుకోవాలని ఈ యోగం ప్రారంభించారా?" అని అడిగాడట. అప్పుడు ఓ గోపిక "ఓ మహర్షీ! ఆ పేరెత్తవద్దు.. ఆ పేరెత్తితే మా సాధన భగ్నమైపోతుంది. ఆ పేరుగలవాణ్ణి మా హృదయంలో నుంచి బైటికి వెళ్ల గొట్టడానికే మేము ఇదంతా చేస్తున్నాం అన్నదిట. ఆ గోపికలు శ్రీకృష్ణుని యందే తమ సంకల్పాలు, వికల్పాలు నిలుపుకున్నవారు కాబట్టే ఇంత వ్యథ చెందాల్సి వచ్చింది. ఆయన్ను ఎంత గాఢంగా తమ మనసుల్లో స్థాపించుకున్నారో కదా అని నారదుడు ఆశ్చర్యపోయాడట. అలాంటి కృష్ణుడికి హ్లాదినీ శక్తి, మూల ప్రకృతి రాధికగా అవతరించింది. ఆమె బృందావన పట్టమహిషి. గోపికలంతా ఆమె కాయవ్యూహంలోని వారయ్యారు. వారిది పరిశుద్ధమైన ప్రేమ. సంపూర్ణమైన త్యాగ శక్తి వారి ప్రేమకు ఉంది. అలాంటి ప్రేమే కామాన్ని నాశనం చేస్తుంది. తమ మనస్సును, తనువును, లోక, పరలోక సుఖాలన్నింటినీ త్యాగం చేస్తారు. ఉజ్జ్వల రసవైచిత్రికి బృందావనం ఆధారభూతం.

ఇంత ఉదాత్తమైన ప్రేమ భావనకు జగద్గురువైన శ్రీకృష్ణుడి రాసలీలలను భాగవతం ద్వారా అందించిన తెలుగుల పుణ్యపేటి మహాకవి బమ్మెర పోతనకు ఏమిచ్చి ఋణం తీర్చుకోగలం?

ఒక కొమ్మకు పూసిన పువ్వుల మధ్య అనురాగం ఎలా ఉంటుందో, ఒక కడుపులో పుట్టిన వారి మధ్య ప్రేమ అలాగే విరబూస్తుంది. అదే సౌభ్రాత్రం. ఈ సౌభ్రాత్ర భావన కుటుంబం నుంచి సమాజం పైనా, సమాజం నుంచి తన ఊరి పైనా, తన జాతిపైనా, తన భాషపైనా, తన దేశం పైన ప్రేమ కలిగిస్తుంది. మానవ సమాజంలో సామరస్యాన్ని, సమతూకాన్ని కలిగించేది ప్రేమ. సామరస్యం అంటే సమ రసం. అంటే ఒకే రకమైన అనుభవం. ఇద్దరి మధ్య ఒకే రకంగా చిగురించే అనుభవం పేరే ప్రేమ. ఈ ప్రేమ ఉన్న చోట ఎంతటి గాయానికైనా చోటుండదు. అలాంటి ప్రేమను విషయంగా తీసుకుని ప్రవాసాంధ్రులు అపురూపమైన సంకలనానికి పూనుకోవటం విశేషం. ఈ సంకలనంలో విశ్వంలో మనకు కనిపించే అన్ని రకాల ప్రేమ భావనలను ఉదాత్తంగా ప్రతిబింబించే ప్రయత్నం ప్రతి వ్యాసంలోనూ, శీర్షికలోనూ, కవితలోనూ, కథలోనూ కనిపించింది. ప్రతి ఒక్కదాన్నీ కొలమానం వేసి చూడలేమేమో కానీ, ప్రతి ఒక్కటీ ఇందులో ఎన్నదగినదేనని చెప్పవచ్చు. ప్రామాణికంగా హెచ్చుతగ్గులుండవచ్చేమో కానీ, ప్రేమైక భావనను మనసు విప్పి చెప్పటంలో మాత్రం ప్రయత్న లోపం లేదు. ప్రవాసాంధ్రులు నిండైన ప్రేమను ప్రత్యక్షరంలో నింపి మీ ముందుంచుతున్న సంకలనం ఇది. ప్రేమగా ఇస్తున్న ఈ చిరు పొత్తాన్ని... ప్రేమతో స్వీకరించండి.

**-కోవెల సంతోష్‌కుమార్**

# సిరిమల్లి

- బేతవోలు రామబ్రహ్మం

నేనే నీవని, నీవే
నేనని, తెగ బాసలెన్ని నేఁ జేసితినో!
నేనై ప్రేయసి జడను
న్నాన? సొగసుఁ గూర్చినాన? నా సిరిమల్లీ!

ఏనానరించినట్టి పనులేనిడినట్టి
కవోష్ణ చుంబనా
లేనిడుఁ గౌఁగిలింత లివి యెల్ల
హృదంతరమందు నెవ్వరున్
గాననిచోట మూల్గునవె గాక,
అవెల్లను మీవలెన్ ప్రియా
వేణి నలంకరించునె నవీన వి
ధంబున? మల్లికామణీ!

నా దయితామణిన్ వలచినావని,
కొప్పునఁ గూరుచుంటివం
చేఁ దలపోసి నీపై నొకించుక
యీసును బూనినాఁడఁ, గా
నీ, దయఁబూని యామె నను నిన్నును
నొక్కటిచేసె, నీదు నా
మోదమునెల్లఁ గ్రోలితిఁ బ్రమోదము
నందితి మల్లికామణీ!

ఏనానరించినట్టి యొకయింతటి
తుంటరి పన్కి నల్గి న
న్నా ననబోఁడి తాను విడనాడి చ
టుక్కునఁ బోయెఁగాని, నీ
వో నవ మల్లికా! విడిచిపోవన్
నాశిక నంటియుండి యే
దేనొక నూతనానుభవమిచ్చితి
వంజలి నీకు మల్లికా!

నా పలుకుల్ గణించి-విడనాడక
నా ప్రియురాలి వేణికిన్
గాపుగనుందువేని, అలుకల్గను
వేళల రాయబారివై
ప్రాపు వహింతువేని, అల బ్రహ్మను
వేడెద నన్నికారులం
దేపుగ నుండునట్టి వరమిమ్మని
నీకయి మల్లికామణీ!

తెలుగు జ్యోతి రచనలపోటీలో ప్రథమ బహుమతి పొందిన కథ
పురస్కార ప్రదాతల శ్రీమతి ప్రభా రఘునాథన్, బెడ్మినిస్టర్, న్యూజెర్సీ

# అమ్మ కోరిక

**- డొక్కా ఫణికుమార్**

మాటల మధ్యలో నాన్న "ఒరేయ్, ఇదిగో మీ అమ్మేదో అడుగుతుందిట'' అంటూ ఫోను అమ్మకిచ్చారు. "చెప్పమ్మా, ఏంకావాలి?" అన్నాన్నేను. "ఏమీ లేదురా చిన్నా, పిల్లల్నందర్నీ ఓ మాటు చూడాలనుందిరా, వచ్చే వారం దీపావళి కదా, నీకేవైనా ఓ వారం సెలవలు దొరుకుతాయంటావా?..'' అంది అమ్మ తటవటాయిన్నా. "సెలవలు దొరుకుతాయి, టిక్కెట్లే చూసుకోవాలి" అంటూంటే అమ్మ అందుకుని "అందరూ వద్దు లేరా. ఇప్పటి కిప్పుడు అన్ని టిక్కెట్లు దొరకడం కష్టమే, పోనీ నువ్వొక్కడివైనా..''. అంతలో వెనకనించి నాన్న అందుకున్నారు" నీ లౌక్యం మండినట్టే వుంది, వాడికి నేను చెబుతానుగానీ, నువ్వు కిందకెళ్ళి పాలుపోయించుకో, పాలవాడిందాకణ్ణించీ అరుస్తున్నాడు కాకిలాగ'' అని ఫోను తీసుకుని, కాస్త గొంతు తగ్గించి "ఒరేయ్ చిన్నా, మనమంతా పది పన్నెండేళ్ళక్రితం దీపావళి ఎల్లా జరుపుకున్నామో, ఈ సారి దీపావళి అచ్చం అల్లాగే జరుపుకోవాలని మీ అమ్మేదో పిచ్చికోరిక కోరిందిరా. పాపం వెఱ్ఱిది, ఎప్పుడూ ఏదీ కావాలని అడగదు, ఏ కళనుందో, అడిగింది కదా అని నేనూ సరేన న్నాను.



లండన్ నించి బాబిగాడు, ఆస్ట్రేలియా నించి అమ్మలూ వచ్చే శనివారం వస్తున్నా మని నిన్ననే కన్ఫర్మ్ చేసేసారు. ఇహ నువ్వు అమెరికానించి ఈ ఆదివారం దిగడం, పై ఆదివారం వెళ్ళిపో వడం. మనం ఐదుగురమే వుండాలిట, అదీ విషయం. మళ్ళా ఈ మాటలన్నీ కోడలు దగ్గర అనకు, పాపం బాధ పడుతుంది." "సరే నాన్నా, నేను మేనేజ్‌చేస్తాను. ఇవాళే టిక్కెట్టు బుక్ చేసి, రేపు కన్ఫర్మ్‌చేస్తాను మీకు. ఈ కోరికేదో బానేవుంది..'' అన్నాను నవ్వుతూ. "అప్పుడే ఏం చూసావు. ఇక్కడ దిగాక చూద్దురుగాని తమాషా. సరే నువ్వు టిక్కెట్టు సంగతి చూసి ఫోను చెయ్యి, వుంటాను'' అంటూ ఫోను పెట్టేసారు నాన్న...

---

విమానం కుదుపుకి మళ్ళీ ఈ లోకంలోకొచ్చాను. అప్పుడే హైదరాబాదులో దిగిపోతోంది విమానం. అరగంటలో లగేజీ తీసుకుని బైటికొచ్చేసరికి, దూరంగా చెయ్యూపేస్తూ పట్టుచీర కట్టుకుని అమ్మ, పక్కనే నాన్న. బయట బాబిగాడు అప్పటికే టాక్సీ మాట్లాడేసి ఎదురుచూస్తున్నాడు. "ఎందుకే అమ్మా ఇంత అర్థరాత్రి నువ్వు రావడం, నాకేవైనా కొత్తేవిటే?'' అన్నాను. "మీకు పాతైనా,

మిమ్మల్ని రిసీవ్ చేసుకోవడం మాకెప్పుడూ కొత్తేరా బడుద్దాయీ'' అంది అమ్మ. నాన్నతోటీ, అమ్మతోటీ కబుర్లు చెబుతూ "పాపం, అమ్మల్నొదిలేసారేం, దాన్ని కూడా తోలు కొచ్చేయాల్సింది'' అన్నాను నవ్వుతూ. అందరం ఇల్లు చేరాం. కబుర్లు చెప్పుకుని పడుకునే సరికి ఏ ఐదో అయ్యింది. మర్నాడందరూ తెమిలే సరికి అపరాహ్ణమైంది. నాన్న చెప్పడం మొదలుపెట్టారు.

"సరే, ఇంక మిగిలిన తమాషా వినండి. రేపట్నించీ మన దినచర్య ఇది. తొమ్మిది గంటలకల్లా బాబిగాడు నూటూ, బూటూ తొడుక్కుని ఆఫీసుకెళ్లిపోవాలి. తొమ్మిదింపావుకి.. ఒరేయ్‌చిన్నా, నువ్వు బేగ్ తగిలించుకుని, ఇంజనీరింగు కాలేజీకెళ్లిపోవాలి. తొమ్మిదిన్నరకి నేను స్కూటరు మీద అమ్మలునెక్కించుకుని వెళ్ళి, దాన్ని కాలేజీలో దింపేసి, ఆఫీసుకెళ్ళిపోవాలి. అందరికీ అమ్మ లంచి బాక్సులిస్తుంది, తీసుకుని వెళ్ళాలి. మళ్ళీ నాలుగింటికి చిన్నా, ఐదింటికి నేనూ, అమ్మలూ, ఆరింటికి బాబీ వెనక్కి రావాలి.'' "బావుంది, బావుంది, కానీ అంతసేపు మనం బైట ఏం చేద్దాం?'' అన్నాడు బాబి. "నువ్వు ముందెళ్ళి ఆ మొగలో ఇరానీ హోటలు దగ్గర వుండు. కాసేపయ్యాకా చిన్నా వస్తాడు కదా, ఇద్దరూ కలిసి ఏ విశాలాంధ్రకో, సంగీత్‌సాగర్‌కో పోయి మీక్కావలసిన పుస్తకాలూ, డీవీడీలూ కొనుక్కోండి. నేనూ, అమ్మలూ షాపింగుకి పోతాం. ఎంతా..., సోమ, మంగళ, బుధ.. మూడ్రోజులే. గురువారం దీపావళి, బెంగుళూరులో ఇండియా ఆస్ట్రేలియా క్రికెట్టు మాచ్చిని. శనాదివారాలు మళ్ళీ ప్రయాణాల హడావిడే..'' అన్నారు నాన్న. మర్నాడు సోమవారం ఉదయం నేనూ, బాబీ హోటలు దగ్గిర కలుసుకున్నాం. "నాన్న శుక్రవారం గురించి చెప్పలేదు, ఎందుకు?'' అడిగాన్నేను. "నాకూ అదే అర్థం కావట్లేదు'' అన్నాడు చిన్నా. శుక్రవారం గురించి ఎవరు చెప్పగలరో ఆయన దగ్గిర కెళ్ళాం. విషయం అర్థమైంది. ఆ తరువాత మూడు రోజులూ ఎల్లా గడిచిపోయాయో తెలియదు. గురువారం పగలంతా క్రికెట్టు చూస్తూ, గోలచేస్తూ గడిపేసాం అందరం. టీవీ సౌండులో ఒకళ్ళమాట ఇంకొకళ్ళకి వినపడటమే కష్టంగా వుంది. అమ్మ అరగంట కోసారి టీ, గంటకోసారి తాయిలాలూ తెచ్చి ఇచ్చింది. మేం వస్తున్నామని స్వయంగా చిచ్చుబుడ్లూ, మతాబులూ, జువ్వలూ కట్టి వుంచారు నాన్న. రాత్రి మేము అవన్నీ కాలుస్తూంటే, ఇంటిముందు ప్రమిదల్లో దీపాలు వెలిగించారు అమ్మా, అమ్మలూ. ఒక్కసారి అందరం నిజంగానే పదేళ్ళు వెనక్కెళ్ళిపోయాం. ఏదో కాలయంత్రంలో ఎక్కేసి వెనక్కెళ్ళిపోయిన అనుభూతి. అమ్మ కళ్ళలో మెరుపు ముందు దీపాలూ, దివిటీలూ వెలవెలబోయాయి. శుక్రవారం వచ్చేసింది. పదిగంటలకల్లా మావయ్య కారు సిద్ధంగా వుంది. "ఏమీ లేదురా, మామూలు చెకప్పే, మధ్యాన్నానికల్లా వచ్చేస్తాను'' అంటూ బాబిగాణ్ణీ, నన్నూ, అమ్మలునీ ముద్దుపెట్టుకుని కారెక్కింది అమ్మ. పక్కనే నాన్న కూర్చున్నారు. కారు వెళ్ళిపోయింది. వెంటనే అందరం ఫోను దగ్గిరికి పరిగెత్తాం. సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రికి ఫోను చేసి స్పెషలిస్టు డాక్టరు గారితో మాట్లాడాం. "మీకు తెలుసును కదా, ఈ ఓపెను హార్టు సర్జరీలు మేము ప్రతి రోజూ చేస్తూంటాం. ఏమీ భయపడాల్సిన పనేలేదు. జస్ట్ కొన్ని గంటల్లో పూర్తైపోతుంది. వాల్వ్‌కొద్దిగా బ్లాక్‌అయ్యాయి, సోమవారం చెప్పాను కదా, డోంట్‌వర్రీ, వుయ్ విల్ టేక్ కేర్.'' అన్నారు మా వీధిలో కాపురముండే డాక్టర్ కృష్ణారావు గారు. ఆపరేషన్ పూర్తైంది. శనివారం ఉదయానికల్లా అమ్మ మాట్లాడగలిగింది. "ఏరా చిన్నా, మీకు ముందే తెలుసునా?'' అంది అమ్మ అనుమానంగా. "లేదే, తెలియదు'' అన్నాన్నేను. "వుత్త, వెధవలు మీరిద్దరూ తోడుదొంగలు, మీకు తెలిసే వుంటుంది..'' అంది నవ్వుతూ. రాత్రైంది. నాన్నా, అమ్మలూ ఇంటికెళ్ళారు. బాబిగాడు కాఫీ తీసుకురావడానికి కిందకెళ్ళాడు.

అమ్మ పక్కనే నేనున్నాను. "చిన్నా... మీరంతా అమ్మ యిలా ఎందుకు చేసింది? అనుకుంటున్నారు కదా. చెబుతాను విను. మొన్న దసరాల్లో గుళ్ళో లలితా సహస్రం చదివొస్తూంటే ఉన్నట్టుండి ఆయాసమొచ్చేసి, ఊపిరందకపోతే, నాన్న మన కృష్ణారావుగారికి చూపించారు. ఆయనేమో రెండ్రోజులు పరీక్షలన్నీ చేసి, ఆపరేషనన్నాడు. గుండె ఆపరేషనంటే ఏమైనా జరగచ్చును కదా, అప్పుడు నాకనిపించింది - నేను చచ్చిపోతే ఎల్లాగా? అని. చావందరికీ వస్తుంది, కానీ, అదీ ప్రశాంతంగా, కోరికలు తీరిననాడొస్తే అందరికీ హాయి - అనుకున్నాను. నాకింకా తీరని కోరికలేవిటా అని చాలా ఆలోచించాన్రా. ఏవీ తట్టలేదు. నాకన్నింటికన్నా నచ్చిన పనేదైనా చెయ్యాలనిపించింది. అదేవిటో తెలుసా, మా నాన్న గుండెలమీదెక్కి ఆయనతో ఆడుకోవడం. ఇప్పుడు నేను ఆయన దగ్గరకెళ్ళే వయసే గానీ, ఆయన రాలేరుగా, అందుకే దాని తరువాత ఇంకేమిటిష్టవా అని ఆలోచించాను. మీతోటీ, నాన్నతోటీ సమయం గడపడం ఇష్టమనిపించింది. అందునా బాబిగాడికి వుద్యోగం వచ్చేసి, నీ ఇంజనీరింగు పూర్తైపోతున్న రోజులు తిరిగి ఒక్కసారి గడపాలనిపించింది. ఎందుకంటే, - వాడు సెటిలైపోయాడు, నువ్వింజనీరైపోయి సెటిలైపోతావనే ధైర్యం, అమ్మల్ని చూసుకోవడానికి నాన్న, అందొచ్చిన ఇద్దరు అన్నలూ వున్నారనే ధైర్యం, ఒక భద్రతా భావం. దేనికీ లోటులేని ఒక గొప్ప జీవితాన్ని నాకిచ్చాడురా దేవుడు. దేవుడిలాంటి మీ నాన్ననీ, దేశాల్నేలే బిడ్డల్నీ - బంగారమంటి కుటుంబాన్నిచ్చాడు దేవుడు. అందుకే ఆయనకి కృతజ్ఞత చెప్పుకోని రోజు లేదు. ఈ ఆపరేషను పుణ్యమా అని నాకేదైనా అయితే, అయ్యో అమ్మని చూడలేకపోయామేనని మీరంతా బాధ పడతారని రమ్మన్నాన్రా. అందరినీ ఇబ్బంది పెట్టడం ఇష్టం లేకే, మిమ్మల్ని మాత్రమే రమ్మన్నది. మరేంకాదురా. మిమ్మల్ని పొద్దున్నే బయటికి పంపేయడం, సాయంత్రం రమ్మనడం, లంచి బాక్సులివ్వడం ఇవ్వన్నీ పిచ్చి పనులే. కానీ ఆ పనులు ఎం... త ఆనందాన్నిచ్చాయో మీకు తెలీదురా. ఈ నాలుగు రోజుల్లోనూ నేను జీవితంలో ఆనందాన్నంతా అనుభవించేసాన్రా. ఇహ ఇప్పుడు ఆ పైవాడు ఎప్పుడు రమ్మంటే అప్పుడు రెడీ... సరే, కొంచెం నిద్దరొస్తోంది, బాబిగాడొస్తే ఇద్దరూ కాస్త కాఫీ తాగి, అలా బైట తిరిగి రండి, ఇంకేం భయంలేదులే" అంటూ నిద్రలోకి జారుకుంది అమ్మ. అమ్మ ఎంత పిచ్చిది!!

ఈ ప్రపంచమంతా అల్లాంటి పిచ్చివాళ్ళతో నిండిపోతే ఎం...త బాగుండును!!


**శ్రీనివాస ఫణికుమార్ డొక్కా**

స్వస్థలం అమలాపురం. హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ నుంచి M.S. Solid State Physics, SPSU (Atlanta) నుంచి M.S.Computer Science చేశారు. ప్రస్తుత నివాసం అట్లాంటా. ఇ-మెయిల్ phanidokka@yahoo.com

**YOGA SANGEETA**

PRESENTS

Yoga Sangeeta

# GURU PURNIMA CELEBRATIONS &
# MEDITATION AND HEALING MUSIC CONCERT

BY

**HIS HOLINESS**

## SRI GANAPATHI SACHCHIDĀNANDA SWĀMIJI

AND MUSICIANS

**<u>Guru Purnima</u>**


**Friday, July 18, 2008**
**Royal Albert's Palace**
**Times: 9:00 AM & 6:00 PM**

**<u>Meditation Music Concert</u>**

**Saturday, July 19, 2008, 6:00 PM**
**Lincoln Center, NYC**

**For Tickets to the Concert & FULL details:**

**Phone: 609-286-9634**
**Email: mail@yogasangeeta.org**
**Website: www.yogasangeeta.org**




**A Divine Guide, Sadgur**
**& a Celestial Musician**

*SRI SWAMIJI is a great Yogi and a Saint. He is propagarting Dharma through a multitue of means across the globe. He is renowned for His 'Meditation and Healing' Music also. The great Yogi plays healing RAGAS on an electronic synthesizer, accompanied by musicians on classical, Indian instruments.*

For more info on Sri Swamiji's mission:
visit **www.dattapeetham.c**

# Global MD Services

*Security Camera's, IT, Medical Billing & More*




**Lowest Prices Around!**

## We specialize in:

- Security Systems installation
- Home Theater Systems installation
- Sound Systems installation
- DVR System installation
- Web Design

**Free Estimates!**

**Quality Service!**



www.globalmdservices.com

**Phone: 732-616-5228**
**Fax: 253-660-5228**
E-mail: victor.mitra@gmail.com

**Srinivas S. Vasireddi M.D., FACP**
**Diplomate American Board of Gastroenterology**
Affiliated with Robert-Wood Johnson University Hospital,
JFK, RBMC (Old Bridge) &Bayshore Hospital

SPECIALIZED IN ALL DIGESTIVE SYSTEM AND LIVER DISORDERS

**Reliable Care From A Name You Can Trust**
Offering State-Of-The-Art On Site Testing

***Capsule (Camera-Pill) Endoscopy***
Breath Tests for Lactose Intolerance & Bacterial Infections
Breath Tests for Ulcer Bacteria (H.Pylori)
Wireless Heartburn Monitoring; Gastroscopy and Colonoscopy

CONVENIENT HOURS DAILY : MONDAY - FRIDAY : 9 TO 6 PM
WE PARTICIPATE IN ALL PLANS
Web: WWW.mydoctor.com/vasireddi
**SERVING MIDDLESEX & MONMOUTH COUNTIES**

Tel: 732-888-4800
Fax: 732-888-4779
668 N. Beers Street, Ste. 101
Holmdel, NJ 07733
(Ext 117 off GSP)

Tel: 732-205-9886
FAX: 732-205-9887
Bridgepointe, Bldg. D
205 Bridge Street
Metuchen, NJ 08840 (Exit 2A off 287)

**Asalatha "Asha" Vikuntam**
Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**
**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

తెలుగు జ్యోతి రచనలపోటీలో ప్రథమ బహుమతి పొందిన కవిత
పురస్కార ప్రదాత శ్రీ నరసింహ దేవర సత్య శశిధర్, ఫ్రీహోల్డ్, న్యూజెర్సీ

# అలిగితివా...

- నిషిగంధ



నవ్వుతూ పలకరించే
నడుమ్మీద పుట్టుమచ్చ
ముఖం చాటేస్తే
వాలుజడలోని ముద్దమందారం
ముభావంగా చూసింది..
కాలిమువ్వలూ చేతిగాజులు
మధ్య మౌనం
మందాకినిలా ప్రవహిస్తూ...

రాయబారానికి పంపిన
మల్లెలూ మరువం
పూజగదిలో బందీలై

శిశిరం తలుపు తోసుకుని
ఇంట్లోకొచ్చినట్టు
అర్థం కాని స్తబ్దత..

వేడికోలు చూపుల్ని
ఇంక మోయలేనని
గాలి భీష్మిస్తే
గుండె పట్టేసి...
దైన్యం గొంతులోకి జారి
'నన్ను క్షమించవూ'!

లిప్త మాత్రంలో నన్ను చుట్టేసిన
నీ ఒంటి మెత్తదనం
'అసలెందుకూ' అంటున్న
మెదడుని కప్పేస్తుంటే..

నీరెండ మెల్లగా
గదిలోంచి తప్పుకుంది!

**నిషిగంధ**


పుట్టింది, పెరిగింది విజయవాడలో. మయామీ యూనివర్సిటీలో సిస్టంస్ ఎనలిస్ట్‌గా పనిచేస్తున్నారు. మయామీ, ఫ్లోరిడాలో నివాసం.

తెలుగు జ్యోతి రచనలపోటీలో ప్రథమ బహుమతి పొందిన
స్వానుభవ శీర్షిక పురస్కార ప్రదాతలు సిలికానాంధ్ర సంస్థ

# అమ్మా - నాన్న - మరుపులేని అనుభూతి

- డొక్కా రాఘవ

మధ్య తరగతి సాంప్రదాయ కుటుంబంలో పెరిగాను నేను. ఆ రోజుల్లో మాది చిన్న కుటుంబం అనే చెప్పచ్చు.. నేను, మా అన్నయ్య, మా చిన్న చెల్లెలు.. బాల్య స్మృతులు మధురంగా తలుచు కోడానికి సరి పోయేటంత సంపద. యాభైసంవత్సరాల క్రితం మధ్య తరగతి కుటుంబంలో ఉండే క్రమశిక్షణ మా ఇంట్లో కూడా ఉండేది. మేము నిత్యజీవితంలో నేర్చు కోవలసిన పాఠాలకి మా నాన్నగారు కొన్ని విచిత్రమైన పద్ధతులు వాడేవారు... అవి ఒక్కోసారి కఠినంగా ఉండేవి. జీవితమంతా నన్ను నడిపించిన, నేను మర్చిపోలేని సంఘటన ఇది.



అది నేను మద్రాసులో కేసరిహైస్కూల్లో ఆరవతరగతిలో చేరిన మొదటి రోజు.. ప్రొద్దున్నే మా నాన్నగారు నన్ను పిలిచి, "నీకు చదవడం వచ్చు కదా!" అని అడిగారు.

"ఐదోక్లాస్ అందరికంటే ఎక్కువ మార్కులతో పాసైన నన్ను అలా అడుగుతారేంటి?" అనుకుంటూ నేను సంకోచంగా తలూపాను. వెంటనే ఆయన చేత్తో రాసిన ఒక మాప్ డ్రాయింగ్ కాగితం ఇచ్చారు. అందులో వీధులపేర్లు, మా ఇంటినించి కేసరి స్కూల్‌కి ఎలా వెళ్ళాలో.. వివరంగా రాసుంది. అయోమయంగా ఆయన కేసి చూశాను. ఒకసారి కాగితంకేసి చూసి తల ఊపారు. అంటే నేను ఆమాప్ చూసి ఒక మైలు దూరంలో ఉన్న స్కూల్‌కి నడుచు కుంటూ వెళ్ళాలన్న మాట. అప్పటి వరకూ ఇంటిప్రక్కన ఉన్న చిన్న బడికి తప్ప ఒక్కణ్ణే ఎక్కడికీ ఇల్లు వదిలి వెళ్ళలేదు. ఆ తలూపడంలో "ఎక్కడా ఆగకు, పరుగెత్తకు, వెనుతిరిగి రాకు'' అన్నమూడు సందేశా లున్నాయి. నాకు కాళ్ళల్లో వణుకు.. ఒళ్ళంతా చెమట్లు మొదలయ్యాయి.

అదేమీ పట్టించుకోనట్లు నన్ను తలుపుబైట వదిలి "వెళ్ళిరా" అని తలుపేసుకున్నారు మా నాన్నగారు. నేను కాసేపు అలాగే నిలబడి, కళ్ళల్లో నీళ్ళు ధారాపాతంగా కారుతుండగా, నడక మొదలెట్టాను. అలా ఎంతసేపు నడిచానో, ఎన్నిసార్లు భయపడ్డానో, ఎంత గాభరాపడ్డానో.. అదేమీ గుర్తు లేదుకానీ, అంత దూరంలో స్కూల్ బిల్డింగ్ కనిపించగానే కలిగిన ఆనందం మాత్రం బాగా జ్ఞాపకం ఉంది.


--- మిగతా 33వ పేజీలో

# నవ్వుల పారిజాతము

- కోవెల సుప్రసన్నాచార్య

పదిపదునైదు వర్షములు పాటిలు తీయని సాహచర్యమం
దదుకులు, త్రెంపు లేవొకననైనను, వీడని హార్దబంధమై
కుదురులు నొక్కటై, బ్రతుకు కోవెల నేనొకగంటనై పదిం
బదిగ సమర్పసేతు ఋతుపద్ధతు లిట్టటు సంచలించినన్

తొంబది పాళ్లు నాకుందగ్గరయ్యును
పారివారిక దురాపదలవలన
తనలోని తన తనమ్ముగ 'న హంకృతి' మోహ
మిరుల క్రొందెరల క్రమ్మింపు వలన
హంసమందున కాక మన్నట్టి యధ్యాస
పొడమి మిధ్యాతర్కబుద్ధి వలన
చిగురువెన్నెలలో పొగరుధూమచ్ఛటల్
కమురువాసనల సంగతులవలన
ఒక్క క్షణమెడమై రసచిక్కణాప
ఘనము సన్నిపాత జ్వర గ్రస్తమట్లు
సంకుచితమైన ఈ రాత్రి, చదలు నేన
యగుచు నిను గ్రమ్మిరక్షింతు నవసరమున



నిబ్బర మింత తెచ్చికొని నీరజచారుదృగంశువల్లరీ!
మబ్బులు క్రమ్ముకొన్నహము మాదిరి ప్రేమములోనదాచి,
బ్బిబ్బయినట్టిచిత్తమున - ప్రీతి, అసంగత కూడియుండగా
నిబ్బలితంపుపేక్ష వెలయించితి వెచ్చని యూర్పు సొగుటై

ఏలికవైతి విందనుక ఈరససంగత కావ్యమూర్తికిన్
ఏలికవైతి విందనుక నీ పులకాత్తరహః ప్రసక్తికిన్
ఏలినదింత యేలనిది యింత యటంచు వచింపలేను నా
పాలిటి నంజదీపమ! అపాంగ విలాసజయిష్ణు తాపసీ
సొగసులపల్లకీ, తడుముచున్ చనుదెంచితి చిత్తగోపితం
ధ గుహల చేదుదారుల నదమ్యరహోమధుకీల లేర్పడన్
పిగిలిన ఈ జనున్నున తపించిన వేళలు మేలుకొన్నవో

సగము వసంతమై విరిసి సాము సకర్దమవార్షు కాభ్రమై

అలుగుటయే యెరుంగని వియన్మృదు కోమలమందహాస వా
గ్విలసన, మాఘమాసమున విచ్చియు విచ్చని కుందమాలవై
అలరెదు, నేత్రకోణముల నాప్త నవారుణరేఖలొప్ప, నం
దెలు కరకంకణంబులు నదింవవు ముగ్ధము మౌన దీక్షలో

భర్తలు గొల్ల లీశ్వరుని గాఢ మహన్ము నెరుంగలేరు, ప్రే
మార్తలు వీరు దేహముల కావలి ప్రేముడికై తపింతురున్
ఆర్తవ జీవనంబున ననార్తవ పుష్పము తాచునిల్వగా
నేర్తురు వేణుగాన విపణీకృత నిత్యవినూత్న భావనన్


కోరికలల్లుకొన్న, నెలకూన శిరస్సున తాల్చియున్న మం
జీరమనోజ్ఞనాద వివశీకృతి కూర్చిన తల్లి, చూచు బం
గారపు రోచు తీయెడల కట్టిన ప్రీతిమయ ప్రపంచ మిం
పారునా నీకు నాకు నెలవై, కొలువై, తలపై, కలాపమై

ఈ విడియున్కి పేరునకె, ఏ యొకలిప్తయునీతలంపెశం
పావృతి కాంచనయ్యెడు, తదల్పనిమేషములల్లుకొందు ప
ద్యావళిగాగ, దివ్యమురహః ప్రియభావము మూర్తి కట్టగా
నావలె నీవు చిక్కబడినావా మనస్సున చంద్రరేఖవై

బాల శశిప్రభాకలిత పల్చని చెందొవవోని కన్నులున్
లాలిత ప్రాగ్దిశారుణ కలావము రెండగు నోష్ఠయుగ్మమున్
హేలగ పూలజల్లు కురియించిన నవ్వుల పారిజాతమై
శ్రీలోలయించి నామొగము చేసితి తావుల పుక్కిలింతగా

ఆలాపమ్ముల షట్పదుల్ స్వరవిశుద్ధాస్థాని వీణాధ్వనుల్
లీలాహుంకృతి హంసముల్ ఎడదసంలీనస్థితిన్ పొందగా
నాలో దాగియులోన, బాహ్యముగ మంద్రాకాశమై పొల్చినన్
పాలింపంజనుదెంచినావు జని యాప్తస్వాదు మంత్రంబవై

శప్తవై వేరులోకాన సాగిపోయి
అవతరించి సముద్ర గర్భానదాగి
వీడక హృదబ్జకర్ణిక వెలసి, విడియు
విడకయుందువు, శ్రీదేవి వేరురూప!



# KDB Inc

## Kasinadhuni Durgambabutchiah Inc

34 Struble Lane, Dover, N.J 07801

973-366-2177; Kdbvillage.Org

A Trust for Mentally Disabled Persons

**Mission:** Incorporated for the purpose of providing resources to improve the quality of life for learning disabled children and adults in India, U.S, and other countries. The help is provided in the form of funds for health, education, training, employment, family support research, and related services. The organization will also support other organizations that help learning disabled [mentally retarded] persons.

**Current project location:** Elakurru Village, Krishna Dt, and A.P, India

**Sample Activities:** Day school program with all support services, Pediatric, Gynecology, Neurology, and psychiatry clinics, Vaccination camps, and Health education camps.

**Our appeal:** We invite inquiries from undergraduate and graduate students in their junior or senior year in Health Care fields interested in working in a village- RURAL-Andhra Pradesh, India with the above institute for 4-8 weeks. Transportation and boarding will be provided for the selected candidate. Professionals also are welcome at their own fare.

**Contact information:** Rao & Radha Kasinadhuni- 973-366-2177; rkasinadhuni@yahoo.com

## Best Wishes to Telugu Jyothi

*from*

Cosmic

Stone & Tile Distributors

475 Jersey Avenue, New Brunswick, NJ 08901

**Tel: (732) 937 5400 Fax: (732) 937 6969**

www.cosmicstone.com

*Wholesale distributors of:*

*Slabs & Tiles of granite, marble, onyx, limestone & engineered stone*

*&*

*Tiles of polished or glazed porcelain, ceramic & concrete*







JCInfoMedia.com




Thanks to all the contributors and advertisers that supported
Telugu Fine Arts Society activities and Telugu Jyothi
For 25 years !

## DAKSHIN INDIAN CUISINE

*Bar & Banquet Finest Indian Cuisine…*

*675 Route 1 South& Gill Lane, Iselin, NJ, 08830.Tel: 732-750-9292 Fax: 732-750-9262*

**BAR&BANQUET**

*Dance, Drink, Talk, Eat, Sing, and have fun, only at….* **DAKSHIN** *Finest Indian Cuisine…Experience the Magical & Romantic Evening with excellent North Indian, south Indian& indo-Chinese food.*

**GRAND LUNCH BUFFET**

*Come and Enjoy our seven day lunch buffet with friends, collogues and your family. Buffet includes north Indian, south Indian and indo-Chinese food.*

**BANQUET&CATERING**

*Specialized in Andhra food, for catering services visit our web sites*
*www.dakshinusa.com, www.dakshinexpress.com*
*E-mail at contactus@dakshinusa.com or call 732-750-9292*
*Enjoy our south Indian special dosa party at your place or at our place.*

**Visit our other Dakshin locations at your convenience.**

**Dakshn Express**
Dosa&Biryani House
1689 Oak tree road
Edison, NJ 08820
PH No: 732-494-6363

**Dakshin**
At Desi Galaxy
1396 Oak tree road
Iselin, NJ 08830

**Dakshin**
At Balaji temple cafeteria
780 Old farm Road
Bridgewater, NJ 08807
PH No: 908-725-4477

***Don't miss our famous biryani's & Chilli Chicken …. So call 732-494-6363***

## SUBRAHMANYAM GANTI
M.D., F.A.A.P

*Kind and gentle care for your child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

*906 Oak Tree Road*
*Suite E*
*South Plainfield, NJ 07080*
***(908)822-1181***

*OPEN – Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, St. Peters & Robert Wood Johnson Hospitals*

తెలుగు జ్యోతి రచనలపోటీలో ప్రథమ బహుమతి పొందిన వ్యాసము
పురస్కార ప్రదాత బెన్.యస్.గుప్త ఏడిసన్, టెక్సస్

# ప్రేమ - దాని తత్వము

- చాకలకొండ రమాకాంతరావు

ప్రేమ - ఒక మధురానుభూతి. ఈ చరాచర సృష్టిలో అతి మధురాతి మధురమైనది, అనిర్వచనీయమైనది, అద్భుతమైనది, ఆనందకరమైనది, ఆది-అంతము లేని అనంతమైనది - ప్రేమ అనే మధుర భావన. ఆ ప్రేమను గురించి ఎవరు ఎంత వివరించినా, వర్ణించినా అది అసంపూర్ణమే. ఈ సమస్త సృష్టికి కారకుడైన భగవంతుడి గుణములలో అతి ప్రధానమైన గుణము ప్రేమ స్వభావము. కరుణ, దయ, ప్రేమ, శాంతము, నిస్వార్థము మొదలగునవి భగవంతుని గుణ స్వభావాలు. తరగని ఆస్థిగ భగవంతుడు తన సంతానమైన సమస్త ప్రాణులకు ఆ ప్రేమ గుణాన్ని అందించాడు. తన గర్భంలో పెరిగిన పొత్తిళ్ళలో పాపను, తన ప్రక్కన పరుండబెట్టుకొని తల్లి పడే ఆనందంలో గాని, తన చేతిలోకి ఆ బిడ్డను తీసుకొని తండ్రి పొందే అపురూపమైన భావనలో గాని, ఆ చిన్ని బిడ్డను తమ చెల్లిగానో, తమ్ముడు గానో తెలుసుకొని అక్కలు, అన్నలు పొందే తీయని అనుభూతిలో గాని, ఆ ప్రేమ చిందిస్తుంది. అలాగే తనతో సాంగత్యం చేస్తున్న మిత్రుడి చెలిమిలోని తియ్యదనంలోనూ, తను చెప్పిన పాఠములను నేర్చుకొని జీవితంలో ఉత్తీర్ణుడైన విద్యార్థిని చూచి గురువుపొందే సంతృప్తిలో గాని, యీ ప్రేమ యొక్క ధవళ కాంతులను పొడగాంచవచ్చు. తన హృదయాన్ని ఆకట్టుకొన్న ప్రేయసి, ప్రియుల అంతరంగంలో చెలరేగిన భావనలో కూడ యీ ప్రేమను గాంచవచ్చు. యీ విధంగ వివిధ రూపాలతో, భావనలతో, అనుభూతులతో హృదయాలను రంజింపజేసే ఆ మధురాతి మధురమైన భావన, భగవంతుడు తన సృష్టిలోని సమస్త జీవులకు సమంగా అందించాడు. పక్షి తన పిల్లలను అదే ప్రేమతో ఆహారం తెచ్చి అందించి - రెక్కలు వచ్చే వరకు పెంచి కాపాడుతుంది. క్రూరమైన వన్య మృగముల దగ్గరి నుంచి, మర్కటములు, జల చరములు, భూచరములు, చరాచరములైన అన్ని ప్రాణులలోను యీ ప్రేమ తత్వము తొణికిసలాడుతూ కనిపిస్తుంది. కనుక యీ ప్రేమను ఎదో ఒక కోణం నుంచి వర్ణించి యిదే ప్రేమ యొక్క సంపూర్ణ స్వభావం అనుకొనుట, ఏడు మంది గ్రుడ్డివారు ఏనుగు రూపాన్ని వర్ణించినట్లవుతుంది.

ముగింపు అంటూ లేక, శాశ్వతముగా నిలిచిపోయేదే నిజమైన అసలైన సిసలైన ప్రేమ. ప్రేమ అనే భావన కవుల హృదయాలను గిలిగింతలు పెడుతుంది. ఏవేవో ఊహలు ఉద్భవింపజేస్తుంది. హృదయంలోని అతి కోమలమైన భావనే ప్రేమ, అది అలౌకిక ప్రేమైనపుడే దానికి స్థిరత్వము, సంపూర్ణత, శాశ్వతత్వము లభిస్తాయి. ప్రేమనేది హృదయాలు మాట్లాడుకొనే ఒక అమృత భాష. ప్రేమకు వస్తువు సృష్టిలో ఏదైన కావచ్చు, లేక రూపురేఖలు లేని ఒక ఊహా సౌందర్యము గావచ్చు. కాని ప్రేమనే భావన ఒకటే.. దాని స్వభావ లావణ్యము ఒకటే! ప్రేమ కవితా వాహిని అన్ని భాషలలోను, అన్ని జాతులలోనూ, అనాది నుంచి నానా రూపాలలో వెలువడుతున్నది.

హిందీ భక్త కవులలో అగ్రగణ్యుడైన సూఫీ సంప్రదాయ కవి కబీరు "ప్రేమ అనే రెండు అక్షరాలు సరిగా అర్థం చేసుకొంటే చాలు, పండితుడై పోవచ్చు. రెండు క్షణాలలో, జీవితమంత శాస్త్రాలు చేయలేనిది యీ రెండు అక్షరాలు తృటిలో చేస్తాయి అంటున్నారు"

People read scriptures till death, nobody became wise;

Two and a half letters of love, one who reads that is wise.

ప్రతి ఒక్కరు కబీరు చెప్పిన యీ ప్రేమ అనే రెండు అక్షరాలు నిజంగా అర్థంచేసుకొని, మసలితే ప్రపంచంలో ఆకలి, దప్పులు, బాధలు, కష్టాలే ఉండవు. ఆ ప్రేమ తత్వం అలవరు చుకొన్న రోజు

కమ్యూనిజమ్, క్యాపిటలిజమ్, సోషలిజమ్ లాంటి యిజముల అవసరమే లేదు.

మహాభారతంలో ప్రేమ అనేక రూపాలలో కనిపిస్తుంది. పాండవులలో కనిపించేది భ్రాతృప్రేమ, విదురుడు, ద్రోణుడు, భీష్ముడు మొదలగు వారిలోది దేశ ప్రేమ, ధృతరాష్ట్రునిది గుడ్డి పుత్రప్రేమ, దుర్యోధనునిది యీనాడు రాజకీయాలలో చూచే సంకుచితమైన ధన, పదవీ ప్రేమ. కర్ణుడిది కేవలం స్వామి ప్రేమ. భాగవతంలో ఎక్కడ బడితే అక్కడ కనిపించే ప్రధాన గుణం ప్రేమ తత్వం. యశోదమ్మది పెంచిన ప్రేమ, దేవకీదేవిది కన్న ప్రేమ, గోపికలది అనూహ్యమైన స్త్రీ ప్రేమ, రాధమ్మది అద్వైత ప్రేమ, కృష్ణుడిది విశ్వప్రేమ. యిలా బంధుప్రేమ, మిత్ర ప్రేమ, లౌకిక, అలౌకిక ప్రేమలు ప్రతి చోట భాగవతంలో గాంచవచ్చు. రామాయణంలో ఆంజనేయ స్వామిది స్వామి ప్రేమ, సుగ్రీవుల వారిది మిత్రప్రేమ, సీతమ్మది, రామయ్యది - తియ్యని భార్య భర్తల ప్రేమ, లక్ష్మణ, భరతులది భ్రాతృప్రేమ. దశరధుడు, కైకలది పుత్రప్రేమ - యీ ప్రేమలో ఒకరు తమ ప్రాణాలనే అర్పిస్తే, వేరొకరు, భర్త ప్రాణాలే బలి గొన్నారు. శబరిది దైవ ప్రేమ, రావణుడిది కామభావ ప్రకోప వాసనాభరిత ప్రేమ. యిలా ప్రేమ ఎక్కడ బడితే అక్కడ మనకు వివిధ రూపాలలో కనిపిస్తుంది..

ఎక్కడ ప్రేమ ఉంటుందో అక్కడ భగవంతుడు ఉంటాడు. యీ భావనే షిర్డీ సాయిబాబా వారి దివ్యబోధనల మూల సారము. జాతి, మత, కుల మయమైన భేద భావములు లేని ప్రేమ తత్వాన్ని వారు చాటి చెప్పారు. వారి ప్రేమ మానవాళికే పరిమితం గాదు, సమస్త జీవ సృష్టిపైన వారికి సమభావం ఉంది. యీ విశ్వంలో సమస్త సృష్టిని ఏకం చేస్తున్న ఒకే ఒక మతం ప్రేమనే మతం, ప్రపంచంలో అందరు మాట్లాడే ఒకే ఒక భాష ప్రేమ భాష" అని ప్రేమను గురించి శ్రీ సత్యసాయి బాబా వారు అభివర్ణించారు. "నీ రోజును ప్రేమతో ప్రారంభించు, ప్రేమతో గడుపు, రోజునంతా ప్రేమతో నింపు, ప్రేమతో ముగించు, అదే నిన్ను భగవంతుని దగ్గరకు తీసుకొని వెళ్ళు దారి" అని స్వామి సెలవిచ్చారు. యింకా ప్రేమ తత్వం గురించి వారు యిలా వర్ణించారు. "ఆలోచనలలో ప్రేమ సత్యముగ, కార్యరూపం దాల్చిన ప్రేమ సత్ ప్రవర్తనగ, అవగాహనలో ప్రేమ శాంతిగ, భావనలో ప్రేమ అహింసగ" భాసిల్లుతుంది. ప్రేమయే భగవంతుడని, భగవంతుడే ప్రేమని, ప్రేమ తత్వము నిండిన ప్రతి జీవి భగవత్ రూపులని వారి భావన. ఎందుకంటే ప్రేమతో సారవంతమైన హృదయమనే భూమిలో దయ, దాక్షిణ్యము, త్యాగము, దానము, కారుణ్యము, సహనము, శాంతి, క్షమ, అహింస మొదలగు భావనలు మొలకెత్తి, పెరిగి, వృక్షములై, పుష్పించి, ఫలించి సమస్త మానవాళికి ఉపయోగిస్తాయి.

ప్రపంచంలో ప్రతి ఒక్కటి వివిధ రూపములలో మనకు కనిపిస్తుంది. అందులో మంచి, చెడులు రెండూ ఉంటాయి. రూప, గుణ ధర్మాలు వేరుగుంటాయి. అదే ప్రేమ విషయంలో గూడ నిజం. ప్రేమ వివిధ సమయాలలో, వివిధ రూపాలలో, వివిధ తీరులలో మనకు గోచరిస్తుంది. కాని వీటన్నిటి మూల స్వభావం ఒక్కటే! అదే ప్రేమ తత్వం. చక్కెర ఒక్కటైననూ, అది వివిధ రూపాలలో మనం సేవిస్తాం. ఒకరికి లడ్డుగ, ఒకరికి మైసూరుపాకుగ, మరొకరికి గులాబ్‌జామున్, యిలా ఒక్కొక్కరు ఒక రూపంలో దానిని సేవిస్తారు, స్వీకరిస్తారు, ఆస్వాదిస్తారు, ఆనందిస్తారు. అలాగే కొందరు ప్రేయసి ప్రియుల ప్రేమగానో, తల్లి ప్రేమగానో, సోదర ప్రేమగానో, పితృ ప్రేమగానో, మిత్ర ప్రేమగానో, శిష్య ప్రేమగానో, భాషా ప్రేమగానో, దేశ ప్రేమగానో, దైవ ప్రేమ గానో, తమకు నచ్చిన రూపంలో గ్రోలి ఆనందిస్తారు. కాని మూల తత్వమైన ప్రేమ ఒక్కటే! కాని స్థూలంగ ప్రేమ రెండు రకాలుగా భావించవచ్చు. ఒకటి లౌకిక ప్రేమ, మరొకటి అలౌకిక ప్రేమ. దీనిని మరో కోణంలో ఆలోచిస్తే వ్యక్తి సంగతప్రేమ, మరొకటి విశ్వప్రేమ.

లౌకిక ప్రేమనేది, ఒక వ్యక్తి తన స్వంత అనుభవాలు, ఆనందాలకు మాత్రమే పరిమితమైనది, దానివల్ల చివరకు లాభము చెందేది ఒక వ్యక్తో, అతని కుటుంబమో మాత్రమే. అనగా దాని వల్ల సమాజానికి,

విశ్వమానవాళికి - కలిగెడి లాభము - ఒక్క ఆదర్శ భావనో, ఉదాహరణ మాత్రమే! దానికి మించి వేరు ఎక్కువ కాకపోవచ్చు. అంతమాత్రమున అది చెడు అని అనుటలేదు. కాని దాని వల్ల ఫలితము విశ్వమానవులకు అంత ప్రయోజనకరము కాక పోవచ్చు, కానూ వచ్చు. కాని యిటువంటి ప్రేమ వల్ల ఉపయోగములకన్న అనర్థములే ఎక్కువ ఉండవచ్చును. ఉదాహరణకు ఒక వ్యక్తికి తన పిల్లల పైనో, కులము పైనో విపరీతమైన ప్రేమ ఉందనుకొందాం. ఆ ప్రేమ తగు మోతాదులో ఉన్నచో మంచిదే, కాని అది శృతిమించి రాగానపడితే సమాజానికి ఎంతో నష్టం కలిగిస్తుంది. ఆ ప్రేమ చపలత్వంగా, స్వార్థంగా మారి, పరుల మంచి చెడులను ఆలోచించ కుండ, తను ప్రేమించే వ్యక్తి ప్రయోజనాల కొఱకు ఏ నీచ కార్యానికైన ఒడిగడుతుంది. ఉదాహరణకు సమాజంలో నేడు మనం చూచే కొందరు రాజకీయ నాయకులే దీనికి ఉదాహరణ, ప్రేమ స్వార్థంగా మారి, తమ బిడ్డల ఉన్నతికి, సమాజాన్ని, దేశాన్ని పణం జేసి, ఎలా దోపిడీలు చేస్తున్నారో చెప్పనవసరం లేదు. సంకుచితమైన యీ ప్రేమ ఎటువంటి నీచ కార్యానికైనా ఒడిగడుతుందని మనకు చరిత్రే చెపుతున్నది. ఒక్కోసారి యీ ప్రేమ పిచ్చిగా మారి, తాము ప్రేమించే వ్యక్తులకు కూడా హాని కలిగిస్తుంది. ప్రేమికుడు తను ప్రేమించిన అమ్మాయి దొరకలేదనో, యింకేదో మిషతో అమ్మాయిని చంపాడనో, యాసిడ్ పోసాడనో వినడం మనకు పరిపాటై పోయింది. యీ కోవకు చెందిన ప్రేమలో "నీ సుఖమే నే కోరుకున్నా" అనే వ్యక్తులు చాలా అరుదు. సాధారణంగా లౌకిక ప్రేమలు త్యాగాన్ని మరచి, స్వార్థంలో అంతమౌతాయి. యిది ప్రేమలోని పొరపాటు గాదు, అది ఆ వ్యక్తుల పొరపాటే! బూడిదలో పడిన పన్నీటి వలె "ప్రేమ'' అధోగతి పాలౌతుంది. ముత్యపు చిప్పలో బడ్డ నీరు అద్భుతమైన రూపం దాల్చినట్లు, మంచివారి హృదయంలో ప్రేమ పరిమళిస్తుంది, వికసిస్తుంది. ఒక్కొక్కసారి యీ లౌకిక ప్రేమ, ఒక ఆదర్శ వివాహంగా మారి కొందరికి ఆదర్శంగా ఉపయోగించవచ్చు, తల్లిదండ్రుల గుండెలలో నిప్పులుగానూ మారవచ్చు. అనగా లౌకిక ప్రేమ వల్ల కొందరికి ఉపయోగము, కొందరికి అపకారము జరగవచ్చు, జరగక పోవచ్చు. లౌకిక ప్రేమలు తాత్కాలికమైనవే! కాలము, పరిస్థితుల బట్టి దీని రూపు రేఖలు మార వచ్చు. "తినగ తినగ ఆప్రేమ తీపి - చేదుగ గూడా మారవచ్చు, అరుచికరంగ అనిపించనూ వచ్చు''. అశాశ్వతమైనది, అల్పప్రయోజనమైనది, అస్థిరమైనదే - యీ లౌకికప్రేమ!

లౌకికమైనది కానిది, భిన్న స్వభావం. కల్గినదే అమర ప్రేమ. అదే అలౌకికమైన ప్రేమ, మహోన్నతమైన ప్రేమ. అది ఒక వ్యక్తి పైనో, కుటుంబం పైనో, సమాజం పైనో గాక, సమస్త మానవాళిపై ప్రసరిస్తుంది. అది ఏ ఒక్కరి ప్రయోజనం కోసం గాక అందరి ప్రయోజనానికి ఉదయిస్తుంది, వికసిస్తుంది, విస్తరిస్తుంది. అట్టి ప్రేమ ఆది, మధ్యాంతరహితమైనది. అటువంటి ప్రేమ వల్ల అందరికి ప్రయోజనమే గాని ఏ ఒక్కరికి కించిత్ హాని గాని, అసంతోషము గాని కలుగదు. అది సూర్యకాంతి వలే ప్రకాశమైనది, చంద్రకాంతి వలె చల్లనైనది, నీరు వలే హృదయ దాహము తీర్చునది, ఆకాశము వలె విశాలమైనది, భూమి వలె అతి సహనశీల స్వభావ భరితమైనది, అగ్నివలె శక్తివంతమైనది, వాయువు వలె ప్రాణ రక్షకమైనది, అటువంటి ప్రేమే అమృతతుల్యమై సమస్త మానవాళిని రక్షించు మంగళకర ఔషధమై ఒనరారుచున్నది. అటువంటి ప్రేమ త్యాగము తప్ప ఎటువంటి స్వార్థ భావనకు లోనైనది కాదు. యిటువంటి ప్రేమను ఎందరో మహానుభావులు, మహారచయితలు, కవిపుంగవులు, తమ తమ రచనల ద్వారా, పురాణేతిహాసముల ద్వారా మనకు తెలియ చెప్పారు. అటువంటి అలౌకికక ప్రేమ భావనము గురించి మనం తెల్సుకొందాం.

ప్రేమ, సహనము, శాంతుల ప్రతిబింబమే భగవంతుడు. కనుక సంపూర్ణమైన, సచ్చిదానందమైన మధుర స్థితికి చేరాలంటే దానికి ప్రేమయే మార్గము. ప్రతి ఒక్కరికి యీ ఉన్నతమైన అపురూపమైన ఆనంద స్థితి కావాలని ఉంటుంది. మరి ఏదైన ఒక ఫలితం

దక్కాలంటే ప్రయత్నం అవసరం గదా! ప్రేమ భావనను అలవరచుకోవడమే దానికి మార్గము. పరిపక్వానందము ప్రేమతోనే జనించి, ప్రేమతోనే పెరిగి, ప్రేమ తత్వమై సంపూర్ణమౌతుంది. పరమ జ్ఞాన స్వరూపులైన ఆదిశంకరుల ప్రవచనాలలో యీ భావనలు తొణికిసలాడుతాయి. నిజ జ్ఞానము సత్యాన్ని తెలియజేస్తుంది, భగవంతుని యొక్క అసలు రూపాన్ని తెలియజేస్తుంది, భగవంతుని ప్రేమ స్వరూపాన్ని మనకు వివరిస్తుంది. అట్టి జ్ఞానముతో జనించిన జీవకారుణ్య ప్రేమజ్యోతే, మానవుని యిహమునుండి పరమువైపుకు తీసుకు వెళుతుంది. ఆదిశంకరుల వారు తమ శాంతి, జ్ఞాన మూలమైన తమ యీ సందేశాలను తెలియ జేయుటకు ఎన్నో యాత్రలు చేసారు. ప్రేమ స్వరూపులైన భగవంతునికి, పరిపూర్ణ ప్రేమ భావన యున్న మానవ మూర్తులకు ఎటువంటి బేధము లేదనుటే వారి భక్తి, జ్ఞాన, ప్రేమ వైరాగ్యపూర్ణ అద్వైత సిద్ధాంత సారము.

ప్రేమను పొందుటలో గాని, ప్రేమించుటలో గాని ప్రాణి ఒక అలౌకికమైన ఆనందం పొందుతాడు. అందులో చరమ సీమ చేరుటయే ప్రతి ప్రేమకు పరమ గమ్యం. సృష్టిలో ప్రతి ఒక్కరికి ఆనందం పొందాలనే ఉంటుంది. కాని ఎందులో ఆ చరమ దశ అబ్బుతుంది అని తెలుసుకొనుటలోనే జీవి యొక్క సామర్థ్యం బయట పడుతుంది. దానికి ఒక ప్రయత్నము, సాధన అవసరము. లేకుంటే కథలలో విన్నట్లు చేసిన తపస్సు అంతా ఒక రంభ, మేనక పొందో అనే బలహీనతతో నిష్ఫలమైతుంది. దీనికి ఎంతో అకుంఠిత కార్య దీక్షత, మనో నిగ్రహము అవసరము. ఆ గమ్యము చేరినపుడు మన ప్రయత్నములో సఫలమగుటే గాక, అందరి ప్రేమకు పాత్రులౌతాము. ప్రేమ సమస్త విశ్వాన్ని నడిపే ఒక దివ్య అనూహ్యమైన శక్తి. దానికి లొంగని ప్రాణులు లేవు. ప్రేమకు స్వార్థం కలసిన నాడు అది, మురుగు నీటిపై ప్రవహించే పవనంలా దుర్గంధ కలుషితంగా కనిపిస్తుంది. అదే ప్రేమ దేశ ప్రేమగానో, విశ్వ మానవ ప్రేమగానో వికసిస్తే అది మల్లె వనంలో ప్రవహించే మరుగంధంలా, పరిమళ భూయిష్టమౌతుంది. కనుక మానవులందరు యిటువంటి ప్రేమ అలవరుచుకొని, అన్నమయ్య స్వామి "తందనాన" అంటూ చెప్పిన "బ్రహ్మమొక్కటే - అందరిలోనూ ఆ భగవంతుడు ఒక్కడే" అని, విజ్ఞతతో తెలుసుకొన్న రోజు, భగవత్ సృష్టి నందనవనంగా మారి అందరి జీవితాలు వసంత పౌర్ణమిగ వెల్లివిరుస్తాయి.

సర్వేజనా సుఖినోభవంతు - ఓం శాంతి శాంతి!

***రమాకాంతరావ్ చాకలకొండ***

స్వస్థలం కావలి. కొంతకాలం హైదరాబాదులో ఉన్నా, ప్రస్తుత నివాసం వృత్తిరీత్యా (ఐ.టి) సిన్ సినాటి (ఒహాయో). వేంకటేశ్వర స్వామి మీద సుమారు 3,000 గీతాలను, "శ్రీవేంకట రమణీయము" అనే పుస్తకాన్ని వ్రాసారు. "భజగోవిందం" ను తెలుగులో కవిత్వానువాదం చేసారు.

# కథల అత్తయ్యగారు

- నిడదవోలు మాలతి

"ఎవరూ... అమ్మాయీ..."

"నేనేనండీ అత్తయ్యగారూ."

"దా కూచో, ఇప్పడే అనుకుంటున్నా, ఇంకా రాలేదేమా అని."

"ఈరోజు స్కూల్లో కొంచెం ఆలస్యమయిందండీ. సత్యం మాస్టారు అన్ని లెక్కలు పూర్తి చేసి వెళ్ళమన్నారు." "కూచో. ఇవాళ ఏంకూర చెయ్యనా అని చూస్తున్నా." అంటూ అత్తయ్య గారు మూలనున్న పీట నాముందుకి తోసారు.

అత్తయ్యగారు మడి కట్టుకు వంట చేస్తారు. నేను పొరపాటున తగుల్తానేమోనని ఆవె అనుకుంటారని నాకు తెలుసు. అంచేత పీట గోడవారకి జరుపుకుని ఒదిగి కూచున్నా.

"అరటికాయ వేపుడు చెయ్యండి. మామయ్యగారికిష్టం కదా" అన్నా.

"అల్లం పచ్చిమిరపకాయా నూరి పెడతా. అల్లం పేగు శుద్ధి చేస్తుంది" అన్నారు అత్తయ్యగారు, కూరలబుట్టలోంచి రెండు అరిటికాయలూ, కత్తిపీటా ముందేసుకుని కూర్చుంటూ.

నేను చూస్తూ కూచున్నాను. "కథ చెప్పండి అత్తయ్య గారూ" అన్నాను కొంచెంసేపు ఆగి. "ఏం కథ చెప్పను?"

"చిలకకలకొలికి చిన్నదానా కథ పూర్తి చెయ్యలేదు కదండీ నిన్న."

"ఎంతవరకూ చెప్పానూ..." అన్నారు అలవాటుగా దీర్ఘాలు తీస్తూ.

"అదేనండి, పెద్దరాణికి ఒకమ్మాయి పుట్టింది. కాని చిన్నరాణికి అది ఇష్టంలేదు. అంచేత ఆ పాపని పుట్టినవెంటనే దాసీదానికి ఇచ్చేసి, పెద్దరాణితో 'నీకు కప్పపిల్ల పుట్టింది' అని చెప్పింది. పెద్దరాణి 'అయ్యో ఇది నాకర్మ' అనుకుని ఏడుస్తూ వూరుకుందిట. తరవాత చిన్నరాణికి కూడా ఒక అమ్మాయి పుట్టింది. ఇలా కొంతకాలం సాగింది. పెద్దరాణికూతురు దాసీ దానింటిలోనూ, చిన్నరాణి కూతురు రాజు గారింటిలోనూ పెరుగుతున్నారు. చిన్నరాణి పెద్దమ్మాయిచేత దాసీపనులు చేయిస్తూ, చాలా కష్టాలు పెడుతూ వుంటుందిట. చిన్నమ్మాయి కేమో, అదే ఆవిడ సొంతకూతురికి అది అస్సలు బాగుండదు.."

అత్తయ్యగారు "నీకు బాగా గుర్తుంటుంది" అంటూ నవ్వి, కూర తాలింపుకోసం పొయ్యిమీద బాణలి పెట్టి, రెండు గరిటెలు నూనె పోసి, నూనె బాగా కాగినాక ఆవాలూ, మిరపకాయలూ వేశారు. మిరపకాయలఘాటు గదంతా గుప్పుమని కమ్ముకుంది. ఆఘాటుకి నేను ఉక్కిరిబిక్కిర యిపోయాను. దగ్గొచ్చేసింది ఒక్కుమ్మడిగా.

"పొమ్మనలేక పొగబెట్టినట్లు" అన్నారు అత్తయ్యగారు నవ్వుతూ.

నేను ఆమెవంక చూస్తూ కూర్చున్నాను. "అంటే ఏమిటి" అని అడగాలనుంది కాని అడగలేదు, చిలకలకొలికి కథ ఆగిపోతుందని. ఆ పొగకథ రేపు అడుగుతాను. అత్తయ్యగారిని చూస్తుంటే ఎంతో బావుంటుంది నాకు. పొట్టిగా, కాస్త లావుగా, కళకళల్లాడుతూ చందమామలాటి పచ్చని ముఖంమీద చిరునవ్వుతో ఎంతో అందంగా కనిపిస్తారు ఆమె. అట్టే నగలేమీ పెట్టుకోకపోయినా ఏమీ తక్కువయినట్టు కనిపించరు. అందుకే రోజూ వాళ్ళింటికి వెళ్లటం నాకిష్టం.

"ఆఁ అప్పుడూ.. ఆ చిన్నమ్మాయికి చాలా

కష్టం అయింది గదా.''

"అవును పాపం. మరి ఆ అమ్మాయి వాళ్లమ్మకి చెప్పలేదా ఇదేం బాగులేదని?''

వాళ్లమ్మంటే ఆ అమ్మాయికి భయం. అట్లా చెప్పితే, ఆమెకి కోపం వచ్చి కొడుతుందేమోనని చెప్పలేదు. ఆ తరవాత ఒక ఉపాయం ఆలోచించింది. నేను నిటారుగా కూచున్నాను ఊపిరి బిగబట్టి...
"ఒకరోజు, ఆ చిన్నమ్మాయి బొమ్మలతో అమ్మాట ఆడుకుంటోందిట, ఎంచక్కా అమ్మమాదిరి తను కూడా మడి కట్టుకుని, వంట చేసి, ఆ బొమ్మకి తిను, తిను అంటూ తినబెట్టిందిట. కాని ఆ బొమ్మేమో తినలేదు. అప్పుడు ఆ అమ్మాయేమో నా బొమ్మ బువ్వ తినటంలేదూ అంటూ ఏడవటం మొదలెట్టిందిట.

వాళ్ళమ్మ అది చూసి, 'చిలకకలకొలికీ, చినదానా, బొమ్మలు బువ్వలు తిందురటే' అందిట నవ్వుతూ.

అప్పుడేమో ఆ అమ్మాయి, 'మాయలదానా, మహిమలదానా, మనుషులు కప్పల కందురటే' అందిట చమత్కారంగా.

అప్పుడు చిన్నరాణి తను చేసిన తప్పు తెలుసుకుని, పెద్దరాణికి నిజం చెప్పి, పెద్దమ్మాయిని పిలుచుకొని వచ్చి, ప్రేమగా చూసుకోసాగిందిట.'' అంటూ ముగించేరు అత్తయ్యగారు.

నా మనసు కుదుటపడింది. హమ్మయ్య. మంచిఅమ్మాయికి కష్టాలు పోయాయి. చిన్నమ్మాయి తనతెలివితేటలతో తనతల్లి పాడుబుద్ధిని మార్చేసి, మంచిదాన్ని చేసేసింది. కొంచెంసేపు నేనేమీ మాట్లాడలేదు. తరవాత నెమ్మదిగా అడిగా, "పొగపెట్టటం ఏమిటండీ అత్తయ్యగారూ.'' అని, ఇందాకటిమాట గుర్తొచ్చి.

"చీకటి పడుతోంది. మీ అమ్మగారు ఎదురుచూస్తొంటారు. రేపు చెపుతాలే''. అని నన్ను ఇంటికి పంపేశారు ఆ రోజుకి.

---

అప్పట్లో మేం గుంటూరుదగ్గర మంగళగిరిలో వుంటూ వుండేవాళ్లం. ఇది నాకు బాగా గుర్తుండిపోయిన, అలనాటి తొలికథ. ఇంకా మర్రిచెట్టు తొర్రలో ప్రాణాలు దాచుకున్న రాక్షసులూ, ఏడుమల్లెపూవులఎత్తు రాకుమార్తెల కథలూ రోజూ చెప్పిన ఆ అత్తయ్యగారిపేరు రామడుగు లలితాంబగారు. మామయ్య గారిపేరు నరసింహంగారు. వారింటి తలుపులు సదా నాకోసం తెరిచివుండేవి. అత్తయ్యగారు నాకోసం ఎదురుచూస్తూ వుండేవారు రోజూ.

నిజంగా ఆవిడకీ మాకూ ఏచుట్టరికమూ లేదు కాని ఆ రోజులు అలాంటివి. పెద్దలని వరసపెట్టి పిలవడం, లేని చుట్టరికాలు కలుపుకుని ఆప్యాయతలు పెంచుకోడం సర్వసాధారణం. అంటే మా అత్తయ్యగారు కూడా అందరితో పాటే అని కాదు. ఆవిడకీ ఆవిడే సాటి. నామటుకు నాకు మరో అత్తయ్యగారు లేరు.

మానాన్నగారి ఉద్యోగరీత్యా మేం కొత్తగా మంగళగిరిలో స్థిరపడినరోజులు అవి. నేను చింతకింది కనకయ్యగారి హైస్కూలులో ఫస్టుఫారంలో చేరాను. స్కూలునించి నడిచి ఇంటికి వస్తుంటే, దారిలో, మాయింటికి మలుపు తిరిగేముందు వీధిలో రెండిళ్ళకి ఇవతల అత్తయ్యగారిల్లు వస్తుంది. అరుగుమీద మామయ్యగారు వాలుకుర్చీలో కూర్చుని, పేపరు చదువుకుంటుంటే, అత్తయ్యగారు స్తంభానికానుకుని కూర్చుని అప్పుడే కోసిన కనకాంబరాలూ, మరువం. మల్లెలూ మాల కడుతూ, ఏ ఊర్మిళాదేవి నిద్రో పాట పాడుకుంటూ కనిపించేవారు. మాయింట్లో మా అమ్మవేపూ, నాన్నగారివేపూ కూడా పెద్దలు అప్పటికే తరించిపోయారు. పైగా అటూ ఇటూ కూడా మా అమ్మా, నాన్నగారే తొలిసంతానం. అంచేత నాకు అందరు పిల్లల్లా చెప్పుకోడానికి అమ్మమ్మలూ, తాతగార్లూ, లేకపోవడంతో, ఈ దంపతులని

చూస్తుంటే ఏదో చెప్పలేని తమకం కలిగేది మనసులో నాకు.

నేను వారినిద్దరినీ పరీక్షగా చూస్తున్నానని నాకు తెలీలేదు ఆమె ఒకరోజు తలెత్తి నావేపు చూసి నవ్వేవరకూ. నేను సిగ్గుపడి పరుగెత్తుకుంటూ ఇంటికొచ్చేసేను. మరునాడు ఆమె దా అంటూ పిలిచారు. నేను జంకుతూనే దగ్గరికి వెళ్లాను.

నేను బాగా దగ్గరగా వచ్చినతరవాత, ఆమె చిరునవ్వుతో, నారెండుబుజాలు పట్టుకుని, నన్ను వెనక్కి తిప్పి, నాజడలో చిన్నపాయ తీసి, చేతిలో వున్న కదంబమాల ముడిచి తురిమారు. మళ్లీ తనవేపు తిప్పుకుని, "నీపేరేమిటి?" అని అడిగారు.

"మాలతి అండీ." అన్నాను నెమ్మదిగా.

"ఎంచక్కా వున్నావు బాలాత్రిపురసుందరిలా" అన్నారామె.

నాకు చెప్పలేనంత సిగ్గూ, సంతోషమూ ముంచుకొచ్చేయి. నేను మాటాడకుండా ఒక్క వురుకున ఇంటికి చేరుకున్నా.

"ఆ పువ్వులెక్కడివి?" అంది అమ్మ.

"పక్కవీధిలో వుండే అత్తయ్యగారు పెట్టేరు" అన్నాను.

అమ్మ తిడుతుందేమో అనుకున్నాను కానీ, తేలిగ్గానే పోనిచ్చేసింది. "తిన్నగా ఇంటికి రాకుండా ఆపెత్తనాలేమిటి" అనేసి, తనపనిలో పడిపోయింది. వరసగా నాలుగురోజులు ఇలా జరిగింది. అయిదో రోజు, అత్తయ్యగారు, నా తలలో పువ్వులు పెట్టబోతూ, "ఇదేం జడ ఒగ్గులొగ్గులుగా" అన్నారు.

"మా అమ్మ బయటుందండీ. అంచేత నేనే వేసుకున్నా." అన్నాను.

"ఇంటికెళ్లి, మీ అమ్మతో చెప్పిరా. కుదుమట్టసంగా దువ్వి మళ్లా జడ వేసి చెండు తురుముతా." అన్నారామె.

నేను సరేనండీ అని పరుగెత్తుకుంటూ వెళ్లి అమ్మకి చెప్పాను.

"ఆవిడకి మరేం పనిలేదూ నీకు జడలేస్తూ కూచోడానికి. ఇప్పుడేం వద్దు." అంది అమ్మ.

"అత్తయ్యగారే వేస్తానన్నారు" అన్నాను నేను రొకాయిస్తూ.

"ఆవిడేదో మర్యాదకి అనివుంటారు. వద్దని చెప్తున్నానా" అంటూ కసురుకుంది అమ్మ.

నేను గుడ్ల నీళ్లు కుక్కుకుంటూ పెరట్లోకి వెళ్లిపోయాను. నాకు కోపం వస్తే పెరట్లో జామచెట్టెక్కి కూచుంటా. అమ్మ మంచి కళనుంటే, వచ్చి మంచిమాట్లాడి లోపలికి తీసుకెళ్తుంది. లేకపోతే, అదే వస్తుంది అని వూరుకుంటుంది. ఇప్పుడు తను కూడా ఇంట్లోకి వెళ్లదు కనక, రెండోవరసే జరిగింది. నేను రెండు జామకాయలు తిని ఇంట్లోకి వచ్చేసాను మంచినీళ్ళకోసం.

మర్నాడు స్కూలునుండి వస్తుంటే, అత్తయ్యగారు చూసి, నన్ను ఆపి, అడిగారు, నిన్న రాలేదేం అని. "ఆవిడకి మరేం పనిలేదూ నీకు జడలేస్తూ కూచోడానికి అందండీ మా అమ్మ". అని చెప్పాను. నాదేం తప్పులేదని చెప్పడానికి. అత్తయ్యగారు నవ్వి, "ఫరవాలేదు, అత్తయ్యగారే వేస్తానన్నారూ, మీ అమ్మ స్నానం అయేవరకూ, రోజూ ఉదయమే రా, జడ వేస్తాను అని అత్తయ్యగారు చెప్పారని మీ అమ్మకి చెప్పు" అన్నారు.

నేను సంతోషంగా మా అమ్మకి ఆ మాట చెప్పాను. అలా మొదలయింది మా అనుబంధం. అసలు చాలా రోజులవరకూ మా అమ్మా అత్తయ్యగారూ కలుసుకోనేలేదు. నేనే అత్తయ్యగారిలా చెప్పమన్నారని అమ్మతోనూ, అమ్మ ఇలా అందని అత్తయ్యగారితోనూ రాయబారాలు నడుపుతూ వచ్చేను. ఆ రోజుల్లోనే అత్తయ్యగారు నాకు శ్రీకృష్ణరాయబారం కథ చెప్పారు జడవేస్తూ. అలా నాకు జడవేస్తూ కథలు చెప్పడం మొదలయింది. తరవాత, సాయంకాలాలు,

స్కూలునించి ఇంటికొచ్చి, కాఫీ తాగి, "అత్తయ్యగారింటికెళ్తున్నా" అని అమ్మకి చెప్పి వాళ్లింటికి వెళ్లేదాన్ని.

అమ్మ "రోజూ ఎందుకు. ఆవిడ పనులు అవిడని చేసుకోనీకుండా కాళ్లకడ్డంపడుతూ." అంది ఓ రోజు. అత్తయ్యగారే రమ్మన్నారని నేను పట్టుబట్టి వెళ్లాను. రోజూ ఎందుకు? అవిడని పని చేసుకోనీకుండా కాళ్లకడ్డంపడుతూ అంటోందండీ మా అమ్మ అని కూడా చెప్పాను అత్తయ్యగారికి. "నువ్వు నాకాళ్లకడ్డం పట్టంలేదని చెప్పు మీ అమ్మగారికి," అన్నారు అత్తయ్యగారు ఎప్పటిలాగే నవ్వుతూ.

నేను మళ్ళీ ఆమాట మోసుకొచ్చి మా అమ్మకి చేరవేశాను. మా అమ్మ కూడా నవ్వుతూ, "ఆవిడకి ఆడపిల్లల్లేని ముచ్చట తీరిపోతున్నట్టుంది" అంది.

అత్తయ్యగారికి ఒక కొడుకు. ఆ అబ్బాయి బెంగుళూరులో చదువుకుంటూ వుండేవాడు. అంచేత వాళ్లింట్లో నేను వాళ్ల అమ్మాయిలాగే మసలుతుండేదాన్ని. నా జీవితంలో నాకు తారసపడిన ఎంతో మందిని మరిచిపోయాను. ఎన్నో సంఘటనలు మర్చిపోయాను. ఉపాయాలతో, వాదనలతో బుద్ధులు మార్చేయగలమని నమ్మేరోజులు పోయేయి. నిజజీవితంలో నా అనుభవంలో ఎవరూ "సరేనండీ, మీరు చెప్పారుకనక మారిపోతాను" అంటూ మంచివాళ్లయి పోయినవాళ్లు నాకు తటస్థపడలేదు. నేను రాసే కథలన్నీ సుఖాంతాలు కావు. కానీ, ఇప్పటికీ కథల్లో మంచివాళ్లబాధలు తొలిగిపోతేనూ, దుష్టులు శిష్టులు అయిపోతేనూ అదోరకం మనశ్శాంతి. ఆరు దశాబ్దాల పూర్వం ప్రతిరోజూ, స్కూలయింతరవాత చల్లని సాయంకాలాలు, నాయీడు పిల్లలందరూ వీధుల్లో ఆడు కుంటుంటే, అత్తయ్యగారి వంటింటిలో కూర్చుని నేను విన్న కథలూ, ఆ కథలు చెప్తూ నన్ను అలరించిన అత్తయ్యగారూ పదిలంగా సుస్థిరంగా నా మనోఫలకంపై నిలిచివున్నారు. ఈనాటికీను. జనానాంతర సౌహృదాని అంటే ఇలాటివే అనిపిస్తుంది నాకు.

**నిడదవోలు మాలతి**

గత ముప్పై ఏళ్ళకుపైగా మాడిసన్ (విస్కాన్సిన్)లో నివాసం. షుమారు యాభై ఏళ్ళకుపైగా రచనా వ్యాసంగం, ముఖ్యంగా కథా రచన కొనసాగిస్తూ ఉన్నారు. గత ఏడేళ్ళుగా తమ స్వంత వెబ్ సైట్ "తూలిక" లో కథలు వ్రాయటం. తెలుగు కథల్ని ఇంగ్లీష్‌లోకి అనువదించి పబ్లిష్ చేయటం చేస్తున్నారు.

---

నీ తెలిపట్టుచీర మెయినీడలు పారి ముసుంగు సంజ క్రొం
బూతల తెల్ల లేమొగిలు పోలిక వాలిక గాలిఁ దూలిపో
నేత బెడంగు కుచ్చెలలు నీ చిరుకాళుల ముద్దు తోచెనో
లేత పోరాడు పయ్యెద చలించిన పచ్చని తాళి తోచెనో! .

**విశ్వనాథ**

తెలుగు జ్యోతి రచనలపోటీలో ద్వితీయ బహుమతి పొందిన కవిత
పురస్కార ప్రదాత శ్రీ నరసింహ దేవర సత్య శశిధర్, ఫ్రీహోల్డ్, న్యూజెర్సీ

# సడిచేయకే గాలి

- చొక్కాకుల ప్రసాద్

సడిచేయకే గాలి సడిచేయకే
సవ్వడిచేసి మాపాప కునుకు చెడదీయకె

ఆటలాడీ పాప అలసి నిదురోతున్నాది
నిదురలో కమ్మనీ కలలు కంటున్నాది
కలలో మా బంగారు రంగురంగుల
సీతాకోకచిలుకల వెంట పరుగెడుతున్నాది
నిదుర చెదిరితె బంగారుకల చెదిరిపొయ్యేను
సీతాకోకచిలుక పారిపొయ్యేను

సడిచేయకే గాలి సడిచేయకె
సవ్వడిచేసి మాపాప కునుకు చెడదీయకె

అమ్మ, అక్కలతోడ దోబూచులాడింది
తాత, నానమ్మలతో కతలెన్నో చెప్పింది
నిదురలో మాతల్లి ఏం కలలు కంటున్నాదో
ముసిముసిగా మాత్రమూ నవ్వుతున్నాది

సడిచేయకే గాలి సడిచేయకె
సవ్వడిచేసి మాపాప కునుకు చెడదీయకె



బుడి బుడి అడుగులతో బుల్లి మాతల్లి
నట్టింట తిరిగింది తలుపుమాటున దాగి,
తానెక్కడో చెప్పుకోమన్నాది
ఇల్లంత తిరిగి ఇంట కళ నింపి
అలసి సొలసీ పాప నిద్దురోతున్నాది

సడిచేయకే గాలి సడిచేయకె
సవ్వడి చేసి మాపాప కునుకు చెడదీయకె

**చొక్కాకుల ప్రసాద్**

స్వగ్రామం చంద్రపేట (విజయనగరం జిల్లా). ఆంధ్రా యూనివర్సిటీ విశాఖపట్నంలో ఇంజనీరింగ్ చేశారు. గత పదేళ్ళుగా భార్య చింధియాతో కలిసి మాంట్రియల్ కెనడాలో ఉన్నారు.

తెలుగు జ్యోతి రచనలపోటీలో ద్వితీయ బహుమతి పొందినకథ

పురస్కార ప్రదాత శ్రీమతి శ్యామల దేవి & శ్రీరామకృష్ణ దశిక, నార్త్ బ్రన్స్ విక్, న్యూజెర్సీ

# చిన్నమ్మ

- మంథా భానుమతి

షికాగో ఎయిర్ పోర్ట్‌లో... కదలనీయకుండా కాళ్ళు పట్టేసుకున్న నాలుగేళ్ళ రాజాని ఎనిమిదేళ్ళ పప్పీని విడిపించుకుని తలదించుకుని సెక్యూరిటీ కేసి నడిచింది చిన్నమ్మ.

'ఇన్నాళ్ళూ ఇంత చేశాం కదా... ఆ విశ్వాసమన్నా లేకుండా ఎలా వెళ్ళిపోతోందో! కనీసం పిల్లలకి బై చెప్పచ్చు కదా!'' చిన్నమ్మకి విని పించేలాగ ఇంగ్లీష్‌లో శివరాం తో అంది మేఘన.

"అలా మాట్లాడకు మేఘా!'' మేఘనతో మెల్లిగా అన్నాడు శివరాం.

సరిగ్గా అప్పుడే వెనక్కి తిరిగి, నీళ్ళు నిండిన కళ్ళల్లో మిలమిలా మెరుస్తున్న కనుపాపల్తో మేఘనని చూసి, అమాయకంగా, ఆర్నెల్ల పాపాయిలా నవ్వింది చిన్నమ్మ. గాజు తలుపుల్లోంచి చిన్నమ్మ మీద పడిన సంధ్యకాంతులు, చిరునవ్వుతో మెరుస్తున్న ఆమె మొహంలో అవధుల్లేని ఆప్యాయతని ప్రతిబింబిస్తున్నాయి.

వెళ్ళిపోతున్న చిన్నమ్మని చూసి గడ్డకట్టిన హృదయంలో ఎక్కడో చిన్నగా కంపన కలిగి, వణుకుతున్న చేతు ల్తో శివరాం చెయ్యి పట్టుకుంది మేఘన.

"అమ్మా! నీకో సంగతి తెలుసా? చిన్నమ్మ కి ఇంగ్లీష్ చాలా బాగా వచ్చు. మూవీస్ కూడా బాగా అర్థం అవుతాయి''. పప్పీ మాటలకి స్థాణువులా నిలబడి చిన్నమ్మని చూసింది మేఘన. అప్పుడు సెక్యూరిటీ లోంచి లోపలికి వెళ్ళిపోయి అందర్నీ చూసి చెయ్యూపింది చిన్నమ్మ, అసూయాద్వేషాలకి అతీతమైన అదే నవ్వుతో!

ఇంట్లోకి అడుగు పెడుతూనే సోఫా మీదికి ఒరిగి పోయింది మేఘన. ఇల్లంతా ఒకసారి పరికించింది. ఇద్దరూ డాక్టర్లు కదా.. ఇంద్రభవనంలా ఉంది. ఎక్కడివస్తువులక్కడ అమరి ఉన్నాయి. అన్నీ అద్దంలా మెరిసిపోతున్నాయి. సోఫాలమీద, బల్లలమీద.. ఎక్కడ చెయ్యి వేస్తే అక్కడ జర్రున జారిపోయేట్లు నిగనిగలాడుతూ నున్నగా ఉన్నాయి. అంతా పదిహేనురోజులకోసారి వచ్చే మెయిడ్ ప్రతిభేనా? వీపుమీద ఎవరో ఛళ్ళున చరిచినట్లయి ఉలిక్కిపడింది.

పిల్లలు ఎక్కడివక్కడ పడేస్తే అనుకోవచ్చు.. తనూ శివరాం కూడా.. ఇంటికి రాగానే తలుపుదగ్గరే విసిరేసే షూస్ దగ్గర్నుంచీ, మర్నాడు ప్రొద్దున్నే హాస్పిటల్‌కి వెళ్ళేవరకూ వాడిన అన్ని వస్తువులూ మూలమూల్లగ్గర్నుంచీ వెతికి ఎక్కడివక్కడ సర్దేసే చిన్నమ్మ నవ్వు మొహం గుర్తుకొచ్చింది. ఆఖరుకి తీసిన అల్మారు తలుపులు కూడా వెయ్యఖ్ఖర్లేకుండా నడిచిందిన్నాళ్ళూ.

అరగంట పైగా సోఫాలో నీరసంగా పడిపోయిన మేఘన లేచి ఫ్రిజ్ దగ్గరికి వచ్చింది. గొంతుక పొడారిపోగా. గ్లాసులో నీళ్ళు వంపుతూ తలుపుకి అంటించి ఉన్న కాగితం తీసింది.

"నీకు తీరికున్నప్పుడు ఫ్రిజ్ మీది ఉత్తరం చదువు''. స్పెల్లింగులు అటూఇటూ అయినా చక్కని ఇంగ్లీషులో చిన్నమ్మ రాసిన చీటీ చూసి ఆశ్చర్యంతో ఫ్రిజ్ మీదికి చెయ్యి చాపింది.

అందమైన పువ్వులగుత్తి అందిస్తున్న రెండుచేతులు పైకాగితం మీద. "చిన్నపాపకి' అంటూ పిల్లలు వాడే క్రేయాన్ రంగులతో చెయ్యితిరిగిన చిత్రకారుడు వేసినట్లున్న ఆ బొమ్మకేసి చూస్తూ ఉండిపోయింది. అద్భుతమైన రంగుల కలయిక.

కాగితాలు తిరగేస్తూ మెట్లు ఎక్కి అసంకల్పితంగా చిన్నమ్మ గదిలోకి వెళ్ళింది. చిన్నమ్మకి ఆ గది చూపించాక అందులోకి అడుగు పెట్టలేదు మేఘన.. ఎప్పుడూ అవసరం రాలేదు, తీరికాలేదు.

గదిలోకి వెళ్ళగానే కళ్ళు పెద్దవి చేసి నమ్మలేనట్లు నాలుగు ప్రక్కలా చూసింది. పేరుపొందిన ఇంటీరియర్ డెకొరేటర్‌కి తీసిపోనట్లు ఉంది అలంకరణ. ఆప్లిక్ వర్క్ చేసిన దుప్పటీ, దిండుగలీబులూ... రకరకాల కుచ్చిళ్ళతో కిటికీలకి తెరలు... అన్నీ కంటికి ఆహ్లాదమైన రంగులతో చేసి ఉన్నాయి. గోడలకి ఉన్న పెయింటింగ్స్ చూడగానే మేఘన చెయ్యి అప్రయత్నంగా నోటిమీదికి వెళ్ళింది.

ఒక గోడమీద గూటిలో ఉన్న పిల్లలకి ఆహారం అందిస్తున్న పక్షి, ఇంకోగోడమీద తెల్లటి ఆవు.. పొదుగు మీదికి ఆత్రంగా ఎగబడుతున్న మచ్చల దూడ, కిటికీ ప్రక్కగా మదర్ థెరెసా. ప్రతి పెయింటింగూ స్పష్టంగా ప్రతి చిన్న విషయం జాగ్రత్తగా గమనించి శ్రద్ధతో వేసినట్లు ఉంది. ఒక మూల బొమ్మలో భాగం అనిపించేట్లు చిన్నమ్మ సంతకం.

కాళ్ళలో శక్తి పోయినట్లు మంచం మీద కూలబడింది మేఘన. దిండు గోడకి ఆనించి కూర్చుని చేతిలో ఉన్న కాగితాలు చదవడం మొదలు పెట్టింది.

"చిన్నపాపా! నా తర్వాత పదిహేనేళ్ళకి మన ఇంట్లో పుట్టిన పాపవని నేనే అలా పిలిచేదాన్ని. నువ్వు పసిదానిగా ఉన్నప్పుడే అమ్మ కీళ్ళవాతంతో మంచం పట్టింది. నిన్ను నేనే కన్న తల్లిలా పెంచాను. కొంచెం పెద్ద అయ్యేదాకా నువ్వుకూడా నాతో అలాగే ప్రేమగ ఉండేదానివి. ఈ సోదంతా ఎందుకను కుంటున్నావా? నా మనసులో మాట ఇంతవరకూ ఎవరికీ చెప్పలేదు. నోటితో కానీ చేతితో కానీ భావాన్ని చెప్పే శక్తి భగవంతుడు నాకివ్వలేదు. ఇది రాయడానికి కూడా మూడు నెలలు పట్టింది. ఇప్పుడు నీకు చెప్పకపోతే నేనేమిటో ఎవ్వరికీ తెలీదు.

నేను స్కూల్లో చేరే వరకూ నాలో లోపం ఉందని ఎవ్వరూ కనిపెట్టలేదు. ప్లీడర్ గారి అమ్మాయి చాలా నెమ్మది.. ఎక్కువ మాట్లాడదు.. కానీ మిగతా వాటిల్లో చాలా చురుకుగా ఉంటుంది అనే అనుకున్నారు. నా తర్వాత వరుసగా ముగ్గురు తమ్ముళ్ళు, ఇంటికి ఎప్పుడూ వచ్చే వాళ్ళూ వెళ్ళేవాళ్ళూ.. అమ్మకి నన్ను అందంగా అలంకరించడం తప్ప ఇంకేం పట్టేది కాదు.. లోకం తెలియని అమాయకురాలు. మీరందరూ చదివిన కాన్వెంట్‌లోనే నన్ను వేశారు. కాని అక్షరాలూ, అంకెలూ రావడానికి రెండేళ్ళు పట్టింది. వచ్చాక మాటలు రాయడానికి రాలేదు.. అన్నీ స్పెల్లింగ్ తప్పులే. లెఖ్ఖలు సరేసరి.. నాన్నగారి పరపతికి ఐదో క్లాస్ వరకూ నెట్టారు కాని ఆ తర్వాత వీలుకాదనేసింది, ప్రిన్సిపాల్. నన్ను మానసికంగా ఎదగని దాని కింద జమకట్టేశారు. అప్పట్లో మన ఊళ్ళో సైకియా ట్రిస్టు కూడా లేరు. నాన్నగారు చేసిన మంచిపనేమిటంటే జానకీ టీచర్ని ఇంటికి పిలిచి నన్ను అప్పజెప్పడం. ఆవిడ నాలో ఉన్న ప్రతిభని బయటికి తీసుకొచ్చారు. నాకు రాయడం రాలేదు కానీ, పెయింటింగులు వెయ్యడం, కుట్లు కుట్టడం, వంట బాగా చెయ్యడం, ఇంటిని దిద్దడం, పిల్లల్ని చూసుకోడం లాంటివి బాగా వచ్చాయి.

జానకీ టీచరే నన్ను పెయింటింగ్, కుట్టు, స్కల్ప్చర్ క్లాస్‌లకి తీసుకెళ్ళేవారు. ఎవ్వరూ నాతో మాట్లాడరు.. నా అవసరం ఎవరికీ లేదు అని బాధ పడుతుంటే ఎంతో ఓదార్చేవారు. నువ్వు పెద్ద క్లాస్‌లకి వచ్చాక, ముఖ్యంగా మెడికల్ కాలేజీలో చేరాక మరీ ఒంటరి దాన్నయిపోయాను. నన్ను నీ స్నేహితులకి పరిచయం చెయ్యడం కూడా నీకు ఇష్టం లేదని దూరంగా ఉండిపోయేదాన్ని. గట్టిగా రెండుమాటలు మాట్లాడితే నత్తి వచ్చేది. అది నీకు నచ్చేది కాదు. రాయలేకపోడం సరే. మాటలు కూడా తిన్నగా రానీయలేదే అని రోజూ దేముడిని అడిగేదాన్ని. కానీ

ఎదుటివారి మనసులోని భావాల్ని గ్రహించే నేర్పు ఇచ్చాడు భగవంతుడు. అందుకే నీకూ తమ్ముళ్ళకీ దూరంగా ఉండిపోయాను, మీకు నా ఉనికి చిన్నతనంగా ఉంటోందని గ్రహించి.

జానకీ టీచర్ ఎప్పుడూ ఒక కథ చెప్పేవారు. పూర్వం ఒక రైతు చెరువు నించి కావడిలో రెండుకుండలతో నీళ్ళు తెస్తూండే వాడు. అందులో ఒక కుండకి పగులు ఉంది. తెచ్చేటప్పుడు సగం పైగా నీళ్ళు వలికి పోతుండేవి. దాంతో ఎక్కువసార్లు తిరగవలసి వచ్చేది. పగులున్న కుండ బాధతో ఒకసారి అడిగింది, "ఇంత కష్టపడకపోతే నన్ను మార్చి మంచి కుండని తీసుకోవచ్చు కదా!"

"చెరువు నించి వచ్చేటప్పుడు నీ ప్రక్కకి ఉన్న నేలని గమనించు". అని రైతు సమాధానమిచ్చాడు. అలాగే నీళ్ళు చిందిస్తూనే ఆ కుండ నేలని చూసింది. రకరకాల రంగుల పూల మొక్కలతో నేలంతా పులకరించి పోతోంది. కుండని చూసి పూలన్నీ సంతోషంతో ఊగాయి. కుండ ఆశ్చర్యంగా అటుప్రక్కకి తిరిగి చూసింది. మంచి కుండ ఉన్న ప్రక్క నేలంతా బీటలు బారి ఉంది.

అప్పుడు రైతు అన్నాడు. "మంచికుండ ఒక్క మా ఇంటి అవసరాలే తీరుస్తోంది. నువ్వు అందరికీ ఆహ్లాదాన్ని కలిగిస్తున్నావు. రోజూ కొన్ని పూలు దేముడికి పెడ్తాను. కొన్ని ఇంట్లో ఆడవాళ్ళు అలంకరించుకుంటారు. అందుకని నువ్వు నాకు కష్టం కలిగిస్తున్నావని బాధపడకు." అప్పుడు పగులున్న కుండ ఆనందంతో మరిన్ని నీళ్ళని చిలకరించింది.' ఈ కథ చెప్పి "నిష్కల్మషమైన మనసుతో నువ్వు చూపించే ప్రేమ నీ వాళ్ళందరూ ఎప్పటికైనా తెలుసు కుంటారు. నువ్వు సమాధానమివ్వలేవని ఎవరూ నీతో మాట్లాడట్లేదు. అంతే కానీ నువ్వు అఖ్ఖర్లేక కాదు." అని ఓదార్చేవారు.

నేను చాలారోజులు అలాగే అనుకునేదాన్ని, నువ్వు అమెరికా తీసుకొస్తున్నప్పుడు కూడా నామీద అభిమానంతో అనుకున్నాను. "అమ్మ కదల్లేని స్థితిలో ఉంది.. నీకు ఉపయోగపడుతున్నాను.. నాతో చిన్నప్పటిలాగా ప్రేమగా ఉంటావు." అనుకున్నాను. యుయస్‌యంయల్ఇ కి చదువుకునేటప్పుడు నువ్వు ఎప్పుడు ఏది కావాలంటావోనని నువ్వు నిద్రపోయేవరకూ నేను కూడా తెలివిగా ఉండేదాన్ని. ఇద్దరు పిల్లలు పుట్టినప్పుడూ నువ్వు ఇంకా రెసిడెన్సీ లోనే ఉన్నావు. రాత్రీ, పగలూ డ్యూటీలు. పిల్లల్ని పూర్తిగా నేనే పెంచాను. ఇదంతా నీకు తెలీదనికాదు. నీకు తెలియనిదల్లా. నామీద పిల్లలకి సహజంగా ప్రేమ ఉంటుందని. నాలాంటి దానిమీద ఎక్కువ ఉంటుంది. ఎందుకంటే నేను వాళ్ళతోపాటే ఆడేదాన్ని, చదువునేర్చుకున్నా... వాళ్ళు స్కూల్లో ఏదినేర్చుకుంటే నేను అది ఇంట్లో నేర్చుకున్నా.

ఒక్కోసారి పప్పీ నాకు పాఠాలు నేర్పించేది. కంప్యూటర్ వాడడం కూడా అదే చూపించింది. అది త్వరగానే వచ్చింది. ఏమీ రాయక్కర్లేదుకదా!

నువ్వు ఫెల్లోషిప్ అయి, ప్రాక్టీస్ మొదలుపెట్టాక ఇంటివిషయాలు పట్టించుకోడానికి తీరిక దొరికింది. అప్పుడు పిల్లలు నాకు ఎక్కువ చేరికయ్యారని బాధపడ్డం మొదలుపెట్టావు. అప్పుడే నేను కూడా ఆలోచించాను.. నాకంటూ ఏదో చేసుకోవాలని.

అసలు నువ్వు మెడిసిన్‌లో చేరగానే ఎంతో సంబరపడ్డాను. నా లోపం పోగొట్టగలుగుతావని. నా గురించి ఒక్కసారైనా ఆలోచించావా? మానసిక లోపాల గురించి కంప్యూటర్‌లో వెతుకుతూంటే కనిపించింది. నాకు డిస్లెక్సియా ఉందని.. అది లోపమేకాదని. ప్రఖ్యాత నటుడు టాం క్రూస్ కి కూడా ఉందిట. ఇంటికొచ్చిన మీ స్నేహితులకి కూడా నన్ను పరిచయం చెయ్యలేదు ఎప్పుడూ. నేను కూడా నీకు ఇష్టం ఉండదని వంటంతా చేసి గదిలోకి వెళ్ళిపోయేదాన్ని. అయినా నీమీద నాకు కోపం లేదు పాపా! ఇన్నాళ్ళు పిల్లలతో గడపడానికి నాకు అవకాశం కల్పించావు.

*With Best compliments from THOGA VISWAM*

## VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES FOR THE NEW MILLENIUM

BUSINESS* EXECUTIVE *PROFESSIONAL *PERSONAL

826 Inman Ave, Edison, NJ 08820
Phone:(732)396-4860, (732) 460-1335 Fax:(732)396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
Website: www.nmfn.com/thogaviswam

Our Financial Services Team is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality Professional, Financial, Investment and Insurance Services. We are associated with the NORTH WESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

INSURANCE PRODUCTS

*Life Insurance
*Insured Savings/Investment Plans
*Disability Income Plan
*Estate/Second-to-die Plan
*Health Insurance Plan
*Long Term Care Plan
*Visitor's Medical Insurance

INVESTMENT PRODUCTS

*Stocks, Bonds, Mutual Funds
*CDs, Money Market Funds, Zero Coupon Bonds

RETIREMENT PLANS

*IRA, SEP IRA, ROTH IRA
*Pension Plan
*Profit Sharing Plan
*401 (k) Plan

*Funding Options Securities & CDs

ANNUITIES

*Fixed & Variable Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well being of our clients.

# Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics□
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

www.livingstonpediatrics.com

New Patients Welcome!

We handle the health care needs of infants, children and adolescents.

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

## BOOMING INVESTMENTS!! HYDERABAD PROPERTIES

Plots, Flats, Independent Houses, Lands, commercial and Office Complexes

**Lakshmi Realtors**, promoted by **NRIs from USA**, has been in the business since 1995 and made excellent profits for the investors. Our specialty & expertise is in Hyderabad properties.

*Hyderabad: The most happening metropolis in India*

1. Major MNC's: WIPRO, Infosys, GE, Dell, Satyam, etc. are already set and planning very big expansions, creating hundreds of thousands of new jobs.
2. Here comes the Fab City and many others in IT, BPO, Education Research.
3. The Wall Street Journal (The most prestigious business news daily in the world) identified Hyderabad as the city to grow.
4. Home for ISB, IIIT,JNIDB, Dr.Reddy Labs, Bio-Technology Park etc.

**Invest in Hyderabad and get Profited !!!**

- Plots near new international Airport in Shamshabad at very reasonable cost. Please browse www.lakshmirealtors.com and click on the plots near "Shamshabad" for full information.
- Maintenance of Properties in Hyderabad. We do rent out, collect the rents and deposit in your Bank Accounts for a small fee. We protect your properties.

**Correspond: buy_sell@lakshmirealtors.com**

**India:** 8-3-945/A/12 Nagarjuna Nagar, Ameerpet, Hyderabad – 73, AP

**Phone**: 1-248-432-1850 (VOIP), 011-91-40-66615573/72

**USA:** 32969 Hamilton Ct. #G100, Farmington Hills, MI – 48334, Tel: 1-248-324-0656

**Our Website: www.lakshmirealtors.com**

**QUALITY DENTAL CARE**

**Gentle Dental Care In A State Of The Art Facility**

**Our Services Include**

Preventive Care for Children and all age groups

– Fillings, Non – surgical gum Treatment, Dentures, Root canal Treatment,

– Crowns, Implant Restorations

**We accept most Dental Insurances, Emergencies seen promptly**
**Convenient Hours, Affordable Fee**
**We welcome you to visit our office, meet our friendly staff and doctor who speak your language.**

## Asha Mandalapu, DMD

3197, Rt. 22 East, Branchburg, NJ 08876
**(908) 243-0500**

ఇప్పుడు ఇండియాలో డిస్లెక్సియా పిల్లలకి చాలా స్కూల్స్ వచ్చాయి. ఒక స్కూల్లో పెయింటింగ్ నేర్పించడానికి నాకు అవకాశం వచ్చింది. ఇదంతా కంప్యూటర్ ద్వారానే పప్పీ సహాయంతో. ఇంక నేను మళ్ళీ రాలేను. ఇన్నాళ్ళు ఇల్లీగల్‌గా ఉన్నా కదా! నాకు బ్రతికున్నంతకాలం డబ్బు సరిపోయేలాగ నాన్నగారు ఏర్పాటు చేశారు. నాలా ఒంటరితనం అనుభవించే పిల్లలకి నేను ఓదార్పు ఇవ్వడానికి ప్రయత్నిస్తాను. ఆ డబ్బు వాడి, ఆ పిల్లలకి స్పీచ్ థెరపీలు చేయిస్తాను. వాళ్ళకి ఎందులో ప్రతిభ ఉందో అందులో రాణించేలా చూస్తాను. పగులున్న కుండని కదా! వీలయినంత మందికి ఆహ్లాదాన్ని కలిగిస్తాను. ఇట్లు- ప్రేమతో నీ అక్క''.

ఆ ఉత్తరం చదివాక చల్లని గాలి సోకిన మేఘం లాగా మేఘన "అక్కా" అంటూ కదిలి కదిలి ఏడ్చింది.

**మంథా భానుమతి**

ప్రస్తుత నివాసం హైదరాబాదు. కెమిస్ట్రీ లెక్చరర్‌గా రిటైర్ అయ్యారు. వివిధ పత్రికలలో కథలు వ్రాస్తూ ఉంటారు. రచన, స్వాతి, ఆంధ్రభూమి నవలల పోటీలలో బహుమతులు గెల్చుకున్నారు.

---

## అమ్మ-నాన్న మరువు లేని అనుభూతి...

**తరువాయి భాగం**

స్కూల్ గేటు ముందు సంతోషంతో వేసిన గంతులు.. ఎవరెస్ట్ శిఖరం ఎక్కినంత సంబరం...

అప్పుడూ కళ్ళల్లో నీళ్ళు కారాయి గర్వంతో.. ఎలా మర్చిపోగలను?


ఇంటికి వచ్చాక నాన్నగారు రాకుండానే పడుకున్నా.. పొద్దున్నే లేచి.. ఆయన ఏమంటారో అని ఆత్రంగా దగ్గరికి వెళ్ళాను. "రీసెస్‌లో ఆడుతుంటే నిన్ను చూశాను. బాగ ఎంజాయ్ చేశావా? ఫస్ట్ డే" అని అడిగారు. ఎన్నో విషయాలు మాట్లాడారు.. ఒక్క స్కూల్‌కి ఎలా వెళ్ళానో అనితప్ప.

కొన్నేళ్ళతర్వాత మా అమ్మని ధైర్యం తెచ్చుకుని "అలా ఒక్కణ్ణే ఎలా పంపారమ్మా?" అని అడిగాను. "నువ్వు వెళ్ళిన వెంటనే నీకు కనిపించకుండా నీ వెనకాలే వచ్చారు.. నువ్వు స్కూల్ కనిపించగానే అనుభవించిన ఆనందం ఆయన కూడా అనుభవించారు." అంది అమ్మ కొంతసేపు నామొహం లోకి చూసి. అలాంటి తండ్రిని, ఆయన ప్రేమని, మార్గదర్శకత్వాన్ని బాల్యం వీడకుండానే కోల్పోయినందుకు కళ్ళల్లో తిరిగిన నీళ్ళని ఆపుకున్నాను అమ్మ బాధపడుతుందని. అదే ధైర్యాన్ని నా పిల్లలకి అందించేలాగ తీర్చిదిద్దిన అమ్మ ప్రేమకి కొలమానం ఉందా?

**డొక్కా రాఘవ**

డిఫెన్స్ మినిస్ట్రీలో సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్‌గా చేసి ప్రస్తుతం రిటైర్ అయ్యారు. హైదరాబాదులో నివాసం.

తెలుగు జ్యోతి రచనలపోటీలో ద్వితీయ బహుమతి పొందిన
స్వానుభవ శీర్షిక పురస్కార ప్రదాతలు సిలికానాంధ్ర సంస్థ



# కథకోసం కారా మాస్టారు

***- వారణాసి నాగలక్ష్మి***

నా జీవితంలో మరచిపోలేని ఒక సంఘటన కిందటి సంవత్సరం జరిగింది.

రాయాలనే తపన చాలా తీవ్రంగా కలిగినపుడు ఓ కథో, పాటో రాయడం చిన్నప్పటి నుంచి నా అలవాటు. అలా రాసిన ఒక కథ 'ఆసరా'కి సిలికానాంధ్ర వారు 2006లో ప్రైజు ఇచ్చి ప్రోత్సహించారు. తెలుగు కథ మనగలగాలని, పురోగమించాలనే కోరికతో 'కథానిలయా'న్ని స్థాపించి తన సర్వశక్తులు దానిపైనే కేంద్రీకరిస్తున్న 'కారా మాష్టారు' శ్రీ కాళీపట్నం రామారావు గారు ఆ కథని చూడడం జరిగింది.

ఒక రోజు మధ్యాహ్నం మోగుతున్న ఫోను తీసి హలో అంటే అటువైపు నుంచి నా పేరు కాళీపట్నం రామారావు అంటారమ్మ నేను శ్రీకాకుళంలో వుంటాను అన్నారు. అంతకు ముందు రోజే వారి గురించి 'రచన' పత్రిక ఒక సంచిక అంతటా ఎన్నో వ్యాసాలూ కథలూ చదివి ఉండడంతో విభ్రాంతిగా నమస్కారం మాష్టారు అన్నాను.

అమ్మా! నీ కథ 'ఆసరా' చదివాను. చాలా బాగా రాశావు తల్లీ! అని అభినందించి నా వివరాలన్నీ శ్రద్ధగా కనుక్కున్నారు. ఎన్ని కథలు రాశావు? ఏవైనా కథల సంపుటి వచ్చిందా? ఎంత ఖర్చు పెట్టావు? కొంతైనా తిరిగి వచ్చిందా? వగైరా ప్రశ్నలడిగి తను ఎలా రాసేవారో, తనకి పేరు తెచ్చిన మొదటి కథ యజ్ఞం ఏ వయసులో రాశారో మొదలైన తన వివరాలన్నీ చెపుతూ కొంతసేపు వాత్సల్యంగా మాట్లాడి పెట్టేశారు.

మర్నాడు పొద్దున్నే నేను వంట ఇంట్లో పనిలో వుండగా మళ్ళీ ఫోన్ చేశారు. అమ్మా! నీ కథ నన్ను వెంటాడుతోందమ్మా! నీతో కొంతసేపు ప్రత్యక్షంగా మాట్లాడాలని వుంది. ఎప్పుడు వీలవుతుందో చూడాలి. నాకు ఎనభయ్యారేళ్ళు తల్లీ! సులువుగా ఎక్కడికంటే అక్కడికి వెళ్ళలేను. ఈసారి హైదరాబాదు వచ్చినపుడు నిన్ను చూడడానికి ప్రయత్నిస్తాను!' అన్నారు. చివరికి 'అమ్మా! ఒక రచయిత బాగా రాయాలంటే ఎన్నో ఒత్తిళ్ళు ఎదుర్కోవలసి వస్తుంది. అప్పుడు అయినవాళ్ళ సహకారం ఉండాలి. మీవారు ఏం చేస్తారు? ఆయనకి ఖాళీ వున్నపుడు ఒకసారి నేను మాట్లాడాలనుకుంటున్నాను' అన్నారు.

ఆరోజంతా మాస్టారి ఫోను కాల్‌నే తలుచుకున్నాను. కేవలం ఒక కథ నచ్చి, ఆ కథ రాసిన వ్యక్తిని చూసి మాట్లాడడం కోసం ఇంత వయోవృద్ధులు సంకల్పించడమేమిటా అని ఆనందంతో పాటు ఆశ్చర్యం కూడా కలిగింది.

సాయంత్రం నా భర్త ఇంటికి వచ్చాక వారిని మాస్టారికి ఫోన్ చేయమని అడిగాను. పరస్పర పరిచయాలయ్యాక మాస్టారు, రచయిత జీవితంలో ఎలాంటి ఒడిదుడుకులు వచ్చే అవకాశం వుందో చెప్పి, ఎలాంటి సహకారం తన నుంచి వస్తే రచయిత్రిగా నాకు తోడ్పాటు అందుతుందో వివరంగా చెప్పారు! ఒక తండ్రిలాగా ఆయన మొదటి పరిచయంలోనే అంత శ్రద్ధ తీసుకుని కూతురి గురించి అల్లుడితో చెప్పినట్టు మాట్లాడడం నాకెంతో ఆశ్చర్యాన్ని కలిగించింది. తెలుగు కథా ప్రక్రియని బతికించాలని ఆయనకున్న తాపత్రయం వారి మాటల్లో బయటపడి మాస్టారు దీన్నొక ఉద్యమంలా తీసుకున్నారని అర్థమయింది!

తరువాత కొన్ని రోజులకి మాస్టారి నుంచి మళ్ళీ ఫోన్ వచ్చింది. ఆయన హైదరాబాద్ వచ్చారని, కుకట్‌పల్లిలో వున్నారని చెప్పి, నిన్ను చూడడానికి వస్తున్నానమ్మా! ఇంట్లో వున్నావా?' అని అడిగారు.. వుంటానని చెప్పాక, ఇంటి అడ్రస్ అడిగారు. మా ఇంటి గుర్తులు చెప్పి, వెతుక్కోవడం ఆయనకి కష్టమవుతుందని కాలనీలోకి రాగానే ఫోన్ చేస్తే నేను అక్కడకొచ్చి తీసుకొస్తానని చెప్పాను. ఆయన సరేనన్నారు. ఉత్సాహంగా ఎదురుచూస్తూ కూర్చున్నాను.

ఒక గంటసేపటికి ఆయన్నుంచి ఫోన్ వచ్చింది. కాలనీలో ఫలానాచోట వున్నానని. వెంటనే వెళ్ళాను. ఆయున్ని చూడగానే ఆయాసపడుతున్నట్టుగా కనిపించారు. ఒక ఫర్లాంగు దూరం కూడా తేలిగ్గా నడవలేరని నాకు అర్థమయ్యింది. మా ఇల్లు దగ్గరలోనే వున్నా, ఆటో పిలిచి వారిని ఇంటికి తీసుకువచ్చాను.

లోపలికి రాగానే, వారిని కూర్చోమని 'మాస్టారూ! మీరేం తీసుకుంటారు? కాఫీనా? మజ్జిగా?' అనడిగాను.

"ఏమీ వద్దమ్మా. నేను నీతోమాట్లాడాలని ఇంత దూరం వచ్చాను. నాకేమీ వద్దు. ఎక్కువ సమయం లేదు. నువ్వు వచ్చి కూర్చుంటే కొంతసేపు మాట్లాడి వెళ్ళిపోతాను'' అన్నారు.

అప్పటికే సిద్ధంగా ట్రేలో ఉన్న మంచినీళ్ళు, మజ్జిగ తెచ్చి ఎదురుగా పెట్టి మాస్టారి సమక్షంలో కూర్చున్నాను.

తెలుగు కథ గురించి ఎన్నో విషయాలు మాట్లాడారు. ప్రముఖుల ప్రశంస సాధారణ రచయితని ఏ విధంగా ప్రభావితం చేస్తుందో చెప్పారు. 'మా అమ్మాయిని పరిచయం చేస్తే, మీ అమ్మాయి, 'పాడాలని వుంది ప్రోగ్రాంలో పాడిందని విన్నాను.' అని ఒక పాట పాడించుకుని విన్నారు. ఆ పాట నేను రాసిందేనని విని, నువ్వు పాటలు రాస్తావని, బొమ్మలు వేస్తావని విన్నాను. ఈ గదిలో నీ పెయింటింగ్స్ చూశాను. పాట మనసుని అలరిస్తుంది నిజమే. అలాగే చక్కని బొమ్మ హృదయాన్ని సంతోషపరుస్తుంది. అయితే ఈ రెండిటినీ మించినది కథ. ఎందుకంటే కథ మనసుని అలరించడమే కాక, సామాజిక ప్రయోజనాన్ని కూడా సాధిస్తుంది తల్లి! అందుకే ఇంకా, ఇంకా మంచి కథలు తెలుగులో రావాలి. అవన్నీ సేకరించబడాలి. ఇతర భాషల్లోకి తర్జుమా కావాలి. ఇతర భాషల్లో మంచి ప్రవేశం ఉన్న తెలుగు వాళ్ళు చక్కని కథలని ఆయా భాషల్లోకి తర్జుమా చేయాలి.

నువ్వు కథల మీదే మనసుని కేంద్రీకరించమని నా సలహా! నువ్వు గొప్ప రచయిత్రివని అనను కాని గొప్ప రచయిత్రి కావడానికి కావలసిన లక్షణాలు నీలోవున్నాయి. శైలి వుంది, వేగం వుంది, సామాజిక స్పృహ వుంది, ఈ లక్షణాలు వున్నాయి కనక నువ్వు బాగా రాయాలి, రాసిలో కాదు వాసిలో! అలా అన్నానని నువ్వు ఏది రాసినా నాకు పంపి మాస్టారూ, నా కథ ఎలా వుందని అడగద్దు. నువ్వు రాసింది మంచి కథ అయితే అది నా దగ్గరకు తప్పకుండా వస్తుంది!' అన్నారు.

'అమ్మా! ఇంకో విషయం. తెలుగులో ఎన్నో కథలు వచ్చాయి. వాటిల్లో చాలా కొన్ని మాత్రమే పదిలపరచబడ్డాయి.' అంటూ కథానిలయం స్థాపన, పురోగతి, దానికి సహకరిస్తున్న వారి గురించి చెప్పి, పాత వారపత్రికలు ఏవైనా నాదగ్గర వుంటే తనకు చెప్పమని, అవి కథానిలయంలో లేనట్లయితే తను వాటిని తీసుకువెళ్ళే ఏర్పాటు చేసుకుంటానని చెప్పారు.

ఆయన చెప్పదలచుకున్నవన్నీ చెప్పేశాక చాలా ముఖ్యమైన ఫంక్షన్ ఒకటి వుందనీ, వెంటనే వెళ్ళాలని హడావుడిగా బయల్దేరారు. అంత దూరం నుంచి శ్రమకోర్చి వచ్చినా, మంచినీళ్ళు, మజ్జిగ తప్ప ఏమీ తీసుకోలేదు.

"ఒక మంచి కథ రాసి నన్ను ఇంత దూరం ప్రయాణం చేయించావు. ఈసారి గొప్ప కథ రాసి ఈ కారా మాస్టారి చేత అబ్బో అనిపించుకోవాలి. నన్ను మళ్ళీ ఇక్కడికి రప్పించాలి!'' అంటూ తిరుగుప్రయాణం అయ్యారు!

ఒక ధ్యేయం కోసం బ్రతికే కార్యశీలికి ఎనభయ్యారేళ్ళ వయసులో ఈ దూరం దూరంగా, ఈ ప్రయాణం శ్రమగా అనిపించలేదు కాబోలు! తెలుగు కథ సర్వాంగ సుందరంగా రూపొందాలని ఇలా కారామాస్టారు ఎంతమంది 'బడ్డింగ్ రైటర్స్'ని ప్రోత్సహిస్తూ అవిరళంగా కృషి చేస్తున్నారో!

కథ పట్ల కారా మాస్టారి ప్రేమ కథ ఇది. అందుకే దీన్ని 'తెలుగు జ్యోతి' పత్రికలో 'స్వానుభవం'. శీర్షికకు పంపుతున్నాను. తెలుగు కథాభిమానులందరికీ సర్వధారి ఉగాది శుభాకాంక్షలు!!

**వారణాసి నాగలక్ష్మి**

స్వస్థలం నూజివీడు (కృష్ణా జిల్లా). సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాదులో కెమిస్ట్రీలో ఎం.ఫిల్ చేసి కొంతకాలం లెక్చరర్‌గా పని చేసారు. ప్రస్తుతం తమ ఖాళీ సమయాన్ని పెయింటింగ్, సృజనాత్మక రచనలకు వినియోగిస్తున్నారు.


ప్రేయసి! లేచిరమ్ము చివురించిన మావుల క్రింద శీతల
చ్ఛాయలలోన యౌవన వసంత శుభోదయ మయ్యె నవ్వుచున్
చేయికి జేయి జేర్చి పెరచింతలన్ పెరపించురాగముల్
దీయుచు వాసనల్పరిమళించెడు చోటుల యందు బోవగన్!

-అబ్బూరి

తెలుగు జ్యోతి రచనలపోటీలో ప్రత్యేక బహుమతి పొందిన కవిత
పురస్కార ప్రదాత శ్రీ నరసింహా దేవర సత్య శశిధర్, ఫ్రీహోల్డ్ న్యూజెర్సీ

# డాలర్ దేహాన్నొదిలి...

- మువ్వా రామిరెడ్డి



ఆ నేలమీద కాలు మోపగానే పాదాల్లో కొత్త ఉత్తేజం
వీధుల్నిండా పురిటిగడ్డ పరిమళం
ఆరేళ్ల తర్వాత డాలర్ దేహాన్నొదిలి అమ్మ ఒడిలోకి
కంప్యూటర్ కంచెలోంచి కన్నతల్లి నీడలోకి
బస్టాండు నుంచీ ఇంటిదాకా ఎన్నెన్ని పలకరింపుల హారతులో!
నన్ను చూడగానే అమ్మ నా ముద్దుల కూతురయ్యింది
నేను నాన్ననయ్యాను గారాలు పొయ్యాను
బురదకాళ్లతో పేడచేతుల్తో పరుగెత్తుకొచ్చిన నాన్న
నన్ను లేగదూడలా చూశాడు ఒళ్లంతా నిమిరాడు
వోణీలు మానేసిన చెల్లి చీరతో దర్శనమిచ్చింది
పదహారణాల తెలుగుతనాన్ని నా ముందు కుప్పపోసింది
తులసికోట చుట్టూ తిరగడం ఆపేసి
చకచకా వచ్చి ఎర్రనీళ్లతో దిష్టితీసింది బామ్మ
పప్పు-గోంగూర, పెరుగన్నం-ఆవకాయలతో
నాలుక మీది చికెన్ కంపును కడిగేసింది అమ్మ
బజారుకెళ్లగానే డిగ్రీ దాకా కలిసి తిరిగిన నేస్తాలు
కుశల ప్రశ్నల దడికట్టేసి ఉక్కిరిబిక్కిరి చేశారు
వెన్నెల రాత్రిలో ఏటి ఒడ్డున భేటీ ఏర్పాటు చేశారు
అప్పుడెప్పుడో అక్కడి ఇసుకలో గుచ్చిన
కబడ్డీ కూతల గవ్వల్ని ఏరుకున్నాను
ఈత నేర్చుకునే కొత్తలో కాళ్లూచేతుల్తో చేసిన
'తపతప'ల సంగీతాన్ని నాలోకి పిండుకున్నాను
బడి ఎగ్గొట్టి నిర్మించుకున్న
పిచ్చుకగూళ్ల ఆనవాళ్ల కోసం అన్వేషించాను
నాలోని కంప్యూటర్ కమాండ్లన్నిటినీ
పడమటింట్లోని పత్తిమండె పీల్చేసింది
స్వచ్ఛమైన బతుకుచిత్రాన్ని నా కళ్లకు వేలాడదీసింది
ఇ-మెయిళ్ల కంపూ, కాకుంటే డాలర్ల డాబూ తప్ప
ఇన్నాళ్లూ మనసులోంచి ఎప్పుడైనా మట్టివాసన కొట్టిందా?
ఇక ఈ పరిమళాన్ని ఒదులుకోను!
అమ్మ చిటికెన వేలు అసలే వదలను!!

---

**ఎం.వి.రామిరెడ్డి**


స్వగ్రామం పెదపరిమి (గుంటూరు జిల్లా). పదకొండేళ్ళు ఈనాడు జర్నలిస్ట్‌గా పనిచేసారు. ప్రస్తుతం రాంకీ ఫౌండేషన్ కి మేనేజర్‌గా పనిచేస్తున్నారు.

తెలుగు జ్యోతి రచనలపోటీలో ద్వితీయ బహుమతి పొందిన
వ్యాసము పురస్కార ప్రదాతలు సిలికానాంధ్ర సంస్థ

# ప్రేమంటే...

- పాలంకి సత్య

పెళ్ళీడు పిల్లలున్న ప్రతి భారతీయకుటుంబంలోనూ - వారు ఇండియాలో ఉన్నా, విదేశాలలో ఉన్నా - చాలా సార్లు ప్రేమపెళ్ళిళ్ళ గొప్పతనం మీద వాదోపవాదాలు జరుగుతాయి. పెద్దవాళ్ళకు పిల్లలు తాము చెప్పిన వారిని చేసుకుంటే బాగుండు ననిపిస్తుంది. పిల్లలకు తాము స్వయంగా వలచి వరించాల నిపిస్తుంది. పిల్లలకీ, పెద్దలకీ జరిగే వాదంలో "అసలు ప్రేమంటే ఏమిట"ని పెద్దలు అడగడమూ, "అది నీకర్థం కాదు. అది వివరించలేని భావం" అంటూ పిల్లలు చెప్పడమూ పరిపాటి. మా తరానికి ప్రేమంటే తెలియదని యువతరం నమ్మకం. ఈ నమ్మకమూ తరతరాలుగా వస్తున్నదే. అయిదువందల ఏళ్ళనాడు పృధ్వీరాజుని ప్రేమించిన సంయుక్త తండ్రి జయచంద్రుడితో "నీకు ప్రేమంటే అర్థం కాద"నే చెప్పిందేమో!



ఇంతకీ ప్రేమంటే ఏమిటి? ఈ ప్రశ్న రెండు వేల ఏళ్ళనాడు ఆంధ్రశాతవాహనచక్రవర్తి హాలుడికి వచ్చింది. ఆయనా ప్రేమించి పెళ్ళి చేసుకున్నవాడే. సింహళ (నేటి శ్రీలంక) రాజుతో ఆయనకు వైరం, రాజకుమార్తె లీలాలలితపై ప్రేమ. కథ చివరకు సుఖంతామైంది. ద్రాక్షారామం అనే తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో వివాహం జరిగింది. సంయుక్తా, పృధ్వీరాజుల కథ సుఖాంతం కాలేదు. పృధ్వీరాజు ఓటమితో కథ ఆగిపోలేదు. భారతదేశమే విదేశీయుల పాలనలోకి వెళ్ళిపోయింది. ప్రేమికులజంటను పెద్దలు ఆశీర్వదించడమే అన్ని విధాలా శ్రేయోదాయకమన్న అంతర్లీనమైన నీతిసూత్రం భగవంతుడే చరిత్ర ద్వారా సూచించాడా? ఆయనే రుక్మిణి కబురంపితే ఆమెవద్దకు వెళ్ళి, ఆమెను తనతో ద్వారకకు తెచ్చుకున్నవాడు కదా!

హాలచక్రవర్తి ప్రేమ గురించి అనేక కవులు రాసిన గాథలను సేకరించి, గ్రంథంగా కూర్చాడు. ఆ కథలన్నీ రాజులూ, రాజాశ్రయంలోని కవులూ రాసినవి కావు. సామాన్య గ్రామీణులూ అమాయకులైన ఆటవికులూ ప్రేమైకజీవనంలోని మాధుర్యాన్ని తెలియ చెప్పారు. ముందుగా మాధవీదేవి తాను ప్రేమించే వాడిలో కోరుకునే లక్షణాలను ఘంటాపథంగా చెప్పింది.

దొరతనంబు తమది నెఱపక, దాసులు

బోలె నలుక గొన్నవేళ దేర్చు
వారె ప్రియులు సుమ్ము వనితల కొరులెల్ల
పనికి రాని వట్టి భర్తలంతె.

భర్త అనేవాడు అధికారం చెలాయిం చకుండా, అలిగినవేళ "త్వం శుంఠా అంటే త్వం శుంఠా" అనకుండా అలుకతీరిస్తే ప్రియుడవుతాడు. లేనినాడు పనికిరానివాడే.

అధికారం చెలాయించకుండా గాఢంగా ప్రేమించే భర్త నుంచి స్త్రీలు ఏ నగలనూ, డబ్బునీ ఆశించరు. అటువంటి మధురమైన ప్రేమానుభవం ఒక బోయనాయకుడికి కలిగింది.

మత్త గజకుంభముల పుట్టుముత్తియముల
తొడవులను దాల్చు సవతులనడుమ కురుల
నెమలి యీకలు గొన్ని సొన్పికొని బోయ
పడుచు పెండ్లాము పొగరుతో నడుచు గంటె

అరణ్యమధ్యంలోకి కొన్ని రోజులపాటు వేటకు వెళ్ళి మత్తగజాలను కొట్టి వాటి కుంభస్థలాలలోని ముత్యాలను భర్త తెచ్చి ఇస్తే స్త్రీలు ఆ ముత్యాల నగలు ధరించారు. కానీ ఒక బోయవధువుకి భర్త సాన్నిధ్యంలో, అతని ప్రేమలోనే ఆనందం. సులభంగా దొరికే నెమళ్ళని వేటాడితే నెమలి ఈకలనే గర్వంగా ధరించింది. ఆనందంగా తిరిగింది. ధనంతో సంబంధంలేని ప్రేమ ఎంత గొప్పదో కదా!

ప్రేమ ఉన్న చోట నగలనే కాదు ముఖ్యావసరమైన ఆహారం విషయంలో కూడా ఆశ ఉండదు. ఒక పేద ఇల్లాలికి నెలతప్పింది. ఆ సమయంలో ఎన్నో రకాల ఆహారపదార్థాల మీదకు మనస్సు పోతుంది. గర్భవతి అయిన భార్యను ఏం తినాలని ఉందని భర్త అడిగితే "ఆకలి లేదు. మంచినీళ్ళు మాత్రమే కావాలి" అందట. భర్త అంతకన్నా ఏమీ తేలేడని ఆమెకు తెలుసు. అతని మనస్సు నొప్పించడం ఆమెకు ఇష్టం లేదు. ఇది ప్రేమకు నిర్వచనం కాదా?

ప్రాణంలో ప్రాణంగా ప్రేమించే భార్య మరణిస్తే భర్త గతి ఏమిటి? మగవారిలోను గాఢంగా ప్రేమించే వారు, ప్రియసతికై పరితపించేవారు ఎందరో ఉంటారు. (భార్య తప్పిపోయి మరణించిందనుకుని మారుమనువు చేసుకునే సినిమా హీరోల్లా అందరూ ఉండరు). ఒక రైతు భార్య మరణాన్ని తట్టుకోలేని స్థితివర్ణన హృద్యంగా ఉన్న పద్యమిదిగో...

ప్రీతిపాత్రమైన పెండ్లాము సచ్చిన
యింటి పాడు చూచి యేడ్వలేక
చనడు పొలము విడిచి పని లేకయున్నను
పామరుండు చూడు పల్లెకాపు

భార్యలేని ఇంటికి వెళ్ళకుండా, పనిలేకపోయినా పొలంలోనే ఉండిపోయాడట రైతు.

ఇక ప్రేమ అనేది భార్యాభర్తలకూ, ప్రేమయసీ ప్రియులకే పరిమితంకాదు. కొడుకుని ప్రాణాధికంగా ప్రేమించే తల్లులూ కోకొల్లలు. కోడల్ని కూతురికన్నా ప్రేమగా చూసుకునే అత్తలున్నారు. తల్లీ, కొడుకూ, కోడలూ అన్యోన్యంగా ఉన్న కుటుంబంలో కొడుకు పని మీద వేరే ఊరు వెళ్ళవలసివచ్చింది. చాలా రోజులదాకా తిరిగిరాలేదు. కారణం తెలుసుకోవడానికైనా ఈనాటి సాధనాలు లేవు.ఏమయ్యాడోనని తెలియక బాధ పడుతున్న కోడల్ని ప్రేమగా, జాగ్రత్తగా చూసుకోవాలన్న కోరిక ఉంది.

నేడు పండుపు నాడు; నీ ప్రియుండు
వచ్చునిజముగ నేడువవలదు బిడ్డ
అనుచుకోడలినోదార్చి కొనుచు
మొగము
నావలకు ద్రిప్పి తానేడ్చు నత్తగారు.

అత్త "ఈవేళ పండగ, నీ ప్రియభర్త తప్పక వస్తాడు, ఏడవకు" అని కోడలికి చెప్పి తాను ఆమెకు తెలియకుండా ఏడిచింది. ఇటువంటి అత్త ప్రేమ పొందడం కన్నా భాగ్యమేముంది?

ప్రేమ అన్నది, నేటి యువతరం (ఆమాటకొస్తే ప్రతితరంలోని యువతరం) చెప్తున్నట్లుగా ఒక అనిర్వచనీయమైన భావమే. భర్తృహరి చెప్పిన సాయంకాలం నీడలా పెరిగేది నిజమైన ప్రేమ. భార్యకు అనారోగ్యం కలిగినప్పుడు భర్త తనకు గాఢనిద్రపట్టకుండా చాపమీద పరుపులేకుండా పడుకోడంలో ప్రేమ ఉంది. "కృష్ణమార్గగతవీక్షణ పంక్తులు" తిప్పని రుక్మిణి మనస్సులో ప్రేమఉంది. ఆఖరి అప్పడం సమంగా పంచుకుని తినే అన్నా చెల్లెళ్ళ అనుబంధంలో ప్రేమ ఉంది. అమెరికా నుంచి అమ్మానాన్నలకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా ఇ-మెయిల్ పంపేకొడుకు బాధ్యతాయుతప్రవర్తనలో ప్రేమ ఉంది. తమకోరికల కన్నా పిల్లల భవిష్యత్తుకి విలువనిచ్చే తల్లితండ్రుల హృదయంలో ప్రేమ ఉంది.

కష్టాలనే అగ్ని పరీక్షకు తట్టుకు నిలబడినదే నిజమైన ప్రేమ. వేలన్‌టైన్స్ డే నాడు వజ్రపు ఉంగరం బహుమతి ఇవ్వగలిగితేనే ప్రేమ అనుకుంటే... కొన్నాళ్ళకు "ప్రేమ - ఈ కార్యక్రమ ప్రాయోజకులు..." అనే ప్రకటన స్థాయికి ప్రపంచం దిగజారే ప్రమాదముంది. "ఆత్మవత్ సర్వభూతాని" చూడ గలగడమే అసలైన ప్రేమకాదా?

***పాలంకి సత్య***

స్వగ్రామం కాకరపర్రు అయినా పుట్టిందీ, పెరిగిందీ మద్రాసులో. శ్రీవారు పాలంకి సత్యనారాయణ (రచయిత) మద్రాసు విశ్వవిద్యాలయం నుంచి గణితంలో. ఎకనమిక్స్‌లో పి.జి.డిగ్రీని, సంస్కృతంలో గోల్డ్ మెడల్ నీ, పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ నుండి జ్యోతిష్యంలో పి.జి. డిగ్రీ అందుకున్నారు. విరివిగా కథలూ, నవలలూ, వ్యాసాలూ వ్రాసి అనేక పురస్కారాల్నీ, బహుమతులని పొందారు.


బియ్యపు గింజలన్ చిగురు పేడిన గంధపు పచ్చి బొట్టు తో
తియ్యని నీ నొసలి తీరులు కుంకుమ తీర్చి ముంగిలన్
తొయ్యలి నోము చారికలతో పసపాడిన ముద్దరాలు నీ
పయ్యెద వ్రాలు నీవు నతి పట్టిన దీవన లీయ జూచెదున్

**విశ్వనాథ**

# ధీర సమీరే

- ఎస్. నారాయణస్వామి

ఎవరికీ తెలియని ఒక కొత్త దర్శకుడు నిర్మించిన సినిమా ఒకటి విడుదలైన మొదటి వారంలోనే దేశ విదేశాల్లో విజయఢంకా మోగిస్తోంది. తమ తరం హృదయ స్పందనల్ని ఈ సినిమా బాగా ప్రతిబింబించిందని కాలేజి వయసు కుర్రకారు ఉర్రూతలూగుతున్నారు. బాధ్యత తెలియకుండా వెర్రితలలు వేస్తున్న యువతరానికి ఈ చిత్రం చక్కటి సందేశం అందించిందని పెద్దతరం వారు ముగ్ధులవుతున్నారు. ఏ టీవీ ఛానెలు చూసినా ఈ చిత్ర బృందంతో ఇంటర్వ్యూలే. సినిమాలకి సంబంధించిన ఏ వెబ్సైట్లో చూసినా ఈ సినిమా గురించి చర్చలే.



ఒక ప్రముఖ టీవీ ఛానెలు ఆ సినిమా దర్శకుడు చంద్రతో ఇంటర్వ్యూ ఏర్పాటు చేసింది. ఇంటర్వ్యూ కార్యక్రమం రికార్డింగ్ జరుగుతోంది టీవీ స్టూడియోలో చంద్ర సోఫాలో దిలాసాగా కాలిమీద కాలేసుక్కూర్చుని ఏంకర్ అమ్మాయి అడిగే ప్రశ్నలకి సరదాగా చలాకీగా జవాబిస్తున్నాడు. స్వపరిచయం, సినిమా ఫీల్డులో అనుభవాలు, ఇలాంటి మామూలు ప్రశ్నలై పోయాక సంభాషణ ఈ కొత్త చిత్రమ్మీదికి తిరిగింది.

"చంద్ర సార్, మీరీ మూవీలో ఎప్పటిదో ఓల్డ్ ఘంటసాలసాంగ్‌ని బయటికి తెచ్చారు. తీసుకురావటమే కాక ఆ పాటని ఒక థీం సాంగ్ లాగా ఉపయోగించారు. వాటీజ్ స్పెషల్ అబౌట్ దిస్ సాంగ్? దీని వెనక బాక్‌గ్రౌండ్ స్టోరీ ఏదన్నా ఉందా?"

అప్పటి దాకా చిరునవ్వుతో వెలుగుతున్న చంద్ర మొహం కొంత గాంభీర్యతని నంతరించుకుంది. చురుగ్గా మెరుస్తున్న అతని కళ్ళు అర్ధనిమీలితాలైనాయి మనోఫలకమ్మీద కదలాడే బొమ్మలని చూడాలన్నట్టు "యస్. ఆ పాటంటే నాకు చాలా ఇష్టం..."

ఇంతలో స్టూడియో లౌడ్ స్పీకర్లలోంచి ఆ పాట వినిపించసాగింది. ఆ సంగీత ప్రవాహం తనని ముంచెత్తగా అతను జ్ఞాపకాల వెల్లువలో కొట్టుకుపోయాడు.

---

నలుగురు మిత్రులు ఆంజనేయస్వామి మందిరం చుట్టూ మెల్లగా ప్రదక్షిణం చేస్తున్నారు. ఇంతలో పసుప్పచ్చ చుడీదార్ వేసుకున్న ఒకమ్మాయి గబగబా నడుస్తూ వీళ్ళని దాటుకుని ముందుకెళ్ళింది. మొహం కనబళ్ళేదు గానీ లేత పచ్చ చుడీదార్ మీద

తెగబారెడు జడ వెండి కొండమీదినించి దూకే యమునా ప్రవాహంలా ఉరకలు వేస్తోంది ఆమె నడక లయకి తాళం వేస్తూ. అప్పటిదాకా ఈ తతంగమంతా తనకి బోర్ అన్నట్టు జీన్స్ జేబుల్లో చేతులు పెట్టుకుని కులాసాగా నడుస్తున్న పీయూష్ గబుక్కున చేతులు జోడించుకుని వడిగా తను కూడా మిత్రుల్ని దాటిముందుకు పోయాడు.

"మామా, అదేందిరా ఆ పాట, మల్ల జెప్పు! అదేరా.. మొన్న పాడినావే... బింబిని లంబం అనొస్తది" రుద్రయ్య పక్కనే ఉన్న చంద్ర చెవిలో నోరు పెట్టి కొంచెం గట్టిగానే గొణిగాడు. వాళ్ళ వెనకాలే ఉన్న శంకర్, జోడించి ఉన్న చేతులతోనే రుద్రయ్య వీపు మీద పొడిచి "ష్" అన్నాడు వారిస్తూ.

వీళ్ళు చివరి ప్రదక్షిణం ముగించుకుని మందిరం ముందుకు వచ్చేసరికి ఆ అమ్మాయి ఎక్కడా కనబళ్ళేదు. కాజీపేట రైల్వేకాలనీలో ఉన్న ఆ మందిరాల సముదాయ ప్రాంగణంలో ప్రతి శనివారం సాయంత్రం విపరీతమైన రద్దీగా ఉంటుంది. కాజీపేట స్టేషన్నించి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న రీజనల్ ఇంజనీరింగ్ కాలేజి విద్యార్థులు తరచూ శనివారం సాయంత్రాలు అక్కడికి వస్తుంటారు. శంకర్ లాంటి మహాభక్తులు నిజంగా దైవదర్శనానికి వస్తే పీయూష్ లాంటి షోకు పురుషులు దేవీ దర్శనాలు ఏవైనా జరక్కపోతాయా అన్న ఆశతో వస్తుంటారు. అన్నిటి మీదా ఒక కన్నేసి ఉంచే రుద్రయ్య లాంటివాళ్ళు పుణ్యమూ పురుషార్థమూ అనుకుని వస్తారు. ఎటొచ్చీ ఈ రెండూ పట్టని చంద్ర మాత్రం తన మిత్రుల్ని వదిలెయ్యలేక వస్తాడు.

ఆంజనేయస్వామికి కొబ్బరికాయకొట్టి ప్రసాదంగా వచ్చిన చిప్ప పుచ్చుకుని నలుగురూ ప్రాంగణాన్ని చుట్టి ఉండే పిట్ట గోడ ఎక్కి కూర్చున్నారు. రుద్రయ్య తన భుజబలంతో చిప్పని ముక్కలు కొట్టి పంచాడు.

"ఆ పోరి జడ మస్తుండె గాదురా? ఆ పాట చెప్పు నువ్ మల్ల .. మరుకుత బింబిని.."

"నకకురు నితంబిని గమన విలంబనం అనుసర తం హృదయేశం.." చంద్ర సన్నగా శ్రావ్యంగా పాడాడు.

"గదె గదె... నకురు మితంబిని.." రుద్రయ్య కోరస్ పాడబోయాడు

"నువ్వుండరా. చంద్రని పాడనీ ఎంత మంచి భక్తి గీతమో!" అన్నాడు శంకర్.

చంద్ర చిన్నగా నవ్వుకుని పాట అందుకున్నాడు. పీయూష్ పాట వింటూ అటూ ఇటూ చూస్తూ కళ్ళనిండా రంగులు నింపుకుంటున్నాడు. శంకర్ భక్తి పారవశ్యంలో లీనమై ఉండగా రుద్రయ్య గట్టిగా తలవూపుతూ తన కాళ్ళ మీదే తబలా వాయిస్తున్నాడు. పల్లవితో బాటు ఒక చరణం పాడి చంద్ర పాడ్డం ఆపేశాడు.

రుద్రయ్య ఉత్సాహంగా, "గిదేం లాంగ్వేజి మామా? కొంచెం గూడ సమజైతలే?" అనడిగాడు.

శంకర్ అందుకుని "అది సంస్కృతం! నీ తెలుగే అధ్వాన్నం, ఇంక సంస్కృతం ఏం అర్థమౌతుంది నీ మొహానికి!" అన్నాడు, ఏదో ఆ పాట తనే రాసినంత గర్వంగా.

రుద్రయ్య బలవంతపెట్టగా చంద్ర తను పాడిన పల్లవికీ అనుపల్లవికీ అర్థం చెప్పాడు.

శంకర్ మొహమంతా అసహ్యంగా పెట్టి "ఛీఛీ, మరీ ఇంత బూతా? ఏదో ఘంటసాల అంత గొప్పగా పాడితే గొప్ప భక్తిగీతమనుకున్నా!" అన్నాడు.

రుద్రయ్య పగలబడి నవ్వి శంకర్ భుజమ్మీద కొట్టి "బూతేంది బే? మస్తుగుంటే! నీకస్సలు టేస్టు లేదురా భాయ్. బూతు లేంది నీతి లేదు తెల్వార నీకు?" అన్నాడు.

చంద్ర కూడా ఆ నవ్వులో జతకలిపి "నిజమే శంకర్! కామి గాక మోక్షగామి కాడు!" అన్నాడు.

శంకర్ మొహం చిట్లించుకుని "నీ లాంటి కమ్యూనిస్టు భక్తి పాటలు పాడతాడనుకోవడం నాదే బుద్ధి తక్కువ" అంటూ చంద్ర నించి కొంచెం దూరంగా జరిగాడు.

చీకటి పడటంతో రంగులేవీ కనబడక పీయూష్ గోడ మీంచి కిందికి దూకేసి వచ్చిన పని ఐంది పదండి అన్నట్టు మిత్రులకేసి చూశాడు. మిగిలిన వాళ్ళు కూడా గోడ దిగి బయల్దేరారు. ఆలయ ప్రాంగణం దాటే వరకూ ఆ పసుప్పచ్చ చురీదార్ తెగబారెడు జడ మళ్ళీ ఎక్కడన్నా కనిపిస్తుందేమోనని పీయూష్ కళ్ళు వెతుకుతూనే ఉన్నై.

మిత్ర బృందం మెయిన్రోడ్డెక్కి కేంపస్ వేపుకి నడకసాగించారు.

ఫాతిమానగర్ ఫ్లయ్యోవర్ దాటాక పీయూష్ ఐస్క్రీం తిందామన్నాడు. నలుగురూ అక్కడ ఐస్క్రీం పార్లర్లోకి వెళ్ళి కూర్చున్నారు. పార్లర్ ఖాళీగా ఉంది. శంకర్కి ఐస్క్రీం తింటే జలుబు చేస్తుందని వేడి బాదం పాలు ఆర్డరిచ్చాడు. మిగతా ముగ్గురూ తమకి నచ్చిన ఐస్క్రీములు ఆర్డరిచ్చారు. బల్ల దగ్గిర కూర్చోవడంలో పీయూష్ రుద్రయ్యలు వీధికి వీపు పెట్టి కూర్చోగా చంద్ర శంకర్లు వాళ్ళకి ఎదురుగా వీధి కనబడేట్టు కూర్చున్నారు. సరదా కబుర్లతో ఐస్క్రీం తినడంలో పదినిమిషాలు గడిచి పోయాయి. శంకర్ తన బాదంపాలు తాగేసి కళ్ళజోడు తీసి కర్చీఫ్తో తుడుచుకుంటున్నాడు. రుద్రయ్య, పీయూష్ సెకండ్ షో సినిమా కెళ్ళాలా వొద్దా అని సీరియస్ డిబేట్ లో ఉన్నారు. చంద్రకి పార్లర్ బయట మసక వెలుతుర్లో ఒక పసుప్పచ్చ ఆకారం కనబడింది. స్పష్టంగా తెలియట్లేదు కానీ ఆ పసుపు మధ్యలో పొడుగాటి నల్ల చారల్లే ఉంది నిలువుగా. చంద్ర అటు వీధివేపే సాలోచనగా చూస్తూ ఉండి పోయాడు.

ఇంతలో ఉన్నట్టుండి రుద్రయ్య గొంతెత్తి పాడటం మొదలెట్టాడు. బల్ల మీద దరువేస్తూ "మరుకుత బింబిని గమనవీ బంబకం నిశార్చర హ్రుదయేషం..."

శంకర్ కంగారు పడుతూ "హుష్, ఏంట్రా అంత గట్టిగా .. ఊర్కో" అన్నాడు వారిస్తూ..

"అబే, మన ఆర్ఇసీ వోళ్ళని కొస్చిన్ చేసెటోడెవడు బే? ఫికర్ జెయ్యకు." అని రుద్రయ్య నిర్లక్ష్యంగా పాట కొనసాగించాడు.

"ఎవరో లేడీస్ వస్తున్నార్రా!" అన్నాడు శంకర్ రెట్టించిన ఆందోళనతో.

"హా లేడీసా!" రుద్రయ్యా, పీయూష్ వెనక్కి విరుచుకు చూశారు.

ఆ పసుపచ్చ చురీదార్ అమ్మాయి వీళ్ళ టేబుల్ దగ్గిరికి రానే వచ్చింది. చంద్ర మంత్ర ముగ్ధుడిలా ఆ అమ్మాయి మొహంకేసే చూస్తున్నాడు. పల్చటి కోల మొహం. గొప్ప అందగత్తె అని చెప్పలేం కానీ అందానికి మించిన ఆకర్షణ ఏదో ఉంది ఆ మొహంలో. కళ్ళల్లో తెలివి ఆత్మవిశ్వాసం పోటీ పడుతున్నాయి. వస్తూనే యుద్ధానికి సిద్ధమైన తీరులో నడుమ్మీద చేతులుంచుకుని "ఎవరండీ మీరు, అంత చక్కటి పాటని ఇంత నిర్దాక్షిణ్యంగా ఖూనీ చేస్తున్నారు?" అంది.

రుద్రయ్యకి షాక్తో ఒక్కక క్షణం నోట మాటరాలేదు. శంకర్ కంగారుగా కళ్ళజోడు తిరిగి పెట్టుకుని కర్చీఫ్ని చేతిలో నులి మేస్తున్నాడు. పీయూష్ ఏమాత్రం తడబడకుండా లేచి తమాషాగా నడుం వంచి అభివాదం చేసి సానబెట్టిన కాన్వెంటు ఇంగ్లీషులో "ఆహా నేడెంత సుదినం! మీరూ మాతో చేరి కూర్చోరూ?" అంటూ పక్క టేబుల్ కుర్చీని లాగి ఆ అమ్మాయికి చూపించాడు. ఆమె చురచురలాడే చూపు పీయూష్ మీదకి ప్రసరించింది. కూర్చోలేదు. అప్పటిదాకా ముందుకి ఉన్న జడని కొంచెం విసురుగానే వెనక్కి వేసుకుంది. చంద్ర ఈ డ్రామా అంతా నిశ్శబ్దంగా చూస్తున్నాడు. కోపంతో సాయంకాలపు సూర్యుడి ఎర్రదనాన్ని నింపుకున్న ఆ మొహం మరీ ఆకర్షణీయంగా ఉంది.

ఈ అమ్మాయి ఇందాక ఆంజనేయస్వామి మందిరం చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న అమ్మాయే. "మీరు చెప్తుంటే నిజంగానే వీడు ఖూనీ చేస్తున్నాడనిపిస్తోంది. మీ శ్రావ్యమైన గొంతులో అదే పాట.. ఆహ్... ఎంత అద్భుతంగా ఉంటుందో.. ప్లీజ్, కూర్చోరూ!" పీయూష్ మళ్ళీ అభ్యర్థించాడు.

ఈ వేడికోళ్ళతో కాస్త కోపం తగ్గినట్టుంది. నలుగుర్నీ పరకాయించి చూసింది భయం లేని కళ్ళతో. చివరికి దుపట్టా అంచుల్ని పొందిగ్గా సవరించుకుని కుర్చీ లాక్కుని కుదురుగా కూర్చుంది. ఆ కూర్చోవటంలోనూ ఒక రాజసం. జడని మళ్ళీ ముందుకేసుకుంది. ఆ అమ్మాయిని చూస్తుంటే కృష్ణుడి రథమ్మీద అధివసించిన సత్యభామ గుర్తొచ్చింది చంద్రకి. ఆ జడే ఒక ఆయుధంలాగుంది.. దాన్ని పెట్టి కొట్టినా కొడ్తుందేమో అనుకున్నాడు. ఈ ఊహ రాగానే అతనికి అప్రయత్నంగా నవ్వొచ్చి పైకే నవ్వేశాడు. కాస్త చల్లారిన క్రోధాగ్ని మళ్ళీ రగిలి ఈ సారి చంద్ర మీదికి తిరిగింది.

"ఏం నవ్వులాటగా ఉందా మీకు?"

రుద్రయ్య షాక్ నించి తేరుకున్నాడు. "ఏయ్ పోరీ, ఏంది లొల్లి? మేం ఎవ్వరమొ తెల్సా నీకు?" అన్నాడు తనకి తెలీకుండానే కొద్దిగా కండలు ఉప్పొంగిస్తూ.

"ఆ తెలుస్తూనే ఉంది. పని గట్టుకుని పాటల్ని టార్చర్ చేసేవాళ్ళని. అసలు ఆ పాటకి అర్థం తెల్సా మీకు?" అని ఎదురు ప్రశ్న వేసింది ఏ మాత్రం జంకకుండా.

రుద్రయ్యకి మళ్ళీ షాకు. కాలేజీ చదివే అమ్మాయిలకి ఆ సంస్కృతం పాటకి అర్థం తెలిసే అవకాశం ఉంటుందని వాళ్ళనుకోలేదు... అందులోనూ ఇటువంటి పాటకి, ఆ అమ్మాయిని చూస్తే నిజంగానే ఆ పాటకి అర్థం చెప్పేసేట్టుంది. అరగంట క్రితమే చంద్ర చెప్పగా అర్థం విని ఉన్నారేమో, రుద్రయ్యకీ శంకర్‌కీ కొంచెం అదురు పుట్టింది, ఒక ఆడపిల్ల నోటివెంట ఆ అర్థం వినాల్సి వస్తుందేమోనని. చంద్ర ఒక్కడూ ఆమెకేసి గౌరవం ఉట్టిపడే చూపుల్తో చూస్తున్నాడు. రుద్రయ్య బెదిరింపుకి భయపడక పోవడమే కాక, అంత శృంగార భరితమైన పాటకి అర్థం తెలుసా అని సవాలు విసిరిందంటే ఈ పిల్ల సామాన్యురాలు కాదు అనుకున్నాడు.

మధ్యలో పీయూష్ వేడెక్కిన వాతావరణాన్ని చల్లబరిచే ప్రయత్నం చేస్తూ "మీరు చెబుతుంటే ఒక్క పాట అర్థమేంటీ, మొత్తం దాని చరిత్రంతా తెలుసుకోవాలని ఉంది. కానీ ఈ లోపల కొంచెం ఐస్ క్రీం తీసుకుంటే... మీకు ఏ ఫ్లేవర్ ఇష్టం?" అన్నాడు.

"అంటే, ఒక్క ఐస్ క్రీం ఇప్పించేస్తే పాపానికి ప్రాయశ్చిత్తం అనుకున్నారా? మీరు నన్ను ఐస్‌క్రీంతో కొనలేరు! నాకు స్ట్రాబెరీ ఇష్టం. అసలు ఇట్లా పాటల్ని ధ్వంసం చేసి వినేవాళ్ళని చిత్రహింస పెట్టేవాళ్ళని ఏం చెయ్యాలంటే..." ఆమె మాటముగించే లోపల పీయూష్ స్ట్రాబెరీ ఐస్ క్రీం కప్పు ఆమె ముందుంచి శాంతించ మన్నట్టు వేడికోలుగా చూశాడు. ఐనా ఆమె శాంతించేట్టు కనబళ్ళేదు. చంద్ర గొంతు విప్పాడు.

"రతి సుఖ సారే గత మభిసారే మదన మనోహర వేశం

నకురు నితంబిని గమన విలంబన మనుసర తం హృదయేశం

ధీర సమీరే యమునా తీరే వసతి వనే వనమాలీ

గోపీ పీన పయోధరమర్దన చంచల కరయుగ శాలీ

ధీర సమీరే.. ఏ"

ఆ చివరి ఆలాపనని మంద్ర స్థాయికి తీసుకొచ్చి ముగించాడు.

అసలే విశాలమైన తన కళ్ళని ఆమె ఇంకా విప్పార్చి చంద్ర కేసి ఆశ్చర్యంగా చూసింది.

"హమ్మా... పరవాలేదే.. సరే.. ఈ సారికి క్షమిస్తున్నా. ఐనా నన్నేంటనుకున్నారు? ఇలా ముక్కూ మొహం తెలీని వాళ్ళ దగ్గిర ఐస్ క్రీములు తినేదాన్లా కనిపిస్తున్నానా? మీ పేర్లేంటో చెప్పండి." అంది దబాయిస్తున్నట్టుగా.

ఆ క్షణంలోనే ఆ నలుగురు స్నేహితులూ ఉమతో ప్రేమలో పడిపోయారు.

---

త్వరలోనే ఉమ నలుగురికీ మంచి స్నేహితురాలైంది. హన్మకొండ డిగ్రీ కాలేజిలో బీయే

చదువుతోందని తెలిసి ఓసింతేనా అనుకున్నారు. మనమేంటి ఇంత పేరున్న గొప్ప ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతున్నాం, ఆఫ్ట్రాల్ ఈ పిల్లని చాలా సులభంగా ఇంప్రెస్ చేసెయ్యొచ్చు అనుకున్నారు.

వాళ్ళందరూ కలుసుకున్నప్పుడల్లా ఉమ తనకి తెలియని విషయం లేదన్నట్టు ప్రతి టాపిక్ గురించీ అనర్గళంగా మాట్లాడేది. రుద్రయ్యతో లేటెస్ట్ స్పోర్ట్స్ న్యూస్ మాట్లాడేది. పీయూష్ తో రాక్ మ్యూజిక్ బాండ్స్‌ని డిస్కస్ చేసేది. శంకర్‌తో భౌతిక శాస్త్ర సిద్ధాంతాలని చర్చకి పెట్టేది. ఇక చంద్రతో ఆమె చర్చించని విషయం లేదు. తిక్కన భారతంలో సొగసుల దగ్గర్నించీ వామపక్ష రాజకీయ సిద్ధాంతాల వరకూ అన్నీ మాట్లాడేవారు. కొన్ని సార్లు బద్ధ శత్రువుల్లా కొట్లాడుకునేవారు. చంద్రకి ఒక్కోసారి అనుమానం వచ్చేది, ఈ పిల్ల మన తెలివిని సవాలు చెయ్యడానికే మనకి వ్యతిరేకంగా వాదిస్తోందా అని. మొత్తానికి ఉమతో కాలం గడపటం ఆ నలుగురికీ ఒక ముఖ్య వ్యాపకమైపోయింది. ఆమె సాహచర్యం సాన్నిహిత్యం వాళ్ళకి తెలియకుండానే వాళ్ళని ఉత్తేజితుల్ని చేస్తున్నాయి. నలుగురిలోనూ ఎలాగైనా ఆమె ప్రేమని తానొక్కడే గెలవాలనే పట్టుదల పెరిగింది.

ఐతే ఉమని ఇంప్రెస్ చెయ్యడం మొదట్లో అనుకున్నంత సులభంగా కనబళ్ళేదు ఎవరికీ. రుద్రయ్య తన భుజబలంతో, ఆటల పటిమతో ఆమె మెప్పు పొందాలనుకున్నాడు. పీయూష్ స్టైల్‌గా పాలిష్డ్‌గా ఉండే తన వేషభాషల్తో ఆమెని సులభంగా బుట్టలో వెయ్యొచ్చు అనుకున్నాడు. శంకర్ తన సాంకేతిక పరిజ్ఞానంతో ఆమెని అబ్బురపరిచి విజయం సాధిస్తాననుకున్నాడు. చంద్ర ఒక్కడికే ఏ ప్లానూ లేదు కానీ ఎందుకో మిగతా ముగ్గురికంటే ఆమెని తనే బాగా అర్థం చేసుకున్నాననుకున్నాడు. ఆ భావన అతనికి కొండంత ధైర్యాన్నిచ్చింది. మనసుంటే మార్గం దొరక్క పోతుందా అని ఓపిగ్గా తగిన అవకాశం కోసం చూస్తున్నాడు.

---

ఒకసారి ఉమ రుద్రయ్యతో హన్మకొండ చౌరస్తాలో బస్సు కోసం చూస్తుంటే అక్కడున్న ఒక చిన్న చాయ్ దుకాణం దగ్గిర ఏదో గొడవ జరుగుతోంది. వీళ్ళు చూస్తుండగానే బలంగా రౌడీల్లా ఉన్న మనుషులిద్దరు ఆ చాయ్ అమ్మే కుర్రాణ్ణి దుకాణంలోంచి బయటికి రోడ్డు మీదికి ఈడ్చి నాలుగుతన్నారు. వాడు కుయ్యోమొర్రో అని ఏడుస్తున్నాడు. పది మందీ చుట్టు మూగారు గానీ ఎవ్వరే మనడంలేదు. రౌడీలు వాణ్ణి బండబూతులు తిడుతూ మళ్ళీ తన్నడానికి మీదికొచ్చారు. ఉమ రుద్రయ్య చెయ్యి పట్టుకుని సర్రున ఆ రౌడీల మీదికి పోయి వాళ్ళని సవాలు చేసింది. వాళ్ళు ఆమె వెనకాలే ఉన్న రుద్రయ్య కండలు చూసి ఏమనుకున్నారో మొత్తానికి వెనక్కి తగ్గి అక్కణ్ణించి వెళ్ళిపోయారు. పైకి బింకంగా ఉన్నా రుద్రయ్యకి పాంటులో కాళ్ళు వొణుకుతున్నయ్యి. ఏందీ పోరి, ఆ దూకుడేంది, ఆ రౌడీలమీదకి ఉర్కుడేంది, నడిమిల నన్ను లాగుడేంది. ఎవ్వని మీద దౌర్జన్యం జర్గిన ఈ పోరి తోడు నేను ఫైట్ చెయ్యాల్నా? బస్సొచ్చి అందులో సీట్లో కూలబడ్డాక గానీ అతను మళ్ళీ మామూలు మనిషి కాలేక పోయాడు. ఇంక ఈ అమ్మాయితో కలిసి తిరగడం తన వొంటికి మంచిది కాదు.. జానేదో.

---

అన్ని కాలేజీల స్టూడెంట్ యూనియన్ల లీడర్లు కలిసి విద్యార్థుల సమస్యల గురించి కలెక్టరుకి మెమొరాండం ఇవ్వటానికి కలెక్టరాఫీసుకి వెళ్ళారు. డిగ్రీ కాలేజి తరపున ఉమ, ఆర్ఇసీ తరపున పీయూష్ ఆ బృందంలో ఉన్నారు. వీళ్ళంతా ఆఫీసు ముందు వేచి చూస్తున్నారు. కలెక్టరు గారి పీయే హడావుడిగా లోపలికి బయటికీ తిరుగుతున్నాడు. బయట ఆఫీసు ఆవరణలో ఏదో ఉద్రిక్త పరిస్థితి ఉన్నట్టు గుసగుసలు చెలరేగుతున్నాయి.

పీయే ఒక్క నిమిషం తన టేబుల్ దగ్గర కూర్చున్నప్పుడు ఉమమెల్లగా అతన్ని పరిచయం చేసుకుని విషయమేమిటని కనుక్కుంది. ఆ ఉదయం

కలెక్టర్ ఆఫీస్ స్టాఫ్‌లో ఎవరో అమ్మాయిని తిట్టాడుట. స్టాఫ్ యూనియన్‌లో అదొక పెద్ద ఇష్యూ అయి కూర్చున్నది, కలెక్టర్ పబ్లిక్ ఎపాలజీ చెప్పాలి, లేకపోతే ఇండెఫినెట్ స్ట్రైక్ అంటున్నారు స్టాఫ్ యూనియన్ కార్యకర్తలు. ఇంతలో విద్యార్థులకి లోపల్నించి పిలుపు వచ్చింది. అందరూ ఆ వేడి వాతావరణంలోంచి చల్లటి ఏసీ గదిలో అడుగు పెట్టారు.

కలెక్టరు పెద్దాయన, ఉత్తరాదివాడు. వత్తిడి వల్ల కాబోలు మొహం అలసటగా ఉన్నట్టుంది. ఐనా చిరునవ్వుతో వీళ్ళందరినీ పరిచయం చేసుకుని కూర్చోమన్నాడు. వీళ్ళిలా కూర్చున్నారో లేదో నలుగురు బలవంతంగా తలుపు తోసుకుని ఆఫీసులోకి వచ్చారు. వాళ్ళ వెనకాలే పీయే తను అడ్డం పెడుతున్నా తోసుకు వచ్చేశారని వచ్చారని ఇంగ్లీషులో గొణుగుతూ వచ్చాడు. ఆ వచ్చిన వాళ్ళు గట్టిగా కలెక్టర్ డౌన్ డౌన్ అని నినాదాలు చేశారు. కలెక్టరు గారి తెల్లటి మొహం కందగడ్డలాగైంది.

ఉమ చటుక్కున లేచి పీయూష్ చెయ్యి పట్టుకుని ముందుకొచ్చింది. అతనితో కలక్టరుగార్ని స్థిమిత పరచమని చెప్పి తను కార్యకర్తల ముందుకు వెళ్ళింది. పీయూష్‌కి ఏం చెయ్యాలో పాలుపోలేదు. కలెక్టర్‌తో "సార్, కాండౌన్ సార్, ప్లీజ్" అన్నాడు వేడికోలుగా. కానీ కలెక్టరు ఏవీ వినిపించుకునే పరిస్థితిలో లేడు. ఇంతలో ఉమ కార్యకర్తల్ని అన్నా అని పిలుస్తూ కొద్దిగా శాంతపరిచి, వాళ్ళతో మాట్లాడి ఫిర్యాదిచ్చిన అమ్మాయిని రమ్మని కబురు పెట్టించింది.

అప్పటికే కలెక్టరు గారు బీపీ పెరిగిపోయి, బద్దలవడానికి సిద్ధంగా ఉన్న అగ్నిపర్వతంలాగున్నాడు. "ఇదేనా ఆయన్ని స్థిమిత పరచమంటే నువ్వు చేసింది" అన్నట్టు ఉమ పీయూష్ కేసి కొంచెం నిష్ఠూరంగా చూసి, అతన్ని పక్కకి నెట్టేసి, చొరవగా అక్కడ ఫ్రిజ్‌లోంచి నీళ్ళ సీసా తీసి, బల్ల మీద మూతపెట్టి ఉన్న గ్లాసులో పోసి కలెక్టరు చేత తాగించింది. రెండు గుటకలు మంచి నీళ్ళు తాగేప్పటికి ఆయన కొంచెం తేరుకున్నాడు. పీయూష్ ఊరికే అలా చూస్తుండిపోయాడు.

ఇంతలోకి ఫిర్యాదు చేసిన లేడీ టైపిస్టు ఆఫీసులోకి వచ్చింది. ఉమ ఆమెతో అక్కా అంటూ స్నేహపూర్వకంగా మాట్లాడి మెల్లగా విషయం రాబట్టింది. విషయం ఏంటంటే కలెక్టరుకి తెలుగు రాదు, ఆ టైపిస్టుకి ఇంగ్లీషు రాదు. ఆ అమ్మాయికి అర్థమయ్యేట్టు ఆయన వచ్చీరాని తెలుగులో ఏదో చెప్పబోతే అదేదో బూతు మాట అనుకుందామె. ఇంకేముంది, నన్ను కలెక్టరు అంత బూతు మాట అన్నాడని యూనియన్ వాళ్ళతో ఫిర్యాదు చేసింది, అంతే వీరులు యుద్ధానికి సిద్ధపడి పోయారు వాళ్ళని అన్నా అక్కా అని పిలుస్తూ, నేను మీపక్షమే అన్నట్టు మాట్లాడి ఆయన ఉద్దేశ పూర్వకంగా అని ఉండరని మెల్లగా నచ్చచెప్పింది. ఇటు తిరిగి ఏం జరిగిందో రెణ్ణిమిషాల్లో టకటకా ఇంగ్లీషులో కలెక్టరుకి వివరించింది. ఆయన మొహంలో గొప్ప రిలీఫ్. అవునౌను, ఇది కేవలం పొరబాటు, అపార్థం మాత్రమే అని ఆయన కూడా అనునయంగా చెప్పాడు. ఆ టైపిస్టూ, యూనియన్ వాళ్ళూ సంతృప్తులై వెళ్ళిపోయారు.

కలెక్టరు ఉమని చాలా అభినందించాడు. ఇదంతా పీయూష్‌కి కారం రాసుకున్నట్టైంది. ఈ పిల్లకేం పన్లేదు, తనకి అవసరం లేని పనులన్నిట్లో తల దూరుస్తుంది అని లోపలే విసుక్కున్నాడు. కానీ అతనికీ తన మనసు లోతుల్లో తెలుసు.. ఏ గుంపులోనైనా తన వాక్చాతుర్యంతో నలుగుర్నీ ఆకట్టుకోగలవాడు తానక్కడ దేనికీ పనికిరాని వాడిలా నిర్లక్ష్యం చెయ్యబడగా, ఒక అమ్మాయి.. అందునా ఆఫ్టరాల్ ఒక బి.ఏ. చదువుతున్నమ్మాయి, అలా లైములైట్లో మెరవటం, తను చేతకాని వాడిలా నోరు మూసుకుని ఉండాల్సి రావటం.. అతనికి దుస్సహంగా అనిపించింది. ఈమె పక్కనుంటే ఇక జీవితమంతా తనిలా బేక్‌గ్రౌండ్లో ఉండిపోవల్సిందేనేమో! నో వే... బెటర్ లెట్ హర్ గో!!

---

శంకర్ కాలేజి లైబ్రరీలో ఒక మూల కూర్చుని ఏవో రిఫరెన్సు పుస్తకాలు చూసి శ్రద్ధగా నోట్సు

రాసుకుంటుండగా ఉమ హడావుడిగా వచ్చి అతనికెదురుగా ఉన్న కుర్చీ లాక్కుని కూర్చుంది. ఆమెతోపాటు వచ్చిన ఒక పదిహేనేళ్ళ కుర్రాడు కొంచెం జంకుగా ఆమె వెనక కొంచెం దూరంలోనే ఆగిపోయి లైబ్రరీ చుట్టూ వింతగా, ఏదో అద్భుతమైన దృశ్యాన్ని చూస్తున్నట్టు చూస్తున్నాడు. శంకర్ విసుగ్గా తలెత్తి వచ్చింది ఉమ అని చూసి విసుగుని దాచేసుకుని పలకరింపుగా నవ్వాడు.

"శంకర్, నీతో అర్జంటు పనుంది".

"ఇప్పుడేనా? ఇదిగో ఈ ఛాప్టర్ ఒక పది నిమిషాల్లో ఐపోతుంది. ఆగలేవూ? ఈ పుస్తకం ఈజీగా దొరకదు. టెన్ మినిట్స్ ఉండు, కేంటీన్ కెళ్దాం."

"కేంటీన్ లేదు, గింటీన్ లేదు. నేన్నీతో ట్రీట్ లిప్పించుకోటానికి రాలే" అని వెనక్కి తిరిగి ఆ కుర్రాణ్ణి పిల్చింది. అతను కలయ చూడ్డం మానేసి టేబుల్ దగ్గరగా వచ్చాడు.

"వీడు నవీన్. వీడికి నువ్వు లెక్కలు చెప్పాలి".

ఆ కుర్రాడు కంగారుగా చేతులు జోడించి నమస్తే సార్ అన్నాడు.

"సార్ అంటావేంట్రా? అన్న.. మన శంకర్ దాదాయే.. కాపోతే ఎంబీబీయెస్ కాదు" అని గలగలా నవ్వింది.

శంకర్ ఉలిక్కిపడి గాభరాగా చుట్టూ చూశా డు.

"ఉష్! ఇది లైబ్రరీ! అంత గట్టిగా నవ్వుతావేంటి?"

"లైబ్రరీ అని నాకూ తెల్సులేవోయ్. లైబ్రేరియన్ మా అంకులే, ఏం పర్లేదు. ఇంతకీ మా నవీన్ గాడికి లెక్కలు ట్యూషన్ చెప్తావా లేదా?"

"ఏంటి, ట్యూషన్ ఇప్పుడేనా?" ఈ అమ్మాయికేవన్నా పిచ్చా అన్నట్టు చూశాడు శంకర్.

"ఇప్పుడంటే ఇప్పుడు కాదులే. అసలుకి చెప్తావా అని. వెధవ ఇవ్వాళ్ళే ప్రోగ్రెస్ కార్డు చూపించాడు. మిగతా సబ్జెక్టన్నీ యాభైదాటినై కానీ లెక్కలూ సోషలే కొంచెం అనుమానంగా ఉంది." ఇలా అంటూ ఆ పిల్లవాడి జబ్బ పట్టుకుని గిచ్చింది. ఆ కుర్రాడు కొంచెం సిగ్గుగా నవ్వుతూనే ఉన్నాడు గానీ అది చూసి శంకర్ ఉమ తననే గిల్లేసినంత బాధపడిపోయాడు.

"సోషలు నేను చూసుకుంటా. లెక్కలు కూడా నేనే చెప్పేద్దును.. ఒక సారి చేసినవేగా.. ఐనా లెక్కల్లో పిస్తా ఉస్తాద్ లాంటినువ్వుండగా నేనెందుకులే అని నిన్ను అడుగుదామని వచ్చా."

శంకర్ బుర్ర అనబడే కంప్యూటర్ అతి వేగంతో లెక్కలు వేసింది.. ఈ పని చేస్తే ఉమ దృష్టిలో తనో హీరో అవుతాడు. ఈ కుర్రోడు బహుశా వాళ్ళ కజినో ఏదో.. లేపోతే ఇంత చనువుగా ఉండదుగా.. వాణ్ణి పాస్ చేయిస్తే ఉమ కృతజ్ఞతకి అంతుండదు. పైగా ట్యూషను ఉమ వాళ్ళింట్లోనే జరిగితే తన ఫ్రెండ్స్ ప్రమేయం లేకుండా ఉమని ఏకాంతంగా కలిసే అవకాశాలెక్కువ.. కానీ... ఈ సెమిస్టరు చాలాటఫ్.. అదొక్కటే..

"ఎవరీ అబ్బాయి"

"వీడా.. మా ఆదెమ్మ లేదూ, మా యింట్లో పని చేస్తుంది. వాళ్ళబ్బాయి."

శంకర్ బుర్ర అనే కంప్యూటర్ మళ్ళీ గిర్రున తిరిగింది. ఓ మై గాడ్! పని మనిషి కొడుకా! ఆహా, ఏ అదృష్ట దేవతలు నానెత్తి మీద ఉన్నారో.. ఇంకా నయం ఇందాకే అవుననలేదు.. అసలే ఈ సెమిస్టరు చాలా టఫ్.

"సారీ ఉమా నా పని చూసుకోడానికే టైము సరిపోవట్లేదు నాకు. నా శక్తి అంతా పెడితే గానీ టాపర్ స్థానం నాది కాదు. అటు అగర్వాల్ గాడూ, ఇటు పద్మనాభన్ గాడూ ఎలాంటి కాంపిటీషనో నీకు ఆల్రెడీ చెప్పాను కదా. సారీ" ఆమె నమ్మలేకపోవటం తన మొహమ్మీద స్పష్టంగా కనబడి ఒక్క క్షణం శంకర్మనసు గిల్టీగా ఫీలయింది కానీ ఉత్తర క్షణంలో బుర్ర కంప్యూటర్ కంట్రోలు తీసేసుకుంది. నో వే!

"అది కాదు శంకర్. వాడికి ఓవరాల్ గా కనీసం సెకండ్ క్లాస్ వస్తే ఐటీఐలో సీటిప్పిస్తామన్నారు

**BALACHANDAR JAYARAMAN**
**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**282 SAVOY AVENUE, EDISON, NJ 08820**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (tel)**
**732-382-3151 (fax)**

**Member: AICPA**
**Member: NJSCPA**
**Licensed as CPA in NJ & IL**

**Free Initial Consultation -- Low Cost / High Quality Service**
**Prompt & Individual Attention by a CPA**
**On-Time Performance** **High Customer Satisfaction**

- Tax Planning and Preparation
- Accounting and Auditing Services
- New Business Setup
- Financial Statements: Compilations, Reviews & Audits
- Sales Tax and Payroll Tax Returns
- Financial and Compliance Services for Government Programs
- For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits

CALL ME AT 732-539-0924

**IMMEDIATE CARE PSYCHIATRIC CENTER**

**What is ICPC?**

It is a psychiatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

**Feel the difference!**

Crisis stabilization: We have a 24-hour answering service in the event of an emergency, Referral Services. Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules. WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910

www.DrToPatient.com/DrSRao

**SERVICES**

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT
TREATMENTS/THERAPY
OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
28 Hill Road
Parsippany, NJ 07054

## *Shanthi Travel, Inc.*

194 Diamond Bridge Ave., Hawthorne, New Jersey 07506
Ph. 973-423-4444; FAX: 973-423-4459
Shanthitravel_99@yahoo.com

**SATYAM SRIKONDA, PRESIDENT**

Authorized ticket agent for all major airlines to India, Europe, Asia and anywhere worldwide.

*Full Service cruise, tours & travel service office – part of American Express Travel Network of 1700 travel offices worldwide offering personalized attention.*

Professional planning from beginning to end.
FEE-FREE AMERICAN EXPRESS TRAVELLERS CHECKS.
Comes with free passport and credit card replacement assistance.

Ask us about additional benefits and special prices available for booking tours and cruises for American Express cardholders.

Experiences travel counselors to plan, assist and help for group travel for families, reunions, and Continuing Education programs.

**Hours:**
Monday – Friday: 10 AM – 5 PM, Saturday: 10 AM – 12 Noon
For Emergencies Please Call: 973-423-4444 any time

**Aravind Doshi, M.D.**
(Gujarati & Hindi)

**Aparna Chandrasekaran, M.D.**
(Tamil & Hindi)

INTERNAL MEDICINE/PRIMARY CARE PHYSICIAN
PREVENTION IS BETTER THAN CURE

*High Blood Pressure, Diabetes & High Cholesterol are "Silent Killers"
*Tight Control will prevent Heart Attacks & Stroke

*Hospital affiliation with J.F.K. Medical Ctr., Muhlenberg Medical Ctr., St. Peters Hospital

*We accept Medicare, Medicaid & most other Insurance Plans

**Office Hours:**
Mon to Fri 9:00am to 6:30pm
Saturday 10:00am to 3:00pm

906 Oak Tree Rd. Suite J, South Plainfield, NJ 07080
(Corner of Oak Tree Rd & Park Ave)
Tel: 908-822-2277

ఒక అంకుల్. ఆ సీట్ దొరక్క పోతే వాళ్ళ అమ్మా నాన్న లాగే వీడూ కూలీ ఐపోతాడు, శంకర్, జీవితాంతం. ఆలోచించు శంకర్. వాడికిది కాస్త పరువుగా బతకటానికి మట్టిగొట్టుకు పోవటానికీ తేడా. నీకొచ్చిన పెద్ద ప్రాబ్లం ఏముంది? మహా ఐతే టాపర్ కి బదులు సెకండ్ ప్లేస్ వస్తావు, అంతేగా? ఆలోచించు."

"నో ఉమా అయాం సారీ నేను చెయ్యలేను."

ఒక్క క్షణం శంకర్ వేపు తీక్షణంగా చూసి ఉమ చటుక్కున లేచి అయోమయంగా వీళ్ళిద్దర్నీ చూస్తున్న నవీన్ చెయ్యి పట్టుకుని గబగబా బయటికి అడుగులు వేసింది.

ఈజ్ షీ క్రేజీ? అసలేవన్నా స్పృహలో ఉండే మాట్లాడుతోందా ఈ అమ్మాయ్? ఆదర్శాలుండటం మంచిదే. ముందు మన బాగు చూసుకోవాలా? ఇంకా నయం, తొందరపడి ముందే అవునన్నాడు గాదు. ద సెర్వెంట్ మెయిడ్స్ సన్, కెన్ యూ ఇమాజిన్? ఫర్ గాడ్స్ సేక్!

---

తన మిత్రులు ముగ్గురూ ఇదివరకటిలా ఉమతో కలవడానికి ఉత్సాహం చూపించకపోవడం చంద్రకి తెలుస్తూనే ఉంది. ఉమ చేతిని అందుకోవటానికి తమ నలుగురి మధ్య ప్రచ్ఛన్నంగా మొదలైన ఈ పోటీలో తానొక్కడే మిగిలాడన్న మాట. తనొక్కడే మిగిలినంత మాత్రాన గెలుపు తనది కాదు - తను గెలవాలంటే ఉమ ఔననాలి. అనిపించుకోగలననే తన నమ్మకం.

ఫిబ్రవరి 14 ప్రేమికుల రోజు. తన ప్రేమ చిహ్నంగా ఉమ మీద కవితలల్లుదామా, ఊళ్ళో ఉన్న ఏకైక మూడు నక్షత్రాల హోటలుకి డిన్నరుకి తీసుకెళదామా, మంచి ఖరీదైన బహుమతి ఏదన్నా కొనిద్దామా.. కానీ ఇవేవీ ఉమకి ఇష్టం ఉండవు. బాగా ఆలోచించి ఆ రోజు సాయంత్రం భద్రకాళి గుడికి వెళ్దామని ఉమని ఆహ్వానించాడు. భద్రకాళి గుడి అన్నా, ఆ గుట్టల మధ్యలో గుడి పక్కన ఉండే చెరువన్నా, ఆ చెరువులో సూర్యాస్తమయాన్ని చూడ్డమన్నా ఉమకి చాలా ఇష్టమని చంద్రకి తెలుసు.

కొద్దిగా చెరువులోపలికి ఉన్న బండ మీదకెళ్ళి కూర్చుందామన్నది ఉమ. చంద్ర బట్టలు తడుస్తాయేమోనని సందేహించాడు. తడిస్తే ఆరిపోతై, ఏం పర్లేదు రా అని అతని చెయ్యి పట్టుకుని ఉమే ముందుకు దారి తీసింది. బండ ఎక్కి కూర్చున్నారు. దూరంగా చెరువు నీళ్ళల్లో పడమటి సూర్యుడు ప్రతిఫలిస్తున్నాడు. చెరువంతా ఒక బంగారపు వెలుగు పరుచుకుంది. చూస్తూ చూస్తూండగానే ముదురు ఎరుపుకి తిరిగి చిక్కబడుతోంది.

ఉమ ఏదో లోకంలో ఉన్నట్టుంది.. ఉన్నట్టుండి గాఢంగా నిట్టూర్చింది.

"ఐ నో!" అని మెల్లగా అన్నాడు.

"ఇంత స్పందించే గుండె ఉన్నవాడివి, పోయి పోయి ఆ మెకానికల్ ఇంజనీరింగులో ఎలా చేరావు?" అంది ఉమ.

"ఇంట్లో గొడవ పళ్ళేక!"

"నిజంగా? ఈ కథ నాకెప్పుడూ చెప్పలేదే? చెప్పు చెప్పు, ఏం జరిగింది?"

"నాకు బాగా చిన్నప్పణ్ణించీ సినిమాలంటే పిచ్చి. ఎప్పటికైనా మంచి సినిమాలు తీసే దర్శకుణ్ణి కావాలని నా జీవితాశయం ఐపోయింది. ఇది మా ఇంట్లో వాళ్ళకి అర్థం కాలేదు, ఏదో సినిమా పిచ్చి... అందరూ చూడట్లా? కాకపోతే మనోడు కొంచెం అతిగా చూస్తాడు అనుకునే వారు. ఇంటర్లో పెద్ద యుద్ధం జరిగింది ఇంట్లో. నాన్న గారూ అమ్మా నేను ఇంజనీరింగ్‌కి వెళ్తాననుకున్నారు. నేను ఫిల్మ్ స్కూలుకి వెళ్తానని ముందు చర్చలు, నచ్చ చెప్పటాలుగా మొదలైన వ్యవహారం చివరికి నువ్వు మా కొడుకువి కాదు అనే దాకా పోయింది. అమ్మ అంటే ప్రేమ, నాన్నగారంటే గౌరవం. వాళ్ళు పడుతున్న బాధ చూళ్ళేక పోయాను ఆలోచించాను. పోనీ ఒక నాలుగేళ్ళు సినిమాలదేముంది, తరవాతైనా తియ్యొచ్చు అనుకున్నా. బీటెక్‌లో చేరిపోయా. అమ్మా నాన్నా చాలా సంతోషించారు".

"ఊ" అంది ఉమ సాలోచనగా.
"ఏంటీ ఆలోచిస్తున్నావ్?"
"ఏం లేదు. అన్నేళ్ళు నీ మనసులో పెంచుకుంటూ వచ్చిన ఆశని అలా ఎలా వొదిలేసుకోగలిగావా అని".
"ఏం చెయ్యను? సర్లే.. ఆ విషయం వొదిలెయ్. ఇటు చూడు. నీతో ఒక ముఖ్యమైన విషయం మాట్లాడాలి."
"ఏంటి చెప్పు". అతని వైపు తిరిగింది.
విశాలమైన ఆమె కళ్ళల్లో ఒక ప్రశాంతత... ఒక కుతూహలం... లోతు తెలియని ఒక అద్భుతమైన అందం.
"ఈ ఆరు నెల్లుగా నీతో స్నేహం, నీ సాహచర్యం నాకు అపూర్వమైన అపురూపమైన అనుభవం. ఇది ఇలాగే జీవితాంతం ఉండాలనుకుంటున్నాను."
"ఉంటుంది, దానికేం".
"అలాక్కాదు. కేవలం స్నేహితుల్లా కాదు. జంటగా.. దంపతులుగా.."
అతని మొహంలో సీరియస్‌నెస్ చూసి ఉమ ఫక్కున నవ్వింది.
"నీకు సుఖపడాలని ఉందా? నన్ను కట్టుకుని సుఖపడలేవు. నా తిక్కలు నీకు తెలీవు."
"తెలుసు. నీ తిక్కలంటే నాకూ ఇష్టమే. ఇంకా చెప్పాలంటే ఆ పనుల్లో నేనూ నిన్ను ప్రోత్సహిస్తాను సాయపడతాను".
"మనం పెళ్ళంటూ చేసుకుంటే రేపు సంసారం ఉంటుంది, దాని బాధ్యతలుంటాయి, దండిగా డబ్బు అవసరం పడుతుంది. దాని కోసం మనసు చంపుకుని ఇంజనీరింగ్ ఉద్యోగమే చేస్తావా? లేదా సంసారం తుప్పల్లో కలవనీ అని సినిమా జూదం ఆడతావా?"
"నిజమే, నేను అంత దూరం ఆలోచించలేదు. కానీ నువ్వు నా పక్కన తోడుగా ఉంటే ఎన్ని కష్టాలొచ్చినా సంతోషంగా ఎదుర్కుంటా. నీ సన్నిధిలో నాకు కలిగే ఉత్సాహం మాటల్లో చెప్పలేను."
"నమ్ముతాను. కాదు కాదు, నమ్మక్కర్లేదు, నువ్వు చెప్పేది నిజమని నాకు తెలుసు. మరి నాకు కలగాల్సిన నమ్మకం సంగతేంటి?" అర్థంకానట్టు ప్రశ్నార్థకంగా చూశాడు.
"ఎన్నో ఏళ్ళుగా నువ్వు కన్న కలల్నే, నీ జీవితాశయం అనుకున్న కోరికల్నే కన్నవారి సంతోషం కోసం పక్కన పెట్టేశావు. రేపు మీ అమ్మా నాన్నా మన పెళ్ళికి ఒప్పుకోక పోవచ్చు. ఒక వేళ ఒప్పుకున్నా ఆ తరవాతెప్పుడైనా నేను చేసే పనులు వాళ్ళకి నచ్చక పోవచ్చు, కోపం తెప్పించవచ్చు. అప్పుడేం చేస్తావు?"
"నీ తోడుంటే..."
అతడేదో చెప్పబోతుంటే ఆగమన్నట్టు సైగ చేసి ఉమ కొనసాగించింది.
"పోనీ ఎలాగోపెళ్ళి చేసుకున్నాం. రేపు నేను చేపట్టే పనులు నీకే నచ్చక పోవచ్చు. నీకంటే నాకు ఎక్కువ పేరు రావచ్చు...
"ఇంతేనా నువ్వు నన్ను అర్థం చేసుకున్నది? నేను అందరు మగవాళ్ళ లాంటి వాణ్ణి కాను" కొంచెం రోషంగా అన్నాడు.
మాటలు ఆపేసి ఉమ తదేకంగా అతని వేపు చూసింది. రెండు నిమిషాల మౌనం తరవాత..
"ఏదన్నా పాట పాడు. ధీరసమీరే పాడు."
"పాటా? ఇప్పుడా?"
"ఇప్పుడే.. పాడు. పాడవా ప్లీజ్!"
ఉమ చెయ్యి చంద్ర ముంగురుల్ని సవరించింది. ఆ స్పర్శ ఏదో నిద్రలో ఉన్న అతన్ని మేల్కొల్పినట్టైంది సుడిగాలిలా ఆమెని చుట్టేసి గాఢపరిష్వంగంలో బంధించాలని ఉవ్వెత్తున లేచిన కోరికని బలవంతంగా అణుచుకున్నాడు. గొంతు విప్పాడు.
మంద్రంగా పిల్ల తెమ్మెరలా పాటమొదలైంది.
"నకురు నితంబిని గమన విలంబనం.. అనుసర తం హృదయేశం..." పోటెత్తిన సముద్రపు కెరటాల్లా స్వరావేశం మిన్నంటింది.
ఉమ గాఢంగా నిట్టూర్చింది. చంద్ర కళ్ళల్లోకి

చూస్తూ,

"ఔను. నువ్వు అందరు మగవాళ్ళ లాంటివాడివి కాదు. అందుకే నాకూ ఈ బాధ".

ఉమ చటుక్కున ముందుకి వంగి చంద్ర బుగ్గ మీద ముద్దు పెట్టుకుంది. అదే ఊపులో లేచి నిలబడి చకచకా బండ దిగింది. అక్కడ ఆగి చంద్ర వేపుకి తిరిగి,

"నువ్వు తీసే మంచి సినిమా కోసం ఎదురు చూస్తుంటా.. బై చంద్రా!" అనేసి నీళ్ళల్లోనే నడిచి గుడివేపు వెళ్ళిపోయింది. మసకబారిన ఆ సంజెవెలుగులో చూస్తుండగానే కనుమరుగై పోయింది. చంద్ర అలా చూస్తుండిపోయాడు.

---

"సార్! చంద్ర సార్!" ఏంకర్ పిలుపుతో ఇహలోకంలోకి వచ్చాడు చంద్ర.

"నాకో టెన్ మినిట్స్ బ్రేక్ కావాలి!"

ఏంకర్ అంగీకారం కోసం చూడకుండా సోఫాలోంచి లేచి, చొక్కా కాలరుకి తగిలించిన మైకు తీసి అక్కడి బల్ల మీద పడేసి సెట్ నించి బయటికి నడిచాడు.

అక్కడే తారట్లాడుతున్న అతని పీయే అతని సెల్ ఫోన్ని అందిస్తూ "సర్, మీకు కాల్!" అంది.

అతనికిప్పుడు తన ఆలోచనల్తో ఏకాంతం కావాలి ఎవరితో మాట్లాడే మూడ్ లేదు. మొహమంతా విసుగ్గా చేసుకుని, "ఎవరు?" అన్నాడు.

"ఎంత అడిగినా చెప్పలేదు సర్. మీరు సెట్ మీదికి వెళ్ళినప్పణ్ణించి చేస్తూనే ఉన్నారు ఎవరో లేడీ" అంది పీయే అణుకువైన గొంతుతో. సినిమావిడుదలైన దగ్గిర్నించీ అభిమానుల కాల్స్‌కి అంతు లేకుండా వుంది. ఎంత తప్పించుకున్నా అప్పుడప్పుడు తప్పదు. విసురుగా ఫోన్ తీసుకుని "చంద్ర హియర్" అన్నాడు.

"నేను" అంది ఫోన్లో ఒక స్త్రీ గొంతు. చంద్ర మొహం వెలిగిపోయింది.

***నారాయణ స్వామి***

విజయవాడలో పుట్టి పెరిగిన నారాయణస్వామి గారు వృత్తిరీత్యా మెకానికల్ ఇంజనీరు. మొదటి కథ 1995లో వంగూరి ఫౌండేషన్ వారి ఉగాది కథల పోటీలో బహుమతి పొందింది. చాలా కథలు ఈమాట జాల పత్రికలో ప్రచురితమైనాయి. సుమారు ఒక సంవత్సరం నుండీ కొత్తపాళీ అనే తెలుగు బ్లాగు రాస్తున్నారు. http :/kottapali.blogspot.com

---

దూసిన నాగమల్లికల దోసిళులన్ తొలి జాము ప్రొద్దు తా
మూసిన కంటి మూత తెరువుళ్ళయినట్టివి మంద
హాసిక న్యాసిత పుల్లగల్ల పరిణామము లచ్చపవళ్ళు శారద
శ్రీ సముపేతముల్ పులకరించెను నీ మెడ గంధ పూతలన్

***విశ్వనాథ***

# గొడుగు

- విన్నకోట రవిశంకర్

ఎండగాని, వానగాని లేనప్పుడు కూడా
మా నాన్నగారు గొడుగువేసుకొని నడిచేవారు.

ప్రకృతినుంచే కాదు, గొడుగు
మనుషులనుంచి కూడా కాపాడుతుంది.
తెరిచిపట్టుకున్నంతసేపూ చుట్టూ
ఒక నల్లటి ఏకాంతాన్ని నిర్మిస్తుంది.
మిలమిలలాడే ఊసల్ని బయటపెడుతూ
ఆత్మీయంగా నవ్వుతుంది.



కాళ్ళకింద నల్లటి తివాచిలా పరుచుకున్న రోడ్డు
తలపై నల్ల కలువలా విరిసిన గొడుగు
- నడిచినంత మేరా ఆయనతో
సంభాషించేవి.

నడకంటే ఆయనకెందుకంత ఇష్టమో
నాకిప్పుడర్థమౌతోంది.

ఆయన మరచి వెళ్ళిన గొడుగుని
బహుశ మేమెవరమూ తెరవం.
ఏ రకంగా ప్రయాణిస్తున్నా మాకిప్పుడు
ఎలక్ట్రానిక్ మాటలు తప్పించి
వేరే ఏ సంభాషణలూ వినిపించవు.

విప్పిచెప్పని ఆయన అంతరంగంలా
ఆ గొడుగు ముడుచుకొనే ఉంటుంది.
ఎప్పటికీ రాయని ఆత్మకథలా
మిగిలి పోతుంది.

---

**విన్నకోట రవిశంకర్**

రవిశంకర్ గారు "కుండీలో మర్రిచెట్టు", "వేసవి వాన" అనే పేరొందిన కవితాసంకలనాలు ప్రచురించారు. అభిమాన కవి ఇస్మాయిల్ గారు. భార్య శ్రీకళ, కూతురు హిమబిందులతో గత పదేళ్ళుగా కొలంబియాలో నివాసం.

తెలుగు జ్యోతి రచనలపోటీలో ప్రత్యేక బహుమతి పొందిన కథ

పురస్కార ప్రదాత రామకృష్ణ ఏలేశ్వరపు, ఈస్ట్ బ్రన్స్‌విక్, న్యూజెర్సీ

# బంధం

**- వడ్లమాని పద్మావతి**

సిటీనుంచి గంటన్నర బస్సు ప్రయాణం చేస్తే వస్తుంది 'పూర్ణమ్మపాలెం' అనే చిన్న పల్లెటూరు. కాలువగట్టునే వున్న ఆ ఊరు పచ్చని పొలాలతో, కొబ్బరిచెట్లతో సస్యశ్యామలంగా అందంగా వుండి ఊరువాళ్ళకే కాదు ఎవరికైనా నచ్చుతుంది. అన్నపూర్ణాదేవి విగ్రహం వెలిసిందని 'పూర్ణమ్మపాలెం' అనే పేరుపెట్టుకుని అమ్మవారి ఆలయం కట్టించారు ఆ ఊరు పెద్దలు. ఆలయానికి కొద్ది దూరంలో చిన్న ఎలిమెంటరీ స్కూలు, పక్కనే జమిందారు రామయ్యగారిల్లు. పేరుకి తగ్గట్టు రామయ్యగారు రాముడే. ఆ ఊరి ప్రజలకి సర్పంచి సత్యమూర్తి గారు, స్కూలు మాష్టర్ విశ్వనాథంగారు అందరూ కలసిమెలసి మంచితనంతో పల్లెటూరి పడుచుదనాన్ని, పంట పొలాల్ని కాపాడుకుంటూ ఊరుని అభివృద్ధిలోకి తెచ్చారు.

ఎర్రమట్టి రేపుకుంటూ గతుకుల రోడ్డు మీద ఒకే ఒక్క బస్సు జనాన్ని ఉయ్యాలలూపుకుంటూ రోజుకి రెండుసార్లు అతిభారంగా వచ్చేది ఆ రోజుల్లో! ఇప్పుడు నల్లని తారు రోడ్డు మీద దర్జాగా విమానంలా వెళ్తోంది బస్సు. అక్కడక్కడ ఆటోలు కూడా కన్పిస్తున్నాయి. బస్సులు కూడా పెంచినట్టున్నారు. రోడ్డు మారినా రోడ్డుప్రక్కన కాలువ, కాలవగట్టున పంటపొలాలు మార్పేమీ లేదు. మరి ఊరు ఎలావుందో, ఊళ్ళో అంతా ఎలా వున్నారో, తననెవరైనా గుర్తుపడతారో లేదో నని అనుకుంటున్న 'పూర్ణ' ఆలోచనలకి అంతరాయం కలిగిస్తూ 'పూర్ణమ్మపాలెం' 'రండమ్మా, దిగండి' అంటూ అరిచాడు బస్సుకండక్టర్.

కాలవగట్టున చింతచెట్టు దగ్గర అదే బస్‌స్టాప్‌లో ఆగింది బస్సు. ఆలోచనలని అవతలకి నెట్టి ఎంతో ఉద్వేగంతో బస్సు దిగింది పూర్ణ. "15 సంవత్సరాల తర్వాత మళ్ళీ మా ఊరు వచ్చాను. నేను పుట్టిపెరిగిన 'పూర్ణమ్మపాలెం'లో అడుగుపెట్టాను. ఎంతో ఆనందం, ఏదో తెలియని ఉత్సాహం, ఏమిటీ వింత అనుబూతి" అణువణువు కంపిస్తూవుంటే మెలమెల్లగా నడుస్తూ స్వగతంలో అనుకుంది పూర్ణ.

చింతచెట్టు నుంచి నాలుగైదు అడుగులు ముందుకి వేయగానే కాలవమీద చిన్న వంతెన. వంతెన దాటగానే ఊరు... అన్నీ అలాగే వున్నాయి. పెద్ద మార్పులేం లేవు. 15 ఏళ్ళు పట్నంలో వాహనాల ధ్వని కాలుష్యంలో గళ్ళుపడిన చెవులు పల్లెటూరి పైరగాలి సవ్వడికి గళ్ళువిడి ప్రశాంతంగా వున్నాయి. అన్నపూర్ణాదేవి ఆలయం నుంచి విన్పిస్తున్న మంగళవాయిద్యాలు హృదయాన్ని సున్నితంగా మీటుతున్నాయి. పట్నంలో పచ్చదనం మచ్చుకైనా చూడని తన కళ్ళు, సిమెంట్ కట్టడాలు చూసి చూసి రాళ్ళైపోయిన తన కళ్ళు పంటపొలాల హరితవనం చూసి ఆనందంతో సెలయేళ్లై వర్షిస్తున్నాయి. "ఇంతటి అందాన్ని, ఆనందాన్ని, ప్రశాంత వాతావరణాన్ని వదిలి ఆ పట్నంలో ఇన్నేళ్ళు ఎలా వుండగలిగాను? ఉద్యోగరీత్యా తప్పదు. కనీసం పెద్దవయస్సు వచ్చాక అయినా తిరిగి మళ్ళీ ఇక్కడికే రావాలి. మిగిలిన జీవితం ఇక్కడే గడపాలి అంతే!" ఇలా నిశ్చయించుకుని ఊళ్ళోకి అడుగుపెట్టింది పూర్ణ.

"ఊరికి కొత్తా అమ్మగారు! బండికట్టమంటారా? ఎవరింటికి?" అని అడిగిన బండివాడితో "వద్దు బాబు, విశ్వం మాష్టారి ఇంటికి నడిచే వెళ్తాను'' అన్న సమాధానం విని ఊళ్ళో కొత్తగా కన్పించిన ఆవిడ ఊరుకి కొత్తకాదని అర్థం చేసుకుని వెళ్ళిపోయాడు బండివాడు.

"విశ్వం మాష్టారింటికా? ఎవరది?'' ఒకింత ఆశ్చర్యంగా అడిగారు ప్రక్కగా నడిచి వెళ్తున్న ఒక పెద్దాయన. అవును మరి విశ్వం మాష్టారు చిన్నవయసులో ఆ ఊళ్ళోకి వచ్చింది మొదలు ఇంతవరకు అంటే దాదాపు 25, 30 సంవత్సరాలుగా ఆయన ఇంటికి బంధువులు, స్నేహితులు ఎవరూ రాలేదు. అందుకే పెద్దాయనకి అంత ఆశ్చార్యం.

అడిగిన ప్రశ్నకి తలెత్తి చూసిన పూర్ణ "సర్పంచ్ మామయ్యా! నేను, పూర్ణని గుర్తు పట్టలేదా?" ఎదురు ప్రశ్నించింది.

"పూర్ణా! ఎవరూ రాజయ్య కూతురు పూర్ణవా? ఎంత పెద్ద దానివయ్యావు. బాగున్నావా అమ్మా!'' ఆప్యాయంగా పలకరించారు సత్యమూర్తిగారు.

"బాగున్నాను మామయ్యా! మీరెలావున్నారు? మన ఊరు వాళ్ళంతా ఎలా వున్నారు? జమిందారు మామయ్య ఎలా వున్నారు?'' అంటూ, అన్ని సంవత్సరాల తర్వాత కూడా తనని వెంటనే గుర్తుపట్టి ఆప్యాయంగా పలకరించిన సర్పంచి గారి మీద ప్రశ్నల వర్షం కురిపించింది పూర్ణ.

''అందరూ బాగున్నారమ్మా! మీ ఆయన ఎలావున్నారు? పిల్లలెంతమంది?"

"ఇద్దరు మగపిల్లలు. పెద్దవాడు 8వ తరగతి, చిన్నవాడు 5వ తరగతి చదువుతున్నారు" అంది పూర్ణ సర్పంచిగారి ప్రశ్నలకు సమాధానంగా.

"పిల్లల్ని బాగా చదివించు. వాళ్ళని కూడా నీ అంతవాళ్ళని చెయ్యి" అన్నారు ఆయన.

"అలాగే! మామయ్యా! ఆ చదువుకోసమే కదా నేను మన ఊరు వదిలి వెళ్ళాను. చదువే నన్నీ రోజు ఇంత స్థితికి తెచ్చింది. ఇదంతా విశ్వం మాష్టారి చలవే! మాష్టారు ఎలా వున్నారు? ఎన్నో ఉత్తరాలు రాశాను. ఒక్కదానికీ జవాబు లేదు. అందుకే ఇంక నేనే వచ్చాను" అంది పూర్ణ.

"మంచి పని చేశావమ్మా! మాష్టారి గురించి నీకు తెలియనిదేముంది? ఒంటరిగా ఈ ఊళ్ళో అడుగుపెట్టిన మాష్టారూ ఈ రోజుకీ అలా ఒంటరిగానే వున్నారు. తనకంటూ ఏమీ మిగుల్చుకోకుండా ఊరు కోసం, ఊళ్ళో అందరూ చదువుకోవాలని పాటుపడిన నిస్వార్థ శ్రమజీవి ఆయన. మన స్కూల్‌ని కూడా హైస్కూల్ చేశారంటే అదంతా మాష్టారి చలవే!'' అన్నారు సర్పంచ్‌గారు.

"ఔను! మాష్టారూ లేకపోతే మన ఊరు ఎలా వుండేదో? సరే మామయ్యా! నేను అమ్మవారి దర్శనం చేసుకుని మాష్టారి ఇంటికి వెళ్తాను. సాయంత్రం అందర్నీ కలుస్తాను".

"సరే! తల్లీ, నేను రామయ్యగారింటికి వెళ్తున్నాను. సాయంత్రం మేము మాష్టారి గారింటికే వస్తాము. వుంటానమ్మా!" అన్న సర్పంచిగారితో సరేనని చెప్పి ఆలయంలో అమ్మవారి దర్శనం చేసుకుని బయటకి వచ్చింది పూర్ణ.

మాష్టారు విశ్వనాథం గారింటివైపు నడుస్తూ ఆ ఆలయంతో తనకున్న అనుబంధం, మాష్టారితో తనకున్న బంధం అన్నీ జ్ఞాపకం చేసుకుంటోన్న పూర్ణకి గతం కళ్ళముందు కదిలింది.

"రండి బాబుగారు! తమరు ఈ ఊరుకి కొత్తా బాబయ్యా! అన్నపూర్ణమ్మ తల్లి వెలసిన కాడినుంచి ఇక్కడే పూలు, టెంకాయలు అమ్ముకుంటు బతుకుతున్నామయ్యా! మిమ్మల్ని మాత్రం ఈయేల మొదటి సారి సూస్తన్నా!"

"అవును, నా పేరు విశ్వనాథం, ఈ ఊరు స్కూలు మాష్టర్‌గా వచ్చాను. మరి నీ పేరేమిటి?''

"నా పేరు రాజయ్య బాబుగారు. ఇగో ఈ పూలు, టెంకాయలు తీసుకోండి బాబు! పూర్ణా! ఈ బుట్ట బాబుగారికి ఇచ్చి, చెప్పులు ఆడపెట్టి, ఆయనగోరి కాళ్ళకి దణ్ణమెట్టు" అన్నాడు రాజయ్య.

''సరే అయ్యా!'' అంటూ పరిగెత్తుకు వచ్చి, విశ్వనాథంగారి చెప్పులు తియ్యబోయింది ఐదేళ్ళ పూర్ణ.

''అయ్యయ్యో! చిన్నపిల్లతో ఇలాంటి పన్లు చేయిస్తావా? ఇంతకీ ఈ అమ్మాయి నీ కూతురా?'' అడిగారు విశ్వనాథంగారు.

"అవును బాబయ్యా! దీన్ని కని వాళ్ళమ్మ ఆ తల్లిని చేరుకుంది. అన్నపూర్ణమ్మ తల్లి పేరెట్టుకుని సాకుతున్నానయ్యా! ఆ తల్లే దీన్ని కన్నతల్లిలా కాపాడుద్దని, గుడికాడే ఇద్దరం కాలక్షేపం చేస్తున్నాం'' అన్నాడు రాజయ్య.

"అయ్యో! అలాగా! ఈ పూర్ణని ఆ పూర్ణమ్మ తల్లి చల్లగా కాపాడుతుంది. ఏం పాపా నాతో పాటు గుడికి వస్తావా?'' అడిగారు మాష్టారు.

"నా పేరు పాప కాదు పూర్ణ. నేను బడికి వస్తా!'' అంటూ ముద్దుముద్దుగా పలికింది పూర్ణ.

'ఓ అలాగే తప్పకుండా వద్దువుగాని' అని చెప్పి ఆలయంలోకి వెళ్ళారు విశ్వనాథం గారు.

దర్శనానికి వెళ్ళేవారు అడపాదడపా పూలు కొనుక్కెళ్ళటం తప్ప తనతో ఇలా ఎవరూ ఎప్పుడూ మాట్లాడటం ఎరగని రాజయ్య మాష్టారి మాటల్లో ఆదరణకి, ఆప్యాయతకీ పొంగిపోయాడు.

ఆ రోజు మొదలుకొని ప్రతిరోజు విశ్వం మాష్టారు దర్శనానికి రావటం, రాజయ్యని పూర్ణని పలకరించటం అలవాటుగా మారింది. ఓ రోజు పూర్ణ బడికి వెళ్తానని మారాం చెయ్యటం, రాజయ్య వద్దని వారించటం చూసిన మాష్టారు "ఏం రాజయ్యా! నీ కూతురెందుకో మారాం చేస్తున్నటుంది?'' అన్నారు.

''ఏం లేదు బాబయ్యా! బడికి పోయి సదువుకుంటానంటది. మా బోటి పేదోళ్ళకి సదువంటే మాటలా? మీరే సెప్పండి? ఓ సారి మీరు ఆ బడికాడికి తీస్కెళండి బాబు. బడి సూసి వత్తే దాని ఉబలాటం తీరుద్ది''.

అన్న రాజయ్యతో "అలాగే తప్పకుండా తీస్కెళ్తాను. అయినా చదువుకోవడానికి పేదాగొప్పా తేడాఏముంది? చదువుకోవాలనే ఆసక్తి వుండాలి అంతే! ఏం పూర్ణా ఇప్పుడు నాతో వస్తావా?'' అని అడిగారు మాష్టారు.

"ఓ వస్తా! వచ్చి బడి సూస్త" అంది పూర్ణ.

అది మొదలు బడి విడిచిపెట్టాకా పూర్ణా రోజా బడి దగ్గరకి వెళ్ళటం, బడి ఆవరణలో వుండే నల్లబోర్డు మీద రాసివున్న నీతివాక్యాలు చూసి అక్కడే మట్టిలోనూ, ఇసుక లోనూ వేలితో రాసి నేర్చుకోవటం, అది మళ్ళీ గుడి దగ్గర మట్టిలో రాసి మననం చేసుకోవటం చేసేది.

ఒక రోజు అలాగే బుట్టలో వున్న రంగురంగుల పూలని 'నీతివాక్యాలు' అనే మాటగా పేర్చి వుండటం చూసిన మాష్టారు రాజయ్యతో "ఏం రాజయ్యా! ఇది ఎవరు పేర్చారు?'' అని అడిగారు.

"నా కూతురు బాబు. రోజా బడి దాకా పోయివచ్చి ఇట్టాగే ఏంటో మట్టిలో రాస్తుంది. ఈ ఏల ఇట్టా పూలతో పేర్చింది" అన్నాడు రాజయ్య.

'ఆఁ అలాగా!' అని ఆశ్చర్యపోయిన మాష్టారు మర్నాడే పూర్ణకి పలక, బలపాలు తెచ్చి ఇచ్చారు.

పలక చూసిన పూర్ణ చిన్ని ముఖం అందుకోలేనిదేదో అందినంత సంబరంతో వెలిగిపోయింది. పలక అందుకుని వెంటనే తను అంతవరకు బడి బయట బోర్డు మీద చూసి నేర్చుకున్న నీతి వాక్యాలన్నీ పలక రెండువైపులా రాసి మాష్టారు బయటకి రాగానే పరుగెత్తి కెళ్ళి ఆయనకి చూపించింది పూర్ణ.

ముత్యాల్లాంటి అక్షరాలతో కేవలం 5, 10 నిముషాల సమయంలో అన్ని నీతి వాక్యాలు గుర్తుపెట్టుకుని రాసిన పూర్ణ అఖండమైన తెలివితేటల్ని మనసులోనే ప్రశంసించి, "రాజయ్యా! అమ్మాయికి అక్షరాలు దిద్దటం ఎవరు నేర్పించారు?'' అని అడిగారు.

"ఎవరూ నేర్పలేదు బాబుగారు, బడి కాడ చూసి మట్టిలో రాసి నేర్చుకున్నట్టుంది బాబు, ఏవో పిచ్చిరాతలు" అన్న రాజయ్యతో, విశ్వనాథంగారు

"భళే వాడివే! ఇవి పిచ్చిరాతలేంటి?'' అని "పూర్ణా! ఇలా రామ్మా! ఈ రాసినవన్నీ చదువు" అన్నారు పూర్ణకి పలక చూపించి.

"నాకు రాదు మాష్టారూ!" అని అమాయకంగా చెప్పిన పూర్ణతో "చూడమ్మా ఇవాల్టి నుంచి నీకు అక్షరాలు నేను నేర్పుతాను. సరేనా! అయితే ఇవాల్టికి ఈ పలక ఒకసారి నాకు ఇయ్యి. నీకు నేను మళ్ళీ రేపు ఇచ్చేస్తాను'' అన్నారు మాష్టారు.

''సరే మాష్టారూ తీస్కోండి'' అంటూ ఆకాశాన్నందుకున్న ఆనందంతో పలక ఆయన చేతికిచ్చింది పూర్ణ.

పలక తీసుకుని తిన్నగా రామయ్యగారింటికి వెళ్ళారు విశ్వనాథంగారు.

"రండి మాష్టారూ! కూర్చోండి! ఏమిటీ ఇలా వచ్చారు?'' అడిగారు రామయ్యగారు.

"ఏం లేదు జమిందారుగారు. ఈ పలక మీద వున్నవి చదవండి" అని పలక ఆయన చేతికిచ్చారు మాష్టారు.

"దురాశ దుఃఖమునకు చేటు", "విద్య లేనివాడు వింత పశువు'', "సర్వేజనాః సుఖినో భవంతు", "పరోపకార మిదం శరీరమ్'' ఇలా అన్నీ చదివిన రామయ్యగారు "ఇదేమిటి మాష్టారు? పలక నిండా నీతివాక్యాలు రాసి చదవమని నాకిచ్చారు? నాకు ఇవన్నీ తెలియవనా? లేక వీటిలో నేనేదైనా తప్పానన?" అన్నారు.

"అయ్యయ్యో! అదేం కాదండి. ఇవన్నీ చదువంటే తెలియని ఒక ఐదేళ్ళ పాప చూసి రాసినవంటే నమ్ముతారా?" అని అడిగారు మాష్టారు.

"నిజంగానా? ఎవరా అమ్మాయి?" అని ప్రశ్నించిన రామయ్యగారితో, "అది చెప్పాలనే వచ్చాను. గుడి దగ్గర పూలు అమ్ముకునే రాజయ్య కూతురు పూర్ణ. పలక బలపం కూడా కొనలేని పేదవాడు. ఫీజులు కట్టలేడు. మీరు అనుమతిస్తే ఆ అమ్మాయిని స్కూల్లో చేర్పించి చదువు చెప్పాలని అనుకుం టున్నాను, పూలు అమ్ముకునే పిల్లని ఊళ్ళో పిల్లందరితో కలిపానని ఈ ఊరు పెద్దలు ఆక్షేపిస్తారేమోనని ఆలోచిస్తున్నాను'' అన్నారు విశ్వనాథంగారు.

"ఎవరో ఆక్షేపిస్తారన్న మాట పక్కన పెడితే అసలు ఆడపిల్లకి అందులోనూ పేదపిల్లకి చదువెందుకయ్యా!" అన్న సర్పంచి మాటలు విని అటు చూశారు వాళ్ళిద్దరూ!

"రావయ్యా! సత్యమూర్తి! విన్నావు కదా మాష్టారు చెప్పింది. కానీ ఆ పాప రాసినవి చూస్తే చదువంటే మంచి ఆసక్తి కనపడుతోందయ్యా!'' అన్నారు రామయ్యగారు.

"అంతేకాదు సత్యమూర్తిగారూ ఇంత ఆసక్తి వున్న పిల్లల్ని చదివిస్తే వాళ్ళ వల్ల మన స్కూల్‌కే కాదు గ్రామానికి కూడా మంచి పేరు వస్తుంది. రాష్ట్ర స్థాయిలో ఒక గుర్తింపు కూడా రావచ్చు. మీరంతా ఒప్పుకుంటే ఆ అమ్మాయిని నేను చదివిస్తాను'' అన్నారు విశ్వనాథంగారు.

"సరే! మాష్టారూ మీరు మా ఊరు వచ్చినప్పట్నించి స్కూలు ఎంతో అభివృద్ధిలోకి తెచ్చారు. మాలో ఒకరై ఈ గ్రామం కోసం ఎంతో సహాయం చేశారు. ఎన్నో మంచి సలహాలిచ్చారు. ఈ సారికి మీ మాట ప్రకారమే కానిద్దాం" అన్నారు జమీందారు రామయ్యగారు.

"మీరు సరేనంటే నేను కూడా మీమాటే! ఎంతవరకు చదువుతానంటే అంతవరకు అందరం కలిసే చదివిద్దాం. వెంటనే ఆ అమ్మాయిని స్కూల్లో చేర్పించండి మాష్టారూ!'' అన్నారు సర్పంచి సత్యమూర్తిగారు.

"ఈ మాట చాలండి! కానీ ఈ రెండు నెలల్లో అక్షరాలు చదవటం అంకెలు మొదలైనవి నేర్పిస్తాను. వేసవి సెలవులు కాగానే స్కూల్‌కి రమ్మంటాను. సరే ఇంక నేను వెళ్ళొస్తాను'' అని చెప్పి బయటకి వచ్చి ఒక నోట్‌బుక్, పెన్సిలు కొని పూర్ణకి ఇచ్చి అ,ఆ లు నేర్పించారు మాష్టారు.

అక్షరాలన్నీ ముందే రాయటం నేర్చుకున్న పూర్ణకి అవి గుర్తుపట్టి చదవటానికి ఎంతో సమయం పట్టలేదు.

నెలలోనే అక్షరాలు, గుణింతాలు, వత్తులు, అంకెలు, ఎక్కాలు మొదలైనవన్నీ నేర్చుకుని మాష్టార్నే అబ్బురపరిచింది.

అంతేకాదు, గుళ్ళో వినిపించే భక్తిపాటలు, స్తోత్రాలు విని అవి కూడా రాసి చూపించేది మాష్టారుకి. పూర్ణ మేధాశక్తికి ఆశ్చర్యపోయి సాక్షాత్తూ సరస్వతీ అనుగ్రహంతో పుట్టిన ఈ అమ్మాయి అపర సరస్వతే అవుతుందనుకుని స్కూలు తెరవగానే నేరుగా 3వ తరగతిలో కూర్చోబెట్టారు విశ్వం మాష్టారు.

అది మొదలు ఇంక తిరుగులేకుండా 6వ తరగతి వరకు ఆ ఊళ్ళో చదివి 7వ తరగతి నుంచి ప్రక్క సిటీకి వెళ్ళి చదువుకుని 10వ తరగతిలో స్టేట్ ఫస్ట్‌లో పాస్ అయ్యింది పూర్ణ.

పరీక్షా ఫలితాలు వచ్చిన రోజు గ్రామస్థులందరికీ సంతోషమే కాకుండా స్టేట్‌ఫస్ట్ తెచ్చుకుని ఊరు పేరు నిలబెట్టిన పూర్ణంటే ఒక ప్రత్యేకమైన అభిమానం ఏర్పడింది వారందరికి.

"ఏం రాజయ్యా! పట్నం తీస్కెళ్ళి చదివించటానికి అంతగా ఆలోచిస్తున్నావు? మేమంతా లేమా? డబ్బు గురించి నీవేమీ దిగులు పడకు. స్టేట్ ఫస్ట్ వచ్చిన పూర్ణకి ఎక్కడైనా ఫ్రీ చదువే! మా మాట విను. మంచి భవిష్యత్తు వున్న పిల్ల. బాగా వృద్ధిలోకి వస్తుంది." గ్రామపెద్దలందరూ ఇవే మాటలు చెప్పారు రాజయ్యకి.

"పూర్ణకి అన్నపూర్ణమ్మ తల్లి అనుగ్రహంతో పాటు సరస్వతీదేవి కటాక్షం కూడా వుంది రాజయ్యా! ఆ తల్లి ఆశీర్వాదం ఎప్పుడూ వుంటుంది. ఆలోచించక పట్నం తీస్కెళ్ళి చదివించు'' అన్నారు పూజారి మాధవశర్మగారు.

"సరే బాబు! ఇంతమంది పెద్దవారి మాట కాదనలేను. పుట్టి పెరిగిన పల్లెటూరు వదిలి ఏమీ తెలియని పట్నంలో ఎలాగుం డాలోనని దిగులు బాబు" అన్నాడు రాజయ్య.

"దిగులేం లేదు. నేను వచ్చి మీకు అన్ని ఏర్పాట్లు చేస్తాను" అన్నారు విశ్వం మాష్టారు.

అంతే! ఇంటర్మీడియట్‌లో చేరాలని పట్నం వెళ్ళిన పూర్ణ ఇన్నేళ్ళ తర్వాత 'జిల్లా కలెక్టర్' అయి మళ్ళీ 'పూర్ణమ్మపాలెం'లో అడుగు పెట్టింది. ☐☐☐

విశ్వనాథంగారి ఇల్లు చేరగానే గత స్మృతులలోంచి బయటకి వచ్చి గుమ్మంలో నించుని "మాష్టారూ!" అని పిలిచింది పూర్ణ.

గొంతులో ఆప్యాయతని, పిలుపులో తియ్యదనాన్ని వెంటనే పోల్చుకున్నారు విశ్వనాథంగారు.

"రా తల్లీ! ఎన్నేళ్ళైందమ్మా నిన్ను చూసి, ఎలా వున్నావు?"

"నేను బాగానే వున్నాను. మీరే నన్ను మర్చిపోయారు. ఎన్ని ఉత్తరాలు రాశాను. ఒక్కదానికీ జవాబు రాయలేదు. అందుకే నేను 'జిల్లా కలెక్టర్' ని అయ్యాననే శుభవార్త చెప్పి దగ్గరుండి మిమ్మల్ని నా వెంట తీసుకెళ్ళాలని వచ్చాను" అంది పూర్ణ.

"చాలా సంతోషం అమ్మా! ఇంత శుభవార్త ఇంత నెమ్మదిగానా చెప్పేది?"

"నాదేముంది మాష్టారూ! అంతా మీ చలవే! ఒక గడ్డి పూవును పరిమళింపచేసిన ఘనత మీదే!"

"అదేం కాదమ్మా! పరిమళిస్తున్నానని ఎగిరి పడకుండా గడ్డిపువ్వుననే భావంతో నేలమీదే వుండి ఎంతో ఎత్తుకి ఎదిగావు. అందువల్లే అతి తక్కువ టైములో పిహెచ్‌డి పూర్తి చేసుకుని ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌వి, కలెక్టర్‌వి అయ్యావు. నీలో వున్న అణకువ, పట్టుదల నిన్నీరోజు ఈ స్థాయిలో నిలబెట్టాయి. చాలా సంతోషం తల్లీ!"

"అందుకే మాష్టారూ! ఈ సంతోషం మీతో కలిసి పంచుకోవాలని ఇంట్లో ఆయన, పిల్లలు కూడా ఎదురుచూస్తున్నారు. మా పెళ్ళికి వచ్చినప్పుడే ఇంక మా దగ్గరికి వచ్చేయండి. అంటే కాదన్నారు. మీ ఓపిక వున్నంత వరకు ఈ ఊరొదిలి రానన్నారు. సరే అన్నాం. నాన్న పోయినప్పుడు కూడా మీరు రాలేదు.

వస్తే నేను వుండిపొమ్మంటానని, అందుకే మీరు రాలేదనుకున్నాను. ఇదంతా జరిగి పది సంవత్సరాలు కావస్తోంది. ఎన్నో ఉత్తరాలు రాసాను మిమ్మల్ని రమ్మని. ఇంకా ఎంతకాలం ఇలా ఒంటరిగా వుంటారు? ఏమైనా సరే, ఈ సారి మిమ్మల్ని తీసుకునే వస్తానని ఆయనకి, పిల్లలికి చెప్పివచ్చాను. అసలు ఆయనే వద్దామనుకున్నారు. కానీ మీరు కాదంటే బలవంతపెట్టలేరు. అందుకే నేను చెప్పి వచ్చాను" అంది పూర్ణ.

"నిజమే!" మాష్టారు అమ్మాయి చెప్పింది బాగుంది. ఇక్కడ మేము ఎంతమంది వున్నా మీరు ఒక్కపూట కూడా మా ఇళ్ళకి రాలేదు. ఎప్పుడూ స్కూలు, పిల్లలూ అంటూ అదే లోకంగా బతికారు. ఇప్పుడు స్కూలూ పెద్దదైంది. మీరూ పెద్దవారయ్యారని ప్రభుత్వం చెప్పింది. రిటైర్ అయ్యి కూడా ఎంతో శ్రమపడ్డారు. ఇక్కడ చెప్పే ట్యూషన్స్ అక్కడే చెప్పుకోవచ్చు. అయినా మీలాంటివారు ఎక్కడ వున్నా ఖాళీగా కూర్చోరు. కానీ ఇక్కడ ఒంటరిగా వుండే కన్నా అమ్మాయితో వెళ్ళడమే సరైన పని. కాకపోతే మీలాంటి మంచి మనిషి ఊరొదిలి వెళితే మా అందరికీ బాధే! అయినా మీరు ఒంటరిగా ఇక్కడ వుండేకన్నా అదే మంచిది, అన్నారు అంతా విన్న రామయ్య, సత్యమూర్తిగార్లు...

"నేనూ అదే చెప్తున్నాను మామయ్యా! అంతేకాదు, మన ఊళ్ళో ఒక ఆసుపత్రి మావారితో పెట్టించాలనే ఆశ వుంది. దేవుడి దయవల్ల అది నెరవేరి తే మళ్ళీ అందరం ఇక్కడికే రావచ్చు" అంది పూర్ణ.

"ఇంకేం! మాష్టారూ! అల్లుడు డాక్టరు, అమ్మాయి కలెక్టర్. ఇన్నాళ్ళూ ఇంతమంది విద్యార్థులకి సేవ చేసినందుకు ఆ సరస్వతీదేవి కటాక్షించి మీకు ఈ అపర సరస్వతిని కూతురుగా ప్రసాదించింది అనుకోండి. హాయిగా వెళ్ళిరండి" అన్నారు పూజారి మాధవశర్మగారు.

ఏ బంధం లేని తనకి కూతురు, అల్లుడు అనే కొత్త బంధం అనిర్వచనీయమైన అనుభూతి కలిగించింది విశ్వనాథం గారికి.

రెండురోజుల తర్వాత ఊళ్ళోవున్న పెద్దలకి, పిల్లలికి పేరుపేరునా అందరికీ వెళ్ళొస్తానని చెప్పి వదిలివెళ్ళలేక పూర్ణవెంట నడచారు విశ్వం మాష్టారు.

ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ, ప్రతి కుటుంబంలోనూ ఒక సభ్యుడిగా 30 సంవత్సరాలుగా అందరితోనూ కలిసిపోయిన విశ్వం మాష్టారుకి ఊరంతా కన్నీళ్ళతో వీడ్కోలు పలికారు.

***

ట్రైన్ వైజాగ్ స్టేషన్‌లో ఆగగానే పూలదండలతో ఎదురు వచ్చి విశ్వం మాష్టారుకి స్వాగతం పలికారు పూర్ణ భర్త సతీష్, పిల్లలు.

"రండి మామయ్యగారూ! ఎన్నెళ్ళుగానో మీ రాకకోసం ఎదురు చూస్తున్నాం" అన్నాడు సతీష్.

"తాతయ్యా! నేను నవీన్, వీడు తమ్ముడు కల్యాణ్. ఇవాల్టి నుంచి మేము మీ దగ్గరే చదువుకుంటాం" అన్నారు పిల్లలిద్దరూ.

మాష్టారూ! అని తప్ప వేరే పిలుపే తెలియని విశ్వనాథంగారు 'మామయ్యగారు', 'తాతయ్యా' అన్న పిలుపులు విని పులకించిపోయారు.

"అవును నాన్నగారూ! 'నాన్న' నన్ను 'కన్న' తండ్రి అయితే మీరు నాకు బ్రతుకునిచ్చిన తండ్రి. మీకు అభ్యంతరం లేకపోతే ఇవాల్టినుంచి మిమ్మల్ని నేను 'నాన్నా!' అని పిలుస్తాను" ఆర్ద్రంగా అంది పూర్ణ.

"అలాగేనమ్మా! తనకు తానుగా ఇంతటి అదృష్టం వస్తే ఎలా కాదనగలను తల్లీ! మీ ప్రేమాభిమానాల్ని, ఆప్యాయతని చూస్తే నేను పోగొట్టుకున్నదేదో నాకు దొరికినట్టుందమ్మా!" అంటూ పిల్లలిద్దర్ని అక్కున చేర్చుకున్నారు విశ్వం మాష్టారు.

---

**వద్లమాని పద్మావతి**

పుట్టింది పెరిగింది హైదరాబాదులో. వృత్తి రీత్యా ఆర్కిటెక్ట్, ప్రస్తుతం వివాహానంతరం గృహిణిగా ఉన్నారు.

తెలుగు జ్యోతి రచనలపోటీలో ప్రత్యేక బహుమతి పొందిన
స్వానుభవ శీర్షిక పురస్కార ప్రదాతలు శ్రీమతి కాశీనాధుని రాధ, డోవర్ (న్యూజెర్సీ)

# మరపు - నిద్ర - మరణం

**- యాన్‌రెడ్డి**

అసంఖ్యాకమైన కారణాలతో నా చదువు పాడైపోయింది. ఎన్నో వడిదుడుకుల అనంతరం వైవాహిక జీవితం - పిల్లలు కలగడం జరిగింది. నా పిల్లలకు నాదుర్గతి పట్టకూడదని పెళ్ళికి ముందు నుండే ఎన్నో కలలు కంటూ ఉండే వాడిని. ఇద్దరూ మగపిల్లలే. పెద్దవాడు ఒక్క సంవత్సరమూ పదినెలల వయస్సులో "యంతదయో దాసులపై" పద్యం నేర్చుకొని తప్పులు లేకుండా చెప్పేవాడు. వాడి మీద అంచనాలెక్కువైపోయి వాడి వయస్సుకు మించిన విషయాలెన్నో నేర్పించేసినాను. నాలుగు సంవత్సరాలు పూర్తి కాకుండానే ఒక కోతికథ -- అదే "తోకబోయి కత్తొచ్చె డాండాండాం"తో ప్రారంభమై "ఆలుబాయ డోలొచ్చ డండండం" తోముగుస్తుంది. ఆ కథ ముగిస్తూ "ఆలు అంటే భార్య" అని చెప్పేవాడు. వినేవాళ్ళంతా పెద్దగా ఆశ్చర్యపడేవారు. భలే నవ్వేవారు.

దానికి తోడుగా "పొద్దున్నె లేసినాడు కాదరయ్యా" పాట ఒకటి. ఏ తప్పులూ లేకుండా పాడటం. - ఎవ్వరూ అడగనవసరం లేదు. ఎక్కడైనా నలుగురు కూడితే అక్కడికి మావాడే వెళ్ళిపాటగానీ కథగానీ తానే ప్రారంభించే వాడు. ఎందుకురా వాళ్ళదగ్గరకు నువ్వే పోయి పాడేది అంటే, "వాళ్ళు నవ్వితే నాకు మేలేగదా" అనేవాడు.

ఈ ప్రతిభకు అక్షరాభ్యాసం తోడైతే ఇంకా చాలా బాగుంటుంది కదా? నేర్పించేద్దాము అని ఒక రోజు ఇంట్లో పలకపైన "అ ఆ" రాసి బలపం వాడి చేతితో పట్టించి దిద్దించినాము. (నేను--వాళ్ళమ్మ) మేము దిద్దించి ఇక నువ్వే దిద్దుకో నాయనా అంటే నాకొద్దు అని బలపం పక్కన పెట్టేసినాడు. చాలాసేపు బుజ్జగించి అడుక్కోని చూసినాము. వాడు పట్టు బట్టి నట్లుగా అస్సలు దిద్దుకోలేదు. మాకూ పట్టుదల పెరిగింది. ఎట్లైనా వీడిచేత రాయించాలని ఆపసికందును ఎప్పుడూ లేనిది గద్దించి చూసినాము. కుదరలేదు. తర్వాత చిన్నగా కొట్టి చూసినాము. వాడిలో మార్పు రాలేదు. బయట మా అమ్మ. మా నాయన, "ఇంత చిన్నబిడ్డకు అప్పుడే ఏమి చదువు... వాణ్ణి అట్ట గసురుకుంటాండారే?" అని అరుస్తున్నారు. మాచెల్లెలు "ఈ పొద్దే కలెక్టరు చేసేటిగా వుండారబ్బా" అంటావుంది. మూడు సంవత్సరాలు కావస్తోన్నా ఇంకా ఒక్క మాటైనారాని మా చిన్నకొడుకు - బయట వాడి కోపాన్ని తనదైన శబ్దాలతో వ్యక్తం చేస్తున్నాడు... వాళ్ళన్నను కొడుతున్నందుకు నిరసనగా. మేము తలుపు గడియ పెట్టేసుకొని అడుక్కోవడమూ.. మంచిగా చెప్పడమూ... మళ్ళీ కొట్టడమూ కొనసాగిస్తూనే ఉన్నాము. చివరికి మా దారిలోకి వచ్చినాడు. దిద్దడం ప్రారంభించినాడు. అది మొదలు ప్రతి రోజూ ఒకటి... రెండూ అక్షరాలు నేర్చుకుంటూనే ఉన్నాడు. కథ చెప్పడం పాట పాడటమూ మామూలే. దానికి "శుక్లాంబర ధరం" శ్లోకం కూడా తోడయ్యింది. మా ఆనందానికి అవధులు లేవు. నిజం చెప్పాలంటే అదొక్కటే మాకు ఆనందం. ఎందుకంటే మహా కరువు - పంటలు లేవు. ఆదాయం లేదు. జరుగుబాటు లేదు. బంధుమిత్రులంతా మాకన్నా పేదవారే. ఆదుకొనేవారు లేరు. పెద్దవాళ్ళను ఒకర్నొకరు చూసుకున్నప్పుడు దిగులు తప్ప సంతోషం యేమాత్రం

ఉండేదికాదు. అప్పు చేసి ఏదో తింటున్నామంటే తింటున్నామనిపించే వాళ్ళం. ఆ సమయంలో మా పిల్లలే మాకు ఏకైక ఆనంద మార్గం.

వాళ్ళకు యేదో ఒక పదార్థంతో కడుపు నింపడమేగానీ - పౌష్టికాహారం, సమీకృతాహారం అంటూ యేమీలేదు. మానసికంగా బలంగా కనిపించేవారేగానీ దేహదార్ఢ్యత బాగా తక్కువ. మేము దగ్గరకు తీసుకోవడం ఎదమీద పడుకోబెట్టుకోవడంతో వాళ్ళకు బ్రహ్మానందం కలిగేది. మా పెద్దవాడు "యాయ్! నేను మా నాయన దగ్గర పండుకుంటా" అని వాడి తోటి పిల్లలతోనూ ఇంకా ఇంటికొచ్చిన బంధువుల పిల్లలతోనూ గర్వంగా చెప్పుకొనేవాడు. అప్పట్లో నా దగ్గర పడుకుంటే వాడికి కలిగే ఆనందం - తృప్తీ - ప్రపంచంలో అతి ధనవంతులకు కూడా కలుగదేమోననిపించేది.

ఇట్లా కాలం గడుస్తూ వుండగా ఒక సాయంత్రం మేమిద్దరమూ (వాళ్ళమ్మా-నేను) వాడిని మామీద కూచోబెట్టుకుని ఏదో చెప్పించుకుంటూ, చెబుతూ ఆనంద డోలికల్లో తేలిపోతూ పారవశ్యంలో ఉండగా -- కొద్దిగా దుఃఖాన్ని మేళవించిన స్వరంతో వాడు ఒక్క మాటన్నాడు. "మీరు నన్ను కొట్టినారూ" అని. వాడిమీద మేము సాధించిన ప్రగతి పట్ల ఎంతో సంతృప్తితో ఉన్న మాకు వాడిని కొట్టిన విషయము ఏమాత్రం గుర్తే లేకుండా పోయింది. చాలాసేపు ఆలోచించినాగానీ ఆ విషయం గుర్తుకు రాలేదు. నాకైతే అస్సలు గుర్తుకే రాలేదు. మేము వీణ్ణి కొట్టడమా? ఆ అవసరం రావడానికి ఆస్కారమేలేదే! ముందుగా వాళ్ళమ్మకు జ్ఞప్తికి వచ్చి - "అ ఆ"లు దిద్దించిన రోజు అని మెల్లగా నాతో చెప్పింది.

యవ్వనం ఆరంభం కాకముందునుండీ కుటుంబ బాధ్యతలు నాపై పడడంతో యే అనుభవమూ లేని నేను - ఎన్నో ఇక్కట్లకూ, ఇబ్బందులకూ, అవమానాలకూ, నమ్మకద్రోహాలకూ, కష్టాలకూ, నష్టాలకూ గురియై ఎంతో క్షోభననుభవించి రాటుదేలిపోయి వున్నప్పటికీ - మావాడు గుర్తుజేసిన ... వాడిపట్ల అమానుషంగా ప్రవర్తించిన తీరు -- స్మృతిపథంలోకి రావడంతో -- పశ్చాత్తాపంతో కలిగిన హృదయవేదన ప్రకటించటానికి భాష చాలదు. కనీస సమీకృతాహారం అందివ్వటానికి కూడా గతిలేని నేను - కేవలం ముద్దుచేయటంతోనే సరిపెట్టే నేను, వాడి దేహారోగ్య పరిస్థితినీ, దారుఢ్యాన్ని గమనించకుండా - భవిష్యత్తులో సుఖజీవనం ఏర్పాటును సిద్ధింపజేసే ప్రయత్నంలో ఆపసి కందును అలా హింసించడంలో నా పైశాచికత్వం గుర్తుకొచ్చి, కడుపులో, గుండెల్లో భరింపరాని మంటతోకూడిన వేదన -- నాపై నాకే అసహ్యమూ, తలెత్తుకోలేని సిగ్గూ, మనోవికారంతో ఒక దీనాతి దీనమైన పరిస్థితి నాలో నెలకొనింది.

ఆ రాత్రి కలతనిద్ర. మాటిమాటికీ పెల్లుబుకి వస్తోన్న దుఖం. "ఈ వేదన భరించడంకంటే చారెడు యలకల మందు మింగితే స్వస్థత లభిస్తుంది కదా" అని చాలా సార్లు అనుకోనుంటా. తాను బాధపడుతూ కూడా దానిని వ్యక్తం చేయకుండా "వాని బాగుకోసమే కాద మనం అట్లజేసింది! మనకేమి వాడు శత్రువా? అది గుర్తుచేసినాడేగానీ, చూడు నువ్వంటే వానికెంత ప్రేమో! ఒక్క అన్నం పెట్టేటప్పుడు తప్ప ఎప్పుడూ నన్నుకోనే అనుకోడు. ఎప్పుడూ నీ ధ్యాసే! ఒక్క పూట మనం కొట్టినామంతేగదా, ఇప్పుడుజాడు వాడెంత నేర్చుకున్నాడో! వానికంటే ఎంత పెద్ద పిల్లోళ్ళకైనా వానికున్నంత విద్య వుందా? ఆ దెబ్బలేమి అట్లే వుండాయా? మరిచిపోవాలబ్బా. ఇదంతా

పట్టించుకుంటాబోతాంటే వానికి నువ్వు నేర్పించాల్సిందంతా శ్రద్ధగా - ఉత్సాహంగా నేర్పించలేవు గదా'' అంటూ వాళ్ళమ్మ నన్ను అనునయించేది. ఆ అనునయంలో చెందే పూరట తాత్కాలికమే! ఎందుకంటే లేమి బాధకు ఇది కూడా తోడయ్యింది కాబట్టి. ఆ బాధ నుండి విముక్తం కావటానికి ఎంతో కాలంపట్టినా.. అది విముక్తి కానేకాదు. కేవలం ఆత్మవంచన మాత్రమే.

పాట పాడటం కథ చెప్పడం లాంటి ప్రక్రియలతో మావాడు ఎలిమెంటరీ స్కూలు పిల్లల దృష్టిలో పడ్డాడు. వాళ్ళు ఒకసారి స్కూలుకు ఎత్తుకొని పోయి అక్కడ టీచరుతో, "సార్ ఈ బాబు పాట పాడతాడు సార్'' అన్నారంట. సార్ పాడమన్నదే తడవుగా వీడు పాడ్డం ప్రారంభించేశాడు. ఆయన ముగ్ధుడైపోయి. "బాబు పాడతాడు మీరందరూ పలకండ్రా'' అన్నాడట. అంతే! వీడు శిశుకంఠంతో పాడుతూంటే వాళ్ళంతా గట్టిగా పలకడం జరిగింది. బడి వదిలిందాకా అక్కడనే ఉంచుకొని, వాడినెత్తుకోవటానికి ఒకరిపైన ఒకరు పోటీలు పడతా ఇంటికి తీసుకొచ్చినారు. అది మొదలు ప్రతి పూటా వాళ్ళే రావడం బడికి తీసుకెళ్ళడం పరిపాటైపోయింది. ఎప్పుడుబడితే అప్పుడు పాట పాడించుకునేవారు. కథ, శ్లోకం చెప్పించుకునేవారు. పెద్దవాడు బడికెళుతూంటే చిన్న వాడు కూడా వాడి వెంటబడేవాడు. బడి పిల్లలే వాడిని కూడా ఎత్తుకొని వెళ్ళేవారు. వాడు టీచర్ పక్కనే కూర్చొనే వాడనీ, ఒక్కోసారి ఆయన ఒడిలోకెక్కి కూచునే వాడనీ పిల్లలు మాతో చెప్పేవారు. వాడికి అక్షరాభ్యాసము ఎప్పుడు జరిగిందో - టీచరు ఎప్పుడు చేశాడో నాకైతే తెలియదు. బడిలో చేర్చుకోవడానికి మా పిల్లలు పుట్టిన తేదీలు తెలుసుకోవడానికి మాత్రం మా ఇంటికి వచ్చినాడు టీచరు. కూర్చోమంటే కూర్చో లేదు. తేదీలు రాసుకొని పోయినాడు. మా పిల్లల్ని ఒక్కదెబ్బ కూడా కొట్టకుండా, ప్రేమగా, బాధ్యతగా చూసుకుంటూ ఉన్నాడు టీచరు. ఉత్సాహంగా ప్రతి రోజా క్రమం తప్పకుండా బడికెళ్ళుతున్నారు మా పిల్లలు. ఒకరోజు మా పెద్దవాడు కోపంగా ఇంటికొచ్చి - "సార్ను నేను 'అరే' అంటా'' అన్నాడు. మేము విస్తుబోయి యేమిరా! ఎందుకు? అని అడిగితే వాడుచెప్పిన సమాధానం "నన్ను సారు 'వాడు' అన్నాడు'' అని. ఐతే ఇదంతా వాడితప్పుకాదూ - మా తప్పూ కాదు. మా పల్లెలో అనేక కులాలున్నయ్ ఒక కులంవాళ్ళు మరో కులం వాళ్ళను తక్కువగా చూడటం పరిపాటి. ఎంత సార్ ఐనాగానీ ఆయన చాకలి కాబట్టి పిల్లలందరికీ ఒక చిన్న చూపు. మా పల్లెల్లో మాపిల్లల్ని "అరే'' అనిగాని "వాడు'' అనిగాని అనేవాళ్ళు లేరు. అందరూ "రెడ్డోరిబాబు'' అని గౌరవంగా పిలిచేవారు కాబట్టి, తక్కినపిల్లల ద్వారా సారు కులమూ- మా ఊర్లో ఆ కులస్థానమూ వీడి లేత మనస్సులోకి చొప్పించబడటం వల్ల ఈ వివక్షత వాడికి కలిగింది. తర్వాత మేము సర్దిచెప్పటము జరిగిందనుకోండి. అది వేరేసంగతి.

ఈ రోజు పెద్దవాడు, చిన్నవాడు బాగానే సంపాదిస్తున్నా -- పరంపరగా వచ్చిన ఈతి బాధల నుండి నన్ను గట్టెక్కించినా - "ఎంతైనా ఖర్చు చెయ్యి - నీకు తోచిన ఏ విధంగానైనా విశ్రాంతి తీసుకో'' అంటూ భరోసా ఇచ్చినా - ఎప్పుడూ నా రాకకై ఎదురు చూస్తు, వస్తూనే ఎత్తుకోమంటూ చెరొక వైపు ఆక్రమించుకొని కూర్చుని - ఏదేదో చెప్పుతూ నా ఎద మీద విశ్రమించే ఆ పిల్లలు నాకందజేసిన హాయీ, ఆనందమూ ముందు -- ఇదంతా దిగదుడుపే!

--- మిగతా 73వ పేజీలో...

# సహచర్యం

-డా. వైదేహి శశిధర్



పల్చబడుతున్న చీకటి రేకుల్ని
సన్నగా వణికించే ఓ పుష్య మాసపు
తెల్లవారురుఝామున
నులివెచ్చని నీ సామీప్యాన్ని
నా భుజాల చుట్టూ కప్పుకుని
అనుభవాల నెగళ్ళలో వెలిగే
భోగిమంటలతో
చలికాగుతూ ఉంటాను.

గోరింట పువ్వులా విచ్చుకున్న
ఓ ఫిబ్రవరి సాయంకాలం
మన ఇద్దరి స్వప్నాల్నీ కలబోసి
ఇంత అందమైన ఇంద్రధనుస్సులని
ఇంటి ముంగిట్లో పూయిస్తుందని,
పరిచయం లేని పరిమళంలా
హఠాత్తుగా ఎదురైన ఓ క్షణం
నా కళ్ళల్లో నీ కలల పుప్పొడిని
నీ కంఠంలో నా రాగాల సందడిని
నా కుంచె కొనలలో నీ రంగుల అలజడిని
చప్పుడు కాకుండా సమకూరుస్తుందని
నాకేం తెలుసు?!!!

ఇంత దూరం ఇన్నాళ్ళుగా కలిసి నడుస్తున్నా
ఎప్పుడు నీ అర చేతిలో
అరవిరిసిన మొగ్గలా నా చెయ్యి
పూర్తిగా ఒదిగిపోయిందో,
ఎవరికి వాళ్ళమే ఓపిగ్గా నిర్మించుకున్న
మన వేరు వేరు ప్రపంచాలు
సరిగ్గా ఎప్పుడు సరిహద్దుల్ని
చెరిపేసుకుని ఒద్దికగా ఒక్కటయ్యాయో
ఇదమిద్ధంగా ఎలా చెప్పటం?!!!

**డా. వైదేహి శశిధర్**


భర్త శశిధర్. చిన్నారులు యామిని, జాహ్నవిలతో న్యూజెర్సీలో నివాసం. వృత్తిరీత్యా వైద్యులు. సంగీతం, సాహిత్యం, ముఖ్యంగా కవిత్వం అభిరుచులు. అభిమాన కవి తిలక్.

# ప్రేమ

- వేమూరి వేంకట రామనాథం

"ప్రేమ"ను గూర్చిన క్లుప్తమైన విశ్లేషణాత్మక వ్యాసం ఇది. ప్రేమ యన్నది వ్యక్తుల ప్రవర్తనలలోను, మనోభావాలలోను గల ఒక ప్రత్యేక విధానానికి మనం ప్రయోగించే పదం. ఇది యెంతగా అందఱి మనస్సుల లోను తాండ విస్తుందో, దానిని గుఱించి హేతుబద్ధంగా వివరించటం అంత కష్టం. ఈ వ్యాసం అలాంటి వివరణకై ఒక చిన్న ప్రయత్నం.

"ప్రేమ" అన్న పదానికి శబ్దరత్నాకరములో "హర్షము, స్నేహము" అని రెండు అర్థాలున్నాయి. (పుట 769). కొంత వెదకితె, ప్రణయము అన్న పదం క్రింద "ప్రేమము" అన్న శబ్దం తటస్థం అవుతుంది.



కుతూహలం హెచ్చి, బ్రౌణ్య ఇంగ్లీషు-తెలుగు నిఘంటువు చూశాను, "ప్రేమ"కు మనం సాధారణంగా ప్రయోగించే ఆంగ్ల పదం "Love" క్రింద. దాని అర్థం ఈ విధంగా ఉంది :- "మోహము, వలపు, ఆశ, ఇచ్చ, స్నేహము, భక్తి, విశ్వాసము, ప్రేమ, దయ" అని. (తరువాత వివిధ పరిస్థితులలో ఉండగల ప్రేమను గుఱించి కొన్ని పదాలు న్నాయి. ఇదీ తెలిసికొనటం నా వ్యాస క్ర మానికి కొంత గా సార్థకం కనుక, ఈ విషయం తెలి యజేస్తున్నాను.

ఇంగ్లీషు నిఘంటువులలో "Love" అన్న పదభావం ఎలా ఉన్నదా అని Tre concise Oxford Dictionary చూశాను. "Love" అన్న పదానికి అర్థాలు ఈ విధంగా ఉన్నాయి. Warm affection, attachment, liking or fondness. (తెలుగులో ఇలా తర్జుమా చేయ వచ్చు; ఉడుకైన వాత్సల్యము, దగ్గఱితనము, ఇష్టము, లేక - బ్రౌణ్యము ప్రకారము (పుట 457) మఱి కొన్ని పదాలు - భ్రాంతి, వ్యామోహం, కనికరము, పిచ్చితనము కూడా ఆ అర్థాల వరుసలో ఉన్నాయి. ఆక్సుఫర్డు నిఘంటువులో వివిధ పరిస్థితులలోని మనస్థితులు కూడ పేర్కొన బడినాయి; ఉదాహరణకు, పితృ, మాతృ వాత్సల్యం ('ముఖ్యంగా, భగవత్ - సందర్భంలో వాత్సల్య పూరితమైన శ్రద్ధ- devotion. "Love" అన్న పదానికి ఈయబడిన అర్థాలలో కామ సంబంధమైన కోరిక, ప్రియుల మధ్య గల సంబంధములు కూడ ఉన్నాయి.

"ప్రేమ"ను గుఱించిన అనేక ప్రఫుల్లవాక్యాలలో రెంటిని మాత్రం ఇక్కడ స్పృశిస్తాను. ఒకటి "ప్రేమ యన్నది న్యాయము కన్న

న్యాయవంతము". ("Love is more just than justice" - Henry Ward Bleecher). ఈ వాక్యం ప్రేమలోని పావిత్ర్యం అన్న అంశాన్ని దృఢం చేస్తుంది. న్యాయమన్నది పవిత్రమైన భావంగా మనం పరిగణిస్తే, ప్రేమ యన్నది అంతకన్న పవిత్రమైనదన్న ధ్వని యీ వాక్యంలో ఉంది.

రెండవవాక్యంలో ఈ పావిత్రాంశం మఱింత గట్టిగా చిత్రింపబడింది. "ప్రేమ విశ్వాసంలో పుడుతుంది, ఆశ మీద వసిస్తుంది, త్యాగంతో అంత మవుతుంది". ("Love is born of faith, lives on hope, and dies of charity") - Gian Carlo Mextti - తన "Maria Golovin" - గేయనాటిక సందర్భంలో.) మన లైలా - మజ్ను కథ, అనార్కలీ కథ గుర్తుకు వస్తాయి.

ప్రేమే తన సర్వస్వం అన్న సూచన అతి విఖ్యాతిమంతమైన "రోమియో అండ్ జూలియట్" నాటకంలో ఈ క్రింది సంభాషణలో స్ఫుటంగా తెలుతుంది. (Act II, Scene II)

"Juliet : Romeo, doff, thy name and for that name,
which is no part of thee
take all myself,
Romeo : I take thee by thy word;
call me but love; and I'llbe new baptized.
Hence forth I never will be Romeo."

జగద్విదితమైన యీ కథలోని యీ సంభాషణకు అన్వయం అనవసర మను కుంటాను.

"ప్రేమ" అన్నది అనుభవంలో ఎంత అగాథమో, విశ్లేషణలో కూడ అంత క్లిష్టమైనది. ఇది ఎన్ని విధాలనో చేయ ప్రయత్నించవచ్చును. నేను నాకు తోచిన ఒక పద్ధతిలో క్లుప్తంగా సమర్పిస్తాను.

ప్రేమ మౌలికంగా మూడు పాయలక్రింద మనం చిత్రించవచ్చును. మొదటిది, వ్యక్తిగతము. అనగా (ఇద్దఱు) వ్యక్తుల మధ్యగల దగ్గఱి సంబంధం. దీనిలో అత్యుత్తమమైనది, భగవత్-దత్తమైనది, మాతృప్రేమ, వ్యక్తిని చూసి ప్రేమించే బాటకు కొంతగా భిన్నమైనది, అంతకన్న ఉత్తమమైనది. యీ పారస్పర్యం. ఇది ప్రేమించబడే వ్యక్తిని ఎదురుగా కనులతో చూసే ముందే తల్లి మనస్సులో నాటుకుపోతుంది. బిడ్డ బైటపడగానే దాని పూర్తి అందచందాలు, గుణగణాలు తేటతెల్లంకావు గదా' అయినా కన్నతల్లికి ఆ శిశువు మీద ప్రేమ ఉబుకు వస్తుంది. తన స్వనంతో శిశువును దరిచేర్చుకొన్న ప్రతినిముసం - ఈ నాటి "ఫార్ములతో నైనా సరే - తల్లికి శిశువు మీద గారాబం ఉబ్బుతూ ఉంటుంది. దీని అత్యుత్తమత్వం దాని స్వార్థంలో ఉంది. శిశువు నుండి తల్లి ఏమి అర్థిస్తుంది? మాతృప్రేమకు ఒక (విపరీత) ఉదాహరణ చూడండి. నరకుడు భూదేవికి కుమారుడు. అతనిని సత్యభామ, కృష్ణుడు సంహరించినప్పుడు, అంత దుష్టుడైన కుమారుని గూర్చి ఆమె వాత్సల్యభావం తటాలున ప్రకటిస్తుంది. మాతృప్రేమ లక్షణం ఎదుగుటే కాని, కుదియుట కాదు అనిపిస్తుంది.

మాతృప్రేమకు సమానాంతరంగా పితృప్రేమ ధ్వనిస్తుంది. కాని కొన్ని వ్యత్యాసాలున్నాయి. మాతృత్వం వలె కాక, పితృత్వం కొన్ని పరిస్థితులలో సమస్యా భూయిష్టంగా ఉండవచ్చును.

ఏ దేశంలోనైనా సంభవమే కాని కొన్ని ఆధునిక నాగరికతా భూయిష్టమైన దేశాలలో "తండ్రి" అని సూచింప బడిన వాడు "నేను కాదు" అని ఎదురు చెప్పటం. మనం చూస్తున్నాము, డి.యన్.ఏ.పరీక్ష స్పష్టీకరించే వఱకు. అతని దృక్పథానికి ఆర్థికకారణాలు ఉండవచ్చును. డి.యన్.ఎ. పరీక్షవలనకాని తండ్రిగా - వాని యిష్టానికి ఎదురుగా ధ్రువీకరించబడని వ్యక్తికి ఏ మాత్రం పితృప్రేమ ఉంటుంది? ఇలాంటి సన్నివేశాలు సంఖ్యలో స్వల్పమయినా, తార్కికంగా మన సమాపనకు బలం చేకూరుస్తాయి - మాతృప్రేమ అనన్యమని సంసారాలు సవ్యంగా నడుస్తున్న పరిస్థితులలో పితృప్రేమ కూడ ఉన్నత స్థాయికి చెందినదే, మాతృప్రేమ, తరువాత

పేర్కొనదగినది.

తరువాత, సంసారానికి మూలమయిన భార్యాభర్తల మధ్య ఉండే పారస్పర్యం పేర్కొన వచ్చును. కొన్ని సమాజాలలో పెండ్లికి ముందే స్త్రీ పురుషులు పరస్పర అనురాగం చూపుకుంటూ, క్రమంగా పెండ్లి త్రోవలోనికి వస్తారు. భారతదేశం వంటి ప్రదేశాలలో అనాదిగా వస్తున్న విధానం కొంత భిన్నంగా ఉంటుంది. పెద్దలు పెళ్ళికూతురుకు తగిన పెండ్లి కొడుకుకు లేక పెండ్లి కొడుకును తగిన పెండ్లి కూతురును నిర్ణయించి వారికి వివాహం జరిపిస్తారు. (ఇది కొంతగా మారుతున్నది యీ రోజులలో). వారి మధ్య ప్రేమ యన్నది వివాహానంతరం వికసింప మొదలు పెడుతుంది; క్రమంగా అది పరస్పర శ్రేయస్కరంగా పరిణమిస్తుంది. అట్లు కాని సందర్భాలు లేక పోలేదు గాని, సాధారణంగా వివాహమన్న బంధంలో ముడి పడ్డ స్త్రీ పురుషులు "అన్యచింత"ను బహిష్కరిస్తూ తమ మూడు ముడులలోని పావిత్ర్యానికి కట్టుబడ ప్రయత్నిస్తూ ఉంటారు. వారిలో పెరిగే ప్రేమలో ఉభయ కుశలత్వం. క్రమంగా ముఖ్యతమమైన స్థానం అందుకుంటుంది.

ఇక పెండ్లి ప్రసక్తి లేకయే ఒకరిపై నొకరికి అనురాగం కలిగి, ఒకరనగా రెండవ వ్యక్తికి తహతహ కలుగుతూ ప్రవర్తించే ప్రేయసీ ప్రియులు మఱొక వర్గం ఉన్నారు. సలీం, అనార్కలీ అతి ప్రసిద్ధమైన ఉదాహరణ. ఇంతకు ముందు పేర్కొన్న రోమియో జూలియెట్‌లు మఱొక జగద్విఖ్యాతమైన ఉదాహరణ. క్షణమాత్ర - ఆకర్షణను మించిన పరస్పర అనురాగం వృద్ధినందిన పరిస్థితులలో వారి మధ్యగల ప్రేమ ఆదర్శతుల్యమయినదిగా మనం పరిగణించవచ్చును. ఇది విచ్చి సఫలమైతే అనగా వివాహానికి త్రోవ చూపినా, పెండ్లి జరగకపోయినా ఒకరినొకరు దీర్ఘకాలం పరస్పర ప్రేమ భావంతో ఆదరించినా, అది మెచ్చుకొనదగిన పరిస్థితిగా మనం పరిగణించాలి. వారు తప్పక వివాహంలో పరస్పర బంధితులు కావలెనా లేదా అన్న సాంఘిక ప్రశ్నను నేను లేవనెత్తటం లేదు. ఈ వ్యాసానికి అది అనవసరం.

దగ్గఱి వ్యక్తుల సందర్భంలో బంధు ప్రేమను ప్రత్యేక భాగంగా చెప్పాలి. నీవు పుట్టక ముందే కొందఱు నీ బంధు వర్గంగా ఉంటారు. కాలక్రమాన ఆ వర్గం పెరుగుతుంది. కాని మనలో ప్రతి యొక్కరి అనుభవంలోను, బంధువులందఱు ఒకే శ్రేణికి చెందిన పరస్పర ప్రేమకు, అపేక్షకు అర్హులు కారు - "నీకు"; అలాగే నీవు వారిలో కొందఱకు. బాంధవ్యం ఒక అంతస్తులోని దగ్గఱతనం, ప్రేమ దానిని మించిన హృదయస్పందన. దీనిలో ఐక్యం లభ్యమయిన పట్ల బంధువుల మధ్య ప్రేమ వికసిస్తుంది.

బంధు సమూహానికి కొంత చేరువగా ఉన్న మిత్ర బృందాన్ని ఈ సందర్భంలో పేర్కొనాలి. ఈ విధమైన అత్యుత్తమ - ఉదాహరణలలో ఒకటి దుర్యోధన - కర్ణుల మధ్య నున్న బంధము, ప్రేమ. కర్ణునికి దుర్యోధనుని ప్రవర్తనా - అసమంజసతలు తెలియక కాదు. మైత్రికి తన ప్రాణం అర్పించిన ప్రేమ వానిపై తనకు ప్రబలింది. ఇది సవ్యమా అన్న చర్చయిక్కడ లేవనెత్తను. విభీషణునిలో లాగా కాక, కర్ణునిలో దుర్యోధనునిపై గల మైత్రిలోని ప్రేమను మాత్రమే యిక్కడ వివరిస్తున్నాను. మఱొక అతి ప్రసిద్ధమైన సాహచర్యబంధం కృష్ణార్జునులది. అది బాంధవ్యాన్ని మించినది. వారి నరనారాయణ దశనుండి పేరుకొన్న పరస్పర ప్రేమ వారిలో ప్రతినిముషం ఉబుకులాడుతూ ఉండేది.

చాలమందికి తెలిసిన "మర్చెంట్ ఆఫ్ వెనిస్" లోని అంటానియో - బసానియోల మధ్య కూడ ప్రేమ ఘనీభవించిన మైత్రి ఉండేది. ప్రేమలోని నిర్వచనభూయిష్టమైన త్యాగం అన్న పవిత్ర లక్షణం ఈ కథలో స్పష్టంగా విశదం అవుతుంది. ప్రేమకు నిశ్చయమైన పరీక్ష త్యాగం అన్న సూక్తికి ఈ కథ ఒక తార్కాణం.

వ్యక్తుల మధ్య గల లైంగికేతర సంబంధములలో అంతర్గతమైన ప్రేమను గూర్చి చర్చించటంలో, గురువుకు శిష్యునకు మధ్యగల

హృదయ స్పందనను గూర్చి సూక్ష్మంగా ముచ్చటించుదాం. ఇది గురుభక్తిగాను, లేక వాత్సల్యంగాను పరిగణించబడుతుంది. ఇందులో గల ప్రేమయన్న మౌలిక భావం ఏకలవ్య కథ నుండి మనం గ్రహించవచ్చు; అంతే కాదు, ప్రేమకు ప్రధానలక్షణం త్యాగం అన్న సూత్రం కూడ ఇందులో దృఢంగా తేటతెల్లమవుతుంది; ఏలయనగా, ద్రోణుని కోరికపై ఏకలవ్యుడు తన బొటన వ్రేలును కోసి సమర్పిస్తాడు. ద్రోణుడు వానికి ఏ విద్యగఱపినాడని ఏకలవ్యుడు భావిస్తాడో, ఆ విద్యకు మూల స్థావరమైన తన కుడి బొటన వ్రేలును నఱికి గురుదక్షిణగా సమర్పిస్తాడు. (శ్రీ సి.ఆర్.రెడ్డి నిశిత విమర్శకు లోనయిన బిల్హణీయము కథ గురువు శిష్యురాలు కథ నటుంచుదాం).

ఇంత వఱకు వ్యక్తుల మధ్య పెంపొందగల భావాలను గుఱించి ముచ్చటించాం. ఇప్పుడు ఆశయములపై గల ప్రేమను గుఱించి రెండే మాటలు చూతాము.

మన కందఱకు పరిచితమైనది దేశముపై ప్రేమ. ఇది దేశభక్తిగా సాధారణంగా పరిగణింప బడుతుంది. "దేశమును ప్రేమించుమన్నా"యని గీతం హుంకరించిన శ్రీ గురజాడ అప్పారావును గుర్తు చేసి కొందాం. "ఏ దేశమేగినా, ఎందుకాలిడిన, ఏ పీఠమెక్కినా, ఎవరెదురైన, లేదురా యిటువంటి భూదేవి యెందు'' అన్న శ్రీరాయప్రోలు సుబ్బారావు. పలుకులలో గల స్వదేశ ప్రేమను గమనించుదాం. "హే భారత జననీ, స్వేచ్ఛా గగన విహారిణీ" అన్న ఉదాత్తమైన శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి (సంస్కృత సమాస భూయిష్ఠమైన) గేయంలో చిప్పిల్లే దేశప్రేమను మననం చేసికొందాం. ఇదే నా హృదయం నుండి ఉబికిన "స్వాతంత్ర్య సిద్ధి'' రచననిండా వెల్లి వెరిసింది ఒక పద్యం కొంతగా సమర్పిస్తాను.

శా. నేనున్ హార్దిక మానవార్ద్రతలు పన్నీరమ్ముగా భారతాం బూ
నిర్నిద్రముఖాబ్జ ప్సల్లతలకై సంబాళించితన్ విస్మృతాశా నిర్యంత్రిత శీకరమ్ములుగ ..." (స్వాతంత్ర్య సిద్ధి, పుట 6).

మఱొక ఉత్తమ - ఉదాహరణ దేశప్రేమకు తన స్వదేశం కాని హ్యూమ్ అనే ఆంగ్లేయుడు భారత కాంగ్రెసు పార్టీ స్థాపనలో ఒక ప్రధాన పాత్ర వహించిన వాడు, "ఎన్ని అర్హతలున్న ఈ దేశ జననమ్మే వెలితియై యుండుట కలగువాడు"! (స్వాతంత్ర్యసిద్ధి, పుట 328).

దేశ ప్రేమ యొక్క ఉత్కృష్టతను నిరూపించే ఒక చిరపరిచితమైన ఆంగ్ల పద్యం గుర్తు తెచ్చుకుందాం.

"Breathes there a man with soul so dead,
who never to himself hath said
'This is my own, my native land."
(వాల్టర్ స్కాట్)

తన దేశం యెడ ప్రేమ లేని వ్యక్తి శరీరముండినా ఆత్మలోపించిన వానితో సమానమని యీ కవితలో ధ్వని యుంది.

కొన్ని పరిస్థితులలో ఈ విధమైన ప్రేమ ఉజ్జ్వలిత మవుతుంది బానిసత్వం నుండి "తల్లి"ని కాపాడుకొనే దీక్ష ప్రజ్వలించినప్పుడు. మన స్వాతంత్ర్య సమరంలోని అనేక వీర పుత్రులలో ఒకడైన తోట నరసయ్య కథ చిరస్మృతి యోగ్యమయినది. "జెండా వీరుడటన్న పేరుబడసెన్ జీవించినన్నాళ్ళు, యోగ్యుండా భారతపుత్రుడన్న నుతితో నుప్పొంగె నర్సయ్య, చేకండల్ మానని పుండులైన వనుశోకం బందడింతైన "(స్వాతంత్ర్య సిద్ధి (పు.145)లో అతని ప్రత్యేక కథ చిత్రింపబడింది).

దేశ ప్రేమ వలెనే. ఆశయము పై మనస్సులగ్నమయ్యే మఱికొన్ని సందర్భాలను పేర్కొంటాను. సత్యసంధత ఒకటి. హరిశ్చంద్రుని కథ నుండి యీ సద్గుణం మీద ప్రీతిగల్గి యుండటం గూర్చి మనకు తెలిసిన విషయమే. తన మాట నిల్పుకొనటంలో ఎన్ని దుర్భరమైన కష్టాలు కల్గినా తన ఆశయం మీద ప్రేమ క్రిందికొఱగని పవిత్రాగ్రంమీదనే

నిల్చియుండటం. ఇలాంటిదే శ్రీరాముని పితృవాక్యపరిపాలన. ఆ ఆదర్శంపై నిల్చియున్నదృష్టితో తాను పదునాలుగేండ్ల పాటు అడవులలో అనేక కష్టాలకు గురియైనాడు. ఇది తండ్రి మీద ప్రేమ కన్న, తండ్రికి తానిచ్చిన మాట మీద ప్రేమగా మనం గుఱుతుంచు కొనవలసిన అంశం.

ఈ ప్రేమ విధానానికి తీవ్ర పరీక్షలు వారి జీవితాలలో సంభవించినాయి. కలిగిన కష్టాలను అనుభవించారే కాని వారి వాగ్దానాలపైన వారికిగల ప్రేమ అచంచలంగా నిలిచియుంది. ఇచ్చిన మాటను తన గురువైన శుక్రుని తిరస్కరించియే - నిల్పుకొనే సత్యవాక్ప్రేమతో బలి చక్రవర్తి పాతాళానికి త్రొక్కబడినాడు, సంతుష్టిమంతుడై.

ఈ ప్రకరణంలో చర్చించినవి. సద్గుణాలుగా వర్ణించి వదలి వేయాలా, లేక వాటిపై వ్యక్తులకు గల ప్రేమను నొక్కి వక్కాణించాలా, అన్న రచనాంశం అలా ఉంచుదాం. ఒక ముఖ్య అంశం మాత్రం గుఱుతుంచుకోవాలి. మాట ఎవరి కీయబడిందో వారిపై కాదు, ఇచ్చిన మాట మీదదీ ప్రేమ. స్వార్థ రాహిత్యమన్నదీ ప్రేమలో ఒక అవిస్మరణీయ అంశం.

---

"భక్తి" "భగవత్ - వాత్సల్యము" అన్న పదాలు "ప్రేమ" (Love)కు గల అర్థాలు వివరించటంలో నిఘంటువులు ఉపయోగించినట్లు ఇంతకుముందే గమనించాము. ఈ ప్రేమ, లేక మనస్పందనకు, మిగత ప్రేమ సందర్భాలకు ఒక విశిష్టమైన భేదం ఉన్నది. ఇక్కడ ప్రేమకు లక్ష్యమైన దొక అదృశ్య-ఊహ. దానికి ఏదో రూపము కల్పించు కొనటం కొన్ని మత సాంఘిక వర్గాలకు (ఉ॥ హిందువులకు వలె) సాధారణ మయినదని వేరే చెప్పనక్కరలేదు. కొన్ని ప్రముఖ మతస్థులలో - ముస్లిములలో వలె - ఇలా దైవమన్న ఊహకు రూపం కల్పించి భగవత్ ప్రేమను పెంచుకొనటం చెల్లదు. మొత్తము మీద ఈ ప్రేమ ఒక ప్రక్కనుండి నిశ్చయము, రెండవ ప్రక్కనుండి "ఏమో" అనిపించవచ్చును. ఏలననగా, రెండవ ప్రక్క నుండి - అనగా, దైవము నుండి - తిరుగు ప్రేమ (లేక అనుగ్రహం) ఈ వ్యక్తి యొక్క ప్రేమలోని నైర్మల్యం మీద ఆధారపడి యుంటుంది. ఒక చిన్న అలంకారం సూచిస్తాను. వందలాదిగా కొబ్బరి కాయలు కొట్టి, హుండీ నిండుగా పైకం గుప్పి, కొండ దిగగానే వెనుకటి రొంపిలోనికి దిగజారే భక్తుని ప్రేమ సీసంలో దూసుకుపోతుంది. నిర్మలమైన భగవత్ప్రేమ గల మనుష్యుని స్పందనకు దర్పణంలో వలె తిరుగు స్ఫురణ లభ్యమవుతుంది. ఈ రెండవ శ్రేణికి చెందిన మహత్తరమైన ఉదాహరణ గజేంద్రుని భగవత్ప్రేమలో స్పష్టమవుతుంది. వాని ప్రార్థనలోనే వాని పావిత్ర్యం భగవంతునిపైని విశ్వాస ప్రేమల కేంద్రీకరణ స్పష్టమవుతుంది. చూడండి వాని ప్రార్థనా వివరం.

"లావొక్కింతయు లేదు ధైర్యము విలోలం బయ్యె, ప్రాణంబులున్
ఠావుల్ దప్పెను, మూర్ఛవచ్చె, తనుపున్ డస్సెన్, శ్రమం బయ్యెడిన్,
నీవే తప్పనితః పరం బెరుంగ మన్నింపందగున్ దీనుడన్,
రావే యీశ్వర, కావవే వరద, సంరక్షింపు భద్రాత్మకా". (భాగవతము నుండి)

ఈ కీర్తనకు దర్పణ ప్రతిబింబంలాగా భగవద్రక్షణ లభ్యమయింది. ప్రేమ యొక్క ప్రధాన లక్షణం నిస్వార్థమని, దాని స్పందనయే దాని ప్రతిఫలమని, మహత్తరంగా విపులీకరించేది భగవంతునిపై మనుష్యునకు గల ప్రేమ.

---

వ్యాసం ముగింపులో రెండు విషయాలు పేర్కొంటాను. ఒకటి, విశాఖపట్టణం ప్రాంతంలో "ప్రేమ సమాజము" అనే సంస్థ ఒకటి యుంది. దాని ఉద్దేశ్యము ప్రధానంగా ధార్మిక కార్యక్రమాలను చేబట్టటం; ముఖ్యంగా బీదలకు కష్టంలో ఉన్న వారికి మేలు చేకూర్చే పనులను చేయటం. ఈ విధమైన ప్రణాళికలలో అంతర్గతమైనది జనులపై - బహుజనులపై - ఇక్కట్టులో ఉన్న జనులపై - ప్రేమ

చూపటం; దృష్టిని మించి. కార్యరూపేణ వారికి సాయం చేసే ఉద్యమం ఇది. నన్నయ సారస్వతానికి ప్రధాన ప్రాతిపదికగా పేర్కొన్న "జగద్ధితము" అన్న సూత్రమే ఇలాంటి కార్యక్రమాలకు కూడా పునాది సూత్రం. దానిని ఆచరణకు ప్రోత్సహించేది ప్రేమ, ఇతరుల క్షేమానికై ఉత్సహించే అంతఃకరణ.

ఈ సందర్భంలో "ప్రేమ" యన్న పదం తన పేరులోగల (అంతర్జాతీయ) సంఘమును పేర్కొంటాను. "ఇంటర్నేషనల్ సొసైటి ఆఫ్ "డివైన్ లవ్" ఈ నామంలోనే ప్రేమకు "ఆధ్యాత్మిక" లేక "భగవత్ సంబంధమైన" అన్న విశేషణం తగిలించబడింది. దానిని స్వామి ప్రకాశానంద సరస్వతి 1981లో అమెరికాలో - అంతకుముందు 1975లో భారతదేశంలో స్థాపించారు. దాని ముఖ్యధ్యేయంలో ఒకటి "ఆధ్యాత్మిక - ప్రేమ - స్పృహ''ను పెంపొందించడం దాని ప్రధాన కార్యక్రమంగా ఆస్టిన్ (టెక్సాస్)లో శ్రీరసేశ్వరీ రాధా దేవాలయం నిర్మించబడింది. ప్రేమ యన్న శబ్దంలో గల మానవాతీతమైన దైవిక స్పందనకు చక్కని సూచన ఉంది. రాధ కృష్ణుని యెడ గల ప్రేమలోని అతి - అగాధ - అర్థం ఇందులో సూచితమవుతుంది.

రెండవ విషయం : నేను చిన్నప్పుడు వింటూయుండే వాడిని ఒక కీర్తన. దాని మొదటి చరణం (మాత్రం) ఇప్పటికీ నా చెవులలో గింగురు మంటూ ఉంటుంది.

"అంతా ప్రేమ మయం
ఈ జగ మంతా ప్రేమ మయం".

దాని కర్తృత్వం గురించి తెలిసికొన ప్రయత్నించాను కాని, నాకు సాధ్యం కాలేదు. ఇది ఎవరు వ్రాసి యుంటే యేమి, అందులోని భావం చిరస్మరణీయమైనది. జగతికి ముఖ్యమైనది, జగతిలో సౌభాగ్యం, సుఖం పెంచేది ఏది అంటే అది "ప్రేమ" యన్న సమాధానం ఈ చరణంలో ఇమిడి యుంది. ఇది ప్రతి వ్యక్తి అనుక్షణం నిశ్చయంగా గ్రహించి యుండక పోవచ్చు, కాని మౌలికంగా ప్రజలలో పరస్పర ప్రేమ భావమే జగత్తు యొక్క అస్తిత్వానికి, అభివృద్ధికి మూల కారణం.

ఈ చిన్ని చరణంలో అంత లోతు అర్థం ఉన్నది.

అయితే ఆ ప్రేమను ప్రసరించటం లోను, అర్థం చేసికొనటంలోను, అనుభవించటంలోను, తగిన దక్షత ఉండాలి.

**వేమూరి వేంకట రామనాథం**

స్వగ్రామం చల్లపల్లి. ఉన్నత విద్యాభ్యాసం ఆంధ్రా యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఇకనామిక్స్. ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ & బిజినెస్ మానేజ్మెంట్ శాఖకి డీన్‌గా సుమారు ఇరవయ్యేళ్ళు, UNDP లో ఇంటర్రీజనల్ నెట్‌వర్క్ కో-ఆర్డినేటర్ గా సుమారు ఇరవయ్యేళ్ళు పనిచేశారు. సాహిత్యరంగంలో విశేష కృషి చేసి "స్వాతంత్ర్య సిద్ధి" "రామాయణ స్మృతులు" వంటి అనేక పుస్తకాలను ప్రచురించారు.

# ప్రేమానురాగం

- శ్యామలాదేవి దశిక

రాకింగ్ చైర్‌లో కూర్చున్న అన్నపూర్ణ ఆరోజు మెయిల్‌లో వచ్చిన కవర్లన్నీ ఒక్కొక్కటే తెరిచి చూస్తోంది. 40 ఏళ్ళుగా రోజూ వచ్చే మెయిల్‌ను ఏనాడూ పట్టించుకోని అన్నపూర్ణ ఈ మధ్యనే అలవాటు చేసుకుంది. ఇండియానుంచి వచ్చే ఉత్తరాలు, శుభలేఖలు, స్నేహితుల దగ్గరనుంచి ఇన్విటేషన్లు, తనకిష్టమైన సేల్స్ కేటలాగ్స్ వుంటే తప్ప మామూలుగ రొటీనుగా వచ్చే మెయిల్ వంక కన్నెత్తికూడా చూసేదికాదు. అన్నపూర్ణ పేరుతో వచ్చే మెయిల్ కూడా శేఖర్ చూసుకోవాల్సిందే. ఎప్పుడైనా అవసరం పడినప్పుడు మాత్రం శేఖర్ అంతా సిద్దం చేసి అన్నపూర్ణ దగ్గరకు తీసుకొస్తే నవ్వుతూ సంతకం పెట్టేసి వెంటనే తన పనిలో మునిగిపోయేది. గత నెల రోజులనుంచి బిల్లులు, వగైరాలతో పాటు అందరి దగ్గరనుంచి వస్తున్న ఉత్తరాలు, కార్డులు చూడటం పూర్తి చేసిన అన్నపూర్ణ చేతిలో రెండు కవర్లు మిగిలిపోయాయి. ఒకటి అన్నపూర్ణ పని చేసే ఆఫీసునుంచి, రెండోది భర్త శేఖర్ ఆఫీసు నుంచి. అయిష్టంగా, తప్పనిసరిగా రెండు కవర్లని ఓపెన్ చేసి చూసిన అన్నపూర్ణ మనస్సు ఒక్కసారిగా వెనక్కి వెళ్ళిపోయింది.

40 ఏళ్ళకిందట అన్నపూర్ణ పెళ్ళి శేఖర్‌తో జరిగిపోయింది. అన్నపూర్ణ రెండో అన్నయ్యకు స్నేహితుడిగా తరచు వాళ్ళింటికి వెళ్ళే శేఖర్, చక్రాల్లాంటి కళ్ళతో చలాకీగ ఎప్పుడూ నవ్వుతూ వుండే అన్నపూర్ణను చూసి ఇష్టపడ్డాడు. ఆస్తిపరుడైన అన్నగారి అమ్మాయిని చేసుకోమని తల్లి అంటే వినకుండా నాకు అన్నపూర్ణే కావాలి అంటూ గప్‌చిప్‌గా చేసేసుకున్నాడు. శేఖర్ అమెరికా వచ్చిన రెండేళ్ళకు అన్నపూర్ణ వచ్చింది. శేఖర్ తనకు వచ్చే జీతంలో ఇక్కడి అవసరాలకు మాత్రమే వుంచుకొని మిగిలినదంతా తల్లికి పంపించేవాడు. శేఖర్ పెళ్ళికి ముందే, తండ్రిలేని ఇంటికి తనే పెద్దవాడినని, తనకు కుటుంబబాధ్యతలు వున్నాయని అన్నపూర్ణకు చెప్పాడు.

అన్నపూర్ణ అమెరికా వచ్చాక ఇక్కడవున్న అవకాశాలు చూసి తను కూడా ఏదైనా ఉద్యోగం చేసి శేఖర్ కుటుంబ బాధ్యతల్లో సాయపడాలని నిశ్చయించుకుంది. ఉన్న చదువుకు మెరుగులు దిద్దుకుని మంచి కంపెనీలో అక్కౌంటింగ్ డిపార్టుమెంటులో ఉద్యోగం సంపాదించుకుంది. అలా ఉద్యోగంలో చేరిన అన్నపూర్ణ 30 ఏళ్ళు పైగా పని చేస్తూనేవుంది. ఇన్నేళ్ళలో అన్నపూర్ణ కొన్నిసార్లు అనుకోకపోలేదు ఉద్యోగం మానేద్దామని. మొదట్లో శేఖర్ చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు. తమ్ముళ్ళ చదువులతోటి కొన్ని ఏళ్ళు గడిచాయి. రెండో పాప పుట్టిన తర్వాత ఇద్దరు పిల్లల్ని చూసుకుంటూ ఇంట్లో ఉండి పోదామనుకుంది కాని ఇంకా ఇండియాలో పూర్తిగా తీరని బాధ్యతలు, కొత్తగా కొనుకున్న ఇంటి మార్టుగేజి గుర్తుకొచ్చి ఆలోచన విరమించుకుంది. ఇంకో రెండేళ్ళకు బాబు పుట్టాడు. భర్త, ఇల్లు, పిల్లలతో, ఉద్యోగంతో అన్నపూర్ణకు ఎప్పుడూ క్షణం తీరుబడివుండేదికాదు. పిల్లలు పెరుగుతున్న కొద్దీ వాళ్ళ స్కూళ్ళు, హోంవర్కులు, ఆటలు, పాటలు, ఇంటిపనులతో, వచ్చేపోయే అతిధులతో అన్నపూర్ణకు 24 గంటలు సరిపోవటంలేదనిపించేది. అన్నపూర్ణకు మళ్ళీ అనిపించింది ఉద్యోగం మానేసి ఇంటిపట్టున వుంటే ఎలా వుంటుందీ అని. మళ్ళీ అంతలోనే అమ్మో పిల్లలు పెద్దవాళ్ళవుతున్నారు, అందులో రెండేళ్ళ

తేడాతో ముగ్గురు వరుసగా కాలేజీలకు సిద్ధం అవుతారు. ఇప్పుడు మానేస్తే ఎలా అనుకునేది. అన్నపూర్ణ అనుకున్నట్టుగానే పిల్లల చదువులయ్యేసరికి తడిసి మోపెడయ్యింది. పిల్లలకు వున్న చోట కాలేజీలకు వెళ్ళటానికి నామోషీ, ముగ్గురూ వాళ్ళకిష్టమైన కాలేజీలు ఎన్నుకొని అక్కడికి తప్ప వేరే చోటుకు వెళ్ళం అని నిష్కర్షగా చెప్పారు. ముందు గుండె గుభేలుమన్నా మళ్ళీ పోనీలే పిల్లలు మంచి కాలేజీలకు వెళ్తాం అంటే కాదనటం ఎందుకు, వాళ్ళకు మంచి భవిష్యత్తు వుండాలనే కదా. ఇంత దూరం పడి వచ్చిందని సర్దిచెప్పుకున్నారు భార్యాభర్తలు. అబ్బాయి కూడా కాలేజీలో చేరాక అన్నపూర్ణ మళ్ళీ అనుకుంది ఇక ఉద్యోగం మానేద్దామా అని. అబ్బాయి మనసులో ఏముందో తెలియదు కానీ ఆడపిల్లలిద్దరూ మాత్రం సందర్భం వచ్చినప్పుడల్లా వాళ్ళకు ఎలాంటి పెళ్ళిళ్ళు కావాలో చెప్పటం మొదలు పెట్టేవారు. వాళ్ళు అనటమే కాదు, అన్నపూర్ణకూడా చూస్తూనేవుంది ఈ మధ్య జరిగే పెళ్ళిళ్ళు. ఫైవ్ స్టార్ హోటళ్ళలో ఎంతో గ్రాండుగా, గ్లామరస్‌గా చేస్తున్నారు అందరు.

ఒక్కరోజు కోసం ఇన్నివేల డాలర్లు ఖర్చుపెడ్తున్నారే అని అనుకున్నా మళ్ళీ అంతలోనే జీవితంలో ముఖ్యమైనవాటికి ఖర్చు చేసుకోకపోతే ఎందుకు ఇంత కష్టపడటం అనుకునేది అన్నపూర్ణ. ఆడపిల్లల పెళ్ళిళ్ళంటే ఇండియాలోనే కాదు అమెరికాలో కూడా పెద్ద ఖర్చే అని తెలుసుకున్న అన్నపూర్ణ ఉద్యోగం మానేద్దామనే ఆలోచన విరమించుకుంది! శేఖర్, అన్నపూర్ణలు కూడా అందరి తల్లితండ్రుల్లాగే పిల్లలకు కావల్సినట్లే చదువులు చెప్పించి, వాళ్ళు ఎన్నుకున్నవారితోటే పెళ్ళిళ్ళు చేసి వాళ్ళ బాధ్యత నెరవేర్చుకున్నారు. పిల్లలు ముగ్గురు తలా ఒక మూలకు వెళ్ళిపోయారు.

శేఖర్ ఒకకరోజు అన్నపూర్ణతో

"ఇంక చాలు కష్టపడినన్నాళ్ళు కష్టపడ్డాం. ముఖ్యంగా నువ్వు నాకంటే ఎక్కువగా విశ్రాంతి అనేది లేకుండా శ్రమ పడుతూనే వున్నావు. యు డిజర్వ్ ఎ బ్రేక్. ఇద్దరం రిటైరు అవుదాం" అన్నాడు.

"ఇన్నాళ్ళూ బిజీగా వుండటం అలవాటు పడ్డవాళ్ళం. వున్నట్టుండి రిటైరయ్యి ఏం చేస్తాం" అంది అన్నపూర్ణ అమాయకంగ.

"ఏం చేయటమేమిటోయ్ ఇన్నాళ్ళుగా చేయలేనివన్నీ చేద్దాం." అన్నాడు శేఖర్ హుషారుగా!

"ఇండియా వెళ్ళి తీరుబడిగా ఎంజాయ్ చెయ్యాలన్న నీ కోరిక కోరికగానే వుండిపోయింది కదా? ముందుగా ఆ కోరిక తీరుస్తాను. ఆ తర్వాత నాకు పెద్ద ప్లాను వుంది. ఈ ప్రపంచంలో చూడాల్సినవి, చెయ్యాల్సినవి ఎన్నో వున్నాయి. ఇన్నాళ్ళూ మనకు టైములేక చెయ్యలేకపోయాం. ఆ తర్వాత నీ హాబీలు నా హాబీలు వుండనే వున్నాయి. వాలంటీర్ సర్వీస్.... ఇలా బోలెడన్ని వున్నాయి. ఇక నుంచి నాకు నువ్వు నీకు నేను అన్నట్టు బతుకుదాం. నీకు ఎక్కడకి వెళ్ళాలనిపిస్తే అక్కడకి వెళ్ళటం, ఏం చేయాలనిపిస్తే అది చేసేయడం. నీకు హనీమూన్‌వోయ్" అంటూ ఆట పట్టించడం మొదలుపెట్టాడు. శేఖర్ మాటలు వింటుంటే అన్నపూర్ణకు కూడా ఉత్సాహం వచ్చింది.

మళ్ళీ అంతలోనే "అమ్మో ఇవన్నీ చేయాలంటే ఎంత ఖర్చు అందులో ఉద్యోగాలు కూడా మానేస్తున్నాం" అంది అన్నపూర్ణ.

శేఖర్ వెంటనే "నాకు తెలుసు నువ్వు ఇలా అంటావని. ఏం ఫరవాలేదు. ఉన్నదాంట్లోనే సర్దుకుంటాం. మనమేమీ దుబారా మనుషులం కాదుకదా? ఇన్నాళ్ళూ నావాళ్ళ బాధ్యతలు నీవాళ్ళ బాధ్యతలు, తర్వాత మన సంసార బాధ్యతలు, పిల్లల చదువులు వగైరా వగైరా అంటూ చేస్తూనే వచ్చాం. ఇప్పుడు అవన్నీ అయిపోయాయి. అందరికీ వాళ్ళకు కావల్సినట్టుగా, వాళ్ళ ఇష్టం మేరకు అన్నీ చేసాం. అందరూ ఎవరికి కావల్సినట్టుగా వారు

బతుకుతున్నారు. అంతదాక ఎందుకు, మన పిల్లలే చూడు, వాళ్ళకిష్టమైన చదువులు చదువుకొని వాళ్ళకిష్టమైన వాళ్ళని చేసుకొని వాళ్ళకిష్టమైన చోటికి వెళ్ళారు కదా? అలాంటప్పుడు మనం కూడా మనకిష్టమైన రీతిలో మన జీవితం గడపటానికి ఎందుకు సంకోచించాలి? ఇక డబ్బు అంటావా, ఇన్నాళ్ళు మనకు ఖర్చులున్నమాట నిజమే. మనకొచ్చే పెన్షన్ డబ్బులు, మన సేవింగ్సులతో వుయ్ కెన్ మ్యానేజ్. అంతగా అవసరమయితే ఐ కెన్ ఆల్వేస్ గెట్ ఎ జాబ్" అన్నాడు.

శేఖర్ ఇలా నచ్చచెప్పడంతో అన్న పూర్ణకూడా ఆలోచించసాగింది. శేఖర్ అన్నట్టు ఈ దేశం వచ్చింది మొదలు బాధ్యత-బాధ్యత అంటూ బరువు మోయటం తోటే సరిపోయింది. శేఖర్ అమెరికా వెళ్తున్నాడని తెలియగానే తల్లి "కానీ కట్నం లేకుండా నీకిష్టమైన పిల్లను చేసుకొని దేశం వదలి వెళ్ళిపోతున్నావు... మరి నీవెనక వున్న చెల్లెళ్ళు, తమ్ముళ్ళ మాటేమిటీ?" అని సూటిగా అడిగింది. శేఖర్ తల్లికిచ్చిన మాట ప్రకారం ఆడపిల్లలకు మంచి సంబంధాలు చేశాడు. తమ్ముళ్ళిద్దరికీ మంచి చదువులు చెప్పించాడు. తల్లిని ఇక్కడకి తీసుకొచ్చి తమతో వుండటానికి అన్ని ఏర్పాట్లు చేశాడు. 'నన్ను అమెరికా ఎప్పుడు తీసుకెళ్తావు?' అంటూ అడిగిన తల్లి, తీరా ఇక్కడికి వచ్చాక "నేను ఇక్కడ వుండలేను. మీదంతా వురుకులు పరుగుల వ్యవహారం. నాకంటూ ఒక ఇల్లు ఏర్పాటు చేయి, కృష్ణారామా అనుకుంటూ అక్కడే వుంటాను" అంటూ సౌకర్యమైన మంచి ఇల్లు కొనిపించుకొంది శేఖర్ చేత.

ఎంత చెట్టుకు అంత గాలి అని అమెరికా వచ్చినందుకు ఒకరకంగా సుఖపడినా ఇక్కడుండే బాధలు, చిక్కులు, సమస్యలు ఇక్కడ వున్నాయి. అవి ఎవరికి వారు అనుభవించాలేగాని ఒకరికి చెప్పేందుకు, ఇంకొకరు తీర్చేందుకు వుండవు. "ఇన్నాళ్ళూ ఇంకొకరికోసం అన్నట్టు కష్టపడ్డాం. ఇప్పుడైనా మనకోసం అన్నట్టు బతుకుదాం" అన్న శేఖర్ మాటల్లో ఎంతో నిజం వుందనిపించింది అన్నపూర్ణకు. భర్త పైకి చెప్పటం లేదుగాని అతనికీ ఒంట్లో వెనకటి శక్తి, ఓపిక తగ్గుతున్నాయని గ్రహించింది అన్నపూర్ణ.

భార్య ఎక్కడ మనసు మార్చుకుంటుందో అని అన్నపూర్ణ సరేననడం తరువాయి అనుకున్న ప్లాను అమలులో పెట్టసాగాడు శేఖర్. ఇద్దరు వారం రోజుల తేడాలో ముందు అన్నపూర్ణ తరువాత శేఖర్ రిటైరు అవడానికి అన్ని ఏర్పాట్లు జరిగిపోయాయి. శేఖర్ ఊహించినట్లే ముందు ఇండియా వెళ్ళి అందర్నీ చూసి వద్దాం అంది అన్నపూర్ణ. ఇండియా నుంచి తిరిగి వచ్చాక స్థిమితంగా ఆలోచించుకొని అవసరమైన మార్పులు చేసుకోవడానికి నిశ్చయించుకున్నారు.

అన్నపూర్ణ ఉత్సాహంగా ఇండియా ప్రయాణానికి సిద్ధం అవసాగింది. "ఎప్పుడొచ్చినా ఇలా మొహం చూపించి అలా వెళ్ళిపోతావు" అంటూ నిష్టూరాలాడే అక్కయ్యలను పిలిచి 'ఇదిగో వచ్చేస్తున్నా' అంటూ బెదిరించి ఫోనులో వేళాకోళాలాడింది! ఇకనుంచి 'టైము లేదు' అన్న సమస్య లేకుండా పరుగులు పెట్టాల్సిన పని లేకుండా, శేఖర్‌తో కలిసి జీవితాన్ని నింపాదిగా, హాయిగా అనుభవించవచ్చు అన్న ఆలోచన అన్నపూర్ణకు ఎంతో తియ్యగా అనిపించింది!

ఒక రోజు శేఖర్ "మన టిక్కెట్లు వచ్చేసాయట, వెళ్ళి పట్టుకొచ్చేస్తాను. నేను రాగానే మనం బయటకు వెళ్ళి డిన్నరు చేద్దాం, నువ్వు వంట అదీ పెట్టుకోకు" అంటూ మరీ చెప్పి వెళ్ళాడు. టిక్కెట్లు తీసుకొని తిరిగి వస్తున్న శేఖర్‌కు మధ్యదోవలో గుండెలో నెప్పి రావడం, ఆంబులెన్స్‌లో హాస్పిటల్‌కు వెళ్ళటం, అక్కడినుంచే అటే శాశ్వతంగా టిక్కెట్టు తీసుకొని శేఖర్ ప్రయాణం కట్టేయడం అంతా ఒక కలలాగా అయిపోయింది. అందరూ రావడం, జరగాల్సినవి జరగడం ఎక్కడివాళ్ళు అక్కడ సర్దుకోడం సినిమాలో రీలులాగ జరిగిపోయింది. ఈ నెల రోజుల్లో అన్నపూర్ణ శరీరం,

మనసు అంతా ఒక చల్లని మంచు ముద్దలా అయిపోయింది. "తోడుగా-నీడగా నీ వెన్నెంటే నేను వుంటాను" అన్న భర్త తనను ఇలా వంటరిగా వదలి వెళ్ళిపోయాడంటే నమ్మశక్యం కావడంలేదు అన్నపూర్ణకు. 'నాకు నువ్వు - నీకు నేను అన్నట్టు బతుకుదాం' అన్న శేఖర్ ఇప్పుడు ఎక్కడ వున్నాడు? ఎలా వున్నాడు? ఏం చేస్తున్నాడు? అని అన్నపూర్ణ గత నెల రోజులుగా ప్రతి క్షణం ఆలోచిస్తున్నది. అన్నపూర్ణలో అణువణువు శేఖర్ కోసం పరితపిస్తోంది. నీ పక్కనే వుండి నిన్ను అనుక్షణం చూసుకుంటాను అన్న శేఖర్ దగ్గరకు వెళ్ళిపోవాలని అన్నపూర్ణ మనసు తహతహలాడుతోంది. 40 ఏళ్ళుగా శేఖర్ ప్రేమానురాగాల్లో తడిసిన అన్నపూర్ణ హృదయం నెలరోజులుగా బీటలు వారిపోయింది.

30 ఏళ్ళుగా తమ కంపెనీకి అన్నపూర్ణ సర్వీస్ అందచేసినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ, రిటైరుమెంటు కాలాన్ని ఆనందంగా గడపమంటూ అభినందనలు తెలుపుతున్న లెటరు, భర్త హఠాత్ మరణానికి విచారిస్తూ అతని లైఫ్ ఇన్స్యూరెన్స్ చెక్ జత చేసి పంపిస్తున్నామన్న లెటరు అన్నపూర్ణ ఒడిలో వున్నాయి. ఇప్పుడు ఈ టైమూ, ఈ డబ్బూ ఏం చేసుకోవాలో తెలీక అన్నపూర్ణ వాటివంకే చూడసాగింది.

అంకితం : జంటగా ఎన్నో ఏళ్ళుగా మోస్తున్న బరువు బాధ్యతల్ని అప్పుడప్పుడే దించుకుంటూ, స్వేచ్ఛావాయువుల్ని పీల్చుకుంటున్న తరుణంలో హఠాత్తుగా జీవితభాగస్వాములను కోల్పోయిన ఆత్మీయులకు.

***శ్యామలాదేవి దశిక***

1976 నుంచీ శ్రీవారు రామకృష్ణతో న్యూజెర్సీలో నివాసం. శ్యామల గారికి ప్రవాసాంధ్రుల జీవితాల్ని ప్రతిబింబించే రచనలంటే చాలా ఇష్టం. అమెరికా ఇల్లాలి ముచ్చట్లు శీర్షికతో ఆవిడ వ్రాసిన కథలు తెలుగుజ్యోతి పాఠకులకు సుపరిచితం. వాళ్ళ అమ్మాయి జ్యోతి శ్రీవారు రామకృష్ణలలోని హాస్యం ఆవిడ ఎన్నో కథలకు రా మెటీరియల్ అంటూ ఉంటారు.

---

చూచెదవేలనో ప్రణయ సుందరి, కాటుక కళ్ళలోని యా
లోచనలేమిటో హరిణ లోచన నీ చిరునవ్వులోని సం
కోచములెందుకో కుసుమ కోమలి నీ మధురాధరమ్ములో
దాచుకొనంగ నేటికి సుధామయ సూక్తి కళావిలాసినీ

**కరుణశ్రీ**

# స్వర్గారోహణమే... ప్రేమంటే!

- రాధేయ



కాలం చిటికెన వేలు పట్టుకొని
నా కవితాకన్య అడుగులు వేస్తోంది
నిద్రకూ, మెలకువకూ మధ్య
నిత్యజాగరణతో
అమలిన హృదయం కోసం
చేతులు చాస్తోంది
క్రిక్కిరిసిన ఆశలతో ఊపిరాడని
మనసుతో అన్వేషణ మొదలైంది
అడుగడుగునా నైరాశ్యవలయాలు
తెరలు తెరలుగా కన్నీళ్ళు
మసక మసకగా దృశ్యాలు
దుఃఖం తీగలై సాగి
బాష్పనైవేద్యం సమర్పిస్తోంది
అనుభవాలన్నీ గాయాలే
గాయాలన్నీ అనుభవాలే
అడుగుసాచలేని దూరంలో
గమ్యం కవ్విస్తూ వుంది!
పాతికేళ్ళ ప్రాయంలో
ఈ ప్రపంచమంతా మునగాళ్ళమీద
దోసిలిపట్టి నిలిచేది..
ఆరుపదులు దాటిన వయసులో
ఈ ప్రకృతి సమస్తం ఆకులు రాలిన రుతువై
నావైపు దీనంగా చూస్తోంది...
అచంచల ప్రేమలో ఆత్మవిశ్వాసం కొడిగట్టదు
యెడబాటు దీర్ఘమైతే ప్రేమ కుదించుకుపోదు
ప్రేమించడమంటే -
ఒక స్వర్గంలోకి ప్రయాణించడమే
స్వప్నకాసారం లోకి ప్రవహించడమే
ప్రేమకై జీవించడం, ప్రేమలో మమేకం కావడం
ఊహల దొంతర్లలో పెదవులమీద
తడిసంతకం దిద్దినట్లే!
నీకూ నాకూ మధ్య ముగింపులేని
కవితా వాక్యంలా ఈ ప్రేమ లేఖ...
రాసిన ప్రతి వాక్యం చివరా
నా సంతకమే వుండాలని తపన
ప్రేమరాహిత్యం మనసుల్ని ఎడారిచేస్తుంది
అక్షరాలమధ్య సామరస్యం కుదరకపోతే
భావం ఏకాకిగా మిగిలిపోయినట్లు
పరిహాసాలు పల్లవించే కాలంలో
దరహాసాలు పుష్పించవు
కన్రెప్పల టపటపల్లో కంజీర పల్కినట్లు
మందహాసం ఒక్కసారిగా వలసబోతుంది
మంచిగంధం ఇగిరిపోతుంది
ఆకారంలేని తియ్యటి బాధ
గుండెల్లో సలుపుతూనే వుంటుంది
భంగపడిన ప్రతిస్వప్నం నన్నువెక్కిరిస్తూ

# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039
Centrally located in New Jersey

Professional Service

Best Fares

Plan your next trip with us
Call
Shyla
Tel: (973)992-0138 (973)992-0143 Fax: (973)992-5491
Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com
Visit: www.travelomega.com
Call for emergency travel need/passport service

ESTHETIC
DENTAL CARE
COMPLETE ORAL HEALTH SOLUTIONS

*General, Cosmetic and Implant Dentistry*

**RAJEEV K. UPADYA, DMD**

***Dedicated to Preventive and Comprehensive Restorative Treatment With a Personalized Touch***


**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Featuring the Latest in Technology and Techniques***

# The Columbia Mortgage Co.

**NJ / NY Properties**

Residential and Commercial
For our Latest Rates Visit:
**www.columbiamtg.com**



**Contact: Anil Agrawal**
Most trusted name in business for 14 years!!
No Surprises at Closing. Guaranteed!!
**(609) 799-5639**
E-mail: loan@columbiamtg.com

5 Brians Way, Princeton Junction, NJ 08550

Licensed Mortgage Banker, NJ Dept. Of Banking & Insurance. Registered Mortgage Broker, NY Dept. of Banking.



***WITH BEST COMPLIMENTS FROM***

**TRANSTECH INC.,**

30-A, RIDGEDALE AVENUE,
SUITE 202
EAST HANOVER, NJ 07936
TEL: 973-781-0390.
FAX: 973-781-1128

**LEADERS IN HIGH TECH RECYCLING**

గడప గడపనూ గాయాలతో
కడుగుతున్నట్లే వుంటుంది
సున్నితమైన వీణమెట్లపై
వెన్నెల జలపాతం గారాలు పోతోంది
అదును తర్వాత ఓ చినుకు
మట్టిని ముద్దాడబోతే
మూతిముడుచుకుంది గరికపువ్వు
ఆకాశాన్ని అవలీలగా ఈదేస్తున్న పిట్టలగుంపు
తొలిసంజె చెరుగును మునిపంటలాగుతూ
వయ్యారాలు పోతోంది
నా కవితా సృజన కోసం
ఈ ఏకాంత సాయంసంధ్యను
ఇంకాస్త పొడిగించుకొని
నావెంట నడిపించుకుపోతాను
ఓ నా ప్రాణహంసా!
రెండు పుష్కరాలుగా నిన్ను అన్వేషిస్తున్నాను
ఏ స్వర్గ ద్వారాలకు తోరణమై నిలిచావో...
ఏ గాంధర్వలోకంలో సుమధుర
సుస్వర నాదమై పలుకుతున్నావో...
నిన్ను నేను ప్రేమించకుండా ఉండలేను
ప్రేమించడమే నేరమైతే
ఈ జీవితం ఉనికే ప్రశ్నార్థం సుమా!
పడవ నడిపే సరంగు
నదిమీద అలిగి దిగివెళ్ళిపోతే
భయమెందుకు సఖీ!
మనదైన కాల్పనిక నావలో
ఊహల కెరటాలపై ప్రయాణిద్దాం
ఆవలి తీరం చేరుకుందాం!!
ప్రకృతిలో పాటై మిగిలిపోదాం
మనకంటిపాపల్లో దృశ్యమై నిలిచిపోదాం!
ప్రేమను... మన పురాతన సంస్కారంగా
ఈ ప్రపంచానికి చాటుదాం!!

---

## మరుపు-నిద్ర-మరణం...

**తరువాయి భాగం**

ఆ అర్భకుణ్ణి ఆరోజు కొట్టినందుకు ఈనాటికీ నాకు గుర్తొచ్చినప్పుడల్లా మనస్సు వికలం చెందుతూనే వుంటుంది. మరపు, నిద్ర, మరణం ఇవి మూడే భయంకరమైన దుఃఖ బాధల నుండి తాత్కాలికంగానో శాశ్వతంగానో ముక్తిని ప్రసాదిస్తాయి. నిద్ర మాత్రం ఒకకరకంగా పడుతుందిగానీ మిగిలిన రెండూ అనుభవంలోకి రాలేదు కాబట్టి నా మనోవేదన మాత్రం తరచూ కొనసాగుతూనే వుంది.

ఈ మాత్రం విజ్ఞాన సంపద ఇప్పుడు మాకుందంటే దానికంతా తమ ఆశీర్వాద హస్తంతో మాకు విద్యాభ్యాసం ఆరంభించిన "మా సాకలైవోరు(లు)".

---

***యాన్ రెడ్డి***

యాన్ రెడ్డి గారి నివాసం కడప. వ్యవసాయం చేస్తుంటారు.

# జ్ఞాపకాల పుటల్లో బుక్‌మార్క్

- కాశీనాధుని రాధ

ఇండియాలో వుండగా మొదటి ఆట సినిమాకెళ్ళొస్తే నిద్ర సరిపోక పొద్దుట అలసటగా అనిపించేది. మరి ఈ అమెరికా జీవితానికి అలవాటు పడ్డాక రాత్రి ఎంత పొద్దు పోయి పడుకున్నా తెల్లారి లేచి అతి మామూలుగా పనులు చేసుకోవడం అలవాటై పోయింది. రాత్రి పన్నెండింటికి పక్కెక్కిన నాకు తెల్లవారుజామున ఫోన్ మోతకి తెలివి వచ్చింది. కాస్త ఫోను అందుకుంటారా అన్నా మా వారిని కుదుపుతూ... ఈయన లేచి అందుకునేటప్పటికి అవతలి వాళ్ళు హాంగ్ అప్ చేస్తారేమో నని నేనే అందుకున్నా. అవతలి వైపు నుంచి మా అక్కయ్య హల్లో... హల్లో... అంటోంది కాస్త కంగారుగా. "పెదమావయ్య పోయారే... అమ్మలూ!..." నేను మాత్రం ఎందుకో ఇదంతా నిజం కాదని, ఆ విషయం కొంతసేపటికి నాకే తెలిసొస్తుందన్నట్టు ఏం అనకుండా ఫోన్ పట్టుకుని ఉండిపోయాను." ఏవే అమ్మలూ! వినబడుతోందా? ఇంకా ఫోన్ మీదే వున్నావా?" అంటూ కంగారు పడుతోంది మా అక్కయ్య. ...

"ఆ... వినబడుతోంది." అన్నాను వినీవినబడకుండా.

"నిన్నరాత్రి హార్ట్ అటాక్ వచ్చి కాకినాడ హాస్పిటల్లో పోయారని విశాల ఫోన్ చేసి చెప్పింది. నీకు తెలీదేమోనని చెబుతున్నా, ఇంక ఎవరినీ ముట్టుకోకుండా తలమించి స్నానంచేసి కట్టుకున్న బట్టలు తడిపి ఆరేసుకో" అంది.

కొద్ది క్షణాల ఆగి నానుంచి ఏ రెస్పాన్స్ రాకపోవడంతో "జాగ్రత్త మళ్ళీ ఫోన్ చేస్తా మరి" అంటూ ఫోన్ పెట్టేసింది మా అక్కయ్య. తను చెప్పినట్టుగానే స్నానం చేసి తడిబట్టలు డ్రైయర్‌లో పడెయ్యడానికి కిందకి వెళ్ళేను. మనసంతా స్తబ్ధుగా వుంది. కళ్ళమ్మట కొంచం నీళ్ళు వస్తున్నాయి గాని. పెద్దగా ఏడుపు రావడం లేదు. నన్ను చూసి నాకే వింతగా తోచింది. పెద మావయ్య ఈ లోకం వదలి వెళ్ళిపోయారు. ఇంక ఎప్పుడు మావయ్యని చూడడం అనేది జరగదు అన్న నిజం లోలోపల నాకు నచ్చని విషయం కావడం వల్ల దాన్ని గురించి ఆలోచించడమే నామనసుకి యిష్టంలేకో, లేకపోతే ఆలోచించకపోవడంలోనే ఉపశమనం ఉందనుకుంటోందో నాకేమీ అంతుపట్టటంలేదు.

ఈ లోపున ఈయన లేచి వర్క్‌కి వెళ్ళడానికి సిద్ధం అయి కిందకి వచ్చారు. ఎవరు ఫోన్ చేసారు అంటూ... మా పెదమావయ్య పోయారట మా అక్కయ్య ఫోన్ చేసింది. "అయ్యో!... ఆర్ యు ఒకె" అన్నారు. "దట్స్ వాట్ ఈజ్ పజ్‌లింగ్ మీ" చిన్నప్పుడు నేనే వాళ్ళ లోకం అన్నట్లు వుండేవారు మావయ్య, పిన్ని. అలాంటి మావయ్య పోయారంటే నాకు రావలసినంత పెద్దగా దుఖం రావటంలేదే... నేను ఇంత కఠినమైన మనిషిని అనే విషయాన్ని ఒప్పుకోవడం కష్టంగా వుంది.

"మీకేవనిపిస్తుంది నన్ను చూస్తే? నా జీవితం, నా ఇల్లూ, నా పిల్లలు, భర్త అంటూ నా గొడవల్లో నేనుండి... నన్ను ఎంతో ప్రేమగా పెంచిన వాళ్ళందరిని మర్చిపోయానా?" అన్నా.

"నేనేం పెద్ద వేదాంతిని కాను. కాని, జీవితం అంటే అంతే మరి. రోజూ కొత్త పరిచయాలు, కొత్త బంధువులు, పరిస్థితులు, తటస్థ పడుతూనే వుంటాయి. జీవితం చైతన్య స్రవంతి. నిత్యం మారటమే దాని ధర్మం. కొత్త వచ్చిందని పాతని పూర్తిగా వదిలెయ్యం గాని. వర్తమానంలో వున్న వాటికి ఇమ్మీడియెట్

అటెన్షన్ ఇస్తాము. ఇదేం చెడ్డతనం కాదు. పిచ్చిపిచ్చి ఆలోచనలు మానేసి ఇవాల్టికి వర్క్ మానేసి టేక్ ఇట్ ఈజీ. రాత్రికి మాటాడుకుందాం'' అంటూ బయల్దేరారు. తను వెళ్ళాక ఒక కప్పు టీ చేసుకుని పాత ఫోటో ఆల్బం ఒకటి పుచ్చుకుని పేజీలు తిరగేస్తూ సోఫాలో కూర్చున్నా. పెదమావయ్య అంటే నిజానికి మా మావయ్య కాదు. మా అమ్మకి మేనమామ. మా పిన్నిని మావయ్యకిచ్చారు. కానీ పిల్లలందరం ఆయన్ని పెద్దమావయ్య అనటం అలవాటు. వరసగా పుట్టిన పిల్లలెవరూ దక్కని మా పిన్ని దగ్గర, తన పిల్లలని వదిలేస్తూవుండేది మా అమ్మ. ఆ రోజుల్లో టర్న్ నాది మా తమ్ముడిది. అంతకు ముందు పెద మావయ్య దగ్గర మా అక్కయ్య, అన్నయ్య ఉండేవారు. గోదావరి జిల్లాలో చిన్నపల్లెటూళ్ళో మా మావయ్య బాగా పొలం పుట్రా, ఇళ్ళూ వాకిళ్ళూ వున్నవాడు. అంచేత వూరంతా మనదే అన్నట్టు తిరగడం నాకు బాగా వంటబట్టింది. ఆల్బంలో ఉన్న ఫోటోలని చూస్తుండగా మనసు గతంలోకి పరుగెత్తింది.

తొందరగా కానీ పిన్నీ! ఎంతసేపు వేస్తావు జడ. నువ్విలా ఆలస్యం చేస్తే తమ్ముడు ముందెళ్ళి బాదం కాయలన్నీ ఏరేసుకుంటాడు తెలుసా.

ఉండవే పిల్లా! కాస్త కూస్త జుట్టా ఏవైనానా. పూర్తిగా అల్లనీ, లేకపోతే చిక్కు బాగా పడి రేపు జడవేసేటప్పుడు రాగాలు తీస్తావు. - ఇది ఆదివారం పొద్దుటి కార్యక్రమం. పొద్దుటే లేచి పొలంగట్టుకి పరుగెట్టి, తమ్ముడూ నేనూ పోటీలు పడి బాదంకాయలు ఏరి వాటిని రాయితో కొట్టి పప్పు తినటం.

ఇంటికొచ్చి మావయ్య ఒళ్ళో కూర్చుని తమ్ముడి మీద పితూరిలు చెప్పడం. అది విన్నాక పెదమావయ్య ఒరే గుండూ! అక్క మాట వినాలి అంటూ వాడికి న్యాయం చెప్పడం మామూలు.

అమ్మలూ! పెరట్లో కావన్న ఏం చేస్తోందా తెలుసా...

అంటున్న మావయ్య మాట ముగియకుండానే ఒక్క పరుగు తీయడమే. పాలేరు భార్య కావమ్మ మజ్జిగ చిలికి వెన్నముద్ద తీస్తుంది. ఎవరూ చూడకుండా నాకొక గచ్చకాయంత వెన్న చేతిలో పెట్టి, అన్నానికి ముందు ఇలా తింటే అమ్మమ్మగారు కోప్పడతారు. వెన్న పెడితేగాని మీరూరుకోరు. తొందరగా తినెయ్యండమ్మా... అనేది కావన్న.

శనివారం వస్తే చాలు పిన్ని చేసే పూజ ఎందుకో ఏవిటో అర్థం కాక పోయినా రామపరివారం పోటో ముందు దణ్ణం పెట్టుకుని శ్రద్ధగా కూర్చునేదాన్ని. పిన్ని గోధుమపిండి పంచదార, నెయ్యి కలిపి ముద్దగా చేసిన ప్రసాదం కోసం. ఈరోజుకి కూడా నేనెప్పుడూ అంతటి కమ్మని వస్తువు తినలేదనిపిస్తుంది.

ఎండాకాలం వస్తే మహా సరదాగా వుండేది. ముందు మామిడికాయలు కొనడం, అందరం కూర్చుని ఆల్చిప్పలతో చెక్కుతీయడం. పాలేళ్ళు కాయల్ని కత్తితో ముక్కలు చెయ్యడం అమ్మమ్మ, పిన్ని ఆవకాయలు, పచ్చళ్ళు పెట్టటం. ఈ హడావుడి మణిగేలోపునే పళ్ళవాళ్ళు కావిళ్ళతో మామిడి పండ్లు అమ్మటం. ఎప్పుడు కొన్నా బుట్టలు బేరంఆడి కొనడమే. భోజనం చేసేటప్పుడు ఆవకాయ అన్నం ఒక ముద్ద తింటేనే మామిడిపండు అని పెదమావయ్య కండిషన్ పెట్టేవారు. కళ్ళూ ముక్కూ ఏకం అవుతుండగా ఒక ముద్ద ఆవకాయన్నం తినే వాళ్ళం నేనూ, తమ్ముడు.

మంచినీళ్ళ కరువున్న ఏడాది... బళ్ళు కట్టుకుని పక్క వూళ్ళనించి నీళ్ళు తెచ్చుకునే వాళ్ళు అందరూ. నేనూ తమ్ముడూ ఎప్పుడూ సిద్ధమే ఇలాంటి పనులకి. అమ్మమ్మ, పిన్ని నేమో చిన్నపిల్లలు వాళ్ళెందుకు కాళ్ళల్లో పడుతూ అనేవారు. పెద మావయ్యేమో మరేం ఫరవాలేదు మీకు అన్నిటికీ కంగారే. ఒరే వెంకడిని కూడా తీసుకెళ్ళండిరా పిల్లలమీద కన్నేసి వుంచడానికి

అనేవారు. బండి మీద తొణికి పోతున్న నీళ్ళ బిందెలని కావలించుకుని పట్టుకోవటంలో వున్న సరదా వర్ణించ తరంగాదు. గట్లవెంబడి పుట్లవెంబడి చెప్పులైనా లేకుండా తిరిగొచ్చిన నాకూ తమ్ముడికి జిల్లేడుపాలు పోసి కాళ్ళలోని ముళ్ళు తీసేవారు మావయ్య.

నాకు ఇంకా బాగా జ్ఞాపకం. నాకోసారి టైఫాయిడ్ జ్వరం వచ్చింది. బార్లీ గంజి తాగను డోకొస్తుంది అని గొడవ పెడుతున్న నన్ను నీకేం తినాలనుందో చెప్పు అంటే ద్రాక్ష పళ్ళు కావాలని అడిగాను. ఆవూళ్ళో ఎక్కడ దొరుకుతాయి, మర్నాడు పొద్దున్న బస్సుతీసుకుని ఎవరైనా తునో, కాకినాడో వెళ్ళాల్సిందే. పొద్దుట పంపిన మనిషి సాయంత్రం పొద్దుగూకే వేళకి ద్రాక్ష పళ్ళు తెచ్చేదాకా కాలుగాలిన పిల్లిలాగా తిరిగేరు మామావయ్య. ఆ తరవాత ఎన్నేళ్లైనా, ఎప్పుడుకలిసినా ద్రాక్ష పళ్ళు చేతిలో లేకుండా మాత్రం కనబడేవారు కాదు.

తమ్ముడికొకసారి తేలుకుట్టి ఒంటిమీద తెలివిలేకుండా పడిపోయాడు రాత్రంతా. పిన్ని, మావయ్య, అమ్మమ్మ అందరూ తెల్లవార్లు జాగరణే. మర్నాడు వాడికి తెలివి రాగానే గుళ్ళో బోలెడన్ని పూజలు చేయించారు. పిన్ని, మావయ్య చూపించిన ప్రేమాభిమానాలు, జీవితంలో మరుపురాని జ్ఞాపకాలుగా మదిలో ముద్ర వేసుకున్నయి.

తాటాకు మంటలో కాల్చిన జీడి పప్పు, కమ్మటి తేగలు, తాటిముంజలు, కొబ్బరి బోండాలు, తిరణాలలో కొనుక్కుని తిన్న మిఠాయిలు, కరకజ్జాలు, కొత్త ఆవుదూడలు, జున్నుపాలు, దీపావళికి కాల్చుకున్న చిచ్చుబుడ్లు, మతాబులు, సంక్రాంతికి వేసుకున్న చలిమంటలు, అట్లతద్దినాటి ఉయ్యాల ఊపులు, దేవుడి కళ్యాణాలు, గంగానమ్మ జాతర్లు, సముద్రస్నానాలు, అన్నవరం ప్రయాణాలు తలుచుకుంటే... నా బాల్యవైభోగం ముందు కృష్ణదేవరాయల స్వర్ణయుగం కూడా దిగదుడుపే అనిపించింది.

నాకు రావాల్సినంత దుఃఖం ఎందుకు రావటం లేదు? నామనసులో అర్థం కాని ఈ ఆందోళన, చికాకు ఏమిటి? నేను కాలక్రమేణ పెద్దమావయ్యని అంతలా మర్చిపోయానా "వాట్స్ రాంగ్ విత్ మీ" అంటూ వాపోడంకంటే... మావయ్య నేర్పిన అనురాగం, ఆప్యాయతలతో నిండిన బ్రతుకు పాఠాలని మరికొందరితో పంచుకోవడం సబబనిపించింది. మావయ్య మమతానురాగాలను అద్దం పట్టి చూపించే నా చిన్ననాటి అనుభవాలని నా పిల్లలకి రోజూ చెప్పాలి.

మావయ్య ఎక్కడికీ వెళ్ళలేదు. నా జ్ఞాపకాల్లో మావయ్య ఎప్పుడూ చిరంజీవే... ఈ ఆలోచనతో మనసు కాస్త తేలిక పడినట్టనిపించింది. తమ్ముడికి ఫోన్ చేసి వాడికి ఈ కథలన్నీ గుర్తు చెయ్యాలి.... అనుకుంటూ ఫొటో ఆల్బం మూసాను.

**కాశీనాధుని రాధ**

నివాసం డోవర్, న్యూజెర్సీ.

వృత్తి : పూర్వం ఎప్పుడో ఇండియాలో వుండగా కాలేజీలో తెలుగు పాఠాలు చెప్పడం.

గత పదేళ్ళుగా చేస్తున్న పనులు - వాలంటీర్ చెయ్యడం, పిల్లలకి తెలుగు చెప్పడం, అప్పుడప్పుడు తెలుగు జ్యోతికి కథలు లాంటివి రాయడం.

ఫిలాసఫీ - నవ్విపోదురుగాని నాకేటి సిగ్గు, నా ఇచ్చయే గాక నాకేటి వెరపు.

# తెలుగులో ప్రేమ కవిత్వం - భిన్న పార్శ్వాలు

- పెన్నా శివరామకృష్ణ

"My precious caress is more savoury than honey
in the bed chamber, honey filled,
let us enjoy your goodly beauty,
Lion, let me caress you"

క్రీ.పూ.2200 ప్రాంతంలో మెసపొటేమిమాలో షు-సిన్ (ఐనీతి-రీరిదీ) అనే రాజును ఇద్దరు యువతులు పెళ్ళాడాలనుకున్నారట. వారిలో ఒక యువతి సుమేరియన్ భాష లో 29 పాదాలలో చెప్పిన కవితలోని తొలి నాలుగు పాదాలకు ఆంగ్లానువాదమే పై వాక్యాలు. ప్రపంచంలోనే ఇది తొలి ప్రేమ కవిత అంటారు.

దేశభక్తి, ప్రకృతి ప్రీతి, దైవభక్తి లాంటి వస్తువుల మీద వచ్చిన కవిత్వంతో ప్రేమ కవిత్వాన్ని పోల్చి చూడండి. పరిమాణంలో ప్రేమ కవిత్వం పర్వతంలా కనిపిస్తే, మిగిలినవన్నీ చిన్న చిన్న గుట్టల్లా ఉంటాయి అంటాడు Jon Stallworthy. ఇది అన్ని భాషలకూ వర్తిస్తుంది. రామాయణ. మహాభారతాదులు, గాథా సప్తశతి, మేఘసందేశం, గీతగోవిందం మొదలైనవి, తెలుగు కావ్య ప్రబంధాలు, అన్నమాచార్య కీర్తనలు, క్షేత్రయ్య పదాలు - అన్నింటికి మూలం ప్రేమే. మధురభక్తి కవిత్వ మంతా ప్రచ్ఛన్న ప్రేమ కవిత్వమే. మధురభక్తి కవిత్వం లోని అన్ని రకాల ఉద్వేగాలు భగవత్పరమైనవి. కనుక కవులు స్వానుభూతులను కూడ స్వేచ్ఛగా (భగవత్పరంగానే) వ్యక్తీకరించగలిగారు. ఉర్దూ కవిత్వంలో ఎన్నో ప్రక్రియలున్నా గజల్ దే మొదటి స్థానం. గజల్ అంటే 'ప్రియురాలితో సల్లాపం' అని అర్థం. సుమారు నాలుగు దశాబ్దాల నుండి పాఠకులను, శ్రోతలను



అలరిస్తూ, నిత్యనూతనంగా విలసిల్లుతున్నది గజల్. ఎన్నెన్నో ప్రేమగాథలను అద్భుతనాటకాలుగా మలచిన షేక్స్పియర్ కూడ చివరకు ప్రేమ ఇతివృత్తంగా సానెట్స్ రాశాడు.

మన ప్రబంధాలు, 'సాంత్వన', 'విలాస' కావ్యాలు ప్రేమమూలకాలే. పూర్వకావ్యాలలో వలపు,

మోహంలాంటి పదాలే ఎక్కువగా కనిపిస్తాయి. Romantic Love అనే అర్థంలో పింగళి సూరన 'ప్రేమ' అనే పదాన్ని పలుమార్లు ఉపయోగించాడు. "మరులు ప్రేమని మది దలంచకు" అంటూ గురజాడ 'మోహాన్ని', 'ప్రేమ'ను వేరుచేసి చూపారు. భావకవిత్వంతో 'ప్రణయం'తోపాటు 'ప్రేమ' బాగా వ్యాప్తిలో కొచ్చింది. ఎన్నో శాఖలతో విస్తరించిన భావకవిత్వమనగానే గుర్తుకొచ్చేది ప్రణయమే.

చెట్టు మొగ్గదొడిగేది, వికసించేది, వలపులను వెదజల్లేది ప్రేమ కొరకేనంటారు వేంకటపార్వతీశ్వర కవులు.

"సౌరభములేల చిమ్ముఁ బుష్ప వ్రజంబు?
చంద్రికలనేల వెదజల్లుఁజందమాను?
ఏలసలిలంబు పాఱు? గాడ్పేల విసరు?
ఏల నా హృదయంబు ప్రేమించునిన్ను?"

పూలు పరిమళాలను వెదజల్లడం, చంద్రుడు చంద్రికను ప్రసాదించడం, నీరు ప్రవహించడం, గాలి వీచడం ఎంత సహజమో, ప్రేమించడం కూడ అంతటి సహజ హృదయ ధర్మమంటారు కృష్ణ శాస్త్రిగారు. "వలపెరుంగక బ్రతికి, కులికి మురిసేకంటె, వలచి విఫలమ్మొంది, విలపింపమేలురా![5] అనేది భావకవుల తాత్పర్యం.

భావకవిత్వంలో అసలు వస్తువుకంటే కవి అనుభూతికే ప్రాధాన్యం. అసలు వస్తువును పక్కనపెట్టి దాని వల్ల కలిగిన ఉద్వేగాలనే ప్రముఖంగా వర్ణించారు. భావ కవిత్వంలో ప్రేమికుడు భక్తుడిలా కనిపిస్తాడు. వియోగమే తప్ప సంయోగముండదు. "మాయమర్మము లేని నేస్తము మగువలకు మగవారికొక్కటె" అనే భావం భావకవిత్వ యుగంలోనే కొంతవరకు వాస్తవ రూపందాల్చింది. నాటి ప్రణయ కవిత్వంలో 'చుంబనానధి'గా సంయోగ శృంగారమూ వర్ణింపబడినా, ప్రేమ 'అశరీర' స్థాయి లోనే ఆగిపోయింది. 'సరస సాంగత్య సుఖవికాసములకన్న, దుస్సహవియోగభారమే మధురము, వియోగ విషాదాలలోనే మాధుర్యాన్ని వెతుక్కున్నారు. 'ప్రేమ నీ తోడ నైక్యంబు నొందుకంటె నధిక మధురిమ గల దెడబాటు నంద 'అంటూ, ఎడబాటునే ప్రేమించడం భావకవుల స్వభావం. ఇది భావకవిత్వంలోని బలమూ, బలహీనతా.

ఫ్యాషన్‌గా మారిన వియోగవేదన, పడికట్టువర్ణనలు, రూపుకట్టని ఊహాసుందరుల సౌందర్యమూ - మొదలైన కారణాలవల్ల భావకవిత్వం ప్రాభవం కోల్పోవడమూ, సామాజిక, రాజకీయ పరిణామాలకనుగుణంగా "ఔర్ భీ గమ్ హై జమానే మే మొహబ్బత్‌కే సివా" (ఫైజ్ అహమ్మద్ ఫైజ్) అనే భావం వ్యాపించడంతో అభ్యుదయ కవిత్వం ఆరంభమైంది. దీనితో ప్రధాన సాహిత్య స్రవంతిలో కవితా వస్తువుగా ప్రేమ అప్రకటిత నిషేధానికి గురైంది.

సుదీర్ఘ విరామం తర్వాత బైరాగి, తిలక్‌లతో వచన కవితా ప్రక్రియలో ప్రేమ కవిత్వం ఆరంభమైందని చెప్పవచ్చు. "ఎందుకు బాసిపోతుందో ప్రేమ? ఎందుకు మాసిపోతుందో అందం? కన్నీరై కురిసిన ఆనందంలా చిలికిన గంధంలా కొడిగట్టిన కడవెన్నెలనవ్వులా" అంటారు బైరాగి. '.నువ్వు లేవు నీ పాటఉంది" మొదలైన తిలక్ కవితలు ప్రసిద్ధమైనవే. భావాలకు తగిన మృదువైన భాష, అందమైన సారూప్య వైరూప్య భావ చిత్రాల సమ్మేళనమూ, పరిణతమైన అభివ్యక్తీ బైరాగి, తిలక్ ప్రేమకవితల లోని ప్రత్యేకతలు. తెలుగు సాహిత్యంలో స్తబ్ధత ఏర్పడిన దశలోను. దిగంబర విప్లవకవిత్వోద్యమాల కాలంలోను అడపాదడపా ప్రేమ కవిత్వం వచ్చినా ఆ ఉద్యమాల ఉధృతిలో మరుగున పడిపోయింది. ఈ సందర్భంలో శశాంక, అరిపిరాలవిశ్వంలాంటి వారి రచనలను గుర్తుచేసుకోవాలి. ఆ రోజుల్లో దాశరథి 'గాలిబ్ గీతాలు', హిందీ, తెలుగు సినీ ప్రేమ, విరహ గీతాలు ప్రేమ కవిత్వాభిమానుల దాహంతీర్చాయి. ఇస్మాయిల్

గారి 'ప్రేమ ఏడురకాలు', 'ప్రేమలోంచిపడ్డం', 'తలుపు' మొదలైన కవితలు తాత్త్వికమైనవి, మనస్తత్వ శాస్త్రీయాంశాలతో సమన్వయించేవి.

ప్రేమకవిత్వంలో ప్రథమ పురుష ఏకవచనాన్ని కవికి సర్వనామంగానే అర్థం చేసుకోనవసరం లేదు. ఇతర కవిత్వంలో లాగానే ప్రేమ కవిత్వంలోను సహానుభూతులు ఉండే అవకాశముంది. అందువల్ల ప్రేమ కవిత్వంలో 'నేను' కవికీ వర్తించవచ్చు; ఒక 'పాత్ర' గానూ, భావజాలానికి సంబంధించి ఒకకోణానికి (aspect) సంకేతంగానూ భావించవచ్చు.

"ఆకాశంలో సగం నీవు అనంతకోటి నక్షత్రాల్లో సగం నీవు సగం నేను తూర్పుపవన సంగీతంలో రాగం నీవు తానం నేను"[6] అంటూ ఆరంభమయ్యే శివసాగర్ కవితతో విప్లవకవిత్వంలో ప్రేయసిగా (లేదా భార్యగా) స్త్రీల ప్రస్తావనలు ఆరంభమైనాయని చెప్పవచ్చు. విప్లవ ప్రేమకవితలలో గుర్తు చేసుకోవాల్సింది మహెజబీన్ 'జ్ఞాపకం' (రచనా కాలం : 15-11-1991). ఈ కవితలోని 'ఉద్యమానికి పట్టిన చెమటను చీరకొంగుతో అద్దటం...' లాంటివాక్యాలు, 'తొలి సంధ్యాకాంతిలో నీవర్తమానాన్ని మోస్తూ నేను గడపదాటిన జ్ఞాపకం' అనే ముగింపు ఉద్యమాభిమానాన్నే ప్రధానంగా సూచిస్తాయి.

"వసంతాలనీ, వయ్యారాలనీ వెదుకుతూ తిరిగే నా మనసులోకి నువ్వెప్పుడు దారి చేసుకున్నావో కాని పూర్తిగా ఆక్రమించి ఆకర్షించావు నేను నా ప్రపంచాన్ని వెంట తీసుకునే నిన్ను అనుసరించాను... ఇప్పుడు నువ్వూ నేనూ స్వార్థం ఎరుగని సాయుధ విప్లవ సైనికులం" (పు.32)

"ఆమె ఇన్నాళ్ళుగా అతనినే నమ్మింది" ఇప్పుడు అతనితో కలిసి విముక్తిని నమ్మింది". (పుట 28)

పై వాక్యాలు 'మంజీర మూడ్స్' (2006) అనే సలంపుటిలోనివి. ఒక ఎన్‌కౌంటర్‌లో అమరుడైన సాయుధ విప్లవ కార్యకర్త, కవి మఠం రవికుమార్. ఈయన 'మంజీర్' అనే కలం పేరుతో రాసిన కవితలను 'మంజీర మూడ్స్' పేరుతో వి.ర.సం. అచ్చేసింది. 'మంజీర' లాంటి మరికొందరు కూడ విప్లవవాద నేపథ్యంలో ప్రేమ కవిత్వం రాశారు. కాని వాటిలో ప్రియురాలి పట్ల ప్రేమ కంటె సిద్ధాంత నిబద్ధత, ఉద్యమో న్ముఖతలే ఎక్కువగా వ్యక్తమయినాయి.

దళిత వాద నేపథ్యంలో దళిత బహుజన మైనారిటీ కవులు ప్రేమ కవిత్వం రాశారు. మద్దూరి నగేష్ బాబు ప్రధాన సంపాదకత్వంలో "విడి ఆకాశం" (1999) పేరుతో 'అంబేద్కరిస్టు ప్రేమ కవిత' సంకలనం కూడ అచ్చేశారు. ప్రేమకు, పెళ్ళికి కులమతాలు అడ్డుగా నిలవడం కొత్తేమీకాదు. అభ్యుదయ భావాలు, కులమతాతీత దృష్టి కలిగిన వారు కూడ తమ కులమతాలకు భిన్నమైన భాష, ఆచార సంప్రదాయాలను నీచంగా చూడడాన్ని ఈ కవులు నిరసించారు. కంచం పొత్తుకు, ప్రేమకు సరసానికి, సంభోగానికి అభ్యంతరంకాని కులమతాలు పెళ్ళికి ఆటంకంగా పరిణమించడంలోని లోగుట్టును విప్పిచూపారు. దళిత యువకుడని పెళ్ళాడిన బ్రాహ్మణయువతి అతని ఆహార విహారాదులకు అసహ్యించుకోవడం మద్దూరి 'విడి ఆకాశం' కవితా వస్తువు. ఇలాగే దళితులు - ముస్లిములు, క్రైస్తవులు - దళితులు, బహుజనులు - దళితులు, అగ్రవర్ణులు - దళితులు, హిందువులు - ముస్లిములు, బహుజనులు - ముస్లిములు మొదలైన వారి పరస్పరప్రేమకు కుల మతాలు అడ్డుపడుతున్న తీరును, కులాంతర, మతాంతర ప్రేమ వివాహాలు చేసుకున్న వారి వైవాహిక, కౌటుంబిక జీవితాల్లోని సంఘర్షణను పదునుగా కవిత్వీకరించారు.

నిచ్చెన మెట్లవ్యవస్థలో పైమెట్టు మీద ఉన్నవారిని పెళ్ళాడిన తర్వాత కింద మెట్టుకు చెందిన వారు తమ ఆత్మాభిమానాన్ని చంపుకోవలసిన పరిస్థితులను ఆవేదనతో, ఆవేశంతో వర్ణించారు. ప్రేమ

పేరుతో అగ్రకుల యువతులు, దళిత బహుజన యువకులను దగా చేసిన తీరును, దళిత బహుజన యువతులను అగ్రకుల యువకులు వంచించిన వైఖరిని సూటిగా ప్రశ్నించారు. కుల నిర్మూలనలో కులాంతర, మతాంతర వివాహాలకు కూడా పరిమితులున్నాయనేది ఈ కవితల సారాంశం. అన్ని రకాలుగా, మనుషులలో భిన్నత్వాన్ని సహించే మానసిక సంస్కారం అవసరమనేది దళిత ప్రేమ కవితల తాత్పర్యంగా భావించవచ్చు.

తమ మత సంప్రదాయాలు, మూఢాచారాలు ప్రేమికులకు కలిగిస్తున్న వేదనను ముస్లింవాదకవులు వ్యక్తం చేశారు. 'ప్రాణమున్న జీవానికి చుట్టిన నల్లకఫన్' లాంటి బురఖాను, షరియత్ కట్టుడులను, సున్తీలాంటి సంప్రదాయాలను నిరసిస్తూ స్త్రీ కంఠస్వరంతోనే స్కైబాబా రాసిన 'మొహబ్బత్ 1417 హిజ్రి' పేర్కొనదగిన కవిత. తన ప్రేయసి వదన సౌందర్యాన్ని దర్శించడానికి ఆటంకమైన బురఖాను ఎత్తిచూపుతూ గౌస్ మొహియుద్దీన్ రాసిన కవిత 'జల్వా!'.

"నాకు నీ చాంద్ సా ముఖ్డా చూడాలని ఉండదా?

కలలో కొచ్చినా చీకటినే కప్పుకు వస్తావే?"

అంటూ 'మజహబ్ గోడల్ని బద్దలు కొట్టి', 'ఆజా ఆజాద్ జహాఁ మే' అని తన ప్రేయసిని ఆహ్వానిస్తాడు. 'నువ్వెప్పుడైనా ఎదురుపడితే నేను గుర్తుపట్టగలిగేది కేవలం నీ రెండు కళ్ళను మాత్రమే' అంటూ ముగిసే 'ఆధా హై చంద్రా' మరో ఆర్ద్రకవిత. కవి ఖాజా, 'మీ పఠాన్ కత్తినీ గుండెల్లోకి దిగి, నిన్ను ఉరేసి వేలాడదీశాకే... నేనొక నడుస్తున్న షేక్ శవాన్నై...' అంటూ ఖాజీ ముస్లింములలోని శాఖా భేదాలను నిరసించాడు. 'మనసునొకసారి శరీరాన్నొకసారి సులభవాయిదాల్లో' అందించే అందుకునే ప్రేమల్లోని ఆత్మవంచనను దళిత ముస్లింవాదకవులు బహిర్గతం చేశారు. 'పెదవు విప్పనీయని పడగకింద, ఎంతకాలం శరీరాన్ని ఛిద్రం చేయడం?' అని ప్రశ్నిస్తూ 'నెలవంకల అందాల వెనుకనున్న ఆకాశమంత చీకటి'ని ఆవిష్కరించింది షాజహానా.

స్త్రీవాద చైతన్యం నిండిన కవయిత్రులు ప్రేమ, శృంగార బంధాలను విశ్లేషించారు; ప్రేమకవిత్వం రాశారు. అన్ని రకాల బిడియాలు సంకోచాలు వదిలేసి శృంగార వాంఛను, సమాగమ అనుభవాన్ని కవిత్వీకరించారు. తమ భావోద్వేగాల్ని, భాషనీ నియంత్రించడానికి తరతరాలుగా పురుషులు చేసిన అన్ని ప్రయత్నాలను ధిక్కరించారు. దళిత మైనారిటీ స్త్రీ వాదాలకు లాగానే, దళితమైనారిటీ ప్రేమ కవిత్వానికి కూడ స్త్రీ వాదమే కొంతవరకు భూమికను అమర్చింది. కవులు కూడ తమ భావోద్వేగాలను 'విశృంఖలంగా', మరింత స్వేచ్ఛగా వ్యక్తం చేయడానికి స్త్రీవాదమే ప్రేరణ నిచ్చిందని చెప్పాలి.

భర్తలు భార్యల్ని, భార్యలు భర్తల్ని ఉద్దేశించి రాసిన ప్రేమ కవితలూ ఉన్నాయి. దేవి ప్రియ, ఎస్.జయ. శిలాలోలిత, హిమజ, కొప్పరం శివజ్యోతి మొదలైనవారు ఇలాంటి కవితలు రాశారు. శివజ్యోతి 'వాసన' పరుడైన భర్తను నిష్ఠూర మాడుతూ "రాత్రనకా, పగలనకా ఇట్లా వెతుకుతూనే ఉన్నాను, ఆనవాళ్ళిచ్చే వాసనలెందుకు, నీవాసన కోసం పరితపించే నాకు" అన్నది.

దీనిలోని ప్రేమగాఢతతోపాటు, ప్రతి మానవదేహానికి తనదైన ఒకానొక గంధముంటుందని వైద్యులు చెబుతున్న విషయాన్ని గమనించాలి. శివజ్యోతి రాసిన 'జాతివైరప్రేమ' అనే మరో కవితలోని కొన్ని వాక్యాలను చూడండి.

"నీ బాహువుల మధ్య సడలిన నా బిగువులు వంపుసొంపులు నీకిచ్చి

అమ్మతనాన్ని అరువు తెచ్చుకున్నాను గర్భానికీ గర్భస్థానానికీ మధ్య

వంపులు జారిన సొగసులు ముడుతలుపడ్డ

పొత్తి కడుపు

మూడు పదులేరాకున్నా ముసలిదైన కాయం...

సూత్రాలు లేని

నీ పాలిత సూత్రాలకు కట్టుబడ్డదాన్ని ఎవరినో

కాదు

నేనొక మనసుకన్నెని రంగురంగుల సీతాకోకల

ఆరగించే నీకు

రంగులేవీ లేని నాకు మధ్య ప్రణయాలూ,

ప్రళయాలూ దాటి

ఎదురుచూస్తున్నా దేహానికవతల

ఒక్కటవడానికి"

వయసు బరువు వల్లనో, సంతాన ప్రాప్తి వల్లనో తొలినాళ్ళసొగసులు తరిగిపోయిన భార్యను నిర్లక్ష్యం చేస్తూ, కొత్త అందాలకోసం, ఆనందాల కోసం అన్వేషించే భర్తలందరికీ వర్తించే మాటలివి. దేహాని కవతలనైనా భర్తతో ఒక్కటవాలన్న ఆర్తిని గుర్తించాలి. ఘంటశాల నిర్మల 1994లోనే ఎక్స్ట్రామారిటల్ అఫైర్. అనే కవితరాసింది. ఇది అన్ని కాలాలలో, అన్ని ప్రాంతాలలో ఉన్నదే అయినా తెలుగు వచనా కవిత్వానికిది కొత్త వస్తువే.

దాదాపు ఇదే అంశం మీద శివజ్యోతి రాసిన మరోకవిత "చక్రేకాయం". "దశాబ్ద కాల శృంగారానికి మార్గం. అనుభవం ఒక ప్రేమరాహిత్యం' అంటూ స్త్రీ దేహసౌందర్యం తోనే సగటు పురుషుల ప్రేమ ముడి వడిందన్న భావాన్ని వ్యక్తం చేసింది. దంపతులైనా, ప్రేమికులైన తొలినాళ్ళ ప్రేమను చిరకాలం నిలుపుకోవడం ఒక సాధన అని ఈమె కవితలు మరో మారు గుర్తుచేస్తాయి. ఈమె కవితా సంపుటి ఏదీ అచ్చయినట్లు లేదు. నా దృష్టికి వచ్చిన కవితలు కొన్నే అయినా, అన్నింటిలోను వస్తునవ్యత, పరిణత అభివ్యక్తి సమానలక్షణాలుగా కనిపిస్తున్నాయి.

ప్రేమకవిత్వంతో పాటు అదే ఛాయలతో శృంగార కవిత్వమూ (Erotic Poetry) తెలుగులో వచ్చింది. ('క్రీడాభిరామం' లోనే పచ్చిశృంగార వర్ణనలున్నాయి) 'Erotic' అనే పదాన్ని ఎవరెన్ని రకాలుగా ఉపయోగిస్తున్నప్పటికి, 'related to love అనే అర్థమూ ఉన్నది. మనో విశ్లేషణ సిద్ధాంతాన్ననుసరించి 'అన్కాన్షియస్'. 'ఇరాటిక్' అనేవి దాదాపు పర్యాయ పదాలేనంటాడు ఆల్బర్ట్ మోర్డెల్. ప్రేమ పూర్వకమైన శృంగారవాంఛ, శృంగారానుభవం, ఆనందానుభూతి గాఢంగాను, ఉదాత్తంగాను, ఆహ్లాదకరంగాను వ్యక్తం చేసే కవిత్వాన్ని 'శృంగార కవిత్వమం'టున్నాను.

"ఈ హృదయం రసజ్వలిత దాహంతో

వెచ్చగా విచ్చుకున్న నెత్తురు పువ్వు

ఆ మమతల చెక్కిలి చేర్చనిదే ఈసెగ

చల్లారదు

ఎర్రని మధువుతో వెచ్చగా చిప్పిల్లే యీ

పెదవులతో

ఆ ఒళ్ళంతా తడవనిదే ఈసెగచల్లారదు...

వేడి నెత్తుటి తొగలైసాగిన యీ చేతుల

బిగింపులో

ఆ మెత్తని నున్నటి గట్టి శరీరం చిదకనిదే

ఈ సెగచల్లారదు"

'అనురాగ దగ్ధ సమాధి' ('శిలాలోలిత'.పు.48) అనే రేవతీ దేవి కవితలోనివి పైవాక్యాలు. సాంద్రలాలసాతప్తతను, కాంక్షా సౌందర్య తాండవకలల్లో దగ్ధం కావాలన్న కోరికను బలంగా చెప్పింది. (30-8-1987) నాటి 'చేరాతల'లో 'శిలాలోలిత' కవితా సంకలనాన్ని పరామర్శించిన చేరాగారు ఎందుకో గాని ఇలాంటి కవితల జోలికి వెళ్ళలేదు). కవయిత్రులు హృదయ, దేహ దాహాలను. రమించాలన్న కాంక్షను నిస్సంకోచంగా, స్పష్టంగా వ్యక్తపరచడం రేవతీ దేవితోనే మొదలయిందేమో. ఘంటశాల నిర్మల కవిత 'జుగల్బంది' కవిత్వాభిమానులకు సుపరిచితమే.

"ఈ ప్రపంచంలో నా ఉనికి ఎంత సహజమో నా కోరికలూ, ఆశలూ, ఆవేశాలూ అంతే సహజం" అని ప్రకటించుకున్న జయప్రభ ఎలాంటి భావాలనైనా నిర్భయంగా వ్యక్తం చేస్తుంది. స్త్రీ జననాంగం వస్తువుగా రోసామేరియా రోఫిల్ (Rosamaria Roffiel) అనే మెక్సికన్ కవయిత్రి రాసిన ఒక కవితను ఈమె 'ఆరని పువ్వు' పేరుతో అనువదించింది. భావనలో వ్యక్తీకరణలో ఈమె స్వేచ్ఛానువర్తిని. "ఎన్నో అంతరాలున్న రెండు జీవితాలని, ఏ భేదమూ కనపడనంత గాఢంగా, పెనవేసుకుపోయేలా చేసే ఈ అనుభవం ఎంత ప్రాచీనం! అయినా అనుక్షణం అప్పుడే పుట్టినంత కొత్తదనం!" అన్నది ఒక కవితలో. 'స్వర్శానురాగాన్ని ఆలపిస్తూ' (వామనుడి మూడో పాదం. పుట.65), జలపాత స్నానం మొదలైన కవితలు బాగా పేరు పొందినవే. నిర్మలమైన, గాఢమైన ప్రేమకోసం ఆరాటం ఈమె చాలాకవితల్లో అంతర్లీనంగా ఉంటుంది.

"నా వక్షాల కొనల్లో కొడవలి అంచుల చురుకుదనాలు, తీరని నావాంఛలన్నీ జలజ కాసారాలు, శృంగారం ఒక పడగాల ద్వీపవాసమా! ఉత్తుంగ ఉద్రేకాలకి స్వర్ణాంచల ఆకాశమా... నా వయసును విడిపించాడానికి కోరికలకత్తుల వంతెన కట్టేవారెవరో నా నవ్వులు పల్లవించడానికి ఆ అసిధారా ధృతిని కౌగిట్లో అందించ గలవారెవరో ఈ రాత్రీ... ప్రతిరాత్రీ" (దిపబ్ ఆఫ్ వైజాగపట్నం. పుట.81).

అంటూ "ఈరాత్రీ... ప్రతి రాత్రి" అనే కవితలో శృంగార వాంఛోద్ధృతిని, నిస్సహాయతను తెలిపింది.

"సగంకరిగిన చంద్రుడికి చెరివైపులా వారు... కరుణతో

కరిగి సగమయ్యాక
వారిపాత్రల శీతల కాంతి ద్రవాలు తరిగాక
తెలియకనే వారు మరింత చేరువయ్యాక

ఆమె నగ్నదేహం మధ్య నీలాంబరమైన అతడు

ఆమె ఊర్పుల నీలి సెగల మధ్య రతి దగ్ధమైన అతడు

ఆమె చేతన మధ్య మరుపైన అతడు

ఆమె మనస్సరోవరం మధ్య మరాళమైన అతడు -

ఆమె రమించింది.

అంతరిక్షం విశ్రమించింది!!" (ది పబ్ ఆఫ్ వైజాగపట్నం. పు.10)

శృంగారానుభవం కలిగించే పరమానంద స్థితికి స్త్రీపరమైన వర్ణనను పై వాక్యాలలో చూడవచ్చు. జయప్రభ విడిగా రాసిన (ఆమె ఇతర కవితా సంపుటులలో అచ్చుకానివి) ప్రేమ కవితలను మాజీ ప్రధాని పి.వి.నరసింహా రావుగారు ఇంగ్లీషులోకి అనువదించారు. 'అన్‌ఫోర్‌సన్ అఫెక్షన్' పేరుతో ఇంగ్లీషు - తెలుగు ద్విభాషా సంకలనంగా 'పెంగ్విన్' సంస్థవారు ప్రచురించారు.

శృంగార సంగమంలో చేవ్రాలు శరీరమా? హృదయమా?" (చింతల నెమిలి పుట.1) అని జయప్రభ ప్రశ్నించింది. చిలిపిగానో, సరదాగానో ప్రశ్నించినట్లు అనిపిస్తుంది. ఎప్పుడు ఎవరికి ఈ సందేహం వచ్చినా దానికి Nathanid Branden చెప్పిన ఈ కింది మాటలే (బహుశా) తగిన సమాధానం.

"Sex is unique among pleasures in its integration of body and mind. It integrates perceptions, emotions, values and thought. It offers us the most intense form experience in our total beign, of experiencing our deepest and most intimate sense of self."[17]

"సరిగ్గా అప్పుడే కవిత్వీకరిస్తున్న క్షణాల్లో

అతను ముద్దుపెట్టుకుంటాడు... అతని అడుగల సవ్వడిలో ఛందస్సు వెతుక్కుంటూ నేను అలవోకగా కళ్ళుమూసుకుంటాను... ఒక అనాచ్ఛాదిత ప్రేమ నా నగ్నపాలాన్ని స్పర్శిస్తుంది ఒక స్పర్శ నా కళ్ళలో మునిగి చెక్కిలి మీద కవ్వింపుగా మెరుస్తుంది. మెడవంపులో వాలి ఒక చూపు పంచచామరమై వీస్తుంది..." ఈ వాక్యాలు 'అతని సమక్షంలో' అనే మహెజబీన్ కవితలోనివి. తొలుత 'ఛందస్సు వెతుక్కోవడానికి', 'పంచచామరమై వీచడానికి' ఉన్న సమన్వయం ఆహ్లాదకరమైనది.

'అనాచ్ఛాదితప్రేమ', 'నగ్నపాలా'ల లోని సున్నితమైన భావభిన్నత్వం గమనింపదగినది. 'స్పర్శ' అనే మరో కవితలో "ఆ చలిరాత్రి నిన్ను కప్పుకొని పడుకున్నాను, ద్రవీభవిస్తున్న యవ్వనం, పరవశ్యాన్ని కానుకిచ్చింది". అంటూ శృంగార భావన స్త్రీ శరీరంలో కలిగించే ఒకానొక పరిణామాన్ని ఎంతో గడుసుగా చెప్పింది. ఇలాంటి కొన్ని కవితలలో మహెజబీన్ ప్రేమ కవిత్వానికి శృంగార కవిత్వానికి మధ్యనున్న సున్నితమైన తెరను అంతే మృదువుగా, అప్రయత్నంగా పక్కకు జరిపింది.

ఒకరు సుఖపెట్టేవారు మరొకరు సుఖపడేవారు అనే అభిప్రాయాన్ని పూర్వపక్షం చేస్తూ శారీరక సంయోగ ఫలితాలైన ఆనందానికి, సుఖానికి, తృప్తికి స్త్రీపురుషులిరువురూ పరస్పర ఆధార ఆధేయాలనే భావాన్ని కవయిత్రుల ప్రేమ కవితలు వ్యంగ్యం చేస్తాయి.

"ఇష్టపూర్తిగా తాము చేసేపనులకు సమాజం ఆమోదం లేనప్పుడు ఒక్కొక్కసారి ధిక్కరిస్తారు... నిర్బంధం రహస్యానికి జన్మభూమి అంటుంది ఒక రచయిత్రి. మానవ సంబంధాలలో ప్రధానమైన ప్రేమలో కూడ సమాజంలోని సల్లక్షణాలూ, అవలక్షణాలూ ఉంటాయి. "విశ్రాంతి కోసమో, విభిన్నత కోసమో చాపల్యంతోనో కాదు. విరుపులేనిదే గానం లేదు కాబట్టి. గీతల మీద గెంతులేయ్యందే అటలేదు కాబట్టి. హద్దులు స్వచ్ఛందమైనవి కావు కాబట్టి. సంకెళ్ళను స్వచ్ఛందంగా కావులించుకున్నవాడు సైతం స్వేచ్ఛనే పలవరిస్తుంటాడు"[21] అన్నాడొక రచయిత. దేనిని ఉద్దేశించినప్పటికి ఈ రచయిత మాటలు వివాహవ్యవస్థకు, శృంగార సంబంధాలలోని నైతికతకూ వర్తిస్తాయి.

వివాహేతర ప్రేమలు, లైంగిక సంబంధాలు ఆది నుంచి ఉన్నవే. పురాణాలలోనూ వీటికి కొదువ లేదు. ఇలాంటి తన అనుభవాలను పసుపులేటి పూర్ణచంద్రరావు 'లెట్ మి కన్ఫెస్' 'పేరుతో కవితా సంపుటి (2002) గా అచ్చేశారు. ఈయన నాటక రచయిత, ప్రయోక్త, నాటక కళావిమర్శకుడు. "ఎక్స్ట్రా మారిటల్ రిలేషన్‌షిప్స్ స్త్రీలకైనా పురుషులకైనా ఓ సత్యం అయినప్పుడు అది మాత్రం సాహిత్య వస్తువు ఎందుకు కాకూడదు!" అనే అభిప్రాయం ఈయనది. స్త్రీ పురుష సంబంధాలలోని "కాంప్లెక్సిటీని పిసరంత తాత్వికతలతో వ్యక్తం చేయడానికి ప్రయత్నించాను... నావరకైతే నేరాసింది ఘాటైన లవ్ పోయిట్రీ అనుకుంటున్నాను. నిజానికి చాలా మేరకో నా కవితలు కథలు... పోయిటిక్ లవ్ స్టోరీస్!" అని స్వయంగా చెప్పుకున్నారు. (సెల్ఫ్ ఇంట్రో. పు.8) ఇది 'తెలుగులో మొట్టమొదటి వామాచార కవితగా కన్పిస్తూంది' అని 'మో'[22] అన్నారు. 'తాత్వికత', 'తాంత్రికత'ల ముసుగులవల్ల, అధివాస్తవిక ధోరణులవల్ల ఈ సంపుటిలోని ఏకవితా సంపూర్ణంగా 'అర్థం' కాదు.

"మాట్లాడుతూ మాట్లాడుతూనే మైకంలోకి వెళ్ళి నీ శరీర వాయిద్యంపై కమ్మటి కచేరీని కలగంటుంటాను... తప్పొప్పుల తరాజులో తూకం తేలక తలబాదుకుం టుంటాను." అంటూ అందమైన (నచ్చిన) స్త్రీని చూసినప్పుడు అనుకోకుండా శృంగార కల్పనల్లో తేలిపోవడాన్ని, ఏది తప్పో, ఏది ఒప్పో

తేల్చుకోలేని నైతిక సంఘర్షణను చెప్పాడు ఖాజా. "నిత్యమృత్యువు, జాగృతమవుతున్న ఆత్మ - దాని అనుభవం, పెళ్ళైపిల్లలుండీ, ఒక కౌమార ప్రేమలాంటి తమకంలో, ఒక కౌమార స్త్రీత్వాన్ని కలగనటం" అంటూ అయిల సైదాబారి కొందరు పురుషుల స్వాప్నిక ప్రపంచంలోని విభిన్న పార్శ్వాన్ని చూపించాడు. భార్యాభర్తలు ఒక్కొక్కసారి 'ఎవరెవరి మోహాలతోనో మోహాలతోనో నలకెలపాములై నలగటాన్ని" స్త్రీవాద కవయిత్రులూ ప్రస్తావించారు.

వివాహానికి పూర్వపు ప్రేమలు, వివాహానంతరం రహస్యస్నేహాలుగానో, రహస్య ప్రేమలుగానో కొనసాగుతున్న సామాజిక, మానసిక వాస్తవస్థితిని సూచించే కవితలు 'చరిత' (ఆశారాజు) 'మాట్లాడని మాటలు' (యాకూబ్), 'మనసున ఉన్నది..' (యామినీ పాణిగ్రాహి) మొదలైనవి.

'రహస్య ప్రేమల్లోనే నిజమైన ప్రేమలు నిక్షిప్తమై ఉంటాయనేది' (యాకూబ్) మనశ్శాస్త్రపు లోతులతో, సహజమానసిక ప్రవృత్తితో సమన్వయిస్తుంది. రహస్య ప్రేమికులలో ఏ ఒక్కరి మనః ప్రవృత్తిలో కాని, జీవన వ్యాపకాలు, వృత్తులు, లక్ష్యాలలోకాని మార్పులు సంభవిస్తే వారిద్దరి మధ్య ప్రేమ రూపుమాసిపోయే అవకాశమే ఎక్కువ. "రహస్యంగా ప్రేమించాలనుకుంటాం, రహస్యమే మిగుల్తుంది" అనే మరో కవి మాటలు 'రహస్య ప్రేమ'లు కాలక్రమంలో 'రహస్య స్నేహాలు'గా మాత్రమే మిగిలిపోయే పరిస్థితిని సూచిస్తాయి.

'మాగ్జిమమ్ రిస్క్' అను "మెట్రో సెక్సువల్ కవిత్వము' పేరుతో వచ్చిన (2005) అరుణ్‌సాగర్ సంపుటిలోని చాలకవితలు తొలి జ్ఞాపకాల చుట్టూ తిరిగేవే. సౌందర్యారాధ్య, ఉద్వేగ పూరిత స్నేహం కోసం, లాలన కోసం పరితాపం ఈ కవితల్లోని ప్రధానాంశం. "నానిద్దరకొనకి నిప్పంటించిన మెరుపుకలవే పిల్లానువ్వొక కరెంటు కుంచె మంచు సరోవరంలో ముంచి తీసిన షాంపేన్ సీసా" (పుట.37) అంటూ హిందీ సినీ నటి కాజోల్‌ను కలవరించాడు. వెండితెర మీద ఆరబోయబడుతున్న హద్దుమీరిన వంపుసొంపులు పురుషులను రెచ్చగొడుతున్న (మతిభ్రమింపజేస్తున్న) తీరుకు ఈ వర్ణన ఒక సంకేతం మాత్రమే. తమ సామాజిక, ఆర్థిక, దేహసౌందర్య సౌష్ఠ్యాది కృతదృష్ట్యా ఒకానొక పురుషుడి ప్రేమను, మోహాన్ని చులకన చేసే తరుణులను ఉద్దేశించి కోపంతో, ఉక్రోషంతో "పోవే పో పవళించు అజ్ఞానాహంకారకుహరంలో... నీకు తెలుసా, నీ విలువ కేవలం ఒక్క తడిస్వప్నం" అనగలిగిన సాహసి, వాస్తవిక వాది అరుణ్ సాగర్.

"హత్తుకు ఒత్తుకుపోయిన రెండ్రెండు చనుమొనలకూ, ఒక్కొక్క హృదయానికీ, దూరం, టెన్ థౌజండ్ లైట్ ఇయర్స్" అని నిరాశ పడతాడు. ఒక పురుషుడు ఒక స్త్రీని ప్రేమిస్తే ఆ స్త్రీ ఏ ఆలోచనా లేకుండా ఆ పురుషుడిని ఇష్టపడాలని ఈయన అభిప్రాయమే మోనని పిస్తుంది. దీనిని తిరగేసి ఆలోచిస్తే తనను ఇష్టపడిన స్త్రీని, పురుషుడు అనివార్యంగా ఇష్టపడాలనడం న్యాయం కాదు కదా! (స్త్రీలో 'ప్రాక్టికల్ థింకింగ్' పెరిగి తమను గాఢంగా ప్రేమించే పురుషులను తీసిపారేసి, తమ దేహ సౌందర్యాన్నీ, సౌష్ఠవాన్నీ ప్రదర్శించడం ద్వారా తమ కెరీర్‌లో పైమెట్టుకు చేరుకోవడానికే ప్రయత్నిస్తున్నారనే అభిప్రాయాన్ని 'మేలుకొలుపు' (2003) లోనే ధ్వనించాడు. స్త్రీ పురుషుల ప్రేమ శృంగార బంధాలలో పైకి కనినిపించని వైషమ్యాలను, వైరుధ్యాలను 'మగవాడి'గా సాహసంతో తెలియ జెప్పాడు.) "నా పేస్లిప్ నీ ఆఫ్రోడిజియాక్ భావప్రాప్త నాటకంలో నీకిదే నా ఆస్కార్..." (పుట.81) అని ఎత్తిపొడిచాడు. ఈ నాటకంలో అరితేరిన వారు స్త్రీలేనా? తలపులతో పాటు తలలుపండిన పురుషులూ ఉండవచ్చు కదా!

ప్రేమ కవిత్వంలో శ్రీకాంత్ స్వరం విలక్షణమైనది. ఈయన కవిత్వమంతటా

జ్ఞాపకాలముసురు, దుఃఖపుజీర, వియోగవేదన అల్లుకపోయి ఉంటాయి. తన వేదనను చెప్పకుండా ఉండలేని స్థితి, పూర్తిగా స్పష్టంగా చెప్పడం ఇష్టం లేని సంఘర్షణా కనిపిస్తాయి. ఒకే వస్తువులో అనేక వస్తువులను సమ్మిళితం చేసే ప్రయత్నం వల్ల అసలు వస్తువేదో కనుగొనడం పాఠకునికి ఒక్కొక్కసారి కష్టమవుతుంది. వ్యక్తీకరణలో, పాదాలు పేర్చడంలో వాక్యనిర్మాణంలో 'వైచిత్రి'ని ప్రదర్శిస్తాడు. సంచలన ధోరణి కూడ దీనికి తోడయింది. యం.యస్. నాయుడు, చిత్రకొండ గంగాధర్ మొదలైనవారిలోను ఈలక్షణాలన్నీ ఉన్నాయి. శ్రీకాంత్ భాష దైహిక భాష. కాని శరీరంతో స్పష్టించే దైహిక భాష" అనేది 'మో' గారి అంచనా.

"ఆ
రోజు
సాయంత్రం..
నేనామె చేతిని పట్టుకున్నాను
ఇంతకు మునుపెన్నడూ తాకనట్టు
ఆమె చేతిని భయంతోనూ
ఆమె వెళ్ళిపోయి మిగిల్చే లేనితనపు స్పృహ ఇచ్చే తపనతోనూ
దీనంగా జాలిగా
దేహంలో ముక్కలవుతున్న నా సారాంశపు ఉనికి తోనూ
ఆమె చేతినీ, ఆపదివేళ్ళనీ, ఆమెదేహాన్నీ
మరణించే ముందు
ప్రియమైన దాన్నేదో బ్రతికి వున్న క్షణాలలోకి
యింకించుకున్నట్టు
వొదలకుండా
ఆమె దేహపు వెచ్చదన్నాల్నీ జారుతున్న
నా కళ్ళతడిలోకి అదుము కున్నాను"

ఇంకాసేపట్లో విడిపోకతప్పదని తెలిసిన సందర్భమిది

"ఆ రోజు సాయంత్రం
నా అరచేతుల మధ్య
ఆమె వొదిలివెళ్ళిన
ఆమె చేతి స్పర్శను
గట్టిగా పట్టుకుని కూర్చున్నాను"

'ఎడబాటు స్వప్నం' అనే కవితలోని చివరి వాక్యమిది. ఛిద్రమవుతున్న హృదయాన్ని 'దేహంలో ముక్కలవుతున్న సారాంశపు వునికి' అనడం, జ్ఞాపకంలో నిలుపుకోడానికి గట్టిగా చేసే ప్రయత్నాన్ని 'మరణించే ముందు ప్రియమైన దాన్నేదో బ్రతికి వున్న క్షణాలలోకి యింకించుకోవడం'గా చెప్పడంలో అనుభవగాఢత తెలుస్తూనే ఉంది. ఆమె ఎడబాటు మరణ సదృశమనీ ధ్వనించాడు. 'స్పర్శను గట్టిగా పట్టుకోవడం' ద్వారా స్మృతినైరంతర్యాన్ని వ్యంగ్యం చేస్తూ ఒక్కసారి గుండెలను కోసివేశాడు. ఇది శ్రీకాంత్ సహజశైలి. ఇతర వ్యక్తీకరణ పద్ధతులన్నీ తెచ్చిపెట్టుకున్నట్టుగా ఉంటాయి.

"ప్రేమలేని చోట దీపముండదు
దీపంలేని చోట వెలుతురుండదు
వెలుతుర్లేని చోట కరుణ వుండదు
కరుణ లేని చోట జీవితముండదు"

అన్నాడు మరో కవితలో. ఈ కవిత చివరలో 'జీవితం లేని చోట కరుణ వుండదు' అంటూ పైవాక్యాలనే తిరగేసి చెప్పినా సమర్థంగానే ఉంటుందని నిరూపించాడు.

ఏ బంధానాలైనా, ఏ కట్టుబాట్లైనా దర్శన స్పర్శనాదులను నిరోధించ గలవేమో! కాని ఆలోచనలను, ఊహలను ఆపలేవు. ప్రేమికుల మధ్య (భార్యాభర్తల మధ్య) విశ్వాసమే ముఖ్యం. 'ఛేస్టిటీ బెల్ట్' అనే కవితలో "స్త్రీకి ప్రేమే పెద్ద ఇనప కచ్చడం' అన్నది కల్పనా రెంటాల.

"As in plato and the Bible, so also in friend : love is inseperable from moral-

ity. From each point of view, to love well is to live well" ''మనో పాతివ్రత్యం దేహపాతివ్రత్యమంత సులువుకాద'న్నాడు జుగాష్ విలి.

కంప్యూటర్, ఇంటర్నెట్ ప్రపంచంలో మునిగిపోయి అర్ధరాత్రి దాటినా పక్కకు చేరని భర్తను గూర్చి కె.గీత రాసిన కవిత 'జ్వలన సరోవరం'. 'అతడిక్కావలసింది పడక శృంగారంకాదు - నెట్ వ్యభిచారం అంటూ ఆక్షేపించింది. 'గదిలో ఓ మూల కీబోర్డ్ శబ్దాలు ఆగే సుముహూర్తంకోసం శరీరం రిక్కించుకుంటుంది - వేచి వేచి నుదుటిని ముద్దాడే ముంగుర్లు దాటి రాత్రెప్పుడూ వెళ్ళిపోయిందో" అన్నది. 'ఒళ్ళంతా చెవులు చేసుకొని వేచి ఉండడాన్ని (బళ్ళంతా కళ్ళు చేసుకుని నిరీక్షించడంలా) 'శరీరం రిక్కించు'లో ధ్వనించింది. నిరీక్షణ తనదే అయినా రాత్రికి ఆపాదించడం చమత్కారం. వేచివేచి నిద్రలోకి జారుకోవడాన్ని 'రాత్రెప్పుడు వెళ్ళిపోయిందో' అనే ఆశ్చర్యం ద్వారా స్ఫురింపజేసింది.' 'నుదుటిని ముద్దాడే ముంగురులను దాటి' వెళ్ళడం గొప్ప భావన. అతను ముద్దాడాల్సిన తన నుదుటికి ముంగురులే మిగిలాయన్నది భావం. సౌందర్యం, లాలస, నిరాశలను ఈకవితలో కె.గీత సమర్థంగా వ్యక్తపరచింది.

"ఏక కాలంలో ఒకరినే ప్రేమించలేను, అమర ప్రేమలో నమ్మకం లేదు... నువ్వు నేను ఈ రోజు ప్రేమికులమే, సిద్ధాంతం చెప్పిందని వచ్చే జన్మలూ కూడానా?, ఈ జన్మలోనే నాకు లక్షమంది ప్రియురాళ్ళు" అన్నాడు త్రిపురనేని శ్రీనివాస్. "ఏడేడు అడుగులు, జన్మజన్మల బంధాలు - అందాక ఆగలేను, కాస్త దగ్గరికి జరుగు, దేహం సప్తస్వరాలమోహగీతం, కలిసి శ్రుతి తప్పని రాగమొకటి ఆలపిద్దాం'రా' అన్నది మహెజబీన్. ఇంత స్పష్టంగా ప్రకటించినా, ప్రకటించకపోయినా దాదాపు నేటి కవులందరిదీ ఇదే ధోరణి. ఒకరి మీద ప్రేమకలిగితే ఆ ప్రేమకు జరామరణాలుండవనే అపోహలు వీరికి లేవు. అనేకమందితో (తారతమ్యాలున్నప్పటికి) స్నేహం చేసినట్లు ఏకకాలంలో అనేకమందిని ప్రేమించవచ్చుననీ అంటారు. అన్ని ప్రేమలూ శృంగారావధికాలు కాకపోవచ్చుకాని ఓషో అన్నట్లు "కామశక్తి యొక్క రూపాంతరమే ప్రేమశక్తి. కామం అనే విత్తనంలోంచే ప్రేమకుసుమం విచ్చుకోగలుగుతోంది" అదే ఈ కవుల అభిప్రాయమని తెలుస్తుంది. ('ప్రేమ' 101 ప్రేమ కవితలు అనే సంకలనానికి 'ప్రేమ కవిత్వం - తీరుతెన్నులు' అనే పేరుతో నేనురాసిన ముందు మాటలో 'ప్రేమ'ను గూర్చి కొంత చర్చించాను. పునరుక్తమవుతాయన్న ఉద్దేశంతో వాటిని ఈ వ్యాసంలో ప్రస్తావించడంలేదు.)

కుప్పిలి పద్మ రచన 'శీతవేళ రానీయక' (1999) కవిత్వానికి బాగా దగ్గరగా వచ్చిన మ్యూజింగ్స్, ఇందులోని చాలరచనలకు ఇతివృత్తం ప్రేమే. ప్రేమను గూర్చి. మనిషి హృదయలమ విన్యాసాలను గూర్చి క్లుప్తంగా, గుప్తంగా, ఆప్తంగా, గంభీరంగా చర్చించారు. వచన కవులలో ఎక్కువమంది ఎప్పుడో ఒకప్పుడు ఒకటో రెండో ప్రేమ కవితలు రాశారు.

కుప్పిలిపద్మ రాసినవి కొన్నే అయినా అన్నీ విలక్షణ ప్రేమకవితలే. గౌస్.కె.యస్. రమణ, వంశీకృష్ణ కోడూరి విజయ్ కుమార్, జుగాష్ విలి, గుడిపాటి, పసునూరి శ్రీధర్ బాబు, మామిడి హరికృష్ణ, చిత్రకొండ గంగాధర్ మొదలైన వారెందరో ప్రేమకవితలు రాశారు. వీరిలో కొందరు ఇంకా రాస్తున్నారు. శేషేంద్ర 'ప్రేమలేఖలు' (1980), సౌభాగ్య 'ప్రేమకవితలు' (1998) అనుభూతిగాఢత, అభివ్యక్తి సాంద్రత కలిగిన ప్రేమ కవితా సంపుటాలు. పెన్నా శివరామకృష్ణ గజళ్ళసంపుటి "సల్లాపం" (2003) లో ఉన్నదంతా ప్రేమకవిత్వమే.

ఆదిలక్ష్మి కవితాసంపుటి 'మనసుగీత'

(2007) లో అధికశాతం ప్రేమకవితలే ఉన్నాయి. "కాలకన్య నా జీవన పాత్రలో అశాంతి మధువును నింపింది ఒకరికివ్వ మనసు రాదు ఎంత తాగినా పూర్తి కాదు" - ఈ చిన్న కవిత చాలు ఆదిలక్ష్మి కవిత్వ శక్తిని, తత్వాన్ని తెలుసుకోవడానికి.

ప్రాకృతిక అంశాలను, వివిధ రుతువులలో ప్రకృతిలో వచ్చే మార్పులను ఎక్కువగా ఉపయోగించుకోవడం అన్ని భాషల ప్రేమ కవిత్వంలోనూ కనిపించే సాధారణ లక్షణం. నిర్దిష్టంగా సమయాన్ని గూర్చిన ప్రస్తావనలూ ప్రేమ కవితలలో సహజం. కవుల ప్రేమ కవిత్వంలో సంగీత సంబంధితాంశాలూ, మధువు (మద్యం) ఎక్కువగా కనిపిస్తుంటాయి. కవయిత్రుల ప్రేమకవిత్వంలో సంగీత సంబంధితాంశాలతో పాటు లతా పుష్పాదులు తరచుగా ఉపమానాలుగా ప్రయోగింప బడుతుంటాయి.

"Evidently, music and wine and other such words that bring tomind intoxication and obsession are effective in representing the love that the poets feel, because like wine or music, their love is addictive and brings about such pleasure and maria, thus readers make the connection between the two and sso are more able to understand the love that the poems are conveying, fully"

Cassandra Li అనే విమర్శకురాలి పై అభిప్రాయం తెలుగు ప్రేమకవితలకూ వర్తిస్తుంది.

సమకాలీన సాంఘిక, నైతిక విలువలను, అన్ని రకాల చట్టాలను ప్రశ్నించే రచనలు, ధిక్కారాన్ని ప్రబోధించే రచనలు మొదట కథ, నవల లాంటి ప్రక్రియలే, ఆతర్వాతనే కవిత్వంలో (వచన కవిత్వం) రావడం చూస్తూనే ఉన్నాం. దీనికి కాల్పనిక (ఫిక్షన్) రచనలలోని వస్త్వాశ్రయత, వచన కవిత్వంలోని ఆత్మాశ్రయత (బహుశా) ముఖ్య కారణం కావచ్చు.

భావ కవితా యుగం మొదలుకొని ఇటీవలి వరకు తెలుగు ప్రేమకవిత్వంలో కనిపించే 'ఖాళీల'ను (gaps) చలం,బుచ్చిబాబు, వడ్డెర చండీదాస్, 'అంపశయ్య' నవీన్ మొదలైన రచయితల కథలతో, నవలలతో పూరించుకోవాలి. ప్రేమకు శృంగారానికి సంబంధించిన అనేక సున్నితమైన, విభిన్నమైన కోణాలు ఏనాడో కథా, నవలా వస్తువులుగా మారాయి. మారుతున్న 'విలువ'లను, సామాజిక వాస్తవికతను కాల్పనిక రచనలు వెంటవెంటనే ప్రతిఫలించాయి; మనిషి అంతరంగంలోని అన్ని పొరలను విప్పిచూపాయి. ఇవి కవితా వస్తువులుగా మారడానికి కొన్ని దశాబ్దాలు పట్టింది. ప్రేమ, శృంగారసంబంధితాంశాలు తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియలలో ప్రతిబింబించిన తీరును మరింత లోతుగా పరిశీలిస్తే ఎన్నో కొత్త విషయాలు తెలుస్తాయి.

భావకవిత్వ యుగాన్ని అలా ఉంచితే - సుమారుగా గత రెండు దశాబ్దాలుగా వస్తున్న ప్రేమ కవిత్వం పరిమాణంలో, ప్రమాణంలో ఉన్నతమైనది. స్థూలంగా వస్తువు ప్రేమే అయినా దానికి చెందిన విభిన్న పార్శ్వాలు, కారణాలు, సానుకూల ప్రతికూల అనుభవాలు, ఫలితాలు కవిత్వానికెక్కాయి. సామాజిక పరిణామాలు, జీవన విధానాలలోని మార్పుల ననుసరించి ప్రేమ, వివాహాదుల విషయంలో ప్రజలు (ముఖ్యంగా విద్యావంతుల) ఆలోచనలలో, అభిప్రాయాలలో వస్తున్న పరిణామాలను ప్రేమ కవితలు వ్యంగ్యం చేస్తున్నాయి. వేగవంతమైన సాంకేతికాభివృద్ధి, సమాచార రంగంలో విప్లవము, ప్రపంచీకరణ, ఇంటర్నెట్ ప్రపంచం ప్రేమబంధాలను ఎంత సంక్లిష్టం చేశాయో, అంత సరళతరమూ చేశాయి. ఇవన్నీ ప్రేమ కవిత్వంలో అంతర్లీనంగా కనిపిస్తాయి.

ప్రేమ కవిత్వం రాయడం కవులకు ఇష్టమే; చదవడం పాఠకులకు ఇష్టమే. కాని తమ మీద ప్రేమ కవి అనే ముద్ర పడకుండా ప్రతికవీ జాగ్రత్త పడుతున్నట్లు కనిపిస్తాడు. (సోకాల్డ్) ప్రధాన సాహిత్య స్రవంతిలో ప్రేమకవిత్వం పట్ల ఉన్న చిన్న చూపే దీనికి కారణం. సాహిత్య విమర్శకులు కూడా ప్రేమకవిత్వాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవు.

"బయట ప్రపంచపు సౌందర్యానికి మన కిటికీలను బార్లాతెరిచి పెట్టే ఈదురుగాలి ప్రేమ. కళ్ళకు అడ్డంపడే ముంగురులను సవరించే చిరుగాలి ప్రేమ. పున్నమి వేళ సముద్రపు పోటులాంటిది ప్రేమ. హృదయానికి తగిలిన చక్కిలిగిలికి మురిసిపోయే పెదవుల మీది నుంచి వొలికిన నవ్వుల తుంపుర ప్రేమ"

ఇది ప్రేమను గూర్చిన ఒక కవయిత్రి నిర్వచనం. పై నిర్వచనంలోని మొదటి వాక్యమొక్కటి చాలు ప్రేమ మహిమను తెలుసుకోవడానికి. లౌకిక, భౌతిక, ఆంతరిక ప్రపంచాలకు సంబంధించిన సంపూర్ణజ్ఞానాన్ని ప్రసాదించేది ప్రేమ. బాధే జ్ఞానానికి మూలమని తెలిపేది ప్రేమ.

"He who knows nothing, loves nothing. He who can do nothing understands nothing. He who understands nothing worthless. But he who understands also loves, notices, sees..... the more knowledge is inherent in a thing, the greater the love...."

— *Paracelsus.*

సీ॥ ప్రాణేశ! నీ మంజుభాషలు వినలేని
కర్ణరంధ్రంబుల కలిమి యేల
పురుషరత్నమ! నీవు భోగింపగాలేని
తనులతలపని సౌందర్య మేల
భువనమోహన! నిను౯ బొడగాన౯గా
లేని చక్షురింద్రియముల సత్త్వమేల
దయిత! నీయధరామృతం బాన౯గా
లేని జిహ్వకు ఫలరససిద్ధి యేల

ఆ॥ నీరజాతనయన! నీ వనమాలికా
గంధమబ్బలేని ఘ్రాణ మేల
ధన్యచరిత! నీకు దాస్యంబు సేయని
జన్మమేల యెన్ని జన్మములకు.

**బమ్మెర పోతన, భాగవతం నుండి**

# GROVE DENTAL CARE

We Speak TELUGU

Cosmetic & Family Dentistry

**DR. SABITHA B SUNDARESH MDS, DDS**

**652 GROVE AVE**

**EDISON NJ 08820**

**(732)-549-6082**

We welcome you and your family to visit the state of the art office meet the doctor and the staff who speak your language and work with you to satisfy your dental needs and bring lasting smile

* Quality care
* Friendly & Family Atmosphere
* Emergencies seen the same day
* Seniors citizen discounts
* Most Insurances accepted
* Convenient Hours
* Saturday Appointments
* Late Evening Appointments

We are conveniently located in the heart of Edison, which is accessible by major parkway and near to metro park train station.

# PROGRESSIVE REALTY PARTNERSHIP

**Dr. H. S. Gopalaswamy**
**33 King Arthur Ct., New City, NY 10956**
**Phone: (845) 708-0011**

**Mr. Venkaiah Dama**
**143-02 45th Ave. Flushing, NY 11355**
**Phone: (718) 886-1034**

INVESTING IN: MOTELS, STRIP MALLS LAND
RENOVATING AND/OR BUILDING MOTELS

SINCE 2003 BOUGHT AND PROMOTED FIVE VENTURES $15M
TWO VENTURES WORTH 20M IN PIPE LINES

SEEKS ASSOCIATES AND INVESTORS

**RETURNS**

**Associates**

Disbursement 8%/year
Tax benefits & Equity Build up
Capital gains

**Investors**

Corporate and personal guarantees
for principal with up to 10% return
Term two to three years

PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF
INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 25 YEARS

**DR.VIJAYA RADHAKRISHNA MD, FAAP**

Board certified Pediatrician and Professor of Pediatrics an UMDNJ
Chairperson, JFK Memorial Hospital, Edison, NJ
Actively teaching medical, PA students and Pediatric Residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, and childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offer telephone advice during office hours. We also provide prenatal counseling for expectant parents as well as advice on lactation by our certified nurses

***Dedicated & Experienced Associates well versed in several languages***

*Admission Privileges as Senior Pediatrician at Five Hospitals*

*We accept over 20 Health Care Insurance Plans*


*Two fully modern offices with state of the art diagnostic equipment and computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

230 Route 18 North
East Brunswick, NJ 08816
(732) 545-6005

*Monday-Saturday (Day and Evening Hours)*

*Sunday: 9 AM – 12 Noon (Piscataway office only)*



# అనంతం

- ఉప్పల అనంత సుధాకర్

నవ మాసాలను మోసి, తన రక్తాన్ని పంచి,
జన్మనిచ్చి, మురిపెంతో పెంచిన మాతృమూర్తిని ప్రేమించా

తడబడు అడుగులు సరిచేసి, నడకను నేర్పించి,
నడవడికను నేర్పించిన నాన్న గారిని ప్రేమించా

ఆప్యాయత, అభిమానం అన్నివేళలా అందించి
ఆటలాడించిన, ఆదరించిన తోబుట్టువులను ప్రేమించా

విజ్ఞానం, వినయం, విధేయత బోధించి
భవితకు పునాది వేసిన గురువులనూ ప్రేమించా

లోకం పోకడ తెలిపి, తమలో ఒకడిగ గుర్తించి
నా హితమును కోరిన, సన్నిహితులను, స్నేహితులనూ ప్రేమించా

ఏడు అడుగులు వేసి, ఏడు జన్మల బంధంగా మారి,
కడదాకా కష్ట సుఖాలను పంచుకొనే అర్ధాంగిని అమితంగా ప్రేమించా

అనురాగాలకు ప్రతిరూపాలై, అనుబంధాలకు వారధులై
అల్లరితో అలరించి ఆనందం కురిపించే పిల్లలనూ ప్రేమించా

తేనె కన్నా తీయనై, వెన్నకన్నా కమ్మనై,
మనసును మురిపించే మాతృ భాషను ప్రేమించా

జగతికి శాంతి సందేశం అందించిన దేశాన్ని,
మహోన్నత చరిత గల ప్రదేశాన్ని, నా జన్మ భూమిని ప్రేమించా

ఇంకా ప్రేమంటూ మిగిలిందా అని అనుమానం వేసింది
హృదయంలోకి తొంగిచూస్తే ప్రేమంతా అలాగే ఉంది
ఇదేమిటీ అని మదిని మధిస్తే, కారణమేదో తెలిసింది

ప్రేమ గుణింతం కాదని
ప్రేమ అనంతం అని

---

**ఉప్పల అనంత సుధాకర్**

భార్య శైలజ, అమ్మాయిలు అలేఖ్య, అమూల్యల తో న్యూజెర్సీలో నివాసం. వృత్తి రీత్యా సాఫ్ట్వేర్ ఇంజనీర్. కవితలు, కథలు రాయడం చేస్తుంటారు. పదేళ్ళకు పైగా తెలుగు కళాసమితి తెలుగుజ్యోతితో అవినాభావ సంబంధం.

# ప్రియమైన నాన్నగారికి

*ఒరుగంటి వేణు గోపాలకృష్ణ*

నాన్నగారిని చూసి నాలుగేళ్ళయ్యింది. ఎప్పటికప్పుడు వెళ్దామనుకుంటూంది. చూస్తూండగానే ఏళ్ళు గడిచిపోయాయి. నాన్నగారికి బాగులేదని అన్నయ్య చెప్పడంతో వెంటనే ప్రయాణానికి సిద్ధమయ్యింది స్రవంతి. "సీరియస్ ఏమీ కాదు. వీలుచూసుకుని రా" అని అన్నా సరే ఇంక వుండలేక పోయింది. భర్త ప్రసాదుకీ, కొడుక్కీ ఏర్ పోర్టులో వీడ్కోలిచ్చి విమానం ఎక్కినది మొదలు ఎప్పుడెప్పుడు నాన్నగారిని చూస్తానా అని ఎదురుచూపులు చూసింది.

హైదరాబాదులో విమానం దిగిన వెంటనే అన్నయ్యా వదినా కనిపిస్తారేమోనని చూసి వాళ్ళు కనిపించకపోవడంతో కంగారు పడింది. అన్నయ్య స్నేహితుడు వేంకటరమణ కనిపించితన కార్లో కాకినాడ తీసుకురమ్మన్నాడని చెప్పడంతో గుండె గుభేలుమంది. "నాన్నగారెలా వున్నారు?" ఏం సమాధానం వినవలసివస్తుందో అని గుండె గుప్పెట్లో పెట్టుకుని అడిగింది. "నాన్నగారు బాగున్నారు. చైతన్యకి ఆఫీసులో అర్జెంటు పని వుందని నన్ను పంపించాడు" అని చెప్పాడు.

నాన్నగారిని చూసే సమయం దగ్గిరపడుతున్న కొద్దీకంగారు పట్టలేక పోతోంది. ఇన్నాళ్ళ తరవాత నాన్నగారినీ అమ్మనీ చూస్తున్నందుకు ఓ పక్కనుంచి ఆనందంగా వున్నా, ఇంకోపక్కనుంచి, నాన్నగారిని ఏ పరిస్థితిలో చూడవలసి వస్తుందో అని మనసంతా అస్థిమితంగా వుంది.

గుమ్మంలో అడుగు పెడుతూనే అన్నయ్యా వదినా నవ్వుతూ ఆదరంగా పలకరించేసరికి "హమ్మయ్య" అని స్థిమిత పడింది. నాన్నగారికోసం చుట్టూ చూస్తుంటే "నాన్న గారు నిద్ర పోతున్నారు. కంగారేం లేద"ని వదిన చెప్పడంతో కొండంత బరువు దించినట్టయ్యింది. ఎప్పుడూ గుమ్మంలోకి అడుగు పెట్టిన వెంటనే ఎదురొచ్చి ప్రేమనిండిన కళ్ళలో నీళ్ళు పొంగిపోతూండగా, ఉద్వేగంతో గద్గదమైన గొంతులోంచి మాట రాక కేవలం భుజం మీద చెయ్యి వేసి తనని లోపలికి తీసుకు వెళ్ళే నాన్నగారు... అలా మంచం మీద పడుకుని వుండే సరికి మనసంతా అదోలా అయ్యిపోయింది.

"నువ్వు స్నానం అదీ చేసిరా ఈ లోపల నాన్నగారు లేస్తారు" అని అన్నయ్య చెప్పినా ఆగలేక నాన్నగారి మంచం మీద కాళ్ళ దగ్గిర కూర్చుంది. నాన్నగారి పాదాలు తాకితే గోదావరి నీళ్ళలో చెయ్యి పెట్టినంత హాయి కలిగింది.

స్నానాదులు ముగించి వచ్చేసరికి నాన్నగారు లేచి వుండడం చూసి "నాన్నగారూ...!" అంటూ గబగబా దగ్గరికి వెళ్ళింది. నాన్నగారిలో మునుపటి ఉత్సాహం కనిపించకపోయేసరికి ఆశ్చర్యపోయింది. గబగబా దగ్గరికి వచ్చిన స్రవంతిని యధాలాపంగా చూసారు. పక్కనే వున్న భార్య సావిత్రికేసి "ఎవరీ అమ్మాయి?" అని అటు చూసేసరికి స్రవంతికి అర్థం కాలేదు.

"నాన్నగారూ, నేనండి! మీరెలా వున్నారు?" ఇప్పుడే నిద్రలేచారు కాస్త డిస్ ఓరిఎంట్ అయి వుంటారు అనుకుంది. కానీ ఆయన మాత్రం గుర్తు పట్టనట్టు చూశారు.

"నేనండీ నాన్నగారూ, స్రవంతిని" నాన్నగారికి తన పేరు చెప్పి పరిచయం చేసుకోవలసి వస్తుందని కలలో కూడా ఊహించలేదు.

నాన్నగారు తనని గుర్తు పట్టలేకపోయారు అన్న విషయం అర్థం చేసుకోడానికి కాస్తంత సమయం పట్టింది. అర్థం అయిన క్షణంలో కుప్ప కూలిపోయింది. భళ్ళున దుఃఖం వచ్చింది.

"అమ్మాయి స్రవంతి, మిమ్మల్ని చూడాలని అమెరికానుంచి వచ్చింది" అన్న అమ్మ మాటలకి నాన్నగారి కళ్ళల్లో శూన్యం... సారించిన దిక్కు శూన్యం.. చూపించిన ఉత్సాహం శూన్యం... జ్ఞాపకాలు శూన్యం.

నాన్నగారికి 'డిమెన్షియా' అని అర్థం అయినవెంటనే దుఃఖం కట్టలు తెంచుకుని వచ్చింది. అన్నయ్యాని పట్టుకుని నిస్సత్తువగా వాలిపోయింది. చైతన్య మౌనంగా స్రవంతిని పక్కకి తీసుకువెళ్ళాడు. అన్నయ్య చేతుల్లో ముఖం దాచుకుని వెక్కి వెక్కి ఏడ్చింది. కన్నీరు మున్నీరై ఏడ్చింది.

కాకినాడలో వున్నన్ని రోజులూ ప్రతీరోజూ ఎన్నో సార్లు ప్రయత్నించింది నాన్నగారితో మాటలు కలపడానికి. నాన్నగారికోసం తను తీసుకువచ్చిన స్వెటరు చూపించింది. చేతిలో పెడితే కాసేపు అటూ ఇటూ తిప్పి చూసి తొడుక్కున్నారు. స్రవంతికి ఎంతో ఆనందం వేసింది. ప్రతీరోజూ పొద్దున్నే లేచి కాఫీ కప్పు పట్టుకుని నాన్నగారికి ఇచ్చి తను పక్కన కూర్చుని తాగుతూ చిన్నప్పటి కబుర్లు ఎన్నో చెప్పింది. కొన్ని గుర్తున్నట్టు చూసేవారు. చాలామటుక్కు మౌనంగా వినేవారు. ప్రసాదునీ, బాబునీ ఫొటోలు చూపించింది. బాబు ఫొటోలు చూపించినప్పుడు "ఎవరు? చైతన్యా?" అని అడిగారు. ఆశ్చర్యం వేసింది. చిన్నప్పుడు అన్నయ్య బహుశా ఇలాగే వుండేవాడేమోననుకుంది.

ఎంత ప్రయత్నించినా నాన్నగారు తనని మరచిపోవడం అన్నది ఎలా సాధ్యమో అర్థం కాలేదు. నాన్నగారికీ తనకీ వున్న బంధం చాలా ప్రత్యేకమైనది. తననొక పరిపూర్ణ వ్యక్తిగా తీర్చిదిద్ది, మంచి నడవడిక అభిరుచులు, జీవితమ్మీద సరి అయిన దృక్పథమూ నేర్పింది నాన్నగారు. నిశ్చలమైన, నిర్మలమైన ప్రేమకి ప్రతీక నాన్నగారు. ప్రతిఫలాపేక్ష లేకుండా తనని అమితంగా ప్రేమించిన వ్యక్తి నాన్నగారు. తనని అంత అతిగా ప్రేమించే నాన్నగారు తనని ఎలా మరచిపోగలిగారు? అంతగా ప్రేమించిన వ్యక్తి ఎదురుగా వుండి కూడా ఎంతో దూరం.

చిన్నప్పటినుంచీ నాన్నగారు మేరుపర్వతంలా తనకి అండగా వుండేవారు. ఇంటిలో అన్ని పనులూ చేసేది అమ్మే అయినా నాన్నగారు తనకో ప్రాణ స్నేహితులుగా వుండేవారు. ఏ విషయమైనా నాన్నగారితో చెప్పుకునేది. చిన్నప్పుడు ఒకటో తరగతిలో స్కూలునుంచి వస్తూ కింద పడిపోతే పలక పగిలిపోవడం దగ్గిరనుంచీ యూనివర్సిటీలో జరిగిన ఎలెక్షన్లలో తను కల్చరల్ సెక్రటరీగా ఎన్నికవడంవరకూ ఎన్నో కబుర్లు చెప్పేది. నాన్నగారు ఎంతో ఆసక్తితో విని అన్నీ ఎనాలిసిస్ చేసేవారు.

అన్నింటికన్నా ముఖ్యంగా తనకి సాహిత్య ప్రపంచాన్ని చూపించింది నాన్నగారు. చిన్నప్పటినించే వ్యాకరణమూ ఛందస్సూ చెప్పేవారు. ఛందస్సు కష్టమని తనంటే తేటగీతి పద్యం వ్రాయడం ఎంత సులభమో చెప్పేవారు "ఛందస్సు కంటే భావుకత్వమే ముఖ్యం" అని తను వాదిస్తే "చక్కనైన భావనకి ఇంకాస్త అలంకారం చేస్తే తప్పు లేదు" చెప్పేవారు.

నాన్నగారికి పెళ్ళయిన కొత్తల్లో, పువ్వులా సుకుమారంగా వున్న అమ్మని తన స్నేహితులకి పరిచయం చేస్తే వాళ్ళంతా " చంపకమాల లాంటి సావిత్రికి శార్దూలంలాటి సోమేశ్వరం" అని అన్నారుట. ఆ సంగతి చెప్పి ఎంత నవ్వే వారో. అప్పుడప్పుడు నాన్నగారు అమ్మని "ఓ చంపకమాలా కాస్త చారు పెట్టవోయ్ ఇవ్వాళ!" అనే వారు. తామంతా పగలబడి నవ్వేవాళ్లు.

నాన్నగారికి విశ్వనాథ సత్యనారాయణగారంటే ఎంతో ఇష్టం. తనకు ప్రసాద్‌తో పెళ్ళయి అమెరికా వచ్చేసేటప్పుడు నాన్నగారు విశ్వనాథ వారి "చెలియలికట్ట" పుస్తకం ఇచ్చారు. చిన్నప్పుడు నాన్న పక్కలో దూరి కథ చెప్పమని మారాంచేస్తే కాశీమజిలీ కథలనుంచీ కాశ్మీరపట్టమహిషి కథల వరకూ చెప్పేవారు. "కొత్త రకం కథ చెప్పు నాన్నా" అని తను అడిగితే "హాహాహూహూ" కథ చెప్పేవారు. అది తనకి చాలా ఇష్టమైన కథ. లండను ట్రెఫాల్గరు స్క్వేర్‌లో ఒక గుర్రం వాయులీనం వాయించి ప్రజలందరినీ సమ్మోహితుల్ని చేసి అలా ఆకాశంలోకి అంతర్ధానం అవడం తానెంత తన్మయత్వంతో వినేదో నాన్న గారంత తన్మయత్వంతో చెప్పేవారు. నాన్నగారు కథలు చెపుతుంటే గుండె పులకరించిపోయేది.

సాహిత్యం మీద తనకి అభిలాష కలిగించింది నాన్నగారు. "సాహిత్యంలో నీకిష్టమైన ప్రపంచాన్ని నువ్వు నిర్మించుకోవచ్చునమ్మా" అని తనకి ప్రపంచాన్ని చూపించిన నాన్నగారి ప్రపంచంలో ఇప్పుడు తానొక అనామిక .. ఒక అజ్ఞాత వ్యక్తి... అడవిలో రాలిన ఒక కల్లుపుల్ల!

"గత కొన్నేళ్ళుగా నాన్నగారు కొద్ది కొద్దిగా విషయాలు మర్చిపోతూవుండడమూ, అడిగిన ప్రశ్నే మళ్ళీ అడుగుతూ వుండడమూ చేసేవారు కానీ ఎప్పటివో చిన్నప్పటి విషయాలు మాత్రం గుర్తుంటాయి. పెద్ద వయసులో అది సహజమని వూరుకున్నాం" అని అన్నయ్యా వదినా చెప్పారు... 'డిమెన్షియాలో' మొదటి స్టేజ్ అన్నమాట అనుకుంది స్రవంతి

"ఏదీ పట్టనట్టు ఉండేవారు, అప్పుడప్పుడు మాత్రం చిన్నప్పటి విషయాలను గుర్తు తెచ్చుకుంటూ వుండేవారు" అని అమ్మ చెప్పింది. ఆ మధ్యోసారి తనని "ఓ చంపకమాలా!" అని పిలిచారుట. "ఇదివరకు అన్ని విషయాలూ ఎంతో ఆసక్తిగా వినేవారూ, చెప్పేవారూనూ. ఈ మధ్య ఏమిటో బొత్తిగా బుషి అయిపోయారు. కర్మ పరిపక్వం అయిపోయింది ఆయనకి. నేను మాత్రం ఈ ప్రాపంచిక విషయాల్ని పట్టుకుని వేళ్ళాడుతున్నాను. కనీసం నన్నైనా గుర్తు పట్టగలుగుతున్నారు. ఇది కూడా ఎన్నాళ్ళో మరి?" కంట తడి పెట్టుకుంది అమ్మ... ప్రాణంలా ప్రేమించిన వ్యక్తి, అర్ధ శతాబ్దం జీవితం కలిసి పంచుకున్న వ్యక్తి మనసులోంచి, మస్తిష్కంలోంచి మనం జారిపోతున్నాం అన్న భావన ఎంత బాధో భాషలో వ్యక్తం చేయలేనిది. అమ్మని నేనేమని ఓదార్చగలను?

అమ్మనొక్కత్తినే గుర్తు పడతారట, అన్నయ్యని కూడా అప్పుడప్పుడు గుర్తు పట్టి మళ్ళీ మర్చిపోతూంటారుట. అన్నయ్య అన్నాడు - "మీ అమెరికాలో దీన్ని ఆల్జైమర్స్ అని అంటారుట కదా?".

కాకినాడలో మూడు వారాలు గడిపింది. తన సెలవులయిపోయి ఇంక వెళ్ళిపోయే రోజు దగ్గర పడుతుంటే మనసంతా బెంగ. అన్నయ్య ఎంత ఓదార్చినా కడుపులో బెంగ, గుండెల్లో బాధ తగ్గ లేదు. తాను కూడా నాన్నగారి దగ్గరే వుండి వుంటే తనను మర్చిపోయి వుండేవారు కారేమో! కనీసం నోరారా "స్రవంతీ" అని పిలిచేవారేమో! తానిప్పుడేమి చెయ్యగలదు? వెళ్ళిపోయేరోజు పూర్తిగా నాన్నగారినే అంటిపెట్టుకుని వుంది. ఆఖరికి బరువెక్కిన గుండెలతో గుడ్లనీరు కుక్కుకుని కాళ్ళకి దండం పెట్టి "వెళ్ళొస్తా నాన్నగారు" అని చెప్పి ఆపైన గుండె గొంతులో అడ్డుపడిపోయి వెక్కి వెక్కి ఏడ్చేసింది.

నాన్నగారు అదే నిశ్చలతతో కాసేపు చూసి - "నువ్వు చంపకమాల కదూ!.." అన్నారు. ఒక్కసారి అందరూ ఆనందాశ్చర్యాలతో చూశారు. అమ్మ చిన్నప్పుడు ఇలా వుండేదన్న మాట అనుకుంది స్రవంతి.

"అమ్మాయి స్రవంతి. వెళ్ళొస్తాను అని చెబుతోంది" అమ్మ అంది.

"వెళ్ళగానే వుత్తరం రాయి" యథాలాపంగా చెప్పారు నాన్నగారు. "రైల్లో కిటికీలోంచి చేతులు బయటకు పెట్టకు". నవ్వాలో ఏడవాలో అర్థం కాలేదు.

"విమానంలో అమెరికా వెళ్తోంది.. అమ్మాయి" అని చెప్పింది అమ్మ. "ఒహో" అని లోపలికి వెళ్ళిపోయారు నాన్నగారు.

హైదరాబాదు వరకూ వచ్చాడు అన్నయ్య. ఏర్ పోర్టులో ఫ్లైటు వచ్చేవరకూ చాలా మాట్లాడుకున్నారు. "నువ్వు బెంగపెట్టుకుని ఆరోగ్యం పాడు చేసుకోకు. నీకు చిన్న పిల్లవాడున్నాడు, ఉద్యోగం వుంది. జాగ్రత్తగా వుండు. నీకు వీలయినప్పుడల్లా వచ్చి నాన్నగారిని చూస్తూ వుండు" అన్నాడు.

"అవును నాన్నగారికోసం కాకపోయినా నా కోసమైనా వస్తాను' అనుకుంది. విమానంలో కూర్చుని ఆలోచిస్తూ వుంటే మనసంతా ఆందోళనతో నిండిపోయింది. ఏమి చెయ్యగలదు తను? పోనీ అమెరికా వదిలి కాకినాడ వచ్చేసేయగలదా? ప్రసాద్ కెరియరో మరి? ఏమిటో ఇలాగ నాన్నగారికి ఇంత దూరంగా వున్నాను అని బాధ పడింది.

అలా కిటికీలోంచి బయటకి చూస్తూంటే చిన్నప్పటినుంచీ నాన్నగారు చెప్పిన బోల్డన్ని విషయాలు గుర్తుకొచ్చాయి. ముఖ్యంగా నాన్నగారు తనకి సాహిత్యం గురించి చెప్పడం. తనచేత కవితలు రాయించడమూ - ఆరో తరగతిలో అనుకుంటా తానొక కవిత రాసింది - "మా నాన్న- వెన్నకన్నా మెత్తన, వెన్నెల కన్నా చల్లన, పనసతొనల కన్నా తియ్యన - మిన్న వేరెవరు లేరు మా నాన్న కన్నా!" అది చదివి ఎంత మురిసిపోయారో.

నాన్నగారు కాకినాడలో పి.ఆర్.గవర్నమెంటు కాలేజ్‌లో తెలుగు లెక్చరరుగా పనిచేసేవారు. కాలేజీలో అల్లరిచేసే ఆర్ట్సు విద్యార్థులకి కూడా కృష్ణావఝల సోమేశ్వర శర్మ గారంటే ఒక శార్దూలమే! నాన్నగారు తిక్కన నుంచి తిలక్ వరకూ, మాదయగారి మల్లన నుంచి మాక్సింగోర్కీ వరకూ అనర్గళంగా మాట్లాడేసరికి ఎంతో గౌరవం ఇచ్చేవారు. నన్నయ్య గురించీ నగ్నముని గురించీ, యద్దనపూడి, యండమూరి గురించి వుత్సాహంగా మాటలాడేవారు. ఆంగ్ల సాహిత్యంలో "స్ట్రీమ్ ఆఫ్ కాన్షియస్‌నెస్" అంటే చైతన్య స్రవంతి అన్న విషయం ఎంతో నచ్చిపోయి పిల్లలిద్దరికీ ఆ పేరు పెట్టుకున్నారు.

విశ్వనాథ సత్యనారాయణ గారి విషయమైతే మనసు మైమరచి పోయి మాటలాడేవారు. ప్రబంధాల నుంచి సైన్సు ఫిక్షన్ వరకూ రాసిన కవి, పండితుడు తెలుగు నేలమీదే కాదు, ప్రపంచంలో ఇంకొకరు పుట్టలేదంటారు. జాషువా 'గబ్బిలం' నుంచి జె.ఆర్.ఆర్.టోల్కీన్ 'సిమరెలియన్' వరకూ నగరాలూ నైసర్గికాలూ దాటించి ప్రపంచాన్ని సందర్శించడానికి తనకు బాట చూపించిన నాన్నగారు ఇంక వుండి కూడా లేనట్టేనా?

తనకు అక్షరాభ్యాసం చేసిన రోజున ఆడపిల్లైనా మగపిల్లాడైనా ఒకటే అని - ఇదే ఉపనయనం అని చెప్పి తనకు గాయత్రీ మంత్రం బ్రహ్మోపదేశమిచ్చారు నాన్నగారు. తీర్చుకుంటే తీరేదా ఆ ఋణం?

నాన్నగారు జీవితంలో వున్న అన్ని అనుభవాలనీ అనుభూతుల్నీ ఆస్వాదించమనేవారు. అలాంటి మనిషిలో అంతర్గతంగా వుండే ఆ ప్రేమ ఏమయిపోయింది?

స్రవంతికి ప్రేమ తత్వం అంటే ఏమిటో అర్థమవసాగింది. మనిషిలో వున్న శక్తి అంతా ఏదో ఒక విషయమ్మీద వుండే ప్రేమ వలనే వచ్చింది. కదిలేదీ

కదిలించేదీ పెను నిద్దర వదిలించేదీ - ఆ చైతన్యం - ఆ శక్తి లోపల ఉన్న ప్రేమ. గాలీ వెలుతురూ నీరూ లాంటి ప్రేరణలు బయట వున్నా, విత్తనం మాత్రం మనలోనే వుందన్న మాట. అవసరాలు, అనుబంధాలూ ప్రేరణలయితే ప్రేమ బీజం మాత్రం వ్యక్తి మనసులోనే వుందన్న మాట. కర్మ పరిపక్వం అంటే ఆ లోపలున్న శక్తి సన్నగిల్లిపోవడమా? పురావాసనలు తీరిపోవడం అంటే ఇదేనా? నాన్నగారు ఈ పార్థివ శరీరం విడచి ఇంకో జన్మ పొందడానికీ, ఈ బంధాలన్నీ తెంచుకుని వెళ్ళిపోడానికి సిద్దం అవుతున్నారా?

మేఘాల్లో నాన్నగారి ముఖం కనిపించింది. చెయ్యి జాపి తాకబోయింది. కిటికీకి చెయ్యి తగిలింది. అప్పుడు "కిటికీలోంచి చేతులు బయట పెట్టకు" అన్న నాన్నగారి మాటలు గుర్తుకొచ్చి నవ్వొచ్చింది.

నాన్నగారు ఋషిగా మారిపోయినా నేనింకా మనిషినేగా. నాకు నాన్నగారు కావాలి. నాన్నగారి ప్రేమ కావాలి. నాలో రక్తం నాన్నగారిది, రక్తమై ప్రవహించే జ్ఞాపకాలు నాన్నగారివి. బీజాక్షరాల్ని నాకు నేర్పిన నాన్నగారికి ఆ అక్షరాలే కానుకగా అర్పిస్తాను. గుడిలోని జ్ఞాపకాల గంటలు నాన్నగారికి వినిపిస్తాను. నాన్నగారంటే నాకెంత ఇష్టమో నాన్నగారికి వుత్తరాలు రాస్తాను. చిన్నప్పటి విషయాలన్నీ గుర్తు చేస్తూ రాస్తాను. భావకవిత్వం రాస్తాను. నా గుండెలని కాగితమ్మీద పరుస్తాను. ఏమో ఎప్పుడో ఒకసారి స్పందిస్తారేమో. "అమ్మా, స్రవంతీ!" అని పిలుస్తారేమో. ఒక్కసారి ఆ పిలుపు విని పులకరించి పోవాలి నేను.

ఉద్వేగంతో చేతులు వణుకుతుంటే, ఉప్పెనలో గోదారిలా కన్నీరు ఉరుకుతుంటే... కాగితమూ కలం తీసి మొదలు పెట్టింది. -

"ప్రియమైన నాన్నగారికి..."

***ఓరుగంటి వేణుగోపాల కృష్ణ***

భార్య వసుంధర, పిల్లలు గాయత్రి, సిద్దార్థలతో న్యూజెర్సీలో నివాసం. నాటకాలూ, సాహిత్యమూ, చిత్రలేఖనాల్లాంటే, ఆకాశమంత ఇష్టమూ,, ఆవగింజంత ప్రవేశము. సగోత్రీకుడని కాబోలు, బమ్మెర పోతన అంటే వల్లమాలిన అభిమానం. సాహిత్యం మీద అభిరుచి కలుగజేసిన అన్నయ్యంటు అవ్యాజమైన ప్రేమ.

---

వ్రాలిన సంజల న్మరలి వచ్చెడు గోవుల బాటు తీయగా
దోలెడుదాక త్రాడులును దుత్తలు నావల బెట్టి సిగ్గులన్
సోలెడు చిన్నదాన యెటు చూచిన నెవ్వరు లేని చోట ను
య్యాలల నెక్కి యూగ మనసయ్యెడు నీవును నేను వేడుకన్!

**అబ్బూరి**

# డు యు లవ్ మి?

- మూర్తి భావరాజు

తెలుగు జ్యోతి కథల పోటీలు "ప్రేమ" మీదట! అది చదివాక ఒక రోజు ప్రొద్దున్నే మా ఆవిడ "డు యు లవ్ మి?.... డు యు లవ్ మి?" అని పాడడం మొదలు పెట్టింది. ఇదీ 1970 ప్రాంతాలలో బ్రాడ్ వేలో ఆడిన "ఫిడ్లర్ ఆన్ ది రూఫ్" నాటకంలో భర్త భార్యను ప్రశ్నిస్తూ పాడిన పాట. ఆ భార్య అంటుంది. "నీ పిల్లల్ని కన్నాను, పెంచుతున్నాను; రోజూ ఆవులకు పాలు పితుకుతాను; బట్టలుతుకుతాను; ఇల్లు శుభ్రం చేసి, అందరికీ వంట చేస్తాను" అని, "ఇవన్నీ చేస్తూంటే అది ప్రేమించడం కాదా" అని అడుగుతుంది.

---

నాటకం అంటే చిన్నప్పుడు విన్న రెండు జోకులు గుర్తుకు వస్తున్నాయి. "ఆ సినిమాలో హీరో ఆ అమ్మాయిని ఎంత చక్కగా ప్రేమిస్తున్నాడో చూడండి... మీరూ ఉన్నారు!" అంటుంది భార్య. భర్త జవాబిస్తాడు" అవును. వాడికి పది లక్షలు ఇస్తున్నారు అలా నటించడానికి."

మరొకటి "ఈమధ్య ఆహీరో-హీరోయిను అంత బాగా నటించలేదోయ్". "అవును. మరి ఈ మధ్యనే వాళ్ళిద్దరూ పెళ్ళి చేసుకుని భార్యా, భర్తలు అయారుగా!"

---

మాకు పెళ్ళయి 43 సంవత్సరాలు అయింది. మా ఆవిడకి (ఆవిడేమిటి, అమ్మాయికి) 19 సం॥ వచ్చినప్పటి నుంచి వాళ్ళ నాన్నగారు మానాన్నగారితో మా అమ్మాయిని మీ అబ్బాయికి చేసుకోండి అని బొంబాయి నుంచి విశాఖపట్నం వచ్చినప్పుడల్లా అంటూండేవారు. మా నాన్నగారు మావాడు ఇంకా చిన్నవాడు (23) అంటూండేవారు. ఇలా రెండేళ్ళు గడిచింది. చివరికి నేను పిహెచ్.డి. కి కెనడా వెళ్ళే ముందు ఈ విశాఖపట్నం అబ్బాయికి, ఆబొంబాయి అమ్మాయికి పెళ్ళయిపోయింది (ఈ విశాఖపట్నం అబ్బాయి కెనడా వెళ్ళి ఏతెల్లమ్మాయి నో చేసుకుంటాడని భయపడ్డారేమో!) "ప్రేమ పెళ్ళి, ప్రేమ లేని పెళ్ళి కంటె మెరుగే కద!"

---

కెనడాలో మొదటి పెళ్ళి రోజు(anniversary)'న మా ఆవిడ అలకపానుపు ఎక్కింది. మొదట అర్థం కాకపోయినా నాకు తరువాత తెలిసిందేమిటంటే నేను ఆరోజు గుర్తు పెట్టుకొని ఏమీ చేయలేదని. విశాఖపట్నంలో మా అమ్మ, నాన్న గారు పిల్ల పుట్టినరోజులు జరిపారు గాని వాళ్ళ anniversary లు జరుపుకోలేదు. నెమ్మదిగా ఈ బొంబాయి అలవాటు నేర్చుకున్నాను. ఈ మధ్య ఒకమాటు happy anniversary చెప్తే "అవును కదూ, నాకు గుర్తు లేదు" అంది.

ఇంకా ఆలోచిస్తున్నాను "డు యు లవ్ మి"కి జవాబు ఏమి చెప్పాలా అని. ఆ బ్రాడ్వే ప్లేలోని భార్య strategy ఉపయోగించాను. "మనందరికి కావలసిన ఇల్లు, తిండి, బట్టలకు అవసరమైన డబ్బు సంపాదిస్తున్నాను. పాటలు, నాట్యం సినిమాలాంటి కార్యక్రమాలకి వెళ్తున్నాం. హవాయి, అలాస్కా, ఆస్ట్రేలియాలాంటి ప్రదేశాలకి నిన్ను తీసుకువెళ్ళాను. ఎప్పుడు అనుకుంటే అప్పుడు ఇండియాకి పంపుతున్నాను. ఇవన్నీ ప్రేమకి చిహ్నం కాదా?"

అనడిగాను.

"ఆ... అందరూ చేస్తున్నారు ఇవన్నీ" అని జవాబిచ్చింది మా ఆవిడ.

"మనపిల్లలకి చెరొక లక్ష డాలర్లతో మంచి కాలేజీ చదువులు చెప్పించాను. ఇద్దరు ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు బాగానే జరిపించాం. వాళ్ళ పుట్టినరోజులకి, వాళ్ళ భర్తల, పిల్లల పుట్టినరోజులకి పెద్ద బహుమతులు ఇస్తూంటాం. ఇవన్నీ నీమీద, కుటుంబంలో అందరి మీదా నా ప్రేమని సూచించవా?"

దీనికి సమాధానం "అది మీధర్మం. పిల్లలకి చదువు చెప్పించడం, వాళ్ళ పుట్టినరోజులకి ఏదో ఇవ్వడంలో గొప్పేమిటి?"

---

ఈ ప్రశ్నకి జవాబు చెప్పడం సులభంగా తీరే సమస్యలా లేదు. నా strategy మార్చాను.

"మరి మనం ఎక్కడికైనా వెళ్ళి ఆలస్యంగా వచ్చినప్పుడు నువ్వు బద్ధకించి వారంనుంచి ఫ్రీజర్లో ఉన్న కూర వేడిచేసి పెడితే నేను ఏమీ అనకుండా తినడం ప్రేమ కాదా?"

"నువ్వు ఆస్పత్రిలో సర్జరి తరువాత కోలుకొంటున్నప్పుడు చేయి పట్టుకుని కారిడార్లో నడిపించడం ప్రేమ కాదా?

"ఆస్పత్రినుంచి ఇంటికి వచ్చాక మూడు వారాలు వంట పని, ఇంటిపని చేయకూడదని డాక్టరు చెప్పినప్పుడు మెన్యు ప్లాన్ చేసి, మన మిత్రులకు ఫోనులు చేసి రోజూ నాకు (నీకూ) ఇష్టమైన వంటలు తెప్పించడం ప్రేమ కాదా?"

ఈ ధోరణి వింటూ మా ఆవిడ కోపంగా చూస్తోంది. ఇక చివరి ప్రయత్నం చేశా ఇలా.

---

"నువ్వు ప్రొద్దున్నే లేచి ఫామిలీ రూంలో కూచుని, టి.విలో వార్తలు చూస్తున్నప్పుడు నేను కాఫి కలిపి నీచేతికందిస్తాను నువ్వు సోఫాలోంచి లేవనక్కరలేకుండా. అదే సమయంలో నేను కాఫీ తాగుతూ మనం 'లోకాభిరామాయణం' మాట్లాడుకుంటాం ఒక అరగంటసేపు... నా ఆఫీసు పనులతోనూ, నీ సోషల్ కేలెండర్-మనవల డ్యూటీలతోనూ మునిగిపోయేముందు," అని "ఇదైనా ప్రేమంటావా?" అని అనబోయేలోపుగా మా ఆవిడ విప్పారిన ముఖంతో, "now you are talking... ఇప్పటికి మీకు అర్థం అయింది. 43 ఏళ్ళ తరువాత కావలసింది కూర్చుని తీరికగా మాట్లాడుకోడం. ఇప్పుడు ఇదే ప్రేమకు చిహ్నం" అంది.

---

"ఫిడ్లర్ ఆన్ ది రూఫ్"లో భార్య సమాధానం విని "అవును, నిజమే. నువ్వు నన్ను ప్రేమిస్తున్నట్టే. నేను ఈ ప్రశ్న అడిగాక, నువ్వు జవాబు చెప్పాక వచ్చిన సంతృప్తి వేరు" అని సంతోషిస్తాడు భర్త.

***మూర్తి భావరాజు***

తెలుగు జ్యోతి ప్రధాన సంపాదకులు. వృత్తిరీత్యా ఎలక్ట్రికల్ ఇంజనీర్.
శ్రీమతి భారతి గారితో కలిసి బ్రిడ్జివాటర్ న్యూజెర్సీలో నివాసం.

# చీర సొగసు

-నారాయణ స్వామి

సీ॥ పాద పంకజములకు పారాణి యద్దేటి సరిగంచు నిగనిగల చక్కదనము
నెన్నడుము చుట్టుకొని నెమలి వన్నెలు జిల్కు రంగైన నడికట్టు రాచ ఠీవి
అవనికేతెంచు గంగా ఝరీ తరగలై కురిసేటి కుచ్చిళ్ళ కులుకు పలుకు
కాంతుని మదిగెల్చు కందర్ప కేతువై పైరగాలుల రేపు పైట జిలుగు

ఆ.వె. చీర కట్టు లలన చిలిపి వన్నెల భరిణ
చీర కట్టు పడతి సిరుల ప్రోవు
చీర కట్టు లేమ సింగారముల సీమ
చీర సొగసు బొగడ శివుని తరమ?

# సగం - సగం

సగం మనిషిగా పుట్టాను
సగం మనిషిగా పెరిగాను
సగం మనిషినని తెలిసాక
మరో సగం కై వెదికాను
నీలో సగం చూసాక
నాలో సగం కలిపాను
నిండు మనిషిగా ఎదిగాను!

శ్రీమతికి ప్రేమతో...

- చిలుముల శాంతి కుమార్

***చిలుముల శాంతి కుమార్***
నివాసం: న్యూజెర్సీ. అమెరికా
కుటుంబం: భార్య శైలజ, సంతానం - ఆదిత్య, అనూహ్య
అభిరుచులు: సాహిత్యం, రంగస్థల నటన, ఆహార్యం, చిత్రలేఖనం, ఇంకా ఎన్నెన్నో...

# '4711 టాస్కా'

-బుచ్చిబాబు

శనివారం కోర్టుండదుగనుక మూడుగంటల మేటనీ చూచి, అల్లా బీచికివెళ్ళి ఎనిమిదింటికి యింటికి రావడం వారికి మామూలు. అట్లాంటిది ఆదినం ఆరింటికే వొచ్చి తలుపు తట్టారు. ఇంత చప్పునే వొచ్చారేమిటా అనుకుంటూ తలుపు తీశా.

'ఇవాళ మీ రావణాసురుడు కనిపించాడు' అంటూ ఎందుకో నవ్వుకుంటూ కుర్చీలో కూర్చున్నారు. నాకర్థం కాలేదు. ఫ్లాస్క్‌లో కాఫీ కప్పులో పోసి చేతికిచ్చి ప్రశ్నార్థకంగా వారికేసి చూశాను.

'.....?'

'అతనే! మీ రావణాసురుడు పద్మరాజు' అన్నారాయన. నాకు చాలాభాగం అర్థమైంది. కాని తెలీనట్టే.

'ఎవరండి?' అన్నాను.

'మీ చిన్నప్పటి పద్మరాజు.'

నాకు పూర్తిగా తెలిసింది.

'నిజంగా? ఎక్కడండి-?' కల్తీలేని కుతూహలాన్ని కనుబొమ్మల్లో ప్రకటించా. ఆయన 'మీ పద్మరాజు' అన్నందుకు నాకు కోపంరాలేదు. 'మీవాడు', 'మీవూరు', 'మీతాలూకు-' అంటూండడం ఆయనకి బాగా అలవాటు. మనస్సులో ఏదో పెట్టుకుని అనడంకాదు. నాకు చూపే ఆంతరంగిక గౌరవాలలో అల్లా అనడం వొకటి.

'సినిమాహాల్లో కనిపించాడు. సగం ఆటలో దీపాలేశారు. అప్పుడు నాపక్కనే కూర్చున్నాడు.' కప్పు బల్లమీద పెట్టారు.

'ఆయనే పద్మరాజని మీ కెట్లా తెలుసు? ఇదివరకు చూళ్ళేదుగా.'

'చెప్పనీ. మీదేవూరన్నాను. నీవూరి పేరే చెప్పాడు. తన పేరు చెప్పాడు. సుందరం యిక్కడే వుందన్నా. 'ఆహ, అల్లాగా' అన్నాడు'.

'ఐతే యింకా జ్ఞాపకం వున్నానన్న మాట.'

'మిమ్మల్ని గురించి చాలాసార్లు చెబుతూ వుండేది సుందరం' అన్నాను. విని వూరుకున్నాడు.'

'ఇప్పుడేంచేస్తున్నాట్ట?' అన్నాను, ఏదో అనాలి గనక. 'ఎమ్.ఏ. పూర్తిచేశాట్ట'.

'అబ్బా. పెద్దచదువే వొచ్చిందే. చిన్నప్పుడు చదువు రాదనుకునేదాన్ని. వెర్రిబాగులాడిలా కనిపించేవాడు.'

'అవును' సూటూ గీటూ వెయ్యకపోతే శుద్ధఅమాయకుడులాగే వుండును.' తువ్వాలు పైన వేసుకుని, 'బీచి' కని బయలుదేరారు.

'ఉద్యోగంమాట చెప్పాడా?' అని, మెట్లమీది కొచ్చి అడిగాను.

'అబ్బేలేదు. ఏదీ, యింతలో దీపాలార్పేశారు. ఆట ముగిసి దీపాలేసిం తర్వాత చూస్తినిగదా, అక్కడ లేనేలేడు,ఎప్పుడెళ్ళి పొయ్యాడో!'

పద్మరాజుని గురించిన ఈ చివ్వరి విషయం ఆరాత్రి నన్ను నిద్రపోనిచ్చింది కాదు. అతన్ని తల్చుకోని రోజులున్నాయనడం నన్ను నేను మోసం చేసుకోడంలో చేరుతుంది. అతన్ని గురించిన ఆలోచనలు నాకు భయం, ఆశ్చర్యం, సంతోషం కలగచేసాయి. ఈ మూడింటిలో ఆశ్చర్యం ఎక్కువ. అతన్ని బాగా జ్ఞాపకానికి తెచ్చుకున్న తరవాత నాలో ఎల్లాంటి మార్పుకలిగిందీ తెలుసుకోడానికి చాలాసార్లు అద్దంలో కూడా నా ముఖం చూసుకునేదాన్ని.

మావారు చెప్పినవిషయాలని బట్టి అతను నన్ను మరచి పొయ్యేవుంటాడని స్థిరపడింది. సినిమా అవకుండానే ఎక్కడ మాట్లాడాల్సివొస్తుందో అని వెళ్ళిపోయిన అతని ప్రవర్తన నాకు కోపంకూడా

కలగజేసింది. ఎందుకంటే, అతన్ని గురించి ఎవరేమనుకున్నా ఎవళ్లకీ అతనిమీద కోపం రావడం అసంభవం. అతనట్లాంటివాడు. నాకే కోపం రావడాన్ని బట్టి ఆ సినిమాలో మనిషి నిజంగా పద్మరాజు కాడేమో ననిపించింది. కాని మావారు ఇట్లాంటి విషయాల్లో ఎన్నడూ పొరబాటుపడరు.

---

అవన్నీ పదహారు సంవత్సరాలనాటి సంగతులు. పద్మరాజు తండ్రి, మా నాన్నా ఒకే వూళ్లో మూడు సంవత్సరాలు వుద్యోగం చేశారు. వాళ్ల ఇల్లు మా యింటి పక్కనే. నాకూ అతనికీ మొదట్లో ఎల్లా స్నేహం కలిసిందో నాకు జ్ఞాపకంలేదు. ఒకరోజున అతను ఎగరేసిన గాలిపటం మా దొడ్లో చెట్లమీద యిరుక్కుంది. మా దొడ్లో కొచ్చి చెట్టెక్కుతుంటే నేను 'ఎవరది?' అన్నాను. 'గాలిపటం' అన్నాడు. అతను స్నానం చెయ్యగానే, క్రాపింగు దువ్వుకోకుండా వుంటే చాలా ఆకర్షణీయంగా వుండేవాడు. బుగ్గలు, సిల్కుబట్టలా మెత్తగా. వెలుగుతో మెరిసిపొయ్యేవి. తీర్చిన ఆ ముఖంలో యే ఒక్క స్థలాన్నీ చూడనీకుండా, చిన్న వొంకీల వెంట్రుకలు నుదురుమీద పడి గంతులేసేవి. కళ్ళు ఎవరికేసీ చూస్తున్నట్లుగా వుండవు. ఎంతో అమాయకంగా, దీనంగా, అర్థశూన్యంగా మెరిసిపొయ్యే కళ్లతనివి. ఆ కనురెప్పలు? బొమ్మల్లో కూడా అంత నమ్మరాని వాటిలా వుండవు. వాటిని కత్తిరించి నా కళ్ళకి అతికించుకుందా మనుకునేదాన్ని. ఎప్పుడో కాని నవ్వేవాడు కాడు. నవ్వినప్పుడు నన్ను నేను మరిచిపొయ్యేదాన్ని. గాలిపటంకోసం అతను కొమ్మల్లో అవస్థపడుతుంటే నేను నిర్ఘాంతపోయి నిలబడి పొయ్యాను. దారం తెగి గాలిపటం ఎగిరిపోయింది. దాంతో నా మనస్సూ ఎగిరిపోయింది.

---

మొదట్లో అతనూ నేనూ కలసి, రోడ్లమీద రైలాట ఆడుకునేవాళ్ళం. అతను ఇంజెను. చొక్కాపట్టుకుని వెనకాల గార్డుపెట్టెలా నేనూ. ఈల వూదేదాన్ని; అతను 'కొకోకొక్' అని చెవులు గింగిర్లెట్టేటట్లు కూసి, 'ఛక్ ఛక్' అని చప్పుడు చేస్తూ రెండుచేతులూ పైకీ క్రిందకీ త్రిప్పుతూ, గంతులేస్తూ లాంతరు స్తంభందాకా పరుగులెట్టేవాళ్ళం. మధ్య మధ్య నిలబడి 'గూడూర్' అని కేకవేసేవాడు. నేను 'టీ' 'సోడా' 'చుట్టా' 'సిగిరెట్' అని అరిచేదాన్ని. ఇల్లా పరుగులెత్తుతూ ఆడుకోడమేకాని, ఎప్పుడూ కబుర్లు చెప్పుకొనేవాళ్ళం కాదు. చాలా కాలం నుంచి కలిసివున్న వాళ్ళలాగా, క్రితం జన్మలో బాగా పరిచయం వున్న వాళ్ల మాదిరి మాకు మాటలే కనిపించేవి కావు మొదట్లో. రైలాట ఆడుకుంటుంటే, మానాన్న ఆఫీసునుంచి రావడం చూసి, నేను అతని చొక్కా వొదిలేసి ఇంట్లోకి పారిపొయ్యాను. నేనింకా వెనక వున్నానుకునే అతను 'ఛక్ ఛక్' అంటుండగా మా నాన్నవచ్చి చొక్కాపట్టుకుని 'నన్నెక్కనిస్తావా నీ రైలు?' అన్నారు.

'ఇది గూడ్సుబండి కాదు. మనుషులెక్కేది' అన్నాడు.

'ఓరి తుంటరీ!' అన్నాడు మా నాన్న. 'ఇంజన్ నీళ్ల కెడుతోంది' అని వాళ్ళయింట్లోకి పొయ్యాడు.

తరవాత కొన్నాళ్ళు మాదొడ్లో 'రాముడూ, సీతా' ఆట ఆడుకునేవాళ్ళం. మా రామాయణంలో లక్ష్మణుడు లేడు.

'నాకు ఆ లేడిపిల్ల కావాలి' అనేదాన్ని. వెంటనే అతను చీపురుపుల్ల తీసుకుని మేకపిల్లవెంట పడేవాడు. అది నిజంగా అందేది కాదు. ఆటమాట మరిచిపోయి, దాన్ని పట్టుకోడం కోసం వీథులన్నీ తిరిగి కొన్ని గంటలదాగా వొచ్చేవాడే కాడు. లేడి పిల్ల చిక్కకూడదని జ్ఞాపకం వొచ్చేది కావును, యింక రావణాసురుడి వేషం వేసేవాడు. అట్టతలకాయలు కత్తిరించి మసిబొగ్గు నీళ్ళల్లో కలిపి కోరమీసాలూ, కళ్ళూ గీసి తలకి చుట్టుకుని 'బియ్యం పెట్టు' అంటే నేను బస్తాలో బియ్యం అతని చేతుల్లో వెయ్యగానే, నన్ను లాక్కుని గడ్డివామి

మీదకి తీసుకుపొయ్యేవాడు. అది రావణాసురుడి విమానమంట. ఆవుదూడ గడ్డిలో ఆడుకుంటూ మాకేసి చూసేది. అది జటాయువుట. ఒక రోజున పెద్ద ఆవు మా గడ్డి మేటిదగ్గరికి చక్కావొచ్చింది. దాని కొమ్ములు మాకు దగ్గర్లో వున్నాయి. నాకు చాలా భయమేసింది. పాలేరాడొచ్చి దాన్ని తోలేశాడు. అది దూరంగా వెళ్ళేదాకా రావణాసురుడు విమానం దిగలేదు. ఇంతవరకూ మాత్రం మావారికి తెలుసు.

---

మరికొన్నాళ్లు వాళ్ళింట్లో 'మొగుడు పెళ్లాం' ఆట ఆడుకునేవాళ్ళం. వాళ్ళింటికి పెద్దదొడ్డి లేదు. అందుచేత డాబా మీదికి చేరి మడతమంచాలు రెండువాల్చి, దుప్పట్లు చుట్టూ కిందకి లాగి మంచాలకింద చాపని ఇల్లుగా భావించేవాళ్ళం. కానీ కారప్పూస కొని లక్కపిడతలోపోసి, ఇటికమీదపెట్టి, తంతంతా జరిపి అన్నంకింద వొడ్డించేదాన్ని. తరవాత వేటకని వెళ్ళేవాడు. పావుగంటలో వీధిలోని నల్లకుక్కపిల్లకి తాడు కట్టి తీసుకొచ్చేవాడు. 'ఇవాళ వేటనుంచి ఏం తెచ్చారు?' అని అడగ్గానే 'ఇదిగో యీ సింహపుపిల్ల వొక్కటే దొరికింది' అనేవాడు. చాపలమీద పడుకునే వాళ్ళం. నేను కాళ్ళుకూడా పిసికేదాన్ని. కాలెండర్ కాగితాలమీద చాకలిపద్దు వేసేదాన్ని. అతను నిద్రపోయినంతసేపూ కనుబొమ్మల్ని లెక్కపెట్టడమే కాని నిద్రపట్టేది కాదు. గంటలో పెద్దగాలి ప్రారంభించి కారప్పూస పొట్లాన్ని తీసుకుపోయింది. మా గుడారం కదిలిపోయింది. 'అయ్యో ఇల్లు కూలింది. లేవండి' అని అతన్ని లేపాను. 'పెద్ద డాబా కడదాం పద' అని మెట్లుదిగాం. మా స్థితి చూసి సింహపు పిల్లకి కోపంవొచ్చి మొరిగింది.

---

'ఇవాళ మీ ఇంజన్ డ్రైవరు కనిపించాడు' అన్నారాయన.

'.........?'

'మీ గూడూర్' అని నవ్వి పిల్లాడిలాక 'కొకోకొకొ' అని కూసి చేతులు వూగించి గదిలో పచార్లు చేశారు. నా కర్థమైంది.

'ఎక్కడ?'

'ట్రాంబండిలో, ఏదో పెద్ద పరీక్షకి కట్టాట్ట. పరీక్షకి రెండురోజుల్లో ఢిల్లీ వెడతాడుట. అది ప్యాసైతే మంచి వుద్యోగం దొరుకుతుందట...'

'మనింటికి రమ్మనలేకపొయ్యారా?'

'అందామనుకున్నా. ఇంతలోనే వెడతా అని ట్రామ్‌లోంచి దిగిపొయ్యాడు.'

'మకాం ఎక్కడో?'

'ఏం చెప్పండే. బండిలోజనం మమ్మల్ని మాట్లాడుకోనిస్తేనా, కాళ్ళు తొక్కేవాడొకడూ, వొళ్ళో కూచునే దొకత్తీ.......

---

నా కీచర్య మళ్ళీ ఆరాటం కలిగించింది. మావారు ఏమన్నా అనుకుంటారేమో ననుకుని అల్లా సిగ్గుపడి వెళ్ళి పొయ్యాడా! కాని సిగ్గుకీ, దాపరికానికీ కారణాలు లేవే. వెనకటి రోజులు నాకు మళ్ళా తెరమీద బొమ్మల్లా కనిపించేవి. బాగా చిన్నతనంలోనే నాకు పెళ్ళి స్థిరపడిన రోజున కూడా నేనూ పద్మరావూ వాళ్ళదొడ్లో చాలాసేపు కలిసి కూర్చున్నాం. 'నాకు పెళ్ళి' అని సిగ్గుతో తలొంచుకున్నా. 'భలే, భలే. నాకు కొత్త చొక్కా వొస్తుంది' అన్నాడు. పెళ్ళంటే ఏమిటో, ఎట్లాంటి త్యాగాన్ని కోరుతుందో అభిప్రాయమే లేదు మా యిద్దరికీ.

'నేనూ చేసుకుంటా పెళ్ళి, మా నాన్ననడిగి' అని మూతి బిగించి జాలిగా చూశాడు.

'నీ పల్లకీలో కూచోనా?' అన్నాడు.

'అమ్మో!'

'పోనీ పల్లకీకింద నడుస్తా. మధ్యలో ఆగినప్పుడల్లా కారప్పూస పెడుతూండు, ఏం?'

ఆ అమాయకం నాకు మరుపురాదు.

మధ్యలో మేం దెబ్బలాడుకునేవాళ్ళం కూడా. ఎందుకో తెలియదు.

పొద్దున్నే నా గదిలోకొచ్చి 'నీకూ నాకూ మాటల్లేవ్ తెలుసా, మా డాబామీదికి చూడొద్దు' అనేవాడు.

'ఇప్పుడెందుకు మాట్లాడావ్?' అన్నా.

'ఇంకనుంచి మొదలు. ఒకటి, రెండు, మూడు -' అని బుగ్గలు చేతుల్తో కొట్టుకుని కనురెప్పలు పీక్కున్నాడు.

ఒకరోజు సాయంత్రం మా దొడ్లోకొచ్చి నా మంచానికి ఎదురుగా కూర్చున్నాడు.

'ఓ వూళ్ళో వో అమ్మాయి వుందట' అని మొదలెట్టాడు.

'నాతో ఎందుకు మాట్లాడతావ్?'

'నీతో మాట్లాడ్డంలేదు. ఆ గడ్డిమేటితో మాట్లాడుకుంటున్నా. ఉంటే ఏమైందిట. ఆ అమ్మాయి పెళ్లిట. ఆపళంగా, ఆ వూళ్లోనే ఓ అబ్బాయి వున్నాడట. నేను చెవుల్లో వేళ్ళు దోపుకున్నా, వినడానికిష్టంలేనట్టు. ఇంతలో 'పద్మా' అంటూ వాళ్ళమ్మ చక్కావొచ్చి మేష్టారొచ్చారని బరబరా యీడ్చుకుపోయింది.

'ఆ అబ్బాయిని వాళ్ళమ్మ యీడ్చుకుపోయిందిట' అన్నా అతని కథని అందుకొని పూర్తిచేస్తూ.

'మళ్లా వొచ్చి తంతాట్టలే. ఐతే మరచిపోయ్యాను. నాతో ఎందుకు మాట్లాడతావ్?' ఇంట్లోకి వెళ్లాడు.

ఆ రాత్రే ఎనిమిదింటికి వాళ్ళ డాబామీదికి వెళ్లాను. అతను నిద్రపోతున్నాడు. చెవులో అగ్గిపుల్ల పెట్టాను. ఖంగారు పడిలేచి ఆవులించి చప్పుడుకాని చిటికలేసి, నా ముఖాన్ని తన రెండు చేతులతో దగ్గరకు లాక్కున్నాడు మా యిద్దరి ముఖాల మధ్యా వాతావరణం గొప్ప పరిమళంతో బరువెక్కిపోయింది. అది సంపెంగ, మంచిగంధం, గులాబీ కలిపితే వొచ్చే సువాసన. ఆ దగ్గరతనం, ఆ వేడి - ఆ సౌందర్యం నే భరించలేకపొయ్యాను. ప్రతి రాత్రీ లోకంలోని కోటానుకోట్ల స్త్రీ పురుషులూ, దేనికోసమో వెతుకుతున్నట్లు, వొకళ్ళ పేదాలకోసం వొకళ్లు తడుముకుంటారు, ముద్దుపేరు చెప్పి. ఇంతమందీ వెదికేది, ఎక్కడో యథార్థమై వుండాలి! అదేమిటో నాకు తెలీదు. అతను ముద్దుకోసం నా నోరు వెదకలేదు. ఆ యథార్థం మా యిరువురి మనస్సులలోనూ ఆనాడు, వుండి వుంటుంది. అప్రయత్నంగా వెనక్కిలేచి నిలబడ్డాను. తన బొటనవ్రేలుతో చూపుడు వ్రేలిని నొక్కి నా చెక్కిలిమీద కొట్టాడు. చురుక్ మని తగిలి కొంచెం మండింది. తొందర్లోనే ఆ మంట పోయినందుకు దిగులుపడ్డాను. నా ప్రక్కనే కూర్చొని ఏవోకబుర్లు మొదలెట్టాడు. 'ఆపళంగా, పల్లకీలోంచి పెద్దభూతం... అగరొత్తులు వెలిగించి చెయ్యికాలింది...' నేను వింటూ నిద్రపోయ్యాను అక్కడే. 'పువ్వులు... మాంచి మాంచి టోపీలు... పులి... ఎయ్, వూరుకో... అమ్మదొంగా' అట్లాంటి మాటలు నిద్రలో వినిపిస్తూనే వున్నాయి నాకు. నిద్రలేచి చూస్తినికదా, అక్కడా లేడు. నే నింతవరకూ మళ్లా అతన్ని చూడలేదు.

---

ఐదు నెలలు గడిచాయి. ఆ రాత్రి ఉదయశంకర్ డాన్సు చూసి మావారు పదింటికి యింటికి చేరుకున్నారు.

'ఎట్లావుంది?' అన్నాను అన్నం వొడ్డిస్తూ.

'ఏం చెప్పను! ఇంద్రలోకం అంటూవుంటే అల్లావుంది. నిన్ను కూడా తీసుకెళ్లాల్సింది. అబ్బ, ఏం జనం తొక్కి డనుకున్నావ్. ఆ 'సిమ్‌కీ' పొట్టిగా అచ్చు పార్వతిలా తయారయి, ఏం ఆడిపోయింది! నాకు నిజంగా వాళ్ళతో లేచిపోదామనిపించింది. కాని నేను వాళ్ళ ట్రూపులోకి ఆఖరికి తబలావాయించేందుకేనా పనికిరాను... ఆవకాయ వద్దు... చాలు, చాలు.' నేను యీ వర్ణనలనీ, బొమ్మల్నీ

చూసి వూహించుకుని ఆనందపడాల్సిందే." ఏమీ మాట్లాడలేదు.

చెయ్యి కడుక్కుంటూ అన్నారాయన 'మరచిపొయ్యాను, మీ పద్మరాజుకూడా వొచ్చాడు డాన్సుకి. నాకు చాలా దూరంగా వున్నాడు. మధ్యలో నన్ను చూసి నవ్వాడు కూడా.'

'ఢిల్లీనుంచి వొచ్చాడన్నమాట'. ఏదో అనకపోతే ఎట్లా మరి!

'ఏమో? మేం మాట్లాడుకోలేదు. అతనితో అతని భార్యకూడా వుంది. తెర దిగినప్పుడల్లా ఆ అమ్మాయిని చూడడమే సరిపోయింది, హాల్లో జనానికి'

'నిజంగానా? అంత బాగుందేం?'

ఆయన నవ్వుకున్నారు.

---

ఈ విషయం నాకు కొత్తది. పద్మరాజు పెండ్లవుతుందన్న సంగతి నా వూహకే తట్టలేదు. అంత అందమైన పెండ్లామని వినగానే నాకు ఈర్ష్యబదులు జాలి కలిగింది. పాపం! ఆ పిల్లకి ఏం తెలుస్తుంది? అతను ఆ అమాయకత్వాన్ని కోల్పోయి, అందరిలా వ్యవహారకర్తగా మారిపోయివుంటాడు. ఆ రోజులు మళ్లా జ్ఞాపకానికొచ్చి బాధ కలిగించాయి. మా చిన్ననాటిదినాల్లో సూర్యోదయమే గొప్ప అదృష్టంలా తోచేది. తెల్లవారగానే ఎంతో వుత్సాహం, తత్తరపాటు, సంతోషం. వానకురిస్తే కాగితపు పడవల్ని నీళ్ళల్లో వొదిలి సప్తసముద్రాలలోకి నెట్టుకుని పొయ్యేదాన్ని. ఆ గాలి, ఆ చెట్లు, దుమ్ము, ఆకాశం - అన్నీ మా కోసం నిర్మించబడినట్టుగా వుండేవి. ఆ ప్రకృతికీ మాకూ ఎంతో బాంధవ్యం. ప్రతి వస్తువూ, ఎప్పుడో ఎరుగున్న దానిలా తోచేది. శరీరంలో శక్తులు కదిలి నాట్యం చేసేవి. ఈ లోకంలో సమస్యలు లేవు. మా ప్రయత్నం, ఆలోచనా లేకుండానే, మాకీ ప్రపంచరహస్యం అర్థమైంది ఆనాడు. అదేమిటి? ఇంక నాకు తెలీదు.

మరిప్పుడో? పెద్దదాన్నయ్యాను. సూర్యోదయంకోసం ఆవులిస్తూ కాచుకోడంలేదు. గ్రహణం పట్టినప్పుడు తప్ప చంద్రుడిని చూడను. వేసంగి వొచ్చిందంటే ఎంతో అవస్థ. చెమట. గజందూరంలో మనిషి వునికిని సహించలేను. చిరాకు. ఆ వీపు పేలడం, ఆ తడి తువాళ్లు - నాకు భయమేస్తుంది. పద్మరాజుని తల్చుకుంటేనే నా ముఖంలోకి వెనకటి చక్కదనం వొస్తుందేమోనని అద్దంలో చూసుకుంటా. కడుపులో గాభరాగా వుంటుంది. ముఖం బండబారింది. పెదవులు సుకుమారాన్ని పొగొట్టుకున్నాయి. కంటికింద బెదరించే ముడతలు, తల్లో లెక్కలేనన్ని తెల్లవెంట్రుకలు. ఇంతే జీవితం. ఆనాడు నేనూ అతనూ కలసి జీవించాం. ఈనాడు జీవితాన్ని ఆలోచిస్తూ, వితర్కించుకుంటున్నా. అబ్బ, భయమేస్తుంది. నాకు జబ్బుచేసి మూలుగుతుంటే ఆయన వింటూ కూర్చోడం. ఈ కక్షలు, ఈర్ష్యలు, పోటీలు, పట్టుదలలు - పోను పోను, దారి సన్నపడి, ఆకాశం చీకటైపోతుంది. వెనుక తెలుసుకున్న రహస్యం మళ్ళా దొరకదు. ఆ రహస్యాన్ని ఎట్లా ఆనాడు తెలుసుకున్నా కూడా చెప్పలేను.

పద్మరాజు నన్ను మోసంచేసి, తనే ఆ రహస్యాన్ని దాచుకున్నాడని నా అనుమానం. చీకట్లో కూర్చుంటే ఎవరో ప్రక్కన నిలబడినట్లు తిరిగి చూస్తా. కనురెప్పలమీద పెద్దబరువు వెలుగు. నా కళ్ళు భరించలేవు. శాలువా కప్పేసుకుంటా. కాని ఇదంతా నా భ్రమ కావొచ్చు. అతనుమట్టుకు నాలా మారి వుండకూడదూ? గడ్డం బిరుసెక్కి, కంఠం బొంగురుపడి, అసహ్యామైన మీసాల ముక్కలు - టూత్‌బ్రష్‌ని తారులో ముంచినట్లు - కుళ్ళుభావాలతో, తలనొప్పితో - అతను దేవలోకపు పురుషుడా? నా వూహ నిర్మించిన మహారణ్యంలో దోవ కనిపించడంలేదు. ఆనాటి రహస్యం తాలూకు వెలుగులు నా గుండెల్లో లేకపోలేదు. కాని అవి యీ అనంతమైన చీకటిని వెలుగు చెయ్యలేవు. అదే నా

దిగులు. ఇందులో రహస్యమైన సంతోషం తృప్తీ లేకపోలేదు.

---

నెల గడిచింది. ఆదివారం. మావారు పదింటికి బజార్నుంచి ఏవో తెచ్చి, నే అక్కడ లేననుకొని డ్రాయర్లో పెట్టారు. నేను వాటినిగురించి ప్రశ్నించలేదు.

'మళ్లా మీ పద్మరాజు కనిపించాడు' అన్నారు. నేను డ్రాయరుకేసి ప్రశ్నార్థకంగా చూశా.

'పరీక్ష ప్యాసయ్యాట్ట. రెండునెల్లలో ఉద్యోగం ఆర్డరు వొస్తుందిట....'

'బాగుంది. అబ్బ, ఎంతవాడయ్యాడండి. పోనీలెండి పాపం, అదృష్టవంతుడు. పెళ్లాంకూడా వుందా?'

'అబ్బే; పుట్టింటికి పంపేశాట్ట.'

'ఇప్పుడింతకీ ఎక్కడుంటున్నాడు?'

'వై.ఎమ్.సి.ఏ.లో సాయంత్రం టీకి రమ్మన్నాను. తప్పకుండా వొస్తానన్నాడు. నాలుగింటికే సిద్ధం చెయ్యాలి. ఇంకా ముగ్గుర్ని కూడా పిలిచాను. ఐస్‌క్రీమ్‌కి ఆర్డరిచ్చాను.'

'ఉప్మా' 'టీ' నువ్వే చెయ్యాలి...ఆరుగంటలకి సినిమా ప్రోగ్రాం కూడా పెట్టాం. నువ్వూ రావాలి..."

'నామాటకేంలెండి.'

---

మధ్యాహ్నం రెండుగంటలకే ఆయన నిద్రనుంచి లేచి కాఫీత్రాగి ఎక్కడికో వెళ్ళిపొయ్యారు. మూడింటిదాకా నాకు వంటింట్లోనే సరిపోయింది. పావుగంటలో స్నానంచేసి కొత్తచీర కట్టుకొని, హాల్లోకి రాగానే నా దృష్టి డ్రాయరుమీద పడింది, లాగి చూశా. అందులో కాగితంలో చుట్టిన అట్టపెట్టె వుంది. విప్పి, పైకి తీసి చూశా. ఒకటి బెంగాల్ కెమికల్ వాళ్ళ 'జుల్ఫీ' హేరాయిల్. నేను వెనక వాడిందే. గుప్‌మని వాసనకొడుతుంది. నా కంత యిష్టంలేదు. రెండోది చిన్న ఆకుపచ్చ రంగుపెట్టె. పైన పసుపురంగు లతలు చిత్రించి వున్నాయి. మధ్యలో '4711టాస్కా' అని వుంది. మూతతీస్తే అందులోని బొటనవ్రేలంత సైజుది సెంటుబుడ్డి. అది జర్మనీలో తయారైంది. పక్కన 'దాసేగౌండర్' కంపెనీ బిల్లు కూడా వుంది. సెంటుబుడ్డి ధర మూడున్నర. అప్రయత్నంగా సీలుతీసి వాసన చూసి, చీరకి రాసుకున్నా. అది సంపెంగ, మంచిగంధం, గులాబీ కలిసిన వాసన. నాకు ఆనాటి పద్మరాజు ముఖంలోని పరిమళం జ్ఞాపకానికొచ్చింది. కొన్ని పరిమళాలు కొందరు వ్యక్తుల్నీ, కొన్ని దృశ్యాల్నీ స్మరింప చేస్తాయి కాబోలు! హాల్లో కుర్చీలు, బల్లలు సిద్ధంచేశా. నే అల్లిన పువ్వులగుడ్డని టేబిల్ మీదవుంచి పూలతొట్టిని అమరుస్తూండగా, వీధిలో అడుగుల చప్పుడు, కంఠాలు వినిపించాయి. చప్పున లోపలికి వొచ్చాను. తలుపు సందులోంచి చూస్తూనే వున్నా - మావారు వొక కళ్ళజోడు వ్యక్తిని 'కమిన్ పద్మరాజు' అని కుర్చీలో కూలెయ్యడం.

నేను గదిలో కెళ్ళిపోయి మంచమ్మీద దొర్లి లోపల నవ్వు ఆగక చీరకొంగుని నోట్లో కుక్కుకున్నాను. ఆ వొచ్చినాయన పద్మరాజు కాడు. అసలెక్కడా ఆ పోలికే లేదు. ఇంతలో వారు లోపలికొచ్చారు.

'లే, లే, అన్నీ సిద్ధంచేశావా? నువ్వుకూడా వోసారి కనవడు' అన్నారు. నాకింకా నవ్వు ఆగడంలేదు.

'ఎందుకు నవ్వు?'

'ఈ రథాన్ని ఎక్కడనుంచి తోసుకొచ్చారు? ఈయన పద్మరాజు కాడు'.

'పేరు పద్మరాజే!'

'ఆ పేరుగలవాళ్ళు ఎందరుండ కూడదు?'

'చంపేశావ్. ఇప్పుడొచ్చిన ప్రమాదంలేదు, పోనీ మరో కొత్త స్నేహితుడు దొరికాడనుకుంటా' అని నవ్వుకొని బైటకెళ్ళిపొయ్యారు.

గంటదాకా వారిసంభాషణ వింటూనే వున్నాను, కళ్ళజోడు పద్మరాజు ఏవో ఆగ్రా,

తాజ్‌మహల్‌ను గురించి కబుర్లు చెబుతున్నాడు. ఐదుగంటలు దాటింది. అంతా సినిమాకని ప్రయాణమయ్యారు. మా వారు హాల్లో డ్రాయరు తీసి చూడడం నే చూశాను. సెంటుబుడ్డికేసి చూసి 'ఇదెవరబ్బా, విప్పింది... ఓహో- నేనే తీసివుంటాను' అనుకుని,మళ్ళా అందులో పెట్టేసి వెళ్ళిపొయ్యారు.

సెంటుబుడ్డి విషయం చూస్తే ఆయనమీద నాకు చాలా కోపం వొచ్చింది. ఆయన, అతన్ని నిజంగా పద్మరాజుని నమ్మినాతో చెబుతూ వొచ్చారా, లేక నన్ను మోసంచేసి, అంతా కల్పించి బాధపెట్టాలని సంకల్పించారా, నాకు తెలిసిందికాదు. నన్ను మానసికంగా శిక్షించాలని ఆయన సంకల్పమే ఐతే, ఆయనే పొందారు విజయాన్ని.

ఆయన్ని నమ్మాలో, నమ్మకూడదో ఎట్లా తెలుస్తుంది? పైగా పసిపిల్లాడిదగ్గర నుంచి ముసిలి తాత దాక స్త్రీని నమ్మకూడదన్న గోషే కదా!

తలిరాకు జొంపముల సందుల
త్రోవల నేలవాలు తుహిన కిరణ
కోమల రేఖవా! పువుదీవవో!
వెలదీ యెవ్వతెవు నీ పవిటపీవని లోన్!

ఎలదేటి చిరుపాట సెలయేటి కెరటాల బడిపోవు విరికన్నె వలపు వోలె
తీయని మల్లెపూదేనెసోనల పైని తూగాడు తలిరాకు దోనె వోలె
తొలిప్రొద్దు తెమ్మెర త్రోవలోఁ బయనమై పరువెత్తు కోయిల పాటవోలె
వెల్లువలై పారు వెలఁది వెన్నెలలోన మునిగిపోయిన మబ్బు తునక వోలె!.

కృష్ణశాస్త్రి

Pediatric and Adolescent Care Associates

## Ravi S. Chennapragada, MD, FAAP

Board Certified in Pediatrics
Experienced and individualized care

Daytime, evening, or weekend appointments available


On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation
Most insurance plans accepted

Attending pediatrician at:
Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center ▪ JFK Medical Center
Somerset Medical Center ▪ Muhlenberg Regional Medical Center

▪ Two convenient locations ▪

676 Route 202-206 North, Building 2
Bridgewater, New Jersey
(908) 927-1155

1667 Oak Tree Road
Edison, New Jersey
(732) 205-0020



**Raja Kanukollu**
**Broker Associate**

**Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?**

**Put experience to your advantage..... Call Raja!**

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a *FREE* Market Analysis....just 20 minutes of your time!

Century 21 Real Estate for Your World

**John Anthony Agency**
**1815 Oak Tree Road**
**Edison, NJ 08820**

**Office: (732) 906-2300, x13**
**Cell: (732) 762-1076**
**rajaedison@hotmail.com**

***Meet Rajagopal Kanukollu.........***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

**Madhavi V. Kadiyala D.D.S.**

General & Cosmetic Dentist

**DENTAL ILLUMINATIONS**

660 Princeton Meadows Shopping Center
Plainsboro Road, Plainsboro, NJ 08536
(Next to Asian Food Market)

***Modern Facility With State Of The Art Equipment***

**Digital Radiography:** Fast & Safe X-rays With Less Radiation
**Preventative Care:** *Oral Hygiene, Sealants, Fluoride & Bad Breath (Halitosis) Treatment*
**Oral Surgery:** Surgical & Non-Surgical Extractions
**Endodontic Therapy:** *One Visit Root Canals Using Rotary Prosystem for Speed & Accuracy*
**Periodontal Therapy:** Soft Tissue Management with Prodentec Ultrasound Scalers
**Prosthetic Dentistry:** Metal Free Partials, Complete Dentures & Night Guards
**Cosmetic Dentistry:** *Teeth Whitening (In Office & Take Home Bleaching Products), Old Metal Fillings Replaced with White (Non-Mercury) Restorations, Bonding, Veneers, Porcelain Crowns & Bridges*

- **Affordable Quality Dental Care For Entire Family**
- **Special Courtesy For Patients Without Insurance**
- **Gentle Care for Sensitive Patients**
- **Personalized Care for All Ages**
- **Most Insurance Plans Accepted**
- **Senior Citizens Discount**

**New Patients Welcome**

Emergency, Evening & Weekend Appointments Available


**609-275-9688**

***Picture Is Worth a Thousand Words But Your Smile is Worth Much More***

**VENKAIAH DAMA MS PE. CLU. ChFC**

143-02 45ᵗ AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

**(In Financial Services since 1976)**



**TAX SAVINGS and/or DEFERRALS**

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES

# తెలుగు కథా సాహిత్యంలో 'ప్రేమ' కథలు

- విహారి



"కథలంటే పైపైని ఉన్నాయ నుకున్నావేమో. అవి కల్పించడానికి చాలా గొప్ప ప్రతిభ వుండాలి. వాటి విలువ తెలుసుకోవ డానికెంతో పరిజ్ఞానం ఉండాలి. అవి చెప్పడా నికెంతో నేర్పుండాలి. కథలు కళ్లకు వెలుగిస్తాయి. బుద్ధికిపదును పెడతాయి. మనసుకి ఉత్సాహము, ఉల్లాసము కలిగిస్తాయి"

''తెలుగు కథకులలో ఆయన 'కథకచుునాహారీ''' అని కనకప్రవాసి గారిచే ప్రశంసింపబడిన, జగమెరిగిన తెలుగు కథాచక్రవర్తి - శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారి ఉద్ఘాటన అది!

మరి కథ రాయడమే ఆషామాషీ కాదనుకున్నప్పుడు, ఇక ప్రేమ కథ గురించి చెప్పాలా?!

సామాన్యులు అనుకునేటట్లు ప్రేమకథ రాయడం అంత నల్లేరు మీది బండి నడకేం కాదు.

ప్రేమ అనగానే స్ఫురించేది - స్త్రీ పురుష సంబంధం.

నిజానికి - తల్లీకొడుకు, తల్లీకూతురు, తండ్రీ కొడుకు, తండ్రీ కూతురు, అన్నా చెల్లీ, అక్కా చెల్లీ, అక్కా తమ్ముడూ, భార్యాభర్తా, ప్రేయసీ ప్రియుడూ - ఇలా అనేక స్త్రీపురుష సంబంధాలు. ఒక్కొక్క సంబంధానికీ శతకోటిపేర్లు. మమత, మమకారం, ఆప్యాయత, అభిమానం, అంతఃకరణ, అనురాగం, అనుబంధం,... 'ప్రేమ'... ఇలా... వీటన్నిటా ప్రేమ ఒక అంతర్ధ్వని!

మరి ప్రేమకథలు అంటే? -

ఒక working definition ఇచ్చుకొనేటప్పుడు కొన్ని తరహా కథల్ని మాత్రం - ప్రేమకథలుగా వర్గీకరించుకుంటాం.

భార్యాభర్తల మధ్య దాంపత్య (సాంసారిక) ప్రణయం ఇతివృత్తంగా సాగేరచనలు. ఇవి ఒక తరహావి.

ప్రేయసీ ప్రియుల మధ్య ప్రేమ ఇతివృత్తంగా సాగేవి - ఇవి రెండవ తరహా రచనలు. వీటిలో మళ్లీ - వివాహం అయిన స్త్రీయో, పురుషుడో వివాహేతర సంబంధానికి ఉవ్విళ్లూరుతూ వుండేవి. 'వాంఛ' చుట్టూ పరిభ్రమించేవి కొన్ని. మరి కొన్ని అవివాహితులైన యువతీ యువకుల్లో ప్రేమావిర్భావం, దాని విచ్ఛిన్నం లేదా సాఫల్యం పరిధిలో తిరిగేవి. వీటన్నిటి మధ్యా 'ప్లెటోనిక్ లవ్' (అమలిన శృంగారం)లోని సూక్ష్మ ప్రకంపనల చిత్రణ. అదొక ప్రత్యేక ఫణితి!

ప్రేమ ఎప్పుడూ ఒక మధురభావన. అది మనిషి గుండెని ఊపివేసే అంతర్లయ. ఒక అంతర్జ్వాల. ఒక వినిపించీ వినిపించని రాగం. పాడని

పల్లవి. మోయలేని హాయి. చితీచింతనల మధ్య అనిర్వచనీయబోధి. ప్రేమ జనించిందా అది మనిషిని ఊపిరి సలపనివ్వదు. ఆకలీ నిద్రా వుండవు. ప్రకృతి వింతవింత వర్ణాల్లో సోకుబోయి కళ్లు బైర్లుకమ్మేటట్లు చేస్తుంది. మనిషిని 'నభయం... నలజ్జ...' స్థితిలోకి నెట్టుంది. రోజూ చేస్తున్న పని పనికిరానిదై పోతుంది. రోజూ చూస్తున్న దృశ్యం అప్రధానమయిపోతుంది. కాలం గడవదు. అలాగని ఆగిపోదు. ఆలోచనల్లో, తపనలో పరిగెత్తుతూ వుంటుంది. ప్రేమ వినా జీవితానికి అర్థంలేదనిపిస్తుంది. జీవనం నిస్సారమనిపిస్తుంది. జీవిక పట్ల ఉదాసీనత, నిర్లక్ష్యం ఏర్పడతాయి. అబ్బో... అదొక పెద్ద అవస్థ! ఒక ఉప్పెన, ఒక ఉద్వేగం, ఒక ఉత్తేజం! దేహాన్ని స్పర్శిస్తూ-వేడో, చల్లదనమో, ఆహ్లాదమో ఆనందమో-తెలియని నిర్వేదంలో, నిట్టూర్పుల్లో ముంచుతూ వుంటుంది! రామరాజభూషణుడన్నట్టు - 'ఉసురను, కన్నుమోడ్చు, తలయూచు, తలంచు, నగుం, జెమర్చు...' వంటి స్థితిలోకి పోతుంది పరిస్థితి!

అయ్యా, ఇదంతా ఎందుకంటే,

అదిగో - వివాహితులు కానీ, అవివాహితులు కానీ ఒక మనిషి పైన తెలిపినట్లు మనస్తత్వ తత్వ, వర్తనాది, చిత్త వికార విభ్రమ విలోమాలకు లోనయినప్పుడు జీవన పట్టంకంలోని ఏ పార్శ్వంనైనా (కడకది రసాభాస యినా సరే!) చిత్రించిన కథని మనం 'ప్రేమ కథ'గా అనుకుందాం; అని వివరణ ఇవ్వడానికి!

అసలు ప్రేమ కథ రాయని తెలుగు రచయితలు అరుదు!

ఆధునిక తెలుగు కథానికకు ఆద్యుడైన గురజాడ వారి కథల్లో 'మెటిల్డా'నే తీసుకున్నా - ముసలిపులి (భర్త) రెండో భార్యపట్ల ప్రేమరాహిత్యం, అనుమానం లేక కాలేజీ విద్యార్థి అవ్యక్తప్రేమ చూపు - ఫలితమే మెటిల్డా ఆ విద్యార్థికి దీనంగా రాసిన ఉత్తరంగా పర్యవసించింది.

స్త్రీ చైతన్యాభిలాషి, కథాసంచలనం - చలం గురించి ప్రత్యేకంగా చెప్పాలా? చలం ఉత్తమోత్తమ కథ - ప్రతీకాత్మక కథ - 'ఓ పువ్వు పూసింది' లో ప్రేమే కదా అంతర్లయ, అంతర్ధ్వని! అలాగే, చలం కథ 'యవ్వనవనం' ఉంది. నాటకంలో వేషాలేసే 'ఆమె' పట్ల ఆకర్షణ కుర్రాడికి. ఆమె అతని కలల రాకుమారి, దేవి! కానీ, ఆమె నాటకాలరత్తి! ఇతని బావకీ ఆమెకీ సంబంధం వుంది. అక్క చీరెని ఆమెకిచ్చాడు బావ. 'అక్క- నాకుటుంబానికి, నా వంశానికి, నా గౌరవానికి, నా జీవితానికి పెనవేసుకున్న అక్క! అక్క ఒంటిని, ఘరానాని, పాతివ్రత్యాన్ని పెనవేసుకుంది ఆచీరె. అక్కమీద నాకు ద్వేషముండనీ, నా అక్కతోటి, నా అక్క చీరెతో ఆమె సమానమెట్లా అవుతుంది. ఆమెకూ, నాకూ మధ్య వుత్త అర్థంలేని ప్రేమ, అవసరం లేని వుత్త ప్రేమ' ఇదీ ఆలోచన. వెళ్లి 'అక్కయ్య చీరె తీసుకురమ్మంది' అని అడిగాడు. ఆమె ఇచ్చేస్తుంది. "అతని వైపు చూడకుండానే రైలు వైపు వెళ్లిపోయింది!" కథలో సందేశం వివరిస్తూ ఇలా అంటాడు, "ఈ ప్రేమనే ఐశ్వర్య వంతులకీ, రాజకుమారులకీ లేక జానపదులకీ, కర్షకులకీ అంటకడితే - మీకు చాలా సహజంగా అందంగా కనిపిస్తుంది. లేని అందాలు కూడా కల్పించుకుంటారు, సులభంగా. కాని మామూలు మట్టిస్త్రీకి... ఏ అవసరమూ, అంశాలేని ప్రేమ వుందంటే నమ్మడం కష్టం. మన జీవిత సూత్రాల క్రింద, మన ఆధిక్యతా భావం కోసం నిజమని నమ్ముతున్న విలువలు తారుమారవుతాయి!" ఇదే కథముగింపు.

ప్రేమ అనేది ఒక విశ్వవ్యాపనమైన మధురోహ, భావనాకేళి, అనుభూతిహేల! ప్రేమ ఒక ఏడుపాయల జడ! అల్లటం, అల్లకుండా వదిలేయటం- రెండూ కూడా కష్టసాధ్యమైన పనులే మరి! ఉత్త ఆకర్షణకి, ప్రేమభావనకు లోనైన కుర్రాడుకూడా - చూడండి, కడకు ఆ ప్రేమని 'ఉత్తప్రేమ' అని తీసిపారేశాడు. ఇదే జీవన వైరుధ్యం. అందుకే, ప్రేమ కొండొకచో child play కూడా అవుతుంది!! infatuation!!!

జాతి కథకుడు మల్లాది రామకృష్ణ శాస్త్రిగారి 'తాతగారి కథల్లో, సానిపాప కథల్లోనూ శృంగారమే ప్రధానరసం' - అన్నారు ఆరుద్ర. 'సినీవాలి' కథలో పినతల్లి కూతురు కాపరం నిలపడానికి ప్రేమిస్తుంది మంజరి. 'కులాసా' కథలో అక్కా బావలకు ప్రేమవిధానాలు నేర్పుతుంది మరదలు.

కొడవటిగంటి కుటుంబరావు ఎంతగా తరతరాల మధ్యతరగతి మనస్తత్వాన్నీ, హేతురాహిత్యాన్నీ, అసహ్యించుకుంటూ, వారిధోరణిని నిరసిస్తూ శతాధిక కథలు రాసినా, ప్రేమ, ప్రణయం, దాంపత్యాలపై ఆర్థిక పరిస్థితుల ప్రభావం ఏ విధంగా వుంటుందో 'విమోచనం' 'మారిన జీవితం' వంటి కథల్లో చిత్రించారు.

బుచ్చిబాబు దగ్గరకొచ్చేసరికి, కథల్లో ప్రేమ తత్వం, చిత్రణ పుష్పించి, ఫలించటం చూస్తాము. బుచ్చిబాబు కథకుడుగా కూడా ఆదర్శమానవతావాది. అందుకనే, ఆయన కథల్లో - ఆదర్శ ప్రేమకే పెద్దపీట. రాయప్రోలు వారి అమలిన శృంగారానికి కథాకల్పన కావించిన ప్రతిభామూర్తి - బుచ్చిబాబు. 'నన్ను గురించి కథ వ్రాయవూ' 'పొగలేని నిప్పు' వంటి కథలు ఈ కోవకు చెందినవే. 'నన్ను గురించి కథ వ్రాయవూ' కథలో నాయకి కుముదం పాత్ర స్వరూపస్వభావాల చిత్రణలో బుచ్చిబాబు సౌందర్యాన్వేషణ ఎత్తిపోతలలా జాలువారుతుంది. సన్నివేశానికి ఆర్ద్రత కూర్చి, ప్రేమభావనకు ఔచిత్యమూ, ఉదాత్తతా కల్పించటం బుచ్చిబాబుకే సొంతమైన ప్రజ్ఞగా భాసించిందీ కథలో. కథముగింపు చదవండి. హాస్పిటల్. ఆమె చేయిపై అతను చెయివేయబోయాడు. ఆమె చెయిలాక్కుని దుప్పట్లో దాచుకుంటుంది. "నువ్వెందుకు పెళ్లి చేసుకోలేదో నాకు తెలుసు. నా కోసం. నాకు నిర్విచారం. కాని నువ్వు మాత్రం.." అని ఏమో చెప్పబోయి కళ్లుమూస్తుంది. జీవన తాత్త్వికతలో రేఖామాత్రం ప్రేమని నాయికా నాయకుల్లో మూర్తిమంతం చేయటం - అంత సులువైన విషయం కాదు. అమూర్తభావాలను అక్షరాల కూర్పుతో అర్థస్ఫూర్తి కల్పించిన మేటికలం బుచ్చిబాబుది. ఆయన కథల్లో "నిరంతరత్రయం' 'మేడమెట్లు' 'పశ్చాత్తాపంలేదు' వంటి రచనలు - బుచ్చిబాబే చెప్పినట్లు మళ్లీ మళ్లీ చదివించే ఖండకావ్యాలు! 'పశ్చాత్తాపంలేదు' ఒక చిత్రమైన మానసిక వైరుధ్యం మీద ఆధారపడిన కథ. స్త్రీ పురుషులు సహజమైన పరస్పరాకర్షణకు లోనై, మళ్లీ ఆ ఆకర్షణని ఆమోదించలేక ఒకరికొకరు అసత్యాలు చెప్పుకుంటారు. ఆమె వివాహిత. అతడు వివాహితుడు. ఇద్దరూ అవివాహితుల్లా అబద్ధమాడుకుంటారు. చివరికి వాస్తవం తెలుసుకుంటారు. ఇద్దరికీ ఆ 'దగా' గురించి పశ్చాత్తాపం లేదు! ప్రేమలో అవకాశవాదమా, కపటమా - ఆలోచనీయమైన కథాంశం! బుచ్చిబాబు కథలన్నీ తరగని ప్రేమగనులు! దంపతుల మధ్య చిన్న ప్రహసనంలా సాగే 'తనను గురించిన నిజం' చూస్తే, రామ్మూర్తి (కల్పిత) ఊహా సుందరి ప్రియభారతి ఉత్తరాలు ఎంతో ఆహ్లాదంగా, ఆనందంగా నడుస్తాయి. భావుకభావ్యమానమైన తియ్యని సెలయేటి జాలులా సాగుతుంది రచన. బుచ్చిబాబు ముద్ర - శైలీ శిల్పం పడుగుపేకల్లా కలిసి - చదువరిని ఉల్లాసంలో తేలుస్తుంది. ఇక '4711 టాస్కా' అనే కథ గురించి చెప్పను. చదవండి ఈ సంచికలో -

నిరంతర సత్యాన్వేషిగోపీచంద్. అద్భుతమైన సామాజిక స్పృహతో - 'ధర్మవడ్డీ' వంటి అజరామరమైన కథని తెలుగు వారికిచ్చారు. గోపీచంద్ 'కార్య శూరుడు' అని ఒక చిత్రమైన ప్రేమకథరాశారు. శిశిర కుమారబాబు, తిలకం ప్రేమించుకున్నారు. ఇతి తెలుసు తిలకం భర్త వెంకయ్యకు. ఆమె శి.కు.బాబుతో గడపిన 'మధుర' క్షణాల్ని గురించి ఆలోచించుకుంటూ, తన ప్రస్తుత జీవితంతో పోల్చుకుంటూ విచారంలో మునగటాన్ని గమనించి, చాకచక్యంగా శి.కు.బాబు తాను లేనప్పుడు నాలుగు రోజులు తన ఇంట్లో

తిలకంతో మళ్ళీ గడిపే అవకాశం కల్పిస్తాడు వెంకయ్య. ఈ నాలుగు రోజుల పరిచయంతో ఆమెవైపు దిగిపోయింది. శి.కు.బాబు ఎంత సామాన్యమానవుడో, దుర్భర పురుషుడో, అతని కవిత్వం, ఎంతపనికి మాలినదో ఆమెకు తెలిసింది. అతని పద్యాలకంటే, వెంకయ్య ఫ్యాక్టరీలో రాసే ఎకౌంట్లే ఉపయోగకరమైనవని ఆమె గ్రహింపుకి వస్తుంది. ఈ సారాంశాన్ని శి.కు.బాబుకు తానే విడమర్చి చెప్పి పంపిస్తాడు వెంకయ్య! ఊహావేరు, వాస్తవ జీవితం వేరు! ఒకటి రంగులకల, రెండవది బతుకువల!!

విలక్షణమైన తొమ్మిది కథలు మాత్రమే రాసి, తెలుగు కథా సాహిత్యంలో లబ్ధప్రతిష్ఠులైన రచయిత బుర్రా వెంకట సుబ్రహ్మణ్యంగారు. వీటిలో మరీ విలక్షణమైన ప్రేమకథ 'పారిస్'. కథకుడు పర్యాటకుడుగా పారిస్ వెళ్లాడు. ఫ్రెంచిపిల్ల రేనీతో పరిచయమవుతుంది. ఆమె కొంచెం ఫాస్ట్. ఫిలిప్ అనే బాయ్‌ఫ్రెండ్ వున్నాడు. కానీ కథకుడు, రేనీ-ఇద్దరి అభిరుచులూ కలిశాయి. ఇతనామె స్నేహాభిలాషి మాత్రమే. కానీ రేనీ ఇతన్ని గాఢంగా ప్రేమించింది. అతనికి తెలుసు. ఉన్నట్టుండి లండన్ వెళ్లిపోతాడు. ఆమెని తలచుకుని ఏడుస్తాడు. ఆమె పట్ల అతని జాలీ, సానుభూతీ, విచారం, ఆవేదన, ఆందోళన - అతని గుండెని విలవిలలాడిస్తాయి. "జీవించే ప్రతి జీవికీ రెండు పరస్పర వ్యతిరేకమైన మనోగుణాలుంటాయి. ఒక మనోగుణానికి జీవిత పరిస్థితులతో మైత్రి. రెండవ గుణానికి జీవిత పరిస్థితులతో వైరం'' అన్న వ్యాఖ్యలతో కథ ముగుస్తుంది. దేశభాషలకూ, కులమతాలకూ అతీతమైన ప్రేమభావనకు స్వచ్ఛమైన కథాత్మక చిత్రణ., 'పారిస్' కథ. దేశీయత - విదేశీయత, వాస్తవికత - ఊహాజనిత ఆవేశచిత్రం - వీటి నిఖార్సయిన కలగలుపుని "పారిస్" కథలో చదివి ముగ్ధులు కావాలి పాఠకులు!

పేరడీ సూరీడు, సాహితీ చంద్రుడు - జరుక్ శాస్త్రి తెలుగు నుడికారంతో తెలుగు కథా, సాహిత్యాన్ని కూడా సుసంపన్నంచేసిన ఘనుడు. 'శృంగభంగము' కథలో వస్తువు ప్రేమాలంబనమైనదే. అద్భుతమైన పాత్రచిత్రణ. అన్నపూర్ణ వితంతువు. భావుకురాలు. బాగా చదువుకుంది. ఆనందం - కవి, భావుకుడు, బుద్ధిజీవి, నిష్కపటి. ఆమె ఆనందాన్ని ప్రేమించింది, గౌరవించింది, లాలించింది. కథ చివరికొస్తుంటే, చెప్తుంది. "నా ప్రేమకు, గౌరవానికి జాలీ, సింపతీ మూలాధారం. ఈ సంఘం దేశం నీలాంటి వాణ్ణి ఎలా నలగ్గొట్టుతుందో తెలుసు.'' డబ్బులేకపోతే నెగ్గుకురాలేవు. అదీ జాలి. అదీ సింపతీ. నువ్వు గొప్పవాడివి కావాలి.'' ఇలా... ఇలా... ఆనందం ఆత్మహత్య చేసుకున్నాడు. "నీ ప్రేమ ఎంత మధురమైనదో, నీ జాలి అంతబాధాకరం. నీ సుధాజ్వాలలో నేను అమృతమూర్తిని కాలేకపోయాను... జీవితమే ఒక పీడకల....'' అంటూ ఉత్తరం!! ఆలోచనాత్మకమైన శైలీ శిల్పాలతో కథనడిపారు జరుక్‌శాస్త్రి. 1941 నాటి కథ!!!

ఎన్.ఆర్.చందూర్ గారి పేరు ఆ తరం పాఠకులకు బాగా తెలుసు. మాలతీచందూర్ గారి భర్త. ఆయన రాసినకథల్లో కథారచయిత మధురాంతకం రాజారాంగారు తన 'కథాయాత్ర'లో 'దారిదీపాలు' శీర్షిక క్రింద ప్రత్యేకంగా ప్రశంసించిన 18 తెలుగు కథల్లో 'మంగుళూరు మెయిల్' కూడా ఒకటి. 'మంచి కథకు కాలదోషం పట్టదు' అన్నారు వారీ కథ గురించి!

1953లో జరిగిన (రెండోసారి) ప్రపంచకథానికల పోటీకి తెలుగు నుంచి ఆంధ్రపత్రిక ద్వారా నలుగురి కథలు ఎంపిక చేయబడినై. (పు.సు.శర్మ, తెన్నేటి సూరి బొమ్మిరెడ్డిపల్లి సూర్యారావు, హితశ్రీ). హితశ్రీగారి అద్భుతమైన ప్రేమకథ 'గులాబీ పువ్వు - సిగరెట్టు'. ఆనందరావ్ డాక్టర్. కార్లో హైదరాబాద్ నుంచీ నెల్లూరు వెళ్తున్నాడు. దారి మధ్యలో టాక్సీ చెడిపోయింది. కుగ్రామం. దారి

పక్కనో ఇల్లు. ఒక ముసలాయన, ఆయన కూతురు వసంత. ఆతిధ్యం ఇచ్చారు. హఠాత్తుగా ముసలాయనకి హార్ట్ ఎటాక్. వైద్యం చేశాడు, ఆనందరావ్. ఆమె ఎంతో ఋణపడివున్నానని కృతజ్ఞతలు చెప్పింది. మాట కలిసింది. ఆమె చిత్రకారిణి. భోజనం అయిన తర్వాత తన చిత్రాలు చూపింది. అందులో ఒక చిత్రం అడిగి తీసుకున్నాడు. ఒక గులాబీపువ్వు వికసించబోతున్న మొగ్గ, సాలెగూడు, కీటకాలు, రెమ్మలు. టాక్సీబాగయింది. సెలవు తీసుకున్నాడు. ఉపకారానికి ఆమె కృతజ్ఞతలు. ఆనందరావులో ఏదో చెప్పలేని ఆనందానుభవం. మనిషంటే వేరే ఆలోచనలు, అభిప్రాయాలు. ఆమాట ఆమెతో అనేస్తే...? అమ్మో..." అనకూడదు. ఈ రాత్రి అజరామరం. ఈ కాంతికి నీడలేదు. ఈ మధుర సంగీతంలో ఏ అపశ్రుతీ రాకూడదు" అనుకుంటాడు! ఒక sublime thought దానికి ఉత్తమ మానవతా విలువల జోడింపు. ప్రేమ ఒక స్వర రాగఝరి అనేది అందుకేగా మరి!!

రాజారాం గారి 'కమ్మతెమ్మెర' కూడా అలాంటి మధుర భావనకు రూపకల్పనే. శేషాద్రి పెళ్లి జరిగిపోయింది. రెండు మూడు రాత్రులుగా నిద్రలేదు. గాలిబాగావీచే వసారాలో మంచం వేయించుకున్నాడు. నిద్ర ముంచుకొస్తోంది. కాని చలి. దుప్పటి లేదు. చేసేది లేక కాళ్లను కడుపులోకి తీసుకుని, చేతుల్ని రొమ్ముపై దాచుకుని, మాతృగర్భస్థ శిశువులా ముడుచుకుపోయాడు శేషాద్రి. మగతనిద్రలో ఉలిక్కిపడిలేచాడు. శాలువా కప్పి ఒక ఆకారం చీకటిలోకి జారిపోసాగింది. చేతికి జడ దొరికింది. జడలోని చేమంతులు నాలుగుమాత్రం చేతిలోచిక్కి, జడా జారిపోయింది. అర్థమైంది. 'మనసిచ్చి మనసుపుచ్చుకోగల అర్ధాంగి కోసం వరపడగా, భగవంతుడు తనకిచ్చిన వరాలు!' ఎంత చక్కటి కథో. రాజారాంగారి వందల కథల్లో ఈ కథే నా కత్యంత ఇష్టమైనది!

తిలక్ 'ఊరిచివరిఇల్లు' చక్కని ప్రేమసరస్వతి పారే త్రివేణీ సంగమం వంటిది. ఇచ్ఛాపురుపు జగన్నాథరావు గారి కథల్లో 'మనిషీ -మమత'లో దంపతుల మధ్య ప్రణయ కోపాలూ, తాపాలూ, మూడోమనిషి ప్రమేయంతో కలిగే కినుకలూ, మూతిబిగింపులూ - 'సిగరెట్ ఎందుకు మానేశారు. అమిత కోసమేనా?' అని భార్య ఆరాతీయటం; చివరికి భార్యే అతనికి సిగరెట్ అందిస్తూంటే, 'ఎందుకిలా?' అని అతనడిగితే 'నేను సుజాతను - మీరు జగన్. అందుకూ!' అనగలగటం - అంతా అనురాగ ప్రసారం! అతను 'అవును... ఆమె సుజాత, నాది' అని అనుకోవటం! ఎంతగడసరితనం - ఇద్దరిలోనూ. ప్రణయసాఫల్యం అక్కడే ద్యోతకమయ్యేది!

ఆర్.యస్.సుదర్శనంగారి 'మధురమీనాక్షి' అటు జీవన తాత్త్వికత, ఇటు మాంత్రిక వాస్తవికత వీటి మధ్య ప్రేమ - ముప్పేటగా సాగిన గొప్పకథ. ప్రేమలోని వేదన, సంవేదన - వీటి ధ్వనీ, ప్రతిధ్వనీ కొన్ని తెలుగు కథల్లో అనిర్వచనీయమైన మాధుర్యవిషాదాలతో చిత్రించబడినై. ఉదాహరణకి పి.లీలగారి 'దీపంపురుగులు' కథ. 'బాగామారిపోయావ్... మారని నువ్వూ నేనూ ఒకటే కానీ, మారిన నువ్వూ నేనూ ఒకటి కాలేము. ముందుగా వెళ్ళిపోతున్నా. మారని నీ కోసం ఎదురు చూస్తూంటా, పైబికాల్లోంచీ...' అని బావకి ఉత్తరం రాస్తుంది హేమూ.

వీరాజీ 'రీగారీగా' అని రష్యా నేపథ్యంలో మంచి ప్రేమ కథ రాస్తే, టి.సంపత్‌కుమార్ 'లియోసా' కథ చైనా నేపథ్యంలోని చక్కటి ప్రేమకథ. యుగయుగాల భారతీయ ఆత్మకు కథాగుళికలాగా ఎన్నెల్, కెప్టెన్ కర్రిశివాజీ అనే జంటరచయితలు 'బూమెరాంగ్' అనే అతిగొప్ప ప్రేమకథని రాశారు. ఒక అమెరికన్ యువతి కేథరిన్, ఒక అచ్చతెలుగు అబ్బాయి ప్రసాద్- ఈ కథలో జంట. ఇద్దరూ ఒకర్నొకరు వలచి, వలపించుకున్నారు. ఆమెని అమాలాపురం తీసుకువచ్చి, భారతీయ సంస్కృతి,

తెలుగు వారి సంప్రదాయాలు, ఆచారాలు అన్నీ ఎరుకచేస్తాడు. చాలా చోట్ల పర్యటిస్తారు. ఆమె ముందుగా అమెరికా తిరిగివెళ్తుంది. ప్రసాద్ తర్వాత చేరుకుంటాడు. చివరికి ఆమె అతన్ని పెళ్లి చేసుకోడానికి అంగీకరించదు. "ప్రేమ, పెళ్లి, సెక్స్ - అనేవి వేరువేరు పదాలు మాకు. మీకలా కాదు. అవి మూడూ ముడిపడేవుంటాయి. భార్యా భర్తల బంధం ఎంతో ఉన్నతంగా, పవిత్రంగా భావిస్తారు మీరు. సంస్కృతిలో, ప్రేమను పంచి ఇవ్వడంలో మేము మీకంటే వో రెండు శతాబ్దాలు వెనుక ఉన్నామనిపిస్తుంది. నిన్ను పెళ్లి చేసుకుని జీవితాంతం గిల్టీ కాన్షస్‌తో కొట్టుకోలేను..." అంటూ వెళ్లిపోతుంది. భారతీయ వివాహవ్యవస్థమూలాలూ, ఆ వ్యవస్థాచక్రంలో మనుషుల విశ్వసనీయత, వారి ప్రవర్తనను శాసించే భావజాలం - వీటన్నిటిమధ్య భారతీయ కుటుంబ జీవన విధానం - ఇన్ని సూత్రాల్నీ ఒక్క చోటికి చేర్చి ఎంతో హేతుబద్ధంగా, శిల్పనైపుణ్యంతో ఈ కథ చెప్పారు, రచయితలు. తెలుగులో వచ్చిన శతకోటి ప్రేమకథల్లోని సహస్ర గొప్ప కథల్లో - ఈ కథకి సాటిగా నిలిచే కథ - లేదు, లేనే లేదు, లేదు గాక లేదు! ఈ రచయితలిద్దరు ఎవరో చాలామందికి తెలీదు. నాకూ తెలీదు!! (చిరునామా కూడా లేదు. ప్రయత్నించినా దొరకలేదు).

స్వామి 'ఆగామివనంతం'. ఆవుల మంజులత 'నిన్ను ప్రేమించలేదు', యద్దనపూడి సులోచనరాణి 'ఐలవ్యూ', జానకీబాల 'కొవ్వొత్తి', జ్యేష్ఠ 'ముఖేష్ పాట'; ధేనువకొండ శ్రీరామ మూర్తి 'ముఖముల్ గులాబీ'; వేదగిరి రాంబాబు 'సముద్రం'; కల్యాణ సుందరీ జగన్నాథ్ 'మాడంతమబ్బు'; బి.పి.కరుణాకర్ 'అంబాలీన్'; ఆదూరి వెంకటసీతారామమూర్తి 'యోగం'; పి.వి.శేషారత్నం 'వెన్నెట్లోగోదారి'; బెజ్జారపు వినోద్‌కుమార్ 'శిథిలస్మృతి'; శ్రీరమణ 'మిథునం'; వల్లూరి శివప్రసాద్ 'తాజ్‌మహల్'; రామా చంద్రమౌళి 'ఇద్దరు మనుషులు ఒక జీవితం'; డి.వెంకట్రామయ్య 'కాటుక కంటినీరు'; ఎ.పుష్పాంజలి 'ఓన్లీ బికాజ్'; గొల్లపూడి 'రోమన్ హాలిడే'; భ.రా.గో 'మీకూ ప్రేమ కథలే ఇష్టం'; భమిడిపాటి జగన్నాథరావు 'సముద్రం'; కె.వి.నరేందర్ 'అలసి పోయాను ప్రభూ'; కె.వరలక్ష్మి 'అతడు - నేను'; కె.బి.లక్ష్మి 'సాధన'; దాశరథి రంగాచార్య 'తామరపూలు'; ముళ్లపూడి 'వరలక్ష్మీ వ్రతం'...వంటి అనేకానేక గొప్ప కథలు మనముందు నిలుస్తాయి. అన్నీ మాస్టర్ పీసెస్!!

కాగా, 1961-70 దశకంలో (ప్రత్యేకించి పూర్వార్థంలో) వార పత్రికల ప్రోత్సాహంతో - 'బాయ్‌మీట్స్‌గళ్' కథలు - వందల సంఖ్యలో వెలువడ్డాయి. అవన్నీ ప్రేమకథలుగా స్వీకరించలేం. తరుణ యౌవనంలో 'ఆపోజిట్ సెక్స్' మీది ఆకర్షణ ప్రభావంతో, ఒక 'ట్రెడ్' ఆధారంగా, ఊహాజనితమైన వస్తువుతో వచ్చిన కథలు అవన్నీ. ఆదివిష్ణు 'అగ్గిబరాటా' వంటి కథలు పాఠకులకొక 'కిక్' ఇచ్చిన దశ అది. ఆ సమయ పరిచ్ఛేదంలో - ఆ తర్వాత ఉత్తమ కథారచయితలైన ఎందరో కథకులు - ఆ తరహా రచనలు చేశారు. అదొక ఉప్పెన. ఆ తర్వాత ఆ పొంగు చల్లారింది.

వెన్నెల చల్లగా, ఆహ్లాదంగా, ఆనందంగా బాగుంటుంది. ఒక్కొక్క చోట వెన్నెల నీడలూ బాగుంటాయి. ఉదాహరణకి కొబ్బరి ఆకుల సందుల్లోనుంచి జాలువారుతున్న వెన్నెల నీడలు! అలాగే ప్రేమకథ సార్వకాలీనమూ, సార్వజనీనమూ, సార్వత్రికమూ అయిన ఒక తియ్యని బాధకు రూపకల్పన. అయినా, దాని నీడ దానికీ వుంటుంది. గాయకుని బట్టి శ్రుతి - అపశ్రుతి కూడా అవుతుంది కదా - ఆ విధంగా నన్నుమాట!

రాధామాధవ భావనలోని 'మరణమైనా మధురమురా' వంటిది అసలైన ప్రేమకథ. సిసలైన ప్రేమకథ చదివిన పాఠకుడు 'మోయలేని ఈ హాయిని మోయనీ' అనుకోవాలి. అప్పుడూ ఆ రచన సాఫల్యం. ప్రేమకథ కొంగున కట్టిన గుడ్డలు విప్పిన పూల

పొట్లంలా, నెచ్చెలి ఆత్మీయస్పర్శలా హృదయానికి సన్నిహితం కావాలి. కొత్త జీవిత రహస్యాన్ని బోధపరచగలగాలి. అదీ సారం, సారాంశం! అదీ భావం, భావార్థం!!

ప్రముఖ కథా రచయిత హితశ్రీ కథగురించి ఒక కవితా ఖండిక వంటి నిర్వచనం ఇచ్చారు. "కథ ఓ మెరుపు, ఓ చిరుగాలి, ఓ ధనుష్టంకారం, ఓ మువ్వల సవ్వడి, ఓ లాస్య భంగిమ, ఓ హరివిల్లు, ఓ జీవిత శకలం! కథరాయటం ఓ తపస్సు. కథ సాక్షాత్కరించటం ఓ వరం!''

అందమైన, అద్భుతమైన ప్రేమకథకీ ఇదంతా వర్తిస్తుంది. మంచి ప్రేమకథ చదివితే - మల్లీశ్వరి సినిమా చూసినట్లుండాలి. సిరివెన్నెల సినిమా పాటలూ, నేపథ్యమూ బుద్ధితలుపు తట్టాలి. పెళ్ళిపుస్తకమో, రాధాగోపాలమో కళ్లల్లో మెదలాలి.

అంతకంటే ఎక్కువే నిజానికి. అవును. మంచి ప్రేమ కథ చదివితే - నిన్న రాత్రి ఉతికి వెన్నెల్లో ఆరవేసిన అమ్మ చీరెని ఈ రాత్రి కప్పుకున్న వెచ్చదనం, చల్లదనం, కమ్మదనం, అమ్మతనం - ఊహనీ, గుండెనీ ఉక్కిరిబిక్కిరి చేయాలి!

అంతేమరి!

తెలుగు కథా సాహిత్యం చేసుకున్న అదృష్టమేమంటే, అలాంటి నిక్కమైన మంచి నీలాల్లాంటి కథలు లెక్కకి మిక్కిలిగా ధరించి 'అధిక చక్కని' సాహితిగా వాసికెక్కటమే! అన్ని... కథల్లో నుంచీ ఒక్కదాన్ని ఎన్నిక చేసుకుని ఇంచక్కా చదివి, ఆ ఆనందాన్నీ, అనుభూతినీ, అనిర్వచనీయతనీ పొందండి!

ఇష్ట కథార్థ సిద్ధిరస్తు!!!

***విహారి***

'విహారి' - కలం పేరుతో గత నలుబది సంవత్సరాలుగా సాహితీవ్యవసాయం చేస్తున్న జె.యస్.మూర్తిగారు జీవిత బీమా సంస్థలో జనరల్ మేనేజర్‌గా పదవీ విరమణ చేసి ప్రస్తుతం హైద్రాబాద్‌లో ఉంటున్నారు. ఇప్పటికీ షుమారు 300 కథలు వివిధ పత్రికలలో ప్రచురించబడి వివిధ వార, మాస పత్రికలు నిర్వహించిన కథల పోటీలలో ఉత్తమ కథారచయితగా బహుమతులు పొందినారు. వీరివి ఇప్పటికి 8 కథాసంపుటాలు, 5 నవలలు ప్రచురించబడినవి. ఆకాశవాణి దూరదర్శన్‌లలో సాహిత్య కార్యక్రమాలు నిర్వహించారు. రామాయణంను ఛందోబద్ధంగా కొన్ని వేల పద్యాలలో రచించారు. ప్రస్తుతం సుందరకాండ వెలవడుట వీరు ఆంధ్ర ప్రదేశ సాహిత్య ఎకాడమి పురస్కారాన్ని 1948లో అందుకున్నారు.

---

చెక్కు చెదరని పాపట చిక్కు పడియె
వేణి బంధము శిధిలమై పిరుదులందె
కరగి చెరగిన తిలకరేఖలను దుడవ
నతివ యెవడాపహరించె నీ యార్ద్రహృదిని!

**రాయప్రోలు**

# భిన్న ధృవాలు

గవరసాన సత్యనారాయణ

"అక్కా, నా పెళ్ళి కుదిరింది."

"సంతోషం"

"ఒక్క మాట' అంతేనా? అడగవలసిన ప్రశ్నలు ఏమీలేవా?"

"ఎందుకు లేవు? ఎవరు నిన్ను 'పెళ్ళి చేసుకుంటాను' అని చెప్పారు? అబ్బాయి తల్లిదండ్రులు ఎంత కట్నం అడిగారు? నీకు ఎన్ని బంగారు నగలు పెడతారు? అమ్మతో గాని, నాన్నతో గాని పెళ్ళి గురించి చెప్పావా?"

"అబ్బో... అడగమంటే బోలెడు ప్రశ్నలు వేశావు. మంచి రెస్టారెంటుకి తీసుకుని వెళ్ళి, ఒక గ్లాసు ఫ్రెంచ్ వైన్ ఇచ్చి, మంచి భోజనం పెడితే సమాధానాలు చెప్తాను."

క్లాసులను ఎగ్గొట్టి బోస్టన్ నుండి న్యూయార్క్ డ్రైవ్ చేసుకుని వచ్చింది. న్యూయార్క్ యూనివర్శిటి మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో రెసిడెంట్ డాక్టర్‌గా పనిచేస్తున్న అక్కతో తన పెళ్ళి గురించి చెప్పి, అమ్మా నాన్నల అంగీకారం పొందాలని వచ్చింది నవ్య.

నవ్య, సీతాంబలు ఇద్దరు మొదటి ఎవెన్యూ నుండి లెగ్జింటన్ ఎవెన్యూ వరకూ నడిచి ఇటాలియన్ రెస్టారెంటులో కూర్చున్నారు. లెగ్జింటన్ ఎవెన్యూలో బోలెడన్ని ఇండియన్ రెస్టారెంటులు ఉన్నాయి. సీతాంబకు శరవణా భవన్‌లో దోసెలు తినాలని ఉన్నా, చెల్లెలి కోరిక ప్రకారం ఇటాలియన్ రెస్టారెంటుకి వచ్చారు.

"బోన్ జోర్నో సిగ్నోరా" అని రెండు మెనూ కార్డులు ఇచ్చాడు సర్వరు.

బి.ఎ.డిగ్రీ తీసుకుంటుంది. నవ్య సహాధ్యాయుడు అయిన జేమ్స్ కూడ బి.ఏ. డిగ్రీ తీసుకుంటాడు. నవ్య, జేమ్స్‌లు కలసి గత నాలుగు సంవత్సరాలలో ఎన్నో కామన్ సబ్జక్టులను తీసుకున్నారు. నాలుగు స్ప్రింగ్ బ్రేక్ శలవులలో, మూడు వేసవి శలవుల్లో కలసి మెలసి తిరిగారు. జేమ్స్ ప్రోత్సాహంతో నవ్య రాత్రింబవళ్లు కష్టపడి చదివి క్లాసులో రెండో రేంకు సంపాదించింది. జేమ్స్ తన క్లాసులో మొదటి రేంకు సాధించాడు.

నవ్య కాలేజిలో చేరిన మొదటి సంవత్సరంలో క్రిష్టమస్ శలవులకు ఇంటికి వచ్చింది. కాలేజీలో అబ్బాయిలు అమ్మాయిలు ఎలా కలసి మెలసి చదువుకుంటారో, ఎలా కాలక్షేపం చేస్తారో తల్లి సుబ్బమ్మకు చెప్పింది. "సీత నీకన్న కాలేజీలో ముందే చేరింది గదా? ఎప్పుడు మాకు ఇటువంటి కాలేజి విషయాలను చెప్పనేలేదు. నీవు ఏమిటే, రౌడీ పిల్లలా అబ్బాయిలను రాసుకుని తిరుగుతున్నావా?" అని ఆశ్చర్యంగా ప్రశ్నించింది.

"అమ్మా... నేను చిన్నదాన్ని అయినా నీవు సీతక్కకు చెప్పిన సలహాలు నేను వినలేదు అనుకుంటున్నావా? అబ్బాయిలతో మాట్లాడకు. స్నేహం చెయ్యకు. డేటింగ్ అన్నది మన ఇంటా వంటా లేదు. బుద్ధిగా చదువుకుని డాక్టరుగా తయ్యారవ్వవలసిందే అని అక్కకు సలహా చెప్పావు గదా? డాక్టర్ డిగ్రీ తీసుకున్న సీతక్కకి ఇంకా ఎందుకు పెళ్ళి కాలేదో?" అంది నవ్య.

"ఎవరి రాత ఎలా వుందో బ్రహ్మ దేవుడికే తెలియాలి. సీతకు పెళ్ళి కుదరలేదంటే ఆమెకు కళ్యాణ ఘడియలు రాలేదు. మీ నాన్నగారు అటు

ఇండియాలో, ఇటు అమెరికాలో సీతకు సంబంధాలు చూస్తున్నారు గదా? నవ్యా! నిన్ను కాలేజీకి చదువుకొమ్మని పంపిస్తే, అబ్బాయిలతో స్నేహం చేసి కాలక్షేపం చేస్తున్నావా? తల్లిగా చెపుతున్నాను. డేటింగ్ చేస్తే నీకు పెళ్ళి ఎలా అవుతుందే? జాగ్రత్త" అని అమ్మ హెచ్చరించింది.

"ఆర్ యూ రెడీ టు ఆర్డర్" అన్న మాటలతో నవ్య ఆలోచనా పరంపరకు బ్రేక్ వేసేడు సర్వరు.

"ఒక గ్లాసు ఫ్రెంచ్ వైన్ - మెర్లో - తీసుకునిరా" అంది నవ్య.

"ఒక గ్లాసు లెమనెడ్" అని సీతాంబ ఆర్డరు ఇచ్చింది.

సర్వరు ఆర్డరు తీసుకుని వెళ్ళాడు.

"నవ్యా! ఏమిటే? ఏమి మాట్లాడకుండా మెనూ కార్డు వంకే చూస్తున్నావు? పెళ్ళి వివరాలు చెప్పు" అంది సీతాంబ.

"అక్కా! భారతీయ సాంప్రదాయం ప్రకారం పెద్దపిల్లకు పెళ్ళి అయిన తరువాతే చిన్న పిల్లకు పెళ్ళి కావాలి. కాని అందుకు విరుద్ధంగా నా పెళ్ళి ముందు జరిగేలా ఉంది. జేమ్స్ గురించి చెపుదామని ప్రయత్నిస్తే "నోరు ముయ్యి! అబ్బాయిల గురించి మాట్లాడకు" అని అమ్మ కసిరేది. ఇక నాన్నగారు అంటావా, నా గ్రేడుల గురించి అడిగి, పుస్తకాలకు ఎంత డబ్బు కావాలో అడిగి చెక్కు రాసి ఇచ్చేవారు. అంతే కాని నా సోషల్ లైఫ్ గురించి ఎప్పుడు అడగలేదు. అటువంటప్పుడు "నేను జేమ్స్‌ను ప్రేమిస్తున్నాను, పెళ్ళి చేసుకుంటాను" అని నాన్నగార్కి చెప్పగలనా? అమ్మకి, నాన్నగార్కి చెప్పి, నా పెళ్ళికి ఒప్పించు" అన్నది నవ్య.

"నవ్యా! నాన్నగారి సంగతి నీకు తెలుసునా?"

"ఎందుకు తెలియదు? నాన్నగారు పుట్టింది, పెరిగింది విజయవాడలో. ఆయన పుట్టినప్పుడు ఊరిపేరు బెజవాడ. కాలంతో పాటు ఊరి పేరు మారి విజయువాడ అయ్యింది కాని నాన్నగారి ఆలోచనాసరళిలో మార్పురాలేదు. సంవత్సరాల తరబడి అమెరికాలో పనిచేసినా, మన ఇరుగు పొరుగుల బ్రతుకుతెరువులు గాని, జీవన పోకడలను అర్థం చేసుకోలేదు. ఇక ముందు అర్థం చేసుకుంటారన్న నమ్మకం లేదు. అందువల్లే, అక్కవు కాబట్టి, నా పెళ్లి గురించి నాన్నగార్కి చెప్పి ఒప్పించు," అంది నవ్య.

"కట్నం ఇచ్చి, మన కులంలో ఉన్న మంచి అబ్బాయిలను ఎంపిక చేసి, మనకు పెళ్ళి చెయ్యాలని అమ్మానాన్నలు చూస్తున్నారుగదా! ఇప్పుడు, నవ్య, జేమ్స్ అనే అబ్బాయిని ప్రేమించి పెళ్ళిచేసుకుంటుంది, ఒప్పుకోండి! అని నేను చెపితే అమ్మకు మాట పడిపోతుంది, నాన్నగార్కి స్ట్రోకు వస్తుంది! నాలుగు సంవత్సరాలు ప్రేమాయణం సాగించినదానివి, నాలుగు ముక్కలు నాకు ముందు చెబితే ఏమి జరిగేదో?" అని ప్రశ్నించింది సీతాంబ.

ఇంతలో సర్వరు ఒక గ్లాసుతో లెమనేడ్, మరో గాబ్లెట్ లో వైను తెచ్చి, సీతాంబ, నవ్యల ముందు ఉంచి, "నౌ, ఐయామ్ రెడీ టు టేక్ యువర్ ఆర్డర్" అన్నాడు.

"నాకు గ్రీన్ సాలెడ్‌ను తీసుకునిరా" అంది సీతాంబ.

"నాకు వీల్ పార్మజాన్‌ను తీసుకునిరా" అంది నవ్య.

"గ్రాజ్జీ, సిగ్నోరా" అని చెప్పి సర్వరు వెళ్లిపోయాడు. వైన్‌ను సిప్ చేస్తూ" అక్కా! జేమ్స్ చాల మంచి వాడు. "నీవు లావుగా ఉన్నావు" అని కాని, "నీ చర్మం రంగు నల్లగా ఉంది. కొంచెం తెలుపు రంగు కలిస్తే ఎంత బాగుండును" అని గాని నాతో ఎప్పుడు అనలేదు. కాలేజీలో చేరిన మొదట్లో "ఇండియా క్లబ్" మీటింగుకి పోతే ఒక పంజాబీ అబ్బాయి వచ్చి "యు

ఆర్ బ్యూటిఫుల్, కాని కొంచెం తెల్లగా ఉంటే ఎంత బాగుండును" అని చెప్పి నా మనస్సును ముక్కలు చేసాడు," అంది నవ్య.

"అయితే ఇండియా క్లబ్‌లో మెంబరుగా చేరలేదా? ఇండియా అబ్బాయిలను కలుసుకోలేదా?" అని సీతాంబ అడిగింది.

"ఇండియా నుండి అమెరికా వచ్చి చదువుకుంటున్న అబ్బాయిలకు "ఈ అమ్మాయిని పెళ్లి చేసుకుంటే ఎంత కట్నం తెస్తుంది? పెళ్లినాడు అత్తవారు కొత్తకారుని కొని బహుమతిగా ఇస్తారా?" మొదలుగు ప్రశ్నలే స్ఫురిస్తాయి కాని 'ఈ అమ్మాయి మనసు మంచిదా? మన కుటుంబంలో సభ్యురాలిలా కలసి మెలసి తిరగగలదా?" అనే ప్రశ్నలు రావు. అందువల్లనే ఇండియా నుండి వచ్చిన అబ్బాయిలకు దూరంగా ఉన్నా.' ఇంతలో జేమ్స్ పరిచయమయ్యాడు" అంది నవ్య.

"జేమ్స్ మస్ట్ బి ఏ ప్రిన్స్! ఆపదలో ఉన్న అబలలను రక్షించే నాయకుడైనా అయి ఉండాలి, లేదా జేమ్స్‌బాండులా సమ్మోహనాస్త్రాలు వేసేవాడైనా కావచ్చు. ఏ కేటగరికి చెందినవాడు జేమ్స్?" అంది సీతాంబ.

"భలేదానివే అక్కా! జేమ్స్ డౌన్ టు ద ఎర్త్! ఉన్నది ఉన్నట్టుగా గ్రహించి, విశ్లేషించ గల మేధావి. ఇండియా క్లబ్ మెంబర్‌షిప్‌కు రిజైన్ జేసి "ఎన్విరాన్ మెంటల్ ఏక్షన్ కొయిలిషన్" అనే స్టూడెంట్ క్లబ్‌లో చేరాను. అక్కడే జేమ్స్‌తో పరిచయం. "సేవ్ ది ఎర్త్" అనే నినాదంతో జేమ్స్ ప్రెసిడెంటుగా, నేను వైస్ ప్రెసిడెంటుగా పోటీ చేసి గెలిచాం. ఇద్దరం కలసి మెలసి ఒక సంవత్సరం పాటు పని చేశాం. ఆ సంవత్సరం గడిచిన తరువాత గాని "జేమ్స్‌ను నేను ప్రేమిస్తున్నాను" అన్న సంగతి నా మనసుకు అర్థం కాలేదు. "కొయలిషన్" మీటింగు నుండి బయటకు వచ్చాం. "నవ్యా, మే ఐ హావ్ ఎ కప్ ఆఫ్ టీ" అన్నాడు జేమ్స్. అలా మొదలయింది మా స్నేహం" అన్నది నవ్య.

ఇంతలో ఆర్డర్ పెట్టిన రెండు ప్లేట్లతో సర్వర్ లంచ్ పట్టుకుని వచ్చాడు. '.ఎంజాయ్ యువర్ లంచ్" అని చెప్పి వెళ్ళిపోయాడు.

"జేమ్స్ ఎలా ఉంటాడే? గుణగణాల గురించి చెప్పావు గాని రూపం గురించి మాట్లాడవేం?' అడిగింది సీతాంబ.

"అక్కా! రూపం ముఖ్యమా? గుణం ముఖ్యమా? ఎటువంటి వాడిని పెళ్ళి కొడుకుగా ఎంచుకోదలచుకున్నావో తేల్చుకున్నావా?" అని అడిగింది నవ్య.

"నాన్నగారు నా జాతకానికి సరిపడిన జాతకం ఉన్న వరుడిని ఎంపిక చేస్తారు. నాకు పెళ్లి ఎప్పుడు జరుగుతుందో నా జాతకంలో ఉంది కాబట్టే అమ్మానాన్నలు నా పెళ్లి గురించి బాధపడటం లేదు" అంది సీతాంబ.

"నేను అనుకున్నదే నిజం. నీవు పురాణ కాలపు స్త్రీవి. అక్కా! వేక్ అప్! నీవు మోడరన్ మెడిసిన్ చదువుతున్నావా లేక సుశ్రుత సంహిత చదువుతున్నావా? ప్లీజ్ కమ్ టు ది రియల్ వరల్డ్!" అని హెచ్చరించింది నవ్య.

"అమ్మా, నాన్నలతో చెప్పి జేమ్స్‌తో నీ పెళ్లి అయ్యేలా ఒప్పిస్తాను," అని నవ్య రెండు చేతులు పట్టుకుని "ఎంగేజిమెంటు రింగ్ ఏదీ?" అని అడిగింది సీతాంబ.

"మా గ్రాడ్యుయేషన్ డే నాడు మా ఎంగేజ్‌మెంట్ పార్టీ ఉంది. ఆ రోజున జేమ్స్ నాకు డైమండు రింగు ఇస్తాడు. ఎంగేజ్‌మెంట్ పార్టీకి నీవు బోస్టన్ రావాలి అక్కా" అంది నవ్య.

"డు యూ వాంట్ డెజర్ట్?" అని అడిగాడు సర్వర్.

"నో, ప్లీజ్ బ్రింగ్ ది చెక్" అంది సీతాంబ.

సీతాంబ న్యూ లండన్ వెళ్ళి తల్లిదండ్రులకు నవ్య జేమ్స్‌ల పెళ్లి గురించి చెప్పింది. నవ్య పెళ్లికి తల్లిదండ్రులు ఒప్పుకోలేదూ సరిగదా, "సీతాంబా! నీకు నోరు ఎలా వచ్చిందే? ఇటువంటి అప్రాచ్యపు విషయం చెప్పటానికి" అని గదమాయించారు.

జేమ్స్ తల్లిదండ్రుల ఆధ్వర్యంలో నవ్య - జేమ్స్‌ల పెళ్లి చర్చిలో జరిగింది. నవ్య తల్లిదండ్రులు పెళ్ళికి పోలేదు. పెళ్ళి ఫోటోలను చూడటానికి కూడ అంగీకరించలేదు.

భూమాతకి ఉత్తర ధృవం, దక్షిణ ధృవం ఉన్నాయి. సుబ్బమ్మ అనే మాతకు సీతాంబ, నవ్య అనే బిడ్డలు ఇద్దరు ఉన్నారు. నవ్య ప్రేమించి పెళ్ళి చేసుకుంది. సీతాంబ పెళ్ళి చేసుకుని ప్రేమించాలి అనుకుంటోంది.

వీరిద్దరి ఆలోచనా రీతుల మధ్య ఉత్తర ధృవానికి దక్షిణ ధృవానికి మధ్య ఎంత దూరం ఉందో అంత లోతు ఉన్న అగాధం ఉంది.

***గవరసాన సత్యనారాయణ***

సత్యనారాయణ గారు సర్జన్‌గా పదవీ విరమణ చేసి ప్రస్తుతం ఫ్లోరల్ పార్క్ (న్యూయార్క్) లో ఉంటున్నారు.

---

హేమపాత్ర చందన మెండి పోయె
ద్వారములు మోయుచున్నవి హారములను
సానలందింకె స్నాన కషాయ గంధ
మబల యెవనికోసము సగమయి కృశింతు?

**రాయప్రోలు**

# నా ఇష్టం

సాయి లక్ష్మీ

"అమ్మా! నాకీ పట్టుపరికిణి ఇష్టం లేదు. ఎర్రగా ఉంది. నాకొద్దు." అన్న అయిదేళ్ల జగదాంబ మాటలకు అందరూ ఫక్కుమని నవ్వారు.

"భడవా! నీ కప్పుడే 'ఇష్టం' మొదలైందా? అని అమ్మమ్మ అంటే "జగదా! ఇది కొత్త పరికిణి. పండుగనాడు వేసుకోవాలి" అని మారాం చేస్తున్న జగదాంబని కొట్టి, మరీ తొడిగించింది జగదాంబ తల్లి. వెక్కుతున్న జగదాంబతో "జగదా తల్లీ! ఆడపిల్లవమ్మా! మనకు 'ఇష్టాలు' ఉండకూడదమ్మా" అని అమ్మమ్మ దగ్గరకు తీసుకొని కన్నీళ్లు తుడిచారు. "ఏమర్థమైంది?" తరువాత తెలిసి వచ్చింది. ప్రతి దానికి తల్లితో దెబ్బలాడవలసి వచ్చింది. అన్నయ్య, తమ్ముల పెంపకానికి తన పెంపకానికి తేడా తెలిసేటప్పటికి తనకి 13 ఏండ్లు వచ్చాయి. "చిదిమి దీపం పెట్టొచ్చు" అని అందరూ అంటుంటే, దాని అర్థం తెలిసేటప్పటికి ఎత్తుపళ్ల బావ శాస్త్రితో పెళ్లి జరిగి పోయింది. పౌరోహిత్యం చేసే బావతో పెళ్ళయింది. కానీ అతనంటే ఆరాధనా భావం కలిగిందని తను అనుకోదు. పూజలు, పునస్కారాలు, మడులు, దడులు, ముత్తైదువ, సంభావనలలో తన జీవితం. బావ శాస్త్రాలలో, పూజలలో నిష్ణాతుడు కనుక ధనకనకాలకు ఏ లోటు లేదు. ముగ్గురు మొగపిల్లలకు తల్లైంది. కానీ బావ ఇంట్లో చండశాసనుడై ఎవరికి ఆలోచించే అవకాశం ఇవ్వలేదు. ఒకసారి ఎవరింట్లోనో బావ శాస్త్రి చేసిన ప్రసంగం తనలో ఆలోచనలను రేకెత్తించింది.

"నేను (అహము), నా ఇష్టము (గుణగణాలతోడి ప్రవృత్తి) అనుకుంటేనే నా వారు, నా భర్త, నా భార్య, నా పిల్లలు నా బంధువులు అని అనిపిస్తుంది. ఎందుకంటె నన్ను నేను ప్రేమించుకుంటేనే మిగతావారిని ప్రేమించగలుగుతాను. నాలోని లేనిది (గుణాలు, ప్రవృత్తి) ఇతరులలో చూస్తే విముఖత, ఉదాసీనత వారిపట్ల ఏర్పడుతాయి. కనుక నన్ను నేను అంతరంగంలో ప్రేమిస్తాను. నాలోని ఇష్టాలను ఇతరులలో చూస్తాను. కానీ ఈ ప్రేమలో రాగ, ద్వేష, లోభ, స్వార్థ, మద, మత్సరాలు ఉంటాయి.

నేను, నా ఇష్టము అన్నవి లేనప్పుడు ఇతరులందరిని ప్రేమించి గౌరవిస్తాము. నా వారు అన్నది లేదు. అందరూ సమానమే. సర్వమానవత్వం, సర్వాత్మ తత్త్వ ప్రేమ అర్థమవుతుంది. అంతా నేనే అంటె తానై యుంటారు. "నేను" అన్నిటియందు ఉండగలుగుతుంది." ..... ఇంకా కొనసాగింది కాని అప్పుడే తనలో ఆలోచనలు మొదలయ్యాయి.

ప్రతివారికి "ఇష్టం" అన్నది ఉంటుందికదా? అందరూ ఆ ఇష్టాలు వదిలేయగలరా! శాస్త్రాలలో నిష్ణాతుడైన బావ తన ఇష్టం అందరి మీద రుద్దుతున్నాడు. ఇతరుల ఇష్టాన్ని గౌరవించడేం? తన ఇష్టాన్ని ఏ నాడైనా గమనించాడా! పెద్దవాడిని ఇంజనీరు వద్దని ఎం.కామ్ చదివించాడు. చిన్నవాడిని పౌరోహిత్యానికి పెడితే వాడు ఇంట్లోంచి పారిపోయాడు. తను వెదికి తీసుకొనివస్తే వాడిని చదివించాడు. వాడితో మాట్లాడటం మానివేశాడు. మూడవవాడిని ఉదాసీనంగా చూసేవాడు. కానీ ఆయనకు ఇష్టమని చారెడు నెయ్యి పప్పు, బూరెలు తెగతిని గుండెపోటుతో చనిపోయాడు. అప్పటికే పెద్దవాడు చేతికి వచ్చాడు. చిన్నవాళ్ళు హాస్టలులో చేరి తరువాత ఈ నేల, ఈ ఊరు, ఈ గాలి విడిచి దేశాలు పట్టిపోయారు. బావ పోతే తనకు లోటనిపించిందా! ప్రాణానికి తెరిపి

అనిపించి ఆసారోహిత్యం జీవితం వినుగనిపించిందేమో. అప్పుడప్పుడు తను ప్రశ్నించుకుంటుంది 'ప్రేమ అంటే ఏమిటని?'' ఇంత ఉన్నతం ఉన్న పిల్లలకు తండ్రి మీద ప్రేమ లేనే లేదు. పిల్లలు తన అంతరంగం అర్థం జేసుకొన్న, ఇప్పుడేమయింది? పెద్దవాడు పెద్ద ఉద్యోగస్తుడై అతనితో పాటు తనని దేశాలు తిప్పాడు. నాగరికత నేర్పించాడు. బావ సాంగత్యంలో నేర్పిన ఆధ్యాత్మిక తత్త్వం తనకు అలవడి గ్రంథాలు చదివింది. నాగరికత నేర్చిన పెద్దవాడు నవనాగరికురాలిని పెళ్లిచేసుకొని, 'అమ్మని ప్రేమతో దేశాలు తిప్పానా? నాకు వంట చేసి పెట్టటానికి, ఇల్లు దిద్ది పెట్టటానికి తిప్పాను.'' అని భార్యతో తన ఎదుటే అన్నప్పుడు చివుక్కుమన్నది మనసు. ఇదేనా పిల్లల ప్రేమ? రెండవవాడు పదేళ్లు ప్రేమించుకొని పెళ్లిచేసుకుని ఆర్నెల్లు తిరక్కుండానే విడిపోయారు. ఇదేం ప్రేమ? మూడవ వాడు అయిదేళ్ల జనకజను పెంచటానికి రమ్మంటే "వాడి అవసరమే తన అవసరమనుకుని" వచ్చింది.

జనకజ తన అవసరం లేకుండా పెరిగింది. అంతా దానిష్టమే. "ఆడింది ఆట, పాడింది పాట". తిట్టకుండా, కొట్టకుండా చిన్నపిల్లలను వారి ఇష్టానుసారంగా అమెరికా పోకడలతో పెంచాలని తలిచారు జనకజ తల్లిదండ్రి. అమెరికా సంస్కారం వారు సరిగా అర్థం చేసుకుంటే కదా!.... ప్రతిక్షణం "ఐ లవ్ యూ" అంటూ పెంచి ఇవ్వాళ కంటిచూపు నోటమాట కరువు చేశారు జనకజకు. విచ్చలవిడిగా అదుపు, ఆజ్ఞ లేకుండా పెరిగిన జనకజకు ప్రేమంటే తెలుసా? ప్రేమ! ప్రేమంటూ తిరిగిఎవ్వరూ లేకుండా చేసుకుంది. తల్లిదండ్రి చుట్టపు చూపే. స్నేహితులు మొఖం చాటేశారు. బంధువులు సరే సరి!

ఇంతలో జనకజ 'బామ్మా!'' అని పిలిస్తే గబగబా ఆమె దగ్గరికి వెళ్లారు జ్ఞాపకాలలోంచి బయటికి వచ్చిన జగదనాబగారు. "బామ్మా! నా కెందుకిలా అయింది?'' అని బామ్మ వంక చూసింది. "ఏం చెప్పాలా!" అని జగదాంబగారు ఆలోచిస్తూండగా "ప్రేమంటే ఏమిటి బామ్మా!" అని, మళ్ళీ "ప్రేమంటే ఏమిటి?'' అని రెట్టించి అడిగింది. "ప్రేమంటే ఏమి చెప్పాలమ్మా! అదొక అనుభూతి. తల్లిప్రేమ, పిల్లప్రేమ, భర్త ప్రేమ, భార్య ప్రేమ, సోదర సోదరీ ప్రేమ అని ఎన్నో రకాలు. ఇవన్ని కాదనుకుంటే అన్నిటికంటె ఉత్తమమైన ప్రేమ "సర్వ(మానవ), భూత ప్రేమ''. అది దొరకటం కష్టం. కొంతమందికి తప్ప.'' అని మనుమరాలికి జవాబు చెప్పి 'ప్రేమ మిథ్య" అని మనుసులో అనుకున్నారు. "బామ్మా! మరి నా కెందుకిలా అయ్యింది?'' నీరసంతో ప్రశ్నించింది జనకజ. 'తల్లీ! నీ కేమయిందో నన్ను చెప్పమంటావా? నీకు తెలియదా? తెలియకపోతే ఏం జరిగింది? ఎలా జరిగింది? అని నువ్వే ఆలోచించుకో. ఇది నీ జీవితానికి సంబంధించినది కదా? ఇన్నాళ్లు "నీ ఇష్టం"లోనే జరిగింది కదా! ఆలోచించుకో తల్లీ!'' అని పళ్లరసం గ్లాసు అందించింది. మారు మాట్లాడకుండా అందుకొని త్రాగింది. "చూడు తల్లీ! నీ జీవితాన్ని దిద్దుకోవలసిన దానివి నువ్వే. ఇక ముందు జీవితం చాలా ఉంది. నిరుత్సాహంతో కాకుండా ధైర్యం తెచ్చుకొని ఆలోచించు. నా సహాయసహకారాలు ఎప్పుడు నీకుంటాయి తల్లీ.'' అని అన్నారు జగదాంబగారు. "థాంక్స్, బామ్మా!" అన్నది జనకజ.

జనకజ జ్ఞాపకాలు!...

"నిజాన్ని ఎంత చక్కగా చెప్పింది బామ్మ. "నా ఇష్టం' తోనే జీవితాన్ని గడిపానని. "నా ఇష్టం', నా ఇష్టం' తో జీవితాన్ని గడిపాననుకున్నాను. కానీ ఫలితం "ఈ జబ్బు''.

అయిదేళ్లు వచ్చేదాకా ఆయాలతో పెరిగి, అమ్మానాన్నల అనురాగానికి దూరమై, ఆ భవంతిలో ఒంటరిగా బామ్మ పెంపకంలోకి వచ్చాను. బామ్మను

బొమ్మలా ఆడించింది. "నా ఇష్టం" అని ఆట తనకు గొప్ప వరంగా భావించి, పెద్దయ్యాక కాలేజి నెపంతో అమ్మానాన్నలకు దూరంగా వెళ్లిపోయింది. ఆ దూరం ఇంకా దూరంగానే ఉంది.

డేవిడ్... ఎంత చక్కని రూపం... డేవిడ్, జైమిని, రాబర్ట్, డిక్ లాంటి వాళ్లతో ఆడింది. 'నా ఇష్టం' ఆటలో గెలుపు తనదా!

డేవిడ్! అబ్బ! ఎంత చక్కని రూపము. ఎంత మధుర క్షణం. అతన్ని చూసిన తక్షణమే కళ్లు ఆర్పకుండా అతని కళ్లలోకి చూసింది. గుండె గొంతులోకి వచ్చినట్లనిపించింది. కాఫీ కప్పుతో కలసిన ప్రణయం టీ కప్పుతో తుఫాను సృష్టించి ప్రళయం చేసింది. ఆరునెల్లు ఆనందంగా గడిపిన తను, అతని కోటు జేబులోని వెడ్డింగురింగు చూడగానే త్రాగుతున్న టీ కప్పు బద్దలుకొట్టింది. 'పెళ్లి అయి మూడేళ్లయింది. మూడేళ్ల కొడుకున్నాడు. "లవ్ ఎట్ ఫస్ట్ సైట్" అన్నావని నీతో ఉన్నాను. "నీ ఇష్టమొచ్చినట్లు ఆడాను. గుడ్‌బై, బైదిబై వెడ్డింగు రింగు జేబులో దాచటం, కళ్లల్లో కళ్లుపెట్టి చూడటం నా అలవాటు" అని చెప్పి వెళ్లిపోయాడు. ప్రళయం లాంటి అతని ఎడబాటును భరించలేక డ్రగ్స్‌కు అలవాటు పడ్డాను. అమ్మానాన్న అనురాగం లేక ఆ డ్రగ్స్ అలవాటులోంచి బయటకు పడవేశారు. మళ్లీ వారికి దూరంగా ఎక్కడో ఉనికిని తెలియనీయలేదు.

ఇండియా టూరింగ్‌కు వెళ్లినపుడు జైమిని పరిచయమయ్యాడు. గుజరాతి, అనాథ, ఉదాత్త భావాలు కలవాడు. కల్చరులు కలవవు అన్నా వినకుండా అతన్ని వేధించి, వేసారి, వెంటాడి పెళ్లిచేసుకుంది. అతన్ని అమెరికా తీసుకొచ్చేదాక తంటాలు పడింది. అమెరికా వచ్చాక అతనికి తనకిష్టమైనవి నేర్పించింది. ఆరేళ్ల తరువాత ఒకనాడు జైమిని ఇండియా వెడుతూ "నీకు నాకు చుక్కెదురు. అనాథగా ఉన్నన్నాళ్లు అణిగే ఉన్నాను. నీ ఇష్టాలు, నీ డబ్బు నేర్పించిన స్వతంత్ర్యంలో నా ఇష్టమొచ్చినట్లుండదలచుకున్నాను "అని ఉత్తరం వ్రాసి పెట్టి వెళ్లిపోయాడు. ఇండియాలో ఎక్కడున్నాడో తెలియదు ఇప్పటికీ. అతని మీద ద్వేషం. ప్రేమంటే ఏమిటి? అంతా మిథ్యేనా?... అయినా నిజంగా తను అతనికి ఆనందం ఇచ్చిందా? హేళన, వెక్కిరింతలతో అతని కల్చరును ఎద్దేవా జేసింది. తన ఇష్టానికి వ్యతిరేకతని సహించలేక పోయింది. కానీ తమాషాగా అతను వెళ్లిపోయినందుకు 'పయనమయె ప్రియతమ'. అని దివారాత్రాలు చాలా రోజులు ఏడిచింది.

డబ్బుకు లోటు లేదేమో' సంఘంలో రాటు దేలింది. స్వార్థంతో ఏభై ఏండ్ల రాబర్ట్‌ను కంచెగా చేసుకుంది. కంచె చేను మేస్తుందేమో నని అనుమానం రాగానే ఆతనికి ఆమడ దూరం పారిపోయింది...

తరువాత జీవితంలో స్నేహితులు, రెస్టారెంట్లు, బార్లు, మోటెళ్లు, ఆడంబర జీవితం. చివరకి దొరికిన బహుమతి..." ఈ జబ్బు ఒక్కటే". నా ఇష్టాన్ని జరుపుకున్నానని భావించానే కానీ ఇప్పుడాలోచిస్తే ఎవరిష్టాలని వారు అనుభవించారని తోస్తోంది. ఇన్నాళ్లు ఇదంతా "ప్రేమ" అనుకుంది. ఇవన్ని జ్ఞాపకాలు మాత్రమే.

ఇంతమందిని ప్రేమించిన తనకు నిజంగా "ప్రేమ"తెలుసా? రాగ ద్వేష స్వార్థ, లోభ, మద మాత్సర్యాలతో ఉన్నది ప్రేమ అవుతుందా? ప్రేమ అంటే...

నెమ్మదిగా మంచం మీద నుంచి దిగి కిటికీ దగ్గరకు వచ్చింది. కిటికీలోంచి చూస్తే నీలాకాశం నిర్మలంగా స్పష్టతతో ఉంది. నీరెండగా ఉండి చలి నెమ్మదిగా తగ్గు మొఖం పట్టిందెమో ఇప్పుడిప్పుడే పక్షులు బయటికి వస్తున్నాయి. ఎదుట గుండా పచ్చని

చెట్టు. అన్ని కాలాల్లోను ఏ మాత్రము మార్పు లేకుండా పచ్చగా స్థిరంగా ఉందా పచ్చని చెట్టు. ఇంతలో ఓ బుల్లిపక్షి ముక్కున పుల్ల పట్టుకొని ఓ కొమ్మ మీద గూడు కట్టటానికి ప్రయత్నిస్తోంది. ఠప్పున పుల్ల రాలింది క్రిందికి, చూస్తున్న జనకజ పుల్ల ఎక్కడ పడిందోనని కిటికి లోంచి వంగుని క్రిందకు చూచింది. మంచులో కూరుకు పోయింది పుల్ల. పక్షి అటూ ఇటూ చూసి చిన్న కూత పెట్టి ఎగిరి వెళ్ళిపోయింది. మళ్ళీ ఇంకో పుల్ల తెచ్చింది. పుల్ల పడిపోయింది మంచులో. పక్షి-పుల్ల-మంచు-పక్షి-పుల్ల-మంచు... అయ్యో! ఆ పుల్ల క్రింద పడకుండా పక్షి గూడు కడితే బాగుండునని "తపన" పడింది జనకజ. గుండె బరువెక్కింది. ఎందుకా తపన తనకు?..ఏ మాత్రం సంబంధంలేని పక్షి అంటె తనకెందుకింత తపన. ఈ రోజు ఈ పక్షి-తను... ఒకటే!... అమృతం కురిసినట్లనిపిస్తుంది ఈమే.

... ఆ రోజు రోడ్డు మీద ముసలివాడు చలికాగలేక తన చిరిగిన కోటును మరీమరీ దగ్గరకు లాగుకొని నడుస్తుంటే తనంత 'తపన'పడింది.

ఇండియాలో రైలు కంపార్ట్‌మెంటు తుడిచి డబ్బులడుక్కునే కుర్రాడిని చూసి అలాగే తపన పడింది. (నా మాట... డబ్బులిచ్చి జాలి, దయ చూపించి చేతులు కడుక్కోవచ్చు.) బస్సులో ఎదురుగా కూర్చున్న అమ్మాయి "పరీక్షకు సమయానికి వెళ్ళలేనేమో" అని ఆవేదన పడుతున్నప్పుడు ఇలాగే తపన పడింది. అన్నీ సవ్యంగా జరగాలని ఎంతగా కోరిందో. ఇదే నా ప్రేమంటే... గజ్జి కుక్కను అందరూ తరుముతుంటే దానికి పిల్లరు ఢీక్కోటానికి చూపించమని, చిన్న పిల్లలు ఎందుకేడుస్తున్నారో తెలియని తల్లులను చూసినపుడు తన హృదయం ఎంత తపన పడుతుందో. ఆ స్థానంలో "తనే" ఉన్నంత బాధపడి తపన పడేది. అదినా "ప్రేమ". బామ్మ చెప్పినట్లు "సర్వభూతప్రేమ" అంటే అదేనా? ఈ క్షణాన ఈ ఆలోచన తలచుకుంటే "తనేమిటో" తనకి అర్థమవుతోంది. ఇందులో "తను" ఎక్కడుంది. లేనే లేదు... అంతా "ప్రేమే" నాలుగు దిక్కులా "ప్రేమ"... అమృతం కురిసిన వేళ.

బామ్మా! అని గట్టిగా అరిచింది. మాగన్ను కునుకు పడిన జగదాంబగారు ఉలిక్కిపడి లేచారు. కిటికి దగ్గరున్న జనకజను చూసి ఆనందించాలో లేదో తెలియని స్థితిలో ఉన్నారు.

"బామ్మా! నాకు ఒక గ్లాసు పాలు ఇవ్వు" అని నవ్వుతూ అడిగింది నీరెండలో చిగురించిన కొమ్మ, జనకజ. జనకజకు జగదాంబగారు పాలు అందిస్తూ "నా ఇష్టం అన్నది లేకపోతే" అని అంటూండగా గబుక్కున జనకజ అన్నది "అదే ప్రేమంటే....".

***కాళ్ళకూరి సాయిలక్ష్మి***

సాయిలక్ష్మి గారు మోర్గన్ విల్, న్యూజెర్సీలో ఉంటారు. స్పెషల్ ఎడ్యుకేటర్ గా పని చేస్తున్నారు.

తెలుగు జ్యోతి రచనలపోటీలో ప్రత్యే బహుమతి పొందిన
కథ పురస్కార ప్రదాతల శ్రీమతి భావరాజు భారతి, బ్రిడ్జివాటర్, న్యూజెర్సీ.

# ప్రవల్లిక

-భాను

చేస్తున్న పని ఆపి ఒకసారి గడియారం వంక చూసాడు అభిజిత్. సాయంత్రం 5 గంటలయ్యింది. ఇక ఆ రోజుకి పని ముగించి బయలుదేరాడు. అభిజిత్ ఒక ప్రముఖ అడ్వర్టైజింగ్ కంపెనీకి అధిపతి. తన తెలివితేటలతో, శక్తి సామర్ధ్యాలతో తన కంపెనీని చిన్న స్థాయి నుండి ఎన్నో శాఖలున్న కంపెనీగా తీర్చిదిద్దాడు.

అభిజిత్ ఆఫీస్ నుంచి బయటకు వస్తుంటే మేనేజర్ ఎదురుపడ్డాడు. అభిజిత్‌ని జూడగానే అతనికి కొన్ని సంతకాలు తీసుకోవలసిన విషయం గుర్తొచ్చింది. కానీ ఈ సమయంలో పిలిస్తే బాస్ ఎలా రియాక్ట్ అవుతాడో అతనికి బాగా తెలుసు. అందుకే అభిజిత్‌ని పిలిచే సాహసం చెయ్యలేకపోయాడు.

అభిజిత్ మెట్లు దిగి తన కారు దగ్గరికి వెళ్ళబోతుంటే రోడ్డు పక్కన ఒక దృశ్యం అతన్ని ఆకర్షించింది. అక్కడ రోడ్డు పక్కన కొందరు గిరిజనులు వెదురుతో అల్లిన బుట్టలూ, టోపీల లాంటి వస్తువులు అమ్ముతున్నారు. వెదురు టోపీ అంటే ప్రవల్లికకి ఎంతో ఇష్టం. ఏదో సినిమాలో హీరోయిన్ పెట్టుకుంటే చూసిందట. అప్పట్నుంచీ అలాంటి వెదురు టోపీ కావాలని పట్టుబట్టింది. ఆ హీరోయిన్ కన్నా నువ్వే అందంగా ఉంటావని తను ఎంతో చెప్పి చూసాడు. వింటేగా. చిన్నపిల్లలా మంకుపట్టు పట్టి తనని హైదరాబాద్ లోని షోరూములన్నీ తిప్పించింది. కానీ ఎక్కడా దొరకలేదు. చివరికి శిల్పారామంలో జరిగిన హస్తకళల ఎగ్జిబిషన్‌కి కూడా వెళ్లారు. అక్కడ కూడా దొరకలేదు. ప్రవల్లికైతే ఆశ వదిలేసుకుంది. తను మాత్రం ప్రయత్నం చేస్తూనే ఉన్నాడు ప్రవల్లికని సర్ప్రైజ్ చెయ్యటానికి. ఎన్ని పెద్ద షోరూములు తిరిగినా దొరకని ఒక వస్తువు ఈ రోజు ఇలా తన ఆఫీస్ ముందే దొరకటం, చాలా నవ్వొచ్చింది అభిజిత్ కి.వెంటనే వెళ్ళి ఒక టోపీ తీసుకుని 100 రూపాయల నోటిచ్చాడు. చిల్లర ఇవ్వబోతుంటే ఉంచుకోమన్నట్టు సైగ చేసి వెనుదిరిగాడు.

"ఇది చూస్తే ప్రవల్లిక ఎంత ఆనందపడుతుంది. ఇది తనకు వెంటనే ఇవ్వకుండా ఉడికించాలి" అనుకుంటూ కార్ స్టార్ట్ చేసాడు. ప్రవల్లికని ఉడికించటమంటే చాలా ఇష్టం అభిజిత్‌కి. అలా ఉడుక్కున్నప్పుడు కందగడ్డలా ఎర్రగా మారిన ఆమె ముఖాన్ని చూడటమంటే మరీ ఇష్టం. అలా ప్రవల్లిక గురించే ఆలోచిస్తూ, కార్‌ని ఒక ఫ్లోరిస్ట్ షాపు ముందు ఆపి కిందకు దిగాడు. అతను షాపులోకి ప్రవేశించగానే ఆ షాపు యజమాని స్నేహపూర్వకంగా నవ్వి, అప్పటికే అతనికోసం సిద్ధంగా ఉంచిన ఒక చిన్న ఫ్లవర్ బంచ్‌ని అతని చేతికి అందించాడు. నాలుగు ఎర్రగులాబీలతో అందంగా తయారు చేసిన ఫ్లవర్ బంచ్ అది. దాన్నందుకుని అతనికి డబ్బులు చెల్లించి తిరిగి కారెక్కాడు. ప్రవల్లికకి ఈ ఎర్రగులాబీలంటే ఎంతో ఇష్టం. ఏ రోజన్నా ఇవి మర్చిపోతే తను చేసే మారాం అంతా ఇంతా కాదు. అంతెందుకు తను 6 గంటలకి ఒక్క నిమిషం లేట్‌గా వెళ్ళినా తను చేసే గొడవ చూడాలి. దేవి గార్ని ప్రసన్నం చేసుకోవాలంటే తల ప్రాణం తోకకొస్తుంది.

అభిజిత్ ఇక గమ్యస్థానం చేరుకుంటాడనగా రెడ్ సిగ్నల్ పడింది. కారు ఆపుచేసి చుట్టూ చూస్తున్న

అభిజిత్‌కి అక్కడ ఆగి ఉన్న వాహనాల దగ్గరకొచ్చి అడుక్కుంటున్న ఒక ఆరేళ్ల పిల్లాడు కనిపించాడు. వాణ్ణి చూసే సరికి అతని ఆలోచనలు నాలుగు నెలలు వెనక్కి వెళ్ళాయి. ఒకసారి తనూ ప్రవల్లిక షాపింగ్ నుంచి వస్తుంటే దారిలో ఇదే పిల్లాడు అడుక్కుంటూ కనపడ్డాడు. తను యధాలాపంగా ఒక రూపాయి ఇవ్వబోయాడు. కానీ ప్రవల్లిక తనని చెయ్యి పట్టుకుని ఆపింది. తను చిరాగ్గా చూసాడు మరీ అంత పిసినారితనం పనికిరాదన్నట్టుగా.

ప్రవల్లిక అదేమీ పట్టించుకోకుండా ఆ పిల్లాడివైపు తిరిగి "మాతో పాటు వస్తావా? భోజనం పెడతాను" అని అడిగింది. వాడు తల అడ్డంగా ఊపి తనకి భోజనం వద్దు, డబ్బులే కావాలని అన్నాడు.

"సరే. ఏం చేస్తావురా ఆ డబ్బుల్తో?" అడిగింది ప్రవల్లిక.

"పాన్ పరాగ్ కొనుక్కుంటాను" అమాయకంగా చెప్పాడు వాడు.

వాడి మాటలకి కోపం పట్టలేక వాణ్ణి కొట్టడానికన్నట్టు చెయ్యెత్తింది ప్రవల్లిక. వాడి చెంప చెళ్ళుమనుండేదే అభిజిత్ ఆపకపోతే.

ఇదంతా చూసి ఆ పిల్లాడు మెల్లగా జారుకున్నాడు.

"చూడు అభి. పిల్లలెలా పాడయిపోతున్నారో" బాధగా అంది ప్రవల్లిక.

"వాడు ఎలా పోతే నీకేంటి? ఇవ్వాలనిపిస్తే ఓ రూపాయివ్వు. లేకపోతే వదిలెయ్. ఎందుకంత బాధ?" అన్నాడు అభిజిత్ విసుగ్గా.

ఆశ్చర్యంగా చూసింది ప్రవల్లిక. "వాడికి నిజంగా మేలు చెయ్యాలని నీకు అనిపిస్తే వాడికి భోజనం పెట్టు. లేదా వాడికేదన్నా పని చూపించు. అంతేగానీ ఇలా వాడికి రూపాయో, రెండు రూపాయలో ఇస్తే వాడు చెడిపోవటానికి నువ్వు పరోక్షంగా సాయం చేసినట్టే" కోపంగా అంది.

ఈసారి ఆశ్చర్యపోవటం అభిజిత్ వంతయ్యింది. "తనతో చిన్న చిన్న విషయాలకి గొడవపెట్టుకునే ప్రవల్లికలో ఇంత సామాజిక స్పృహ ఉందా?"

అప్పటిదాకా ఆమె చిలిపితనాన్నీ, అమాయకత్వాన్నీ ప్రేమించిన అతను అప్పటినుంచీ ఆమె వ్యక్తిత్వాన్ని కూడా ప్రేమించటం మొదలుపెట్టాడు.

"కానీ ఇంత మెచ్యూర్డ్‌గా ఆలోచించగలిగిన ప్రవల్లిక ఒక్కోసారి చిన్న పిల్లలా ప్రవర్తిస్తుంది ఎందుకు? తను ఎప్పుడైనా కసిరినా, కోపంగా ఒక చిన్న మాట అన్నా చిన్నపిల్లలా ఏడ్చేస్తుంది. అసలు ప్రవల్లిక తనకి పూర్తిగా ఎప్పుడన్నా అర్థమైతే కదా? A woman's heart is a deep ocean of secrets అని ఏ కవి అన్నాడో కానీ అది అతనికి కూడా అనుభవంలోకి వచ్చింది. పూర్వం మన కవులు చాలామంది ఒకే కావ్యానికి రెండు మూడు అర్థాలు వచ్చేలా శ్లేషకావ్యాలు రాసేవారట. మరి స్త్రీ అనే ఈ శ్లేషకావ్యానికి అర్థాలెన్నో సృష్టించిన ఆ దేవుడికైనా పూర్తిగా తెలుసో లేదో?"

తన వెనకాల మోగుతున్న హారన్ మోతలతో ఈ లోకంలోకొచ్చిన అభిజిత్ కారుని ముందుకి దూకించాడు. కొంచెం సేపటికి తను చేరవలసిన ప్రదేశం వచ్చేసింది. అక్కడ అంతా ప్రశాంతంగా ఉంది. అతను కారు దిగి ఏ మాత్రం తడుముకోకుండా స్ట్రెయిట్‌గా వెళ్ళి ఒక చోట ఆగాడు. అక్కడ ఒక నల్లటి గ్రానైట్ రాయి మీద బంగారు రంగులో అక్షరాలుమెరుస్తున్నాయి.

ప్రవల్లిక
W/o అభిజిత్
జననం 19-1-1982
మరణం 20-3-2007

దాని క్రింద పాలరాతితో ఒక బేస్ కట్టబడి ఉంది.

అభిజిత్ తను తెచ్చిన టోపీ, గులాబీ పులూ బేస్ మీద పెట్టాడు. ఆ బేస్మెంట్ మీద అతనికి తన భార్య ప్రవల్లిక కనిపిస్తోంది. ఆ బేస్మెంట్ దగ్గర క్రింద కూర్చుని ఆమెతో మాట్లాడుతున్నట్టే బేస్మెంట్‌తో మాట్లాడసాగాడు.

ఒక నెల క్రితం ప్రవల్లిక యాక్సిడెంట్‌లో చనిపోయిన దగ్గరి నుంచి అభిజిత్ ఇలానే చేస్తున్నాడు. మొదట్లో అందరూ అతనికి పిచ్చెక్కిందేమో అనుకున్నారు. అందరూ అతనికి ప్రవల్లిక చనిపోయిందని నచ్చచెప్పటానికి చాలా ప్రయత్నించారు.

"తను ప్రాణానికి ప్రాణంగా ప్రేమించిన ప్రవల్లిక చనిపోయిందా?" నమ్మబుద్ధి కాలేదు అభిజిత్‌కి.

"చివరి దాకా తోడుంటానని మాటిచ్చింది కదా? ఇప్పుడు తనని ఇలా ఒంటరిగా వదిలేసి వెళ్ళిపోతుందా? అయినా ప్రవల్లిక తనని వదిలి ఎక్కడికి వెళ్ళింది? తను వేసే ప్రతి అడుగులో తన వెనకాలే వస్తుంది. తన శ్వాసలో నిక్షిప్తమై తనకి జీవనాధారం అయ్యింది. తన విజయంలో ప్రోత్సహిస్తూ, ఓటమిలో వెన్నుతడుతూ నిత్యం తనతోనే ఉంది. నేను కాదు పిచ్చి వాణ్ణి. ప్రవల్లిక చనిపోయిందని చెప్తున్న వీళ్ళంతా పిచ్చివాళ్ళు."

ఇక అతను ఎవ్వరి మాటలూ పట్టించుకోదల్చుకోలేదు.

అభిజిత్ రోజూ తన ప్రవల్లికని కలుస్తూనే ఉన్నాడు. ప్రేమకు మరణం లేదు.

***భాను***

స్వస్థలం మంగళగిరి, గుంటూరు జిల్లా, హైదరాబాదులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్.

---

ఓ నవనీత కోమల వయో రుచిరాంగి యనుగ్రహింపు ప్రే
మానుమితాస్మదీయ వచనావళులన్ భవదార్ద్ర రాగ స
న్మానితుడైన యీ కవికుమారుని పల్కులు నీ మనోజ్ఞ నే
త్రాను గతాచ్ఛ శోభనము లందుకొనందల లెత్తవేనియున్!

**అబ్బూరి**

**Prem A. Nandiwada**
M.D., M.S.

**Board Certified in**
**Internal Medicine**
**Gastroenterology**

24 Plaza 9,
Manalapan, NJ 07726
**(732) 625-0210**

267 Hobart Street,
Perth Amboy, NJ 08861

200 Perrine Road, Suite 227,
Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office Hours by Appointment
Most Insurances Accepted

**All Smiles**

**General, Cosmetic, & Implant Dentistry**

**Vishali Nandiwada, D.M.D**
High Quality Personalized Care

Office Hours by Appointment
24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-2622**

**Lakshmi Nandiwada, M.D., F.A.A.P**
Board Certified in Pediatrics

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-0505**

Office Hours by Appointment
Most Insurances Accepted

*WITH BEST COMPLIMENTS*

**SUNITA KANUMURY,**
M.D.F.A.C.A.A.I

DIPLOMATE AMERICAN BOARD OF ALLERGY & IMMUNOLOGY

FELLOW OF AMERICAN COLLEGE OF ALLERGY & IMMUNOLOGY
MEMBER OF AMERICAN ACADEMY OF ALLERGY & IMMUNOLOGY

ADULT & PEDIATRIC ASTHMA & ALLERGY

*496 E. Main Street*
Denville, NJ 07834
**973-627-1000**

354 RT 46 WEST
Hackettstown, NJ 07840
**908-813-0230**

*183 Adams Street*
Newark, NJ 07105
**973-589-8888**

402 Chestnut Street
Union, NJ 07083
**908-206-0606**

www.asthmaandallergycare.net

# Education Services

*Even diamonds need honing to shine.*

**For students grades 6 thru 12, we offer:**

- **NJASK**, **GEPA**, **HSPA**, **PSAT**, **SAT**, **SAT II**, and **AP** preparatory curricula
- **College application** and **resume** consultation
- Individualized tutoring in **Algebra I &II, Geometry, Pre-Calculus, Calculus, Statistics, English, Spanish, Biology, Chemistry, Physics, Psychology, and more!**

Register before September 30, 2008 and receive a full SAT Diagnostic Test **FREE!**

We have **Master's and Doctoral level instructors** and guarantee that your student will be educated by well-prepared, qualified staff!

Our mission is to offer a high quality ***uniquely affordable*** variety of educational services while specializing in one goal: **to push the envelope of students' abilities, helping them to gain the competitive edge**.

Contact: Dr. Girija Ganti
86 Richmond Ct. S.
Holmdel, NJ 07733

732-837-4170

www.G2EducationServices.com


## Telugu Jyothi

A Literary Magazine from The Telugu Fine Arts Society

**Special Issue : April 2008**

Visit TFAS Home Page http://www.tfas.net

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o, Satya Nemana**
**32 Orchard Avenue West**
**Holmdel, NJ 07733**

PRSRT STD
US Postage PAID
Permit# 1766
New Brunswick, NJ
08901

**Return Service Requested**